శ్రీ రాజా వేంకటాద్రి నాయుడు

Acc No-10794

రచయిత :
కొడాలి లక్ష్మీనారాయణ బి. ఏ.,

ప్రచురణము
శ్రీ భావనారాయణస్వామివారి దేవస్థానము
పొన్నూరు.

హక్కులు —
ప్రొన్నూరు
శ్రీ భావనారాయణస్వామి
దేవస్థానము వారివి

923.1 S4C4
LAK

Acc No. 10794

1963
మొదటి ముద్రణము - 2000
వెల : 6-00

కఱకుం గత్తులనూరి చెంచులపయిం గాల్ద్రివ్వుచుం బచ్చి నె
త్తురు ద్రావించిన వేంకటాద్రి విభుఁ డెంతో శాంతి పై వార చి
చ్చుఱసిక్తై రిపుగుండెఁ గాలమయి స్వేచ్ఛం దెల్లుమాగాణముం
బరిపాలించె నశేషదాన కలనావ్యాపార పారీణతన్.

—కవిబ్రహ్మ ఏటుకూరి.

శ్రీ భావనారాయణ స్వామివారి
దేవస్థానము-పొన్నూరు (P.O)
గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

ఆభాషణము

భావములు, విషయ సమీకరణములు కలిగిన అన్ని తరగతుల మహాపురుషులను నేను శ్లాఘించెదను; అని అమెరికన్ యోగిసత్తముఁడు 'ఎమర్సన్' నుడివెను. (Emerson - "I admire great men of all classes – those who stand for facts and for thoughts") అటులనే "స్మైల్సు" అను ప్రఖ్యాత రచయిత లూథర్ - ఆధునిక జర్మనీమీఁదను, నాక్సు-స్కాట్లండు మీఁదను దమ మనోభావములఁ బ్రసరింపఁజేసినట్లు మహాపురుషులు-తామున్న కాలముమీఁదను జాతిమీఁదను దమ ప్రభావమును బ్రసరింపజేయుదురని వ్రాసెను. (Smiles – "Great men stamp their mind upon the age and nation as Luther did upon modern Germany and Knox upon Scotland").

శ్రీ రాజా వేంకటాద్రినాయఁడు క్రీ. శ. 18, 19 శతాబ్దులలో ఆంధ్రజాతిపైఁ దన దివ్య భావములఁ బ్రసరింపఁజేసెను. భారతభూమిలో నీశ్వరోపాసన ప్రబలుచుండ నదేకాలములో యూరపు ఖండమున నెపోలియను జీవించియుండ నిరీశ్వరవాదము విస్తరించుచుండెను. ("It was an age when God was no longer believed.") ఒక వ్యక్తియొక్క యాలోచనాశక్తి, పరాక్రమము, శారీరక, మానసిక ఆత్మబలములఁబట్టి హృదయవికాసము, బుద్ధిసంపద మున్నగువానినిబట్టి మహాపురుషుఁడగునో కాదో విజ్ఞులు తేల్చుచుందురు. నాయని కాలమున నవీనయుగ లక్షణములు భారతావనిపైఁ బ్రసరింపలేదు. సర్వసంగపరిత్యాగులై హృదయాంతర్వర్తియగు పరమాత్మ నవలోకింప ననాదినుండి జ్ఞానులు వాంఛించుచుండిరి. సామాన్య మానవుల కీ జ్ఞానయోగము కష్టతమమై యుండెను. అందువలన రామానుజుల వారి భక్తిప్రపత్తి యోగములు-సాన్నిధ్యము, సామీప్యము, సాలోక్యము, సాయుజ్యములను చతుర్విధముక్తులను సర్వజనుల కీఁజాలెను. దీనికి దేవాలయము లవసరమను భావముండెను. "దేహోదేవాలయః ప్రోక్తః జీవోదేవస్సనాతనః" అను నార్యోక్తి ననుసరించి మామూలు జనులంతర్దృష్టిని బఱుపలేకుండుటచే మనశ్శుద్ధత కొఱకు (Purity of mind) దేవాలయములను, విగ్రహారాధనము నారంభించిరి. దేహమే దేవాలయము, ఇందలి జీవుఁడే పరమాత్మ యనుభావము కొందఱిలో వ్యాపింపసాగెను.

నాయఁడు పైభావముతో ననేకాలయములఁ గట్టించి కొన్నిటి మరమ్మత్తు చేయించి పూజాపురస్కారములకు ధర్మార్థముగా ననేక మాన్యక్షేత్రముల నొసంగి యజరామరుఁడాయెను. ప్రపంచ చరిత్రలో యుగయుగములు తమ దివ్యనామముల సువర్ణాక్షరములతో నిల్చునట్లు చేసికొన్న వారికేదో యొక ఘనకార్యము వెనుక నిల్చియుండవలెనని స్మైల్సు చెప్పిన వాక్యము పరమసత్యము. (Smiles – 'These men shall live in the history of world for ages because they have some thing that makes them immortal'). అంతిమదశలో నాయఁడు భక్తాగ్రేసరుఁడై చరిత్ర కెక్కఁదగిన మత సంబంధమగు ఘనకార్యము లొనర్చి

యమరజీవి యాయెను. సత్యమునకు, మతమునకు, దేశభక్తికిఁ బనిచేయు వారెల్లరు మానవకోటి కాశారేఖలుగా నుందురు; ("All who work truth, for religion, for Patriotism - are the forlorn hope of humanity"). అని ఒక ఆంగ్ల రచయిత వ్రాసెను.

ఇతఁడు సాహసోపేతుఁడు. అట్టివాఁడే యుదార స్వభావుఁడగునని పెద్దల యభిప్రాయము. ("It is the courageous man who can best afford to be generous.'") నాయని సాహసకార్యములఁగూర్చి పెక్కుచోట్లఁ జరిత్రలో వివరింపఁబడినది. అంతిమ స్థితిలోఁజేసిన మహాదానములఁబట్టి యతఁడెంత దానశీలియో విదితము కాఁగలదు. బొమ్మలు గీయునపుడు చిత్రకారుఁడు వెలుఁగునీడలు సమముగ రెంటిని జూచునట్లు చరిత్రకారుఁడు సైతము మంచిచెడుల రెంటిని నిష్పక్షపాతముగ వివరింపవలెను. ఈ పద్ధతినే 'క్రామ్వెల్' అను ఆంగ్లనాయకుఁడు చెప్పెను. ("As in portraiture so in biography there must be light and shade eromuell — "Paint me as I am" said he, warts and all") నేనీపద్ధతి ననుసరించి యీ చరిత్రను రచించితిని. కుంపిణీవారికి - హైదరాబాదు నవాబునకు జమీందారుగానుండి పనిచేసినను దన స్వాతంత్ర్యమును గించపఱచుకొనలేదు. "ఒక వ్యక్తి బానిసయైనచో మన సుకృతములో సగభాగము పోయినట్లని హోమరు వచించెను. (Homer - "Half of our virtue is torn away when a man becomes a slave.") ఇతఁడీ సూక్తిని బాటించినట్లు కాన్పించుచున్నది.

శ్రీ నాయని మరణానంతరము జగన్నాథబాబుగారును, వారిపిమ్మట లక్ష్మీపతి నాయఁడుగారును, వీరి సతీమణియగు వేంకట లక్ష్మమ్మగారును వీరిపిమ్మట వేంకట లక్ష్మీనరసింహనాయఁడుగారును, వీరి సతీమణియగు వేంకట లక్ష్మీనరసమ్మగారును వంశపరంపరగా ధర్మకర్తృత్వమును వహించిరి. ఈ మెకాలమున శ్రీ రాజా వాసిరెడ్డి హరిహరప్రసాదు బహద్దరువారు మైనరైనందున వీరి పెదమామగారైన చిఱుమామిళ్ల భానుప్రసాదుగారు ధర్మకర్తృత్వమును 1916 నుండి 1926 వఱకు వహించిరి. వీరు చరిత్ర ప్రసిద్ధినందినవారు.

సీ. కులగోత్రసంపదగలిగి రాజప్రీతి
మెలఁగినట్టి చిఱుమామిళ్లవారు—

అని చాటుపద్యములలో నున్నది. వీరు వాసిరెడ్డివారికి ముఖ్యబంధువులు. వీరి "హయాము" లో జరిగిన ముఖ్యకార్యములు — 1. రాజ్యలక్ష్మీ దేవాలయ నిర్మాణము 2. దక్షిణగోపుర నిర్మాణము 3. 1920లో వేదపాఠశాల సంస్థాపనము 4. సంస్కృతపాఠశాల నేర్పఱిచి విద్యార్థులకుచితభోజనవసతులు గల్పించుటలయి యున్నవి. శ్రీ హరిహర ప్రసాదుదొరవారు 1926లో ధర్మకర్తృత్వపదమునందిరి. 1956 వఱకు ముప్పది సంవత్సరము లవిచ్ఛిన్నముగా దేవాలయాభివృద్ధి, తదనుబంధ సంస్థల యభివృద్ధి నొనర్చిరి. ఆంధ్ర విశ్వవిద్యాలయమువారి సంస్కృతాంధ్ర భాషల

(ఎంట్రన్సు) ప్రవేశపరీక్ష తరగతులు – 1949 సంవత్సరమునుండి భాషాప్రవీణ, సాహిత్యవిద్యా ప్రవీణలతో సంపూర్ణమగు కళాశాల–1951-52-ప్రాచ్యమాధ్యమిక పాఠశాల-తద్భవనము. పిమ్మట దీనినే క్రమముగా నున్నతపాఠశాలగాఁ జేయుట-1955 జూను 24 తేదిని గ్రంథాలయభవనము. సర్వభాషాగ్రంథ సంచయము, కళ్యాణమండపము – దేవాలయాంతర్భాగమంతయుఁ జలువరాతితోఁ గప్పడము, విద్యుద్దీపములు, తూర్పుగాలిగోపురము, సువర్ణకలశములు, విద్యార్థులవసతిగృహములు, మకర తోరణాది వివిధాలంకారములు శతాధికముగా వీరి పరిపాలనలో జరిగెను.

1956 లో శ్రీకృష్ణరాయలు భువనవిజయము జరిపినట్లు ఈదేవస్థానమువారు యావదాంధ్రదేశ పండితుల రావింపఁజేసి విద్వత్కవిగోష్ఠుల, భువనవిజయమును జేయించిరి. కవిపండిత గాయకుల కుచిత సత్కారముల నొనర్చిరి.

1957 సంవత్సరమున హరిహరప్రసాదుగారి జ్యేష్ఠపుత్రులగు శ్రీ రామభాను భూపాల బహద్దరువారు ధర్మకర్తృతాపదమును స్వీకరించిరి. (1) తూర్పు గాలి గోపురము, ( ) అతిథిగృహ నిర్మాణము, (3) విద్యార్థి వసతిగృహము, (4) శ్రీశైల దేవాలయ ప్రాంగణమున $1\frac{1}{4}$ లక్షలతో శ్రీ పొన్నూరు భావనారాయణ స్వామి వారి పేరుతో రెండంతస్థుల సత్రము కట్టడము, (5) భద్రాద్రి రామాలయపునరుద్ధరణమునకు లక్ష, (6) గ్రంథాలయమునకు నూతన గ్రంథములనేకమును గూర్చుట, తత్పోషణము, (7) పుణ్యదంపతులగు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ, లక్ష్మీబాయమ్మ గార్లచే స్థాపింపఁబడిన శారదా నికేతనమును సంస్కృత కళాశాలకు 14 వేలు దానముగా నిచ్చి ప్రతివత్సరము తత్పోషణమునకై యించుమించు 20 వేలు వెచ్చమొనర్చి తద్భారవహనము, (8) వేంకటాద్రినాయని కాంస్య విగ్రహము తయారు చేయించుట మొదలగు బృహత్తర కార్యముల నెన్నేని ప్రస్తుత ధర్మకర్తగారి సమాదరణమున జరిగినవి.

సాహిత్యపోషణము

శ్రీ రాజా హరిహరప్రసాదుగారి కాలమున శ్రీ రాయప్రోలు లింగన సోమయాజిగారి కళ్యాణకౌముది, శ్రీ కొండవీటి వేంకటకవిగారి భావనారాయణచరిత్ర, మధ్వశ్రీ కాశీకృష్ణాచార్యులవారి గోష్ఠీవనమాహాత్మ్యము, శ్రీ చల్లా పిచ్చయ్యశాస్త్రిగారి గీతాగోవిందాదులు వీరి ద్రవ్యసాహాయ్యమున వెలువడినవి. శ్రీ రాజా రామభాను భూపాలుగారి సమయమున శ్రీ కె. రామేశము ఐ. ఏ. యస్ గారాంగ్లములో రచించిన శంకరాచార్యచరిత్రము, నాచే రచింపఁబడిన శ్రీ రాజా వేంకటాద్రి నాయని చరిత్రమును దేవాలయ ద్రవ్యసహాయమున నిర్మింపఁబడినవి. "సప్తసంతానములలోఁ బ్రశస్తిఁగాంచి ఖిలముగాకుండునది ధాత్రికృతి" యను సూక్తిని వీరనుసరించి యిట్టికృతుల రచింప నుత్సహించిరి. యువకులు, ఉత్సాహసంపన్నులగు వీరు సర్వసంపన్నమగు సాహిత్య, చరిత్రభావముల సర్వజన సామాన్యమున కుపయోగపడునట్లు చేయుదురుగాక. అభ్యుదయ భావోపేతులగు వీరికముందు పెక్కుకార్యము లాధునిక భావసంపద కానుకూల్యముగ నొనర్పఁగలరనునాశ మాదృశులకుఁగలదు. వీరి పుత్రులు చిరంజీవులగు సుధాస్వరూపుగారు తాతముత్తాతలవలె శ్రీ రాజా వాసిరెడ్డి వంశభూషణులై విరాజిల్లుదురుగాక.

ఆదాయ వ్యయములు

1935 సం॥ అక్టోబరు 5-తేదిని ఈ దేవాలయ కార్యనిర్వహణమునకు శ్రీ హరిహర ప్రసాదుబహద్దరుగారిచే మేనేజరుగా శ్రీ కాట్రగడ్డ అనంత పద్మనాభచౌదరి గారు నియమితులైరి. ఆగర్భ శ్రీమంతులైన కాట్రగడ్డవారు నిజాము పట్టణమునుండి చెన్నపట్టణమువరకు-వాడరేవు-మోటుపల్లి రేవులమీఁదుగా-పడవలమీఁద వ్యాపారము సాగించిరి. ఈ కుటుంబమువారు తమ స్వస్థానమగు ఇంటూరులో ఉన్నత పాఠశాలను సంస్థాపించి వారిదియగు సత్రమును, మూఁడెకరముల భూమిని, స్థలము నొసంగి తమ ధర్మతత్పరతను కనుపఱిచిరి. ప్రజాసేవాతత్పరులై కాట్రగడ్డ బసవయ్యగారు రాజకీయములఁ బ్రవేశించిరి. జమీందారులగు శ్రీ ముళ్లపూడి తిమ్మరాజుగారు కాట్రగడ్డవారి యాడుపడుచునే పెండ్లాడిరి. ఇంటూరు, నిడుఁబ్రోలు మధ్యఁదిరుగు దారిదోపిడిదొంగలను కాట్రగడ్డ శ్రీరాములుగారు మువ్వురనుచరులతోఁ గూడి రూపుమాపెను. ఈ కుటుంబములోని అనంత పద్మనాభచౌదరిగారికిఁ బూర్వీకుల సంప్రదాయములు, నైజగుణములన్నియు వంశానుగతములుగా వచ్చెను. వీరి సోదరుఁడైన కె. బి. కృష్ణగారు. అమెరికాలోని హార్వర్డు విశ్వవిద్యాలయములో చరిత్ర, ఆర్థిక, రాజకీయశాస్త్రములలో-ఎం. ఏ. పి హెచ్. డి. డిగ్రీనందిరి. ఇచట పి. హెచ్. డికిఁ బంపఁబడిన పరిశోధక వ్యాసము (Theris - 'Problem of minoritin or communal representation in India'). ఈ గ్రంథ ముద్రణము ప్రప్రథమమున లండనులో జరిగెను. "ప్లానింగు ఇనిండియా" అను గ్రంథము వీరిదే. ఇంకను అముద్రిత గ్రంథము లెన్నియేనిగలవు. ఈ మధ్య విశాలాంధ్ర ప్రచురణమువారు రెండు గ్రంథముల ముద్రించిరి. ఇట్టిధీశాలి 46 ఏటనే భారతావనికి సేవయొనర్పకే యకాలమరణము నందిరి.

ఇట్టివంశములోఁబుట్టి చిలుమామిళ్ల కోదండరామయ్యగారి కుమార్తెయగు రాజ్యలక్ష్మిదేవిగారిని జేపట్టి శ్రీ హరిహర ప్రసాదుగారికిఁ దోడియల్లుఁడై పై సత్కార్యము లన్నిటికి సమధికోత్సాహము నొసంగుచుండిరి. ఆదాయ వ్యయపట్టికను గనుఁగొనిన వీరి కార్యదక్షత తెలియఁగలదు. వీరు ప్రవేశించుటకు దేవస్థానమునకు 12 వేలు ఋణముండెను. వీరి పటిష్ఠమగు పరిపాలనవలన సంవత్సరాదాయము 1 లక్ష 30 వేల కభివృద్ధినందెను. ప్రస్తుతము నిల్వ ద్రైదులక్షలుగలవు. ఒంటిమిట్ట కోదండరామస్వామి దేవాలయమునకు 2 వేలు, విశాఖపట్టణము వేంకటేశ్వర దేవాలయమునకు 3 వేలు, వైకుంఠపుర దేవాలయమునకు 3 వేలు, ఆరాధన పత్రికకు 12 వేలు ఇంకను బెక్కు దానములుగలవు. సర్వజనాదరణీయమగు వీరి పరిపాలనములో లలిత కళారాధనమై వెలయుచున్నది. ఇట్టి వీరికాయురారోగ్య భాగ్యాదుల నొసంగి సత్కార్యాచరణకుఁ గడుంగడు శక్తిఁగూర్ప శ్రీ రాజ్యలక్ష్మీయుత భావనారాయణస్వామివారిని బ్రార్థించుచున్నాను.

మోపర్రు, 14—11—'63

ఇట్లు

Kodali Lakshminarayana B. A.,

కృతజ్ఞతలు

శ్రీ భావనారాయణ స్వామివారి పేర నొక ప్రాచ్యభాషా గ్రంథ ప్రచురణ మును (ఓరియంటల్ పబ్లికేషన్సు) నెలకొల్పఁ దలఁచి తగిన సన్నాహముల నొనర్చితిమి. ప్రథమ కుసుమముగా భారతీయుల కారాధ్యులై, అద్వైతమత స్థాపకులై, యాసేతు హిమాచలము ముప్పదియేండ్లలోఁ దిరిగి శతాధిక గ్రంథముల రచించి యపర శంకరులైన శంకరాచార్య చరిత్రమును వ్రాయింప నెంచితిమి. ఇంతకుముందే శ్రీ శంకరాచార్యులఁ గూర్చి మాననీయములగు వ్యాసములు పత్రికలలో వెలయించిన శ్రీ యన్. రామేశముగారు మా గుర్తికి వచ్చిరి.

శ్రీ యన్. రామేశము (యం. ఏ., ఐ. ఏ. యస్.,) గారితో మా దేవాలయ విషయము ప్రసంగానుప్రసంగముగా మహాపురుషుల జీవితముల వ్రాయించు మా తలఁపు నెఱుక చేసితిమి. వారును సంతసించి సమ్మతిని దెలిపి జగద్గురు శంకరాచార్య జీవితచరిత్ర వ్రాసి యొసఁగెదమని సెలవిచ్చిరి. మేమును సంతసించి దానిని భక్తి

పూర్వముగఁ గైకొంటిమి. అత్యంత పరిశ్రమను వలనఁ గలిగిన దా గ్రంథము. మా దేవాలయము మీఁదఁగల భక్తి, మామీఁదఁ గల వాత్సల్యము గలసి మాకది ప్రాప్త మయ్యెను. అది మా దేవాలయ ప్రచురణ ప్రథమ కుసుమ మయ్యె హూణభాషయం దుండుటచే యావద్భారతము నసే కాక ఖండాంతరములందు ననన్య ప్రచారమున నున్నది. ఆ గ్రంథ రచయితలగు పూజ్య శ్రీ యన్. రామేశముగారికి — మా నమస్సుమాంజలి.

ఆ గ్రంథమున కావిష్కరణ మహోత్సవము చేయునపుడు సభాధ్యక్షులుగా "అష్ట విద్యాలంకార" కల్లూరి చంద్రమౌళిగారును, ఆవిష్కర్తగా - ఆంధ్రప్రదేశ దేవాదాయ ధర్మాదాయ శాఖాధ్యక్షులగు శ్రీ పైడి లక్ష్మయ్యగారును దయచేసిరి. రచయితలగు రామేశముగారి నభినందించుచు గ్రంథప్రాశస్త్యమును గొనియాడుచు మాటమాట వెంబడి యీ దేవాలయమునకే కాక మన జిల్లాలో నన్ని దేవాలయములకు మఱియు మన రాష్ట్రములోని కొన్ని దేవాలయములకు రాష్ట్రేతరములలోని సుప్రశస్త దేవాలయములకు విశేష వసతులు గల్పించిన వదాన్య శేఖరులగు శ్రీ రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయని చరిత్రము వ్రాయించిన మేలని తెలిపిరి. ఇంచుమించు మా యీ గ్రంథమునకు బీజభూతులైనవారు వీరిరువురు. అందుకతన వీరిరువురకు హృదయపూర్వక నమస్కృతములు.

ఈ కార్యమునకు మా భావనారాయణ స్వామివారి దేవాలయానువంశిక ధర్మకర్తలు శ్రీ రాజా వాసిరెడ్డి శ్రీరామభానుభూపాలు గారు ప్రాచ్య పాశ్చాత్య సాహిత్యప్రియులు, ఆదర్శచరితు లగుటచే నాఁడు శ్రీ శంకరాచార్య చరిత్రకు, నేఁడు శ్రీ రాజా వేంకటాద్రినాయని చరిత్రకు మా కోరికను మన్నించి ప్రచురణ కంగీకరించిరి. ఈ చరిత్రకు శిరోభూషణములగు శ్రీ రాజా వేంకటాద్రి నాయని సంబంధములగు రాజముద్రికాది చిహ్నముల నొసఁగి తత్ప్రతిచ్ఛాయల ముద్రించుకొను నవకాశము దయతోఁ గల్పించిరి. దేవాలయ కార్య నిర్వహణమున సమధికోత్సాహముతో సాహాయ్య మొనర్చుచున్న శ్రీ ధర్మకర్తగారికి మా హృదయ పూర్వక ధన్యవాదములు.

చరిత్ర పరిశోధకులై, నాగార్జునాచార్య చరిత్ర మొదలగు సుద్గ్రంథముల రచించి సుప్రసిద్ధ విఖ్యాతి నార్జించిన శ్రీ కొడాలి లక్ష్మీనారాయణ బి. ఏ., గారు మా కోరిక నంగీకరించి మే మొసఁగు స్వల్ప సత్కారమునకు మించిన విశేష శ్రమముచేసి సర్వవిషయములు క్రోడీకరించి గ్రంథముపై హక్కులన్నియు మా కొసఁగిరి. ఈ శ్రీ రాజా వేంకటాద్రి నాయని చరిత్రకర్తలగు వీరికి మా నమస్కారములు.

మేము కోరినది తడవుగా నాంధ్రులచరిత్ర, సంస్కృతులపై నిరంతరము కృషి సల్పు గుంటూరు హిందూకళాశాల చరిత్రాధ్యాపకులై భావుకులైన శ్రీ భట్టిప్రోలు హనుమంతరావుగారు – ఈ చరిత్ర నామూలాగ్రము పరిశోధించి గణనీయములగు 'సలహాల' నొసంగిరి. కవిశేఖరులై, చరిత్ర పరిశోధకులైన వీరికి మా జోహారులు.

గ్రాంథిక భాషాపోషణమునకై మేము శ్రీ స్వామివారి పేర సంస్కృతోన్నత పాఠశాల, కళాశాలల నెలకొల్పితిమి. అందువలన భాషయు స్వచ్ఛందముగా నుండ మా యభిలాషము. ఈ గ్రంథము నొక్కపరి చూడవలసినదిగా మా కళాశాల పండితులగు శ్రీ కొండవీటి వెంకటకవి గారిని – కోరితిమి. వారు మా కోరిక నంగీకరించి ముమ్మూర్తుల గ్రాంథిక భాషగాఁ జూచుటయే కాక ముద్రణ విషయమున సర్వవిధముల యీ గ్రంథమునకు సాయపడిరి. కనుక శ్రీ వెంకటకవి గారికిని, నొడలెల్లఁ గన్నులుగఁ దిలకించి యక్షరస్ఖాలిత్యములఁ గలుగనీయక నిర్దుష్టముగ నీగ్రంథము వెలువడుటకు మాకుఁ దోడ్పడిన- ఉభయభాషా ప్రవీణులగు శ్రీ ఆరమండ వెంకయ్యగారికిని మా నమోవాకములు.

తాను గుంటూరు కృష్ణామండలముల దేవాదాయ ధర్మాదాయ శాఖాధిపతి యయ్యు విశేషించి మా శ్రీ భావనారాయణ స్వామివారి దేవాలయాభివృద్ధికిఁ దత్సంబంధ సంస్థల యభివృద్ధికిఁ జేదోడు వాదోడుగానుండి యీ గ్రంథనిర్మాణము

నకు మమ్మెంతయుఁ బ్రోత్సహించిన శ్రీ గారపాటి సుబ్బారెడ్డి గారికి మా యభివందనములు.

గ్రంథమున కంత సౌందర్య మన్నివిధముల సమకూర్చుకొన్న మేము యావదాంధ్రప్రజల కరకమలములందుంచుట కనువగు బాహ్యసౌందర్యమును సమకూర్పఁగలవారి నన్వేషించితిమి. శ్రమమంతయు నొక యెత్తు. స్వరూపమును దిద్దుట యొక యెత్తు. ఇది మాకు మా భావనారాయణ స్వామివారి యనుగ్రహమున 'జ్యోతి ప్రెస్' లభించినది. రూప మెంత ప్రియమో, ఎంత గంభీరమో, ఎంత లలితమో, అంత తమ వృత్తియందును వెలువరింపఁగల "శ్రీ ఆలపాటి రవీంద్రనాథ"గా రీగ్రంథమును సర్వవిధములఁ దమదిగా దిద్ది తీర్చినందులకు మా ప్రియపూర్వక నమస్కారములు. అచిరకాలములో నిర్దుష్టముగాఁ బ్రచురణకుఁ దోడ్పడిన "జ్యోతిప్రెస్" పనివారలెంతయుఁ బ్రశంసార్హులు.

ఇట్లు,

పొన్నూరు
1–12–1963

కాట్రగడ్డ అనంతపద్మనాభ చౌదరి
మే నే జ రు.
శ్రీ భావనారాయణ స్వామివారి దేవస్థానము.

★

వాసిరెడ్డి వంశవృక్షము

శ్రీ సదాశివరాయులు

- శ్రీగిరి మల్లికార్జునుడు
  - వీరపనీడు
    - రాఘవయ్య
    - చౌదరిరామన
      - వీరపనీడు
      - రాఘవయ్య
      - చినపద్మనాభుడు
        - చినరామలింగన
          - జగ్గభూపాలుడు
            - శ్రీ వేంకటాద్రి నాయుడు
              - జగన్నాథబాబు
                - వేంకట లక్ష్మీపతినాయుడు
                  - వేంకట లక్ష్మీనరసింహానాయుడు
                    - **హరిహరప్రసాదు**
                      - శ్రీ రామభానుభూపాల్
                        - సుధాస్వరూప్
                      - శ్రీ రామలింగేశ్వర వేంకట లక్ష్మీనృసింహప్రసాద్
                      - విజయభూపాల
                      - బాలశంకర ప్రసాద్
      - చంద్రమౌళి
      - రామలింగన
      - నరసింహం
    - చంద్రమౌళి

విషయ సూచిక

1. వాసిరెడ్డి వంశోత్పత్తి	...	...	1
2. వీరులు, వీరాంగనలు	...	...	12
3. జననము, బాల్యము, విద్య	...	...	70
4. యౌవనారంభము	...	...	74
5. పాలనము	...	...	82
6. చెంచువాండ్ర వధ	...	...	108
7. అమరావతీ నిర్మాణము	...	...	118
8. నాయని పాలనము	...	...	129
9. దత్తపుత్రయోగము	...	...	140
10. టీకాల వైద్యము	...	...	144
11. ఆస్థానకవులు - కవితాగోష్ఠి	...	...	148
12. ధర్మకార్యములు	...	...	155
13. హిరణ్యగర్భమఖము-మయూరవాహనము	...	...	166
14. ముఖ్యదేవాలయ నిర్మాణము	...	...	169
15. ఇతర దేవాలయ నిర్మాణము	...	...	190
16. దశగ్రామ నిర్మాణము	...	...	208
17. కాశీరామేశ్వర యాత్రలు	...	...	211
18. పిండారీల దోపిళ్లు	...	...	219
19. నాయని చరమదశ	...	...	223
20. ఆకారశీల సంపదలు	...	...	225
21. నాయని శాసనము	...	...	238
22. నాయని ప్రశస్తి	...	...	240
23. వ్యాఖ్యానములు	...	...	256

శ్రీ రాజా వేంకటాద్రి నాయఁడు

శ్రీరాజా హరిహరప్రసాద్



శ్రీరాజా శ్రీరామభానుభూపాల్

శ్రీ భావనారాయణ స్వామివారి సంస్కృత కళాశాల - పొన్నూరు

వాసిరెడ్డి వంశోత్పత్తి

ఆంధ్రుల చరిత్రలో నల్లూరి గోత్రోద్భవులైన వాసిరెడ్డివారి పేరు సుప్రసిద్ధము చిరస్మరణీయమునై యున్నది. వీరిపేరు క్రీ. శ. 14 శతాబ్దివఱకు చరిత్రకు తెలియవచ్చుట లేదు. వాసిరెడ్డియను గృహనామము వీరి కెట్లువచ్చెనో చారిత్రకముగా బరిశీలించి తెలిసికొనవలెను. చాళుక్యులలోని "వాసిరాజు"లను పేరిట వారికి వీరికి సంబంధము గాన్పించదు.

వైష్ణవసంగ్రహకారుడగు రఘునాథాచార్యుని పుత్రుడును, గుంటూరుమండల వాసియు నగు మంచెళ్ల వాసుదేవకవి ఆంధ్రశబ్దచింతామణికి వ్యాఖ్యను — *గంధవహమను నాయికానాయక ప్రకరణమును రచించెను. ఈకవి వాసిరెడ్డి రామలింగప్రభుని యాస్థానకవియని గంధవహములోని యవతారికనుబట్టి తెలియుచున్నది. వాసిరెడ్డివారిలో ననేకులు రామలింగనృపాలు రుండుటచే నీ రామలింగప్రభు వెవరో సరిగా తెలియకున్నది. ఇతడు సూరనృపతి కుమారుడు, కొన్నగడ్డ కోదండరామనృపాలుని కుమార్తె అలివేణి రంగమాంబను పెండ్లాడినవాడు, నరసరావుపేట ప్రభువగు సూరపరాజుతో ♦వీరవల్లిపాయ కనుమ యుద్ధములో పాల్గొన్న వీరుడని యూహింపదగి యున్నది.

---

* ఈ గంధవహము రసమంజరి కనువాదము.

♦ వీరవల్లిపాయ నేడు వీరెల్లిపాయగా నున్నది. ఇది సత్తెనపల్లి తాలూకాలోనున్నది.

ఉ. వీరుఁడు వాసిరెడ్డి పృథివీపతిచంద్రుఁడు రామలింగభూ
దారుఁడు వెంటనంట దవుదవ్వులఁ జివ్వకుఁ బాసి యూసతో
సూరపరాజు రాణువలుసొచ్చిన బీరెలిపాయ కన్నులో
దూటి సబాంధవమ్ముగను దోర్చెను మామక వంశ కర్తనో.

అని నైషధాచరిత్ర కృత్యాదిలో శ్రీ కొండవీటి వెంకటకవిగారు వ్రాసి యున్నారు. ఇంతియగాక యీ రామలింగనృపాలుఁడే కవిపండిత పోష కుఁడని పాపయారాధ్యులవారు దేవీభాగవతములో నీ క్రింది పద్యము వలనఁ దెలిపి యున్నారు.

గీ. ఖ్యాతలావృత కల్పవృక్షంబనంగ
హితుల నతులానుభావపండితుల సుకవి
తతుల నక్షయభోగసంగతులఁ జేసి
యలరె శ్రీరామలింగ గోత్రాధినేత.

ఈ చినరామలింగన క్రీ. శ. 1760 లో మరణించుటచేత, 1758 లో నగ్రజుఁడగు నరసభూపతి మరణానంతరము రాజ్యపాలనకు వచ్చుటచేత, వాసుదేవకవియు నీకాలమువాఁడే యైయుండవలెను. ఇతఁడు రచించిన గంధవహకావ్యకృత్యాదినిబట్టి జగనొబ్బగండబిరుదాదులు, వాసిరెడ్డి నామము - అనవేమారెడ్డివలన వచ్చినవని తెలియును.

మ. ఘనకీర్తుల్ జగనొబ్బగండబిరుదుల్ గంభీరభాంకార భీ
మ నగోద్భేదక భేరులిచ్చి యనవేమారెడ్డియున్ వాసిగాఁ
గనియెం గావున వాసిరెడ్డియను నాఖ్యంజెందె నే ధార్మికా
వనినాథాగ్రణి వంశనాథుఁ డతనిన్ వర్ణింపఁగా శక్యమే.

ఈ కవివలెనే రామలింగప్రభుని యాస్థానముననున్న దివి రమణకవి తాను రచించిన శృంగారధామమున వాసిరెడ్డినామ మనవేమారెడ్డివలన వచ్చి నట్లు తెలిపియున్నాఁడు.

సీ. ఏధన్యువంశేశుఁ డెలమి నుమానాథు
వరమున నభివృద్ధివంతుఁడయ్యె
ఏమేటికూటస్థుఁ డెసఁగ వేమనృపాలు
ప్రీతిచే భువి వాసిరెడ్డి యయ్యె
ఏమహాత్ముని తండ్రి యెనసెఁ గుతుబుశా నృ
పాలుచేతను గజాందోళికలును
ఏయయ్యయగ్రజుఁ డెలిమి శాత్రవవీర
గజరాజసింహతఁ గలన నమరె
నతని వంశజుఁ డతనికూటస్థజాతుఁ
డతని సత్పుత్రుఁ డాతని తమ్ముఁ డగుచు
నమరె బహుగుణరత్న రత్నాకరుండు
కదన విజయుండు రామలింగప్రభుండు.

"కుతుబుశాను పేర్కొనియుండుటవలనఁ గవి పదునేడవ శతాబ్ది మధ్యమునందుండిన ట్లూహింపఁ దగియున్నది"[1] అని కందుకూరి వీరేశలింగముగారు వ్రాసిరి. కాని యీ యూహ సరికాదు. రామలింగన తండ్రికాలము నాఁటికే గోల్కొండ పాలకులను ఔరంగజేబు జయించుట వలనఁ గుతుబశాహ వంశ మంతరించెను. వీరేశలింగముగారి యభిప్రాయప్రకార మప్పటిపాలకుఁడు "అబ్దుల్లాకుతుబ్ షాహ" VII (క్రీ. శ. 1626 – 1672) అయియుండవలెను. కాని యీయన కాలమున నందిగామ పరగణా దేశముఖి సనదును బొందినవాఁడు వీరప్పనాయఁడను వీరపనీఁడు. వీరికి రాఘవయ్య, రామయ్య, చంద్రమౌళియను మువ్వురు కుమారులు గలరు. రామలింగన తండ్రి యగు సూరనృపాలుని రాజ్యకాలము క్రీ. శ. 1738 – 40 అగుచున్నది. ఈకాలమునఁగల గోల్కొండ లేక హైదరాబాదు నవాబు క్రీ. శ. 1724 నుండి స్వతంత్రుఁడైన "కమ్రుద్దీన్ అసఫ్‌జా". ఇతఁడు క్రీ. శ. 1748 వఱకుఁ బరిపాలించెను. కనుక రామలింగప్రభువు తండ్రి

(1) ఆంధ్రకవుల చరిత్ర – 3వ భాగము – 72వ పుట

చినరసభూపతి, గజాందోళికలు పొందినది కుతుబ్ శా వంశీయులవలనఁ గాక నైజామునవాబగు "అసఫ్ జా" వలననని, యితఁడు నైజామునకు సామంతుఁడగుటచేత నట్లు బహుమతులు పొందుట సత్యమేనని చెప్ప వచ్చును. కనుక దివి రమణకవియును వీరేశలింగముగారు తలంచినట్లు 17 శతాబ్ది మధ్యమునఁగాక 18 శతాబ్దిమధ్యమున నున్నట్లు నే నూహించుచున్నాను. ఇంకను మంచెళ్ల వాసుదేవకవి, రమణకవియను నిరువురును వాసిరెడ్డినామ మనవేమారెడ్డివలన వచ్చెనని వ్రాయుట, ఉభయులు మంగళగిరి నృసింహస్వామి కంకితముల నిచ్చుట, ఉభయులు రామలింగప్రభువును బ్రశంసించుట చూడఁగా వీరిరువురు క్రీ. శ. 1758 – 60 వఱకుఁ బాలించిన చినరామలింగన యాస్థానకవులని యీ కాలముననే మొట్టమొదటిసారిగా వాసిరెడ్డినామము కలిగినవిధమును వర్ణించిరని చెప్పవచ్చును.

మఱియు ద్రౌపదీపరిణయము, వాసిరెడ్డీయము, కార్తీకపురాణములను గ్రంథముల రచించిన అమరవాది రామనకవి సత్తెనపల్లి తాలూకా బాలేమఱ్ఱు అగ్రహారమున క్రీ. శ. 1840లో జన్మించి 1918 కాళహస్తినామ సంవత్సర కార్తీక బహుళషష్ఠి దివసమున మరణించెను.[2] ఇతఁడు రచించిన వాసిరెడ్డీయమునుబట్టి యనవేమారెడ్డి యని పేరుగాంచిన "జోధభూపతి" కాలమున సదాశివుఁడను కమ్మ వీరుఁడు పశ్చిమాద్యులగు శత్రురాజుల సైన్యములోని తొమ్మిదిమంది యోధులతో-తులారణమొనర్చెనని శత్రురాజు లోటమి నంగీకరించి యనవేమారెడ్డికిఁ గప్పముగట్టుట కంగీకరించిరనియు, అనవేమారెడ్డి కీవిధంబున రాజరాజను వాసి గలిగించుటచేత సదాశివప్రభునకు వాసిరెడ్డియను బిరుదము గల్గెననియు, ఆ వంశీయులు వాసిరెడ్డి వారైరని యీ దిగువ పద్యముల వలనఁ దెలియుచున్నది.

(2) అమరవాది హనుమచ్ఛాస్త్రిగారు ఎం.ఏ. 1932-33 ఆంధ్రసంచిక పుట79-78.

చం. పెనకువనోర్చి శాత్రవుల బిట్టరిగాపులఁజేసి రాజరా
జనియెడి వాసి, రెడ్డికలరార్చుటఁ దా నల వాసిరెడ్డి నాఁ
దనరె సదాశివప్రభుఁడు ధాత్రిక్రమంబున వాసిరెడ్డివా
రనఁగఁ దదీయ వంశభవు లందఱు విశ్రుతికెక్కి రున్నతిన్.

ఈ రామకవియే ద్రౌపదీ పరిణయమున నిట్లు చెప్పెను.

తే. తిరుగఁబడ్డట్టి పశ్చిమాధిపులస్వభుజ
పటిమ నరిగాపులనొనర్చి వసుధ రాజ
రాజనెడి వాసి-రెడ్డికి నోజ నిలిపె
సారశాలి సదాశివ వీరమౌళి.

తే. వాసి-రెడ్డికి నిలుపుటవలన నాఁటఁ
బట్టి ధాత్రి సదాశివప్రభుని కతని
వంశమునఁ బుట్టువారికి వాసిరెడ్డి
వారనెడు పౌరుషాలయాహ్వాయము గలిగె.

వాసిరెడ్డి వేంకటాద్రినాయనికి - వీరి దత్తపుత్రుఁడగు జగన్నాథబాబు నకు సమకాలీనుఁడైన ములుగు పాపయారాధ్యులవారు (క్రీ.శ. 1756-1846) రచించిన దేవీభాగవతమున నీవిషయము నసలు ప్రస్తావింపనే లేదు. వాసిరెడ్డివారినిగూర్చి యీవిధముగా బ్రశంసించెను.

ఉ. కమ్మకులమ్ము వారి తలకట్టయి బెట్టుగ వాసిరెడ్డి వా
రిమ్మహి నెల్లదేశముల నెన్నికకెక్కి భుజాబలమ్మునం
ద మ్మరుదాత్మజాతులను నబ్బురముం దొరయంగఁ జేయుచున్
గొమ్మల కమ్మవిల్తులన ఘూర్ణిలి రాహవసద్గభీరులై.

వాసిరెడ్డి వేంకటసుబ్బదాసుగారు రచించిన వాసిరెడ్డివంశ చరిత్రములో (1914) వాసిలి నగరమొకటి గలదని దానిని వాసిరెడ్డి కులోద్భవుఁడైన మల్లికార్జునుఁ డేలెనని వీరిది వల్లుట్ల గోత్రమని వ్రాసెను. వాసిరెడ్డి నామ మెట్లుగలిగినదో కవి వివరింపలేదు.

గీ. కలిగి వాసిలిపురము చక్కని ప్రతిష్ఠ
గల్గుపురములలోఁ జాల ఘనతఁగాంచె.

ఉ. ఆపురి వాసిరెడ్డి కులమందు జనించిన మేటి సద్యశో
వ్యాపకుఁ డర్థికల్పకము త్ర్యంబకభక్తుఁడు మల్లికార్జునుం
డేపుగ నేలె నవ్విభుని యేలుబడిం దగి తత్పురంబు ల
క్ష్మీపతియేలు నమ్మధురచెల్వునఁ జెల్వముగాంచె నిచ్చలున్.

ఈ వాసిలినగరము కృష్ణాజిల్లాలోని ముక్త్యాలకు సమీపమునఁ గలదని యొకరును గుంటూరుజిల్లాలోని కొండవీటి సీమలోనిదని యొకరును నెల్లూరుజిల్లాలోనిదని యొకరును వ్రాసిరి. వంశచరిత్రలో–

సీ. నెల్లూరి సీమలో నెలవైన నగరంబు
వాసిలి యనుపేర వసుధగలదు.

అని యున్నది. నానారాజన్య చరిత్రములో వాసివి ముక్త్యాలకు సమీపమున నున్నదని యున్నది. ఏది నిజమో తెలియకున్నది. వాసిలి–వాసివి వేఱువేఱుగాఁ గన్పించుచున్నవి. శ్రీరామ్ వీరబ్రహ్మ కవిగారు తన నానారాజన్య చరిత్రములో (క్రీ.శ. 1918) నిట్లువ్రాసిరి. "పూర్వోక్త వర్ణనంబున కొంకింత వ్యత్యస్తముగల యొక భాగంబున వల్లుట్ల, వాసివి, కలకట్ట అను గ్రామంబులను రమారమి యెనమన్నూరు సంవత్సరముల క్రిందట వేమనృపాలుని యనుగ్రహంబున 'వాసి' యను పిలువఁబడు నొక రాజకుటుంబీకులు స్వాధీనమొనరించుకొనిరి." ఇంకను జౌధభూపతి కథ వ్రాయుచు "సదాశివునిచేఁ జూపఁబడిన యసామాన్య ధైర్యసాహసాదులకుఁగరంబలరి కొన్ని 'మిరాశీ'భూములను జమీలనొసంగి 'భానవశంకర' అను బిరుదముతోను సామజతురంగాది రాజోచిత చిహ్నంబులతోను గౌరవించెను. ఈ విధముగ రెడ్డికుల నాయకుండైన జౌధభూపతికి వాసి గొనివచ్చిన మన సదాశివయ్యగా రంతటనుండి వాసిరెడ్డియను గౌరవమునుగూడ వహింపఁగలిగిరి. కావున నాఁటినుండి నేఁటిదనుక యా

సదాశివయ్యా వంశీకులు[3] వాసిరెడ్డివారని వ్యవహరింపఁ బడుచుండిరి. పై కవులు పండితులు వ్రాసిన విషయముల సత్యాసత్య నిర్ణయమును చారిత్రక దృష్టితోఁ విమర్శనాదృష్టితోఁ బరిశీలించి నిర్ణయమును న్యాయాధీశునివలెఁ జేయవలయును.

చరిత్రలో మనకుఁ బ్రప్రథమముగా వాసిరెడ్డియను నింటిపేరుగల పోతినీఁడు నామము పీఠికాపుర శాసనములో లభ్యమగుచున్నది. ఈయన వాసయప్రభుని తనూజుఁడు. రాజమహేంద్రవరమును పాలించు రెడ్డిరాజులగు కాటయ వేమారెడ్డి, వీరభద్రారెడ్డి యనువారి కాలములో-పోతినీఁడు క్రీ. శ. 1430 ప్రాంతమున నొక సామంతుఁడుగానుండి పీఠికాపుర ప్రాంతమును పాలించెను. శాసనములఁబట్టి చూడఁగానీయన పిఠాపురములోవిష్ణు, సూర్య, విశ్వేశ్వర, గౌరి, కుక్కుటేశ్వరాలయము లను గట్టించెనని వానిలో దేవతాప్రతిష్ఠఁజేసి 4 శాసనములు వ్రాయించి యా ప్రాంతమున 460000లు తాటిచెట్లు నాటించెనని దానివలన మనుజ దేవేంద్రుఁడని ప్రసిద్ధి చెందినట్లు తెలియుచున్నది. శాసన పద్యము :

సీ. నిండె నెవ్వనికీర్తి నిఖిలలోకంబుల
చంద్రికా విస్ఫారసారగరిమ
ఉండె నెవ్వనియింటఁ బుండరీకాక్షుని
ప్రాణవల్లభమైన పద్మనయన
పండె నెవ్వని కృపాపాథోధి నిలయెల్ల
ధాన్యసంపూర్ణవదాన్య యగుచు
మండె నెవ్వని కోపమహిమానిలంబుచే
నరివీరగేహంబు లాక్షణంబ
అనుచుఁ గొనియాడుదురు నిన్ను నఖిల సభల
వేమభూపాల కారుణ్యా విమలపాత్ర
ప్రబలకరతేజ వాసయప్రభుతనూజ
మనుజదేవేంద్ర పోతకుమారచంద్ర.

(3) శ్రీరామ్ వీరబ్రహ్మకవి - నానారాజన్య చరిత్ర - పుట - 47-48

తాటిచెట్లు సమస్త గ్రంథ నిర్మాణమున కుపయోగించునని వాని నభినందించుచు మఱియొక శాసనమును వ్రాయించెను. ఇంకను పోతినీఁడు పిఠాపురములోని కుంతీమాధవస్వామికి లక్ష్మీదేవినగరు కట్టించి దానికి సున్నము వేయించి బృందావనమును వేయించి శాలివాహనశకము 1352 (క్రీ. శ. 1430) లో నొక శాసనమును వ్రాయించెను. ఇవి యన్నియు క్రీ. శ. 1429 సౌమ్యలోను 1430 సాధారణలోను జరిగెను. పోతినీఁడు భార్య పోతసానియని కుమారునిపేరు వేమయ్యయని యీ కుమారుఁడే తన తల్లిపేర బృందావనమును వేయించి శాసనమును వ్రాయించెనని తెలియుచున్నది. ఈ శాసనములన్నియు ముద్రితము లైనవి. ఈ పోతినీఁడు తన కుమారునకు వేమయ్యయను పేరును ప్రభువగు వేమారెడ్డిని బట్టి పెట్టియుండునని కమ్మచరిత్ర కారుఁ డూహించెను. ఇది సరియైన యూహగానే కన్పించుచున్నది.[4] 'రెడ్డిపదముతో జేరియున్న పదిగృహనామములుగూడ రెడ్లప్రభుత్వము బాగుగా మనదేశమున విజృంభించిన కాలములోవారి ననుసరించుటకై యేర్పడినట్లు కన్పించుచున్నది. వాసిరెడ్డి గృహనామము వాసయప్రభుని పేరిట రెడ్లప్రభుత్వములో నేర్పడిన ట్లూహించుట కవకాశము గలదు.' ఇదియు సమంజసముగానున్నది.

వాసిరెడ్డివారికి మూలనగరమగు 'వాసిలి' యొకటి గలదని వంశచరిత్ర తెలుపుచున్నది. దీనివలన 'వాసి' యని యింటిపేరు గలిగినదను సందేహము కలదు. వాసియను రాజకుటుంబము 800 ఏండ్లక్రింద వేమభూపాలుని యనుగ్రహమున వల్లూట్ల, వాసివి, కలకట్ట యను గ్రామముల స్వాధీన మొనర్చుకొనిరని వ్రాయుటచేత నీ వంశీయు లెవ్వరో యన వేమారెడ్డికి రాజమహేంద్రవరము, పిఠాపురము, సింహాచలము మున్నగుచోట్ల జరిగిన యుద్ధములలో సహాయముచేసి యుండవచ్చునని తోఁచుచున్నది. అట్లు సహాయ మొనర్చినవాఁడు వాసివి యను నగరమున నున్న వాసి గృహనామముగల వాసయ ప్రభువై యుండవలెను.

(4) కొత్త భావయ్యచౌదరి. కమ్మవారి చరిత్ర-1 పుట 166.

క్రీ. శ. 1430లో పోతినీఁడు శాసనము లుండుటచేత - అప్పటికాతఁడు 40 ఏండ్లవాఁ డనుకొన్నను ఆతని తండ్రి యనవేమారెడ్డికి (క్రీ. శ. 1368-86) సమకాలీనుఁడై యుండును. వాసయప్రభు తనూజయని సంబోధించుకొనుటచేత - పోతినీఁడు జనకునకే రాచటికము గలిగినట్లు తెలియుచున్నది. కమ్మవారైన వాసయకుఁ దానందిన సాయమునకు ధర్మవేమనయని పేరుగాంచిన అనవేమారెడ్డి యానందించి ప్రాగ్దేశ దిగ్విజయ యాత్రలు పూర్తియైన పిమ్మట వాసిరెడ్డియను బిరుద మొసంగి పిఠాపురప్రాంతమిచ్చి సామంతుడుగా నేలుకొమ్మని కొండ వీటి కేగి యుండవచ్చునని యూహగలుగుచున్నది. అట్లు వాసిరెడ్డి యను పౌరుషనామము సదాశివరాయలకని కవుల గ్రంథములందలి యవతారికలు తెల్పుచున్నవి. కాని 200 ఏండ్ల కాలభేదమునుబట్టి యది సరిగాదని తెల్లమగుచున్నది.

వాసిరెడ్డి బిరుదును వేమారెడ్డి యీయనిచో - కాటయ వేమారెడ్డి కాలమునఁ దప్పక యేర్పడియుండును. కాటయవేమారెడ్డి కొండవీటిరెడ్డి రాజులలో నాల్గవవాఁడగు కుమారగిరిరెడ్డి సమకాలీనుఁడు. కుమారగిరి సోదరీమణియగు మల్లాంబిక భర్తయే కాటయ వేమారెడ్డి. ఈయన కుమార్తెయగు - అనితల్లిని సర్వసేనానియగు- అల్లాడరెడ్డి నలువురకుమారులలో రెండవవాఁడగు వీరభద్రారెడ్డి కిచ్చి వివాహ మొనర్చిరి. కుమారగిరిరెడ్డి క్రీ. శ. 1386లో రాజ్యమునకు రాఁగానే తన కుమారుఁడగు వీరాన్నపోతును - కాటయవేమునితోఁ గూడ - పూర్వదిగ్విజయయాత్ర కనిపెను. రాజమహేంద్రవర, సింహా చల మధ్యప్రదేశమంతయు వారు జయించిరి. తరువాత తూర్పుదేశ మంతటిని కుమారగిరి కాటయవేమున కిచ్చివేసెనని గోత్తరమూఁడి శాస నము తెలుపుచున్నది. క్రీ. శ. 1399లో వీరాన్నపోతు చనిపోవుటచే నితఁడే రాజాయెను. ఈవిధముగాఁ గాటయవేమన (క్రీ. శ. 1400-16) రాజమహేంద్రవర రాజ్యము నేలెను. క్రీ. శ. 1416 నుండి ప్రౌఢ దేవరాయల దండయాత్ర క్రీ. శ. 1444 వఱకు - అని తల్లి సతి

మున భర్తయగు వీరభద్రారెడ్డి వీరికి సాయముగా సోదరుఁడగు వేమా రెడ్డి పాలింపసాగిరి.

కాటయ వేమారెడ్డి కాలమున – కమ్మవారికి 'జమీందారీ' యొసంగుచుండిరని "కైఫీయతులు" తెలుపుచున్నవి. సర్వవరము కైఫీయతులో :– "కాటయవేమారెడ్డిగారి యేలుబడిలోను ప్రోలు నాడు, కాకినాడ, సెలపాకనాడు – ఈ మూడును మట్టుపల్లివారు – అనే కమ్మవారికి జమీందారీ ఖాయము చేసినందున వారికింద జరుగు తుండేది. అప్పుడు పల్లూరుగ్రామము ప్రోలునాడు సీమలో చెల్లుతూ వుండేది. తరువాతను మట్టుపల్లివారు వారిలో వారికి విరోధమువచ్చి యేడుగురు అన్నదమ్ములు కత్తులతో నరుకులాడి చచ్చిపోయినారు. తరువాతను పోగా మిగిలినవారివల్ల తాలూకాపని నిర్వాహకము కాక పోయి వున్నందువల్లనూ, వారికి అక్కర లేకుండాచేసి "చిట్నీడి" వారు అనే వెలమవారికి పైనవ్రాసిన కాకినాడ, సెలపాకనాడు, ప్రోలునాడు ఈ మూడు సీమలను జమీందారుగారు కాయముచేసి చిట్నీడి ధర్మా రాయనింగారి కిచ్చినారు.

ఇంకను త్రిలింగ మధ్యస్థమైవుండే ఆంధ్రదేశమందు అఖండ గౌతమీ మహానదికి పూర్వభాగమందు వుండే ప్రోలునాడు, కాకినాడ, సెలపాకనాడు – ఈమూడు నాడులున్ను వంటిపల్లివారు అనే కమ్మ వారికి జమీందారీగా నడుస్తూ వుండేది. రెడ్డివారు వేమారెడ్డిగారి నాడు వంటిపల్లివారు ఋజువుతో రాకపోయినందున వారిజమీ తీసివేసి చిట్నీడి వారనే వెలమవారికి సదరహి మూడునాడులున్ను జమీయిచ్చి నారు"[5] అని యున్నది.

అనవేమారెడ్డి తరువాత అనపోతారెడ్డి కుమారుడగు కుమార గిరిరెడ్డి క్రీ.శ.1386–1402 వఱకు రాజ్యపాలన మొనర్చెను. ఇతనికిమంత్రి

(5) L. R. 19 – సర్వవరము కైఫీయతు

గను, సర్వసేనాధిపతిగను - కాటయవేమారెడ్డి యుండెను. తూర్పు దేశమున నెదురు తిరిగిన పాలకుల పీఁచ మణఁచెను. ఈ సమయమున వాసయ సహాయపడుటచేత వీనికిఁ గాటయవేమారెడ్డి వాసిరెడ్డియని బిరుదొసంగి పీఠికాపుర ప్రాంతమునఁ గొంత భూభాగ మొసంగి సామంతుఁడుగా నుండఁగోరి యుండవచ్చును. కవీశ్వరు లే వేమారెడ్డియో యెఱుంగక యనవేమారెడ్డియే వాసిరెడ్డియను బిరుద మొసంగెనని వ్రాసియుందురు; లేక యదియే సత్యము కావచ్చును. మొత్తముమీఁద 14-వ శతాబ్దాంతమున వాసిరెడ్డినామ మావిర్భవించెనని చెప్ప వచ్చును. ఈ వంశమువారు గోదావరి జిల్లానుండి కృష్ణాజిల్లాకు - అట నుండి గుంటూరుజిల్లాకు వ్యాపించిరి. బ్రాహ్మణులగు మానూరివారు నందిగామ సీమనుండి తమకు సాయముగ బలము కలిగించు నిమిత్తము వాసిరెడ్డివారిని నందిగామసీమనుండి గైకొని వచ్చిరని, వారికి సైత మొకవంతు కొండవీటిసీమ, పంపిణిలో వచ్చినదని, రేపల్లె 'కైఫీయతు' స్పష్టముగాఁ దెల్పుచున్నది.[6]

పీఠికాపుర ప్రాంతములనుండి వాసిరెడ్డి వాసయ, పోతినీఁడు, వేమయ సంతతులవారు శతాబ్దికాలము (1500-1600) మధ్యకాలములో నందిగామసీమకుఁ జేరియుండవచ్చును. ఇంకను - కొండవీటి "కైఫీయతు"లో సైతము కొండవీటిసీమను మూఁడువంతులు చేసి యొకవంతు నందిగామనుండి తెచ్చిన వాసిరెడ్డివారి కిచ్చిరని యుండుటచే నందిగామనుండి వీరు కొండవీటిసీమకుఁ జేరియుండిరని స్పష్టమగుచున్నది.[6-A]

---

(6) L. R. 5 రేపల్లె కైఫీయతు.

6-A) L. R. 5 కొండవీటి కైఫీయతు.

వాసిరెడ్డి వీరుల, వీరాంగనల చరిత్ర

మల్లికార్జునరాయలు :

వాసిరెడ్డి పోతినీని కుమారుఁడగు వేమయ తరువాత వాసిరెడ్డి మల్లికార్జునరాయల కాలమువఱకొక శతాబ్దికాలము వీరిచరిత్ర మరుగునఁ బడిపోయినది. వాసిలి నగరపాలకుఁడగు మల్లికార్జునరాయలకు హైదరజంగుకు జరిగిన యుద్ధము వంశచరిత్రలో వర్ణింపఁ బడినది. ఈ మల్లికార్జునరాయలు కర్ణాటకరాజుల కాలములో విఖ్యాతిగాంచిన రావెళ్లవారికన్యను వివాహమాడెనని తిరిగి యీయన కుమార్తెను రావెళ్ల మల్లనాయని కిచ్చి పెండ్లి చేసెనని వంశచరిత్ర తెల్పును.

తే. ఘనత రావెళ్లవారింట జననమంది
నట్టిమానిని మనరాజు నను(గుజెలియ
యై యరుంధతియో యన నన్నివిధుల
నిహపరంబుల సత్కీర్తి నేఁపుమీఱె.

ఆంధ్రదేశాధీశ్వరుని స్యాలకుఁడు రావెళ్ల మల్లానాయఁడని యుండుటచే నితని యల్లుఁడని తెలియుచున్నది. మల్లికార్జునరాయల మంత్రి గోవింద రావని, సేనానాయకుఁడు భీమసింగని వంశచరిత్రలో నున్నది.

సీ. దరికొండపేటకి దక్షుఁడై విలసిల్లు
నలవాసిరెడ్డి మల్లయవిభుండు

అని చాటువులలో నుండుటచే నితఁడే వాసిరెడ్డి మల్లికార్జునరాయలని యూహింపఁదగును. కృష్ణరాయల కాలములో నాయనక్రిందఁ బాలె గాండ్రుగాఁ గమ్మవారనేకులు గలరు. ఆ కాలమునఁ బులివర్తి సీమను సూర్యదేవర తిమ్మానాయఁడు తరువాత నెట్టిన పెమ్మట ముసలయ నాయకుఁడు పాలించిరి. మల్లికార్జునరాయలు సైత మొక సామంతుఁ డుగా నుండి పాలించెను. రావెళ్లవారు, పెమ్మసానివారు కూడ సేనా నాయకులు, పాలెగాండ్రై విధేయులై పాలించిరి. రాయలకుఁ గమ్మ వారియం దభిమానముగా నుండుటకుఁ గారణము తన తల్లి నాగలాదేవి కమ్మవంశోద్భవ యగుటయే కావచ్చునని కొందఱి యూహ.

సీ. సీకట కర్ణాట సింహాసనంబును
నెల్లగా రావెళ్ల మల్లఘనుఁడు

అని చాటువులలోఁ జేర్గొంచిన రావెళ్ల మల్లభూపాలుఁడు (వీరమల్ల భూపతి) నరసరాయల, వీరనరసింహరాయల, కృష్ణదేవరాయల కాల ములో (క్రీ. శ. 1495-1530) వారికి సేనాధిపతిగా, సామంతుఁడుగా నుండెను. 'రాబర్టు స్యూయల్' రావెళ్ల మల్లపనాయకుని వర్ణించెను. ఇతఁడు కృష్ణ దేవరాయల సేనానాయకుఁడు. కుందూరి ఈశ్వరదత్తు గారు– "రావెళ్లవారు విజయనగర సాళ్వ, తుళువ, ఆర్వీటి వంశాధిపుల సామంతులుగా నుండిరి. పద్య బాలభాగవతమునుబట్టి పాపనృపతి తండ్రి తిప్ప భూపాలుఁడు గజపతి దళములతో యుద్ధమొనర్చెనని మల్ల భూరమణుఁడు కుతుబ్ శాహి బలమును జెండాడెనని తెలియుచున్నది. మల్లభూపతి పోరాడినది బహుమనీసుల్తాను సామంతుఁడగు కుతుబ్ షా, లేక 'కుతుబ్ ఉల్ ముల్కు'తో నై యుండును అని వ్రాసిరి."[7]

ఈ యుద్ధము గుడిపాటి చెంగట జరిగెనని సౌగంధిక ప్రసవాప హరణ మిాప్రక్క ద్విపదలోఁ దెలుపుచున్నదని దత్తుగారు వ్రాసిరి.

(7) కుందూరి ఈశ్వరదత్తు. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక. 25-సం. 6-సం.

ద్విపద. కొమరొంద గుడిపాటి కోటచెంగటను
కుతలాధిపతులెల్లఁ గొనియాడిమెచ్చ
కుతుబుశాహిబలంబు గోరించి నరకి
పెల్లురాయలవల్ల బిరుదమ్ము లెల్లఁ గైకొని...

అని యుండుటవలన రాయలీతని కనేకములైన బిరుదము లొసంగెనని తెలియుచున్నది.

బహమనీరాజులలోఁ దుదివాఁడగు మహమ్మదుషా యసమర్థుఁడగుటచే రాజ్యము విచ్ఛిన్నమై యైదు భాగము లాయెను. అందు సుల్తాను కులికుతుబ్ షా I గోల్కొండరాజ్య సంస్థాపకుఁడై క్రీ. శ. 1518-1543 వఱకుఁ బాలించెను. ఇతఁడు మొదట క్రీ. శ. 1495-1512 వఱకు సామంతుడుగా నుండి తరువాత స్వతంత్రుఁడాయెను. అట్లే ఆదిల్ షాహివంశము బీజపూరులో క్రీ. శ. 1484 లోను ఖాసిం బారిదుచేత బీడరురాజ్యమును క్రీ. శ. 1526లో నేర్పడెను. ఈముగ్గురితో నరసింహరాయలకు, నరసరాయలకు, వీరనరసింహరాయలకు యుద్ధ మెడతెరపి లేక యుండెను. ఇవి క్రీ. శ. 1489, 1493లోను పిమ్మటను జరిగిన యాధారములు గలవు. తుదియుద్ధము కృష్ణరాయల యవసాన కాలమునఁ గూడ జరిగెను. క్రీ. శ. 1530లో మరణించిన కృష్ణరాయల కంటె మూఁడేండ్లు ముందు మల్లభూపతి మరణించుటవలన వీని మరణము 1527లోనై యుండవచ్చును.

హైదరజంగు కుమారుఁడు జంగుబహదూరు రావెళ్ల మల్లానాయనితో దార్కొనెనని యాయన సిద్దీలు మొదలగు యోధులతో యుద్ధముచేయుచుండఁ గదనంబున మృతిచెందెనని వాసిరెడ్డి వంశచరిత్రలో నున్నది. ఈ యుద్ధములో రావెళ్ల మల్లన్న మరణించుట నిశ్చయము. వాసిరెడ్డి మల్లికార్జునరాయలకుఁ దురుష్క ప్రభువగు హైదరు జంగునకుఁ గప్పములు చెల్లించు విషయమున వివాదముగల్గి యది యుద్ధ రూపము దాల్చియుండవచ్చును. ఈ హైదరుజంగు కులికుతుబుషా

(క్రీ. శ. 1518 - 1543) సేనాధిపతియై యుండనోపును. ఈ యుద్ధమున హైదరుజంగు, వాసిరెడ్డి మల్లికార్జునుఁడు వీరియల్లుఁడగు రావెళ్లమల్లన్న మడిసిరి. కనుక మల్లికార్జునుఁడు క్రీ. శ. 1500-27 మధ్యకాలములో వాసిలి రాజధానిగా రాజ్యముచేసి యుండవలెను. కృష్ణదేవరాయలు కూడ (క్రీ. శ. 1509-1530) అప్పటివాఁడేకదా!

రావెళ్ల మల్లానాయఁడు భక్తుఁడనియుఁ దెలియుచున్నది. కాళహస్తి ప్రాంతమున నున్న కళుబాకోట 'కైఫీయతు'ను బట్టి యచటి దేవాలయమునఁ బూజా పునస్సంస్కారములు-50, 60 సంవత్సరముల నుండి నిలిచిపోయెనని యీవల రావెళ్ల మల్లానాయని ప్రభుత్వములో సంసారులను విస్తారముగాఁ జేర్చి రావెళ్ల తిమ్మానాయనింగారు కోటకు దూర్పునఁ దిమ్మానాయని పాలెమను దానినిగట్టించి సంతకాళహస్తిలో నీశ్వరుఁడను నామకరణ మొనర్చి ప్రతిష్ట జేసినాఁడని తెలియును.[8]

వాసిరెడ్డిమల్లికార్జునరాయలు యుద్ధములోమరణించుట నిశ్చయమని తలంచి తన మరణానంతరము జీవితం బెట్లో గడుపుకొనుమని ధర్మపత్నితోఁ జెప్పఁగా నామె, అట్టి దురదృష్టసంఘటనము జరిగినచోఁ బరుల పడిపంచలనిలువక ఖడ్గధారతోఁ బ్రాణంబు వీడెదనని భర్తతోఁ జెప్పి, దుఃఖవార్త విన్నంతనే యా మానవతీశిరోమణి పతియనుజ్ఞ మనమ్మునఁదలంచి ఖడ్గముతో మేనిని ఛేదించుకొని యసువుల వీడెను. అవసానదశలో రానున్న యుపద్రవమునెఱిఁగి రెండేండ్ల యీడుగల సదాశివరాయలను లక్ష్మియను దాసికప్పగించి నూతక్కికిఁ జేర్చుమని కోరెను. ఆమెయు వల్లెయని యట్లే యొనర్చెను. క్రీ. శ. 1579లో రాయరావు, హైదరుఖానులు కొండవీటిపై దండెత్తినపుడు వాసిరెడ్డి మల్లికార్జునుని, రావెళ్ల మల్లానాయనిని జంపిరని గుంటూరుమండల సర్వస్వములో శ్రీ కొత్త భావయ్యచౌదరిగారు వ్రాసిరి. కాని క్రీ. శ. 1579 నాఁటికి రావెళ్లవారిలో మల్లభూపాలుఁ డెవ్వరు లేనందున యీయూహ సిరా

(8) L. R. Vol-41 P. 171

ధారము. వంశచరిత్రలోని హైదరుజంగును హైదరుఖానని భ్రమపడి యుందురు. తాళికోట యుద్ధానంతరము నఱకు (1564) వారు జీవించిన యాధారములు లభింపలేదు. రాయరావు దండెత్తినది కొండవీటి సీమ పైకేఁగాని నెల్లూరుజిల్లాలోని వాసిలి నగరముపైకేఁగాదు. కనుక వారి యూహ సరికాదు.

వాసిరెడ్డి సదాశివప్రభువు :

సదాశివరాయని, లక్ష్మమ్మయను దాసి యేడేండ్లనఱకుఁ బెంచెనని తరువాత నూతక్కి ప్రభువగు కొండాలి రామభూపతి కప్పగించెనని యాయన విద్యాబుద్ధులఁ గఱపించి తన కుమార్తె నిచ్చి వివాహమొన ర్చెనని యీయనకు మల్లికార్జునుఁడను సుతుఁడు పుట్టెనని యాయనకు-చావవారికన్య నీయగా నలువురు పుత్రులు కల్గిరని వంశచరిత్ర చెప్పు చున్నది. క్రీ. శ. 1527లో మల్లికార్జున ప్రభువు మరణించుట - అప్ప టికి సదాశివరాయలు రెండేండ్ల బాలకుడగుటచే నితని జననము 1525 అగుట నిశ్చయము. ఇతని కేడుతరముల తరువాతనున్న వీరపనీఁడు క్రీ. శ. 1670 లో గోల్కొండకేగి నవాబుకడ నందిగామ పరగణాకంత టికి దేశముఖుగా నుండునట్లు సనదును వ్రాయించి తెచ్చుకొనెను.[9] దీనినిబట్టి యేడుతరముల వెనుకకు లెక్కించినను క్రీ. శ. 1550 ప్రాంత మున సదాశివనాయఁ డున్నట్లు తెలిసికొనవచ్చును. అళియరామ రాయల కాలమున నితఁడు జీవించియుండెను.

ఈ సదాశివనాయనికి "ప్రౌఢభూపతి" యని పేర్గాంచిన యన వేమారెడ్డి వాసిరెడ్డియను బిరుదునిచ్చి పెక్కుమర్యాదలు చేసెనని

(9) G. Mackenzei — K. D. M. — P. 307. "The ancestor of the family Vasireddi Veerappa Naidu, in the year 1670 obtained from the king of Golconda a sanad, appointing him Desamukh of the Pargana of Nandigama."

రాజ్యమొసంగెనని చెప్పుట చారిత్రక సత్యము కాఁజాలదు. ఉభయులకుఁ గాలభేదము రెండువందల సంవత్సరములున్నవి. అనవేమారెడ్డి గో యీ బిరుదము నిచ్చినది రూఢియైన నది వాసయప్రభునకై యుండవలెను. లేదా మఱియొక రెడ్డిరాజైనచో నతఁడు కాటయ వేమారెడ్డియై యుండవలెను. సదాశివనాయని కిచ్చుట యసంభవము. అంతకుఁ బూర్వమే వాసిరెడ్డి గృహనామము కలదని తేల్చితిని. సదాశివనాయని చరిత్రను వాసిరెడ్డీయము, ద్రౌపదీ పరిణయములలో రామకవి మఱియొక రీతి వ్రాసెను. వీనినిబట్టి సదాశివనాయఁడను కమ్మవీరుఁడనవేమారెడ్డి కాలమునఁ గలఁడని – అతనిని బిలిపించి వీరవిద్యలఁ బరీక్షించి బహూకరించి సైన్యాధిపత్య మొసంగెననియుఁ బశ్చిమాంధ్ర పతులు ప్రతివత్సరమిచ్చు సుంకమీయక మిన్నకుండుటచే ననేక పర్యాయములు యుద్ధమొనర్చుచుండెననియు దానివలన ధన సైన్యములు నశించుటచే నుభయులు తులారణం బొనర్చి జయంబును నిశ్చయింపఁ దలఁచిరనియు నప్పుడు సదాశివనాయఁడు తలపడి వేమారెడ్డి పక్షమున ముందుకు వచ్చినరుసగాఁ డొమ్మిదిమంది ప్రతిపక్షనాయకులఁ దునుమాడఁగాఁ బశ్చిమాధీశులు దమ యోటమి నంగీకరించి కప్పముగట్టుట కొప్పుకొనిరనియు వేమారెడ్డి సదాశివుని దోఃపరాక్రమమునుగాంచి యానందించి ద్రావిడదేశములోని కొంత రాజ్యము నేలుకొమ్మని వాసిరెడ్డియను బిరుదునిచ్చి పంపెననియు నంతట వాని శత్రువర్గము పగఁబట్టి యందఱేకమై యొకరేయి నిద్రఁ గూరిన కుటుంబమునెల్ల నిర్దాక్షిణ్యముగ వధించిరని శ్రీగిరి మల్లికార్జునుఁడను రెండేండ్ల వాఁడు మాత్రము తత్పూర్వమే తల్లితో మాతామహుల యింటికేఁగనని భర్తృవియోగ సంతాపంబున నామె సహగమనంబు చేయ నిశ్చయించి బిడ్డను దనకుఁ బ్రాణసమానురాలయిన బ్రాహ్మణ స్త్రీకి ధన కనకవస్తువులతో నప్పగించుచు ద్రోహము చేయకుండుటకు వాగ్దానము

గైకొని యామె సహగమన మాయెనని - ఆబిడ్డ నూతక్కిలోఁ బెరిగెనని, ఆ వంశీయు లెల్లరు వాసిరెడ్డి వారైరని తెలియుచున్నది.

రామకవి ద్రౌపదీపరిణయములో—

మ. మఱి మున్నుర్వి భరించినట్టి యనవేమస్వామిలోనైన లా
వరి రెడ్లందఱు గృష్ణరాయముఖ కర్ణాటక్షమానాథు లం
దఱు పాద్షా మొదలైన ఖానులు దమున్సన్మానముం జేయ శ్రీ
కరమై వాసికి నెక్కి రాద్యులగు వారివ్వాసిరెడ్డ్యన్వయుల్.

ఈ రామకవి వాసిరెడ్డీయములో

మ. అనవేమాధిపుఁడా సదాశివుని శౌర్యస్ఫూర్తికిన్మెచ్చి పె
ల్చన నవ్విక్రమశాలికిం ద్రవిడదేశంబందునుం గొంత సీ
మ నవీనంబుగఁ గప్పమేర్పఱిచి సామ్రాజ్యమ్ము గావించుకొ
మ్మనుచున్ సమ్మతిఁ బారితోషికముగా నర్పించె నేర్పాటుగన్.

సదాశివనాయనికి బసవశంకరబిరుదము, తాడికొండ నూతక్కి చౌదరి మిరాశీల ననుగ్రహించి వాసిరెడ్డియను బిరుదు నొసంగెనని వాసిరెడ్డి వేంకటాద్రీంద్ర చరిత్రమున నున్నది. చౌదరి బిరుదము క్రీ. శ. 1580 నుండి రాయరావుతో నారంభమైనది. క్రీ. శ. 1550లో సదాశివుఁ డుండుటచే నిది సరికాదని చెప్పవచ్చును. కృష్ణరాయలకు సమకాలీనుఁడగు వాసిరెడ్డి మల్లికార్జునుఁడు రాయలవద్ద సన్మానము లందుకొని యుండవచ్చును గాని యనవేమారెడ్డివలన సన్మానము లందుకొనుట, ద్రవిడదేశములోఁ గొంత సీమ నేలుకొమ్మని యిచ్చుట మొదలగునవి యుభయుల కాలభేదమును బట్టి సరికాదని తలంపవచ్చును. వంశచరిత్రకు రామనకవివ్రాఁతకును భేదము గలదు.

వంశచరిత్ర :

వాసిరెడ్డి వేంకటసుబ్బదాసు

మల్లికార్జునరాయలు హైదరు జంగుతో జరిగిన యుద్ధమున మరణించెనని భార్య రెండేండ్ల కుమారుని సదాశివుని దాసితో నూతక్కికంపెనని యచట బాలుఁడు పెద్దవాఁ డాయెనని యున్నది.

ద్రౌపదీ పరిణయకర్త :

అమరవాది రామకవి

తులారణంబున సదాశివుఁడు శత్రుల వధించెనని. అనవేమన మెచ్చి వాసిరెడ్డియను బిరుదునిచ్చి కొంత రాజ్యమిచ్చి పంపెనని యారాత్రి శత్రువులతని వధించిరని యతని కుమారుఁ డంతకుఁ బూర్వమే తల్లితో నూతక్కిలో మాతా మహునియింట నుండెనని యామె సహగమనము చేయుచు నొక బ్రాహ్మణ స్త్రీ కొసఁగెనని యీయనయే మల్లికార్జునుఁడని యున్నది —

ఇందేది నిజమో తెలిసికొనుట కవకాశము చిక్కలేదు. కర్ణాటక ప్రభువగు సదాశివరాయలు (క్రీ. శ. 1542–64) వాసిరెడ్డి సదాశివరాయలొకేకాలమున (1545–70) నున్నట్లు కాన్పించుచున్నది. గుళ్లం తాలూకా చిప్పగిరి కైఫీయతులో రాజుపేరు సదాశివరాయలని శా. శ. 1445 (క్రీ. శ. 1523) లో వీని పరిపాలనమని యున్నది. ఈ కాలము సరికాదని తోఁచుచున్నది. పాటుమంచాల గ్రామ కైఫీయతునుబట్టి (L. R. 15 P. 436) సదాశివరాయల కాలమున శా.శ. 1480 (క్రీ. శ. 1558)లో యంబెరుమానారు జియ్యరుగారు కలరని యుండుటచేత నితి కర్ణాటక రాజునకు సంబంధించినదని చెప్పవచ్చును. సదాశివుని కాలమున స్థలాధికారి దేవాభక్తుని కొండన్నగారని యితఁడు శా. శ. 1475 పరీధావి సంవత్సర ఫాల్గుణ శుద్ధ దశమీ శుక్రవారము (క్రీ. శ. 1553 మార్చి) కుమారస్వామిని బ్రతిష్ఠచేసెనని S. I. I. VI. No. 105 శాసనములలోనున్న విషయము చేబ్రోలు కైఫీయతులోఁ (L. R. 19-P. 458)

గూడ నున్నది. స్థలాధికారి యని యుండుటచేత నప్పటికి చౌదరీ యుద్యోగము లేర్పడలేదనుట స్పష్టము. ఇతని కాలములోనే తాళికోట యుద్ధము జరిగెను. (1564) ఆ కాలమున గోల్కొండ నవాబు ఇబ్రహీము కులికుతుబుషాIV క్రీ. శ. 1550–80 పాలన చేయుచుండెను. ఈయనకే ఇభరాముమల్కు, ఇబ్రహీము మల్కు, ఇభరామ్‌షా, ఇబ్రహీము, మల్కిభరామను పేరులు గలవు.

వాసిరెడ్డి వీరపనాయుఁడు - తత్సంతతి

వంశచరిత్రనుబట్టి సదాశివనాయని వంశవృక్ష మిట్లున్నది. తరమునకు 15 ఏండ్లు చరిత్రకారులు వేయుచుందురు.

సదాశివరాయలు – క్రీ. శ. 1550

|

శ్రీగిరి మల్లికార్జునరాయలు – క్రీ. శ. 1565

శ్రీశైలపతి 1580	మల్లికార్జునుఁడు	సదాశివుఁడు	గంగాధరుఁడు

శ్రీశైలపతి 1580

భార్య కట్టా శ్యామలాంబ

|

వేంకటాద్రి క్రీ. శ. 1595

గంగినీఁడు (మోవులూరు) 1610	మాదన (తాడిగుమ్మ)	వేంకటాద్రి (పల్లగిరి)	గురవయ్య (పోపూరు)	వీరపనీఁడు (నందిగామ) 1620

ఈ యైదుగు రైదుచోట్ల గ్రామపాలకులై యుండిరి. సదాశివుని వంశీయులలో నొకఁడగు మాదినీఁడు, ఆత్మకూరు, నిడమఱ్ఱు వంటులకు లింగినీఁడు తాడికొండ వంటుకు చౌదరులైరి. సదాశివున కైదు తరముల

తరువాత చౌదరి యుద్యోగము లభించుట వలన నప్పటికిఁ గొండవీడును ముస్లిములు పాలించుచుండిరని చెప్పవచ్చును.

ఇబ్రహీము కులికుతుబుషాIV కాలమున (క్రీ. శ. 1550-1580) తాళికోట యుద్ధము జరిగెను. అళియరామరాయల మీఁదకు - పంచ పాదషాహీలు క్రీ. శ. 1564 రక్తాక్షిలో వచ్చి యోడించిరని అల్లిదొన గ్రామ కైఫీయతు దెలుపుచున్నది.[10] గండికోట కైఫీయతులో - "కృష్ణరాయల అల్లుడు అళియరామరాజు అధికారదక్షుండై ఉండి శా. శ. 1486 [క్రీ. శ. 1564 డిసెంబరు 25 రక్తాక్షిసంవత్సరం] ఈ రాయలకు కరభారం ఇస్తున్న 'బీజాపురం, బిదర్, దౌలతాబాదు, అహమ్మద్ నగర్ మొదలగు పంచపాదషాలు దక్కనువారు ఏకస్థులై అళియ రామరాజుతో కృష్ణాతీరమందున్న రాక్షస తంగడి అనే గ్రామంవద్ద యుద్ధంచేసి అళియరామరాజును దండుతో కూడా వధించి పైన వ్రాసిన పంచపాదుషాహీలువిజయనగరానికేగి రాయలవారికచేరిన్ని పట్ణమున్ను, దేవాలయములున్ను కాలపెట్టి దేశమంతా దోచుకున్నారు. అప్పట్లో సదాశివరాయలు తురకాణ్యంలో కొన్ని సంవత్సరములు తనదేశంలో ప్రభుత్వం" చేసినట్లు శిలాశాసనము లున్నవి.[11]

రాక్షస తంగడి యుద్ధమైన వెంటనే ముస్లిములు కొండవీటిరాజ్యము ను స్వాధీన పఱుచుకొనలేదు. నాదెండ్ల సముతు ఉప్పలపాడు కైఫీయతునుబట్టి - ఇభరామ్ పాదుషా శా. శ. 1502 (క్రీ. శ. 1580) లో కొండవీటి దుర్గమును గైకొనెనని యపుడు శ్రీరంగరాయలు పాలనలో నుండెననియుఁ దెలియుచున్నది.[12] వినుకొండ కైఫీయతులోఁ గూడ శా. శ. 1502 న ఇభరామ్ పాదుషా శ్రీరంగరాయలను జయించెనని యున్నది.[13] ఇడుపులపాడు కైఫీయతులో - కొండవీటి గోపీనాథ

(10) L. R. I. P - 5 అల్లిదొన గ్రామ కైఫీయతు (11) L. R. 15. P-137 గండికోట కైఫీయతు (12) L. R. 60. ఉప్పలపాడు కైఫీయతు (13) L. R. 60. వినుకొండ కైఫీయతు

పట్టణమునకుఁ బ్రతినామధేయంబైన ముర్తుజాన్నగరానకు శా. శ. 1502 విక్రమ చైత్ర బహుళ చతుర్దశీ భౌమవారమున – ఇభరామ్ పాదుషా కొండవీటిని సాధించెనని యుండుటచేత క్రీ. శ. 1580 ఏప్రియలు మాసాంతమున స్వాధీనపఱుచుకొనెనని తెలియుచున్నది.[14] రాయరావను మహారాష్ట్ర బ్రాహ్మణుఁడు ఇబ్రహీము కులిసేనానియని శా. శ. 1502 విక్రమ వైశాఖ శుద్ధపంచమిని (క్రీ. శ. 1580 మే) కొండవీటి ప్రభువైన వెలుగోటితిమ్మన్న లంచము పుచ్చుకొని రాయరావుకు లోపడి తాళపుచెవులిచ్చి పోయెనని కొండవీటి కైఫీయతు లోనున్నది.[15] విద్యపూడి కైఫీయతునుబట్టి మల్కిభరాము పాదుషా వారి తరపున రాయరావును సర్దారు లష్కరుతోడ వచ్చి కొండవీటి ఖిల్లా బాజీమీదఁ బుచ్చుకొని యక్కడ దాణ్యాముమీఁద నిలిచి దుర్గము మీఁద ఫిరంగులు కాల్చుఫిరంగిదారులకు రోజాహా క్రింద విద్యపూడి జాగీరు నిచ్చినాఁడని[16] యున్నది. భట్ల అన్నవరము (నాదెండ్ల తాలూకా) కైఫీయతును బట్టి చూడఁగా శా. శ. 1502 మల్కిభరాము శ్రీరంగరాయల జయించి దేశముఖు దేశపాండ్యాలు బారాముఖ సద్దీలు హోదాలు నిర్ణయించి నాదెండ్లసముతు, సముతు చౌదర్లు దేశపాండ్యాలు, అమీలు పరముగా – అమానీమామ్లియతు జరిగించుకొనిరని యుండుటచేత దేశముఖు, దేశపాండ్యాలు, బారాముఖసద్దీలు చౌదర్లు, అమీలు మున్నగునవి క్రీ. శ. 1580 నుండి రాయరావు కొండవీటిని జయించినప్పటినుండి యుండినవనుట స్పష్టము.[17] కమ్మ చరిత్రకారుఁడు వీనిని షాజహాను కాలము (క్రీ. శ. 1628 – 56) నుండి యేర్పడినవనుట సరికాదని తలంచుచున్నాను. కొండవీటి దుర్గమును మల్కిభరాము స్వాధీనపఱుచుకొన్న వృత్తాంతము చాటువులలో సైతమున్నది.

---

(14) L. R. 48 ఇడుపుల పాడు కైఫీయతు (15) L. R. 57 కొండవీటి కైఫీయతు (16) L. R. 5 విద్యపూడి కైఫీయతు (17) L R. భట్ల అన్నవరము కైఫీయతు

ఉ. ఘాటిగ నేగి యుద్దగిరి దుర్గము నిర్జించి వేంకటరాజుఁ దోలియుం
గోటల లగ్గపట్టి వినుకొండయు బెల్లముకొండ తంగెడల్
పాటిమెయిన్ హరించి మఱి బల్మిని గైకొనెఁ గొండవీడు క
ర్ణాటకరాజధాని నిభరాముఁడు బాహుబలమ్ము మీఱఁగన్.

ఈ ప్రకారము క్రీ. శ. 1580 మే నెలలో రాయరావు కొండవీటిని స్వాధీన మొనర్చుకొని 544 గ్రామములు గల కొండవీటి సర్కారును 14 సముతులు చేసి చౌదరి మున్నగు ఉద్యోగము లేర్పాటు చేసెనని కైఫీయతులు తెల్పుచున్నవి.

వాసిరెడ్డి వారికిఁ గూడ – చౌదరి – ఉద్యోగములు క్రీ. శ. 1610 ప్రాంతమునుండి యారంభమైనట్లు కాన్పించు చున్నది. ఈ కాలమున గోల్కొండ నవాబులు మహమ్మదు కుతుబుషా VI క్రీ. శ. 1612–26. అబ్దుల్లా కుతుబుషా VII క్రీ. శ. 1626–72 పాలించు చుండిరి. వంశ వృక్షములోని నందిగామ ప్రభుఁడగు వీరపనేనికి వేంకటాద్రి గలిగెను. ఈయనకు 1. వీరపనీఁడు 2. చినవీరన్న 3. బెజ్జనీఁడను ముప్వురు కుమారులు గల్గిరి. ఇందు జ్యేష్ఠుఁడగు వీరపనీఁడు కట్టా నారసింహుని కుమార్తెలగు పెద్దవెంగమ్మ, చినవెంగమ్మలను బెండ్లాడెను. పెద్ద భార్యవలన 1. వెంకటాద్రి 2. బెజ్జనీఁడు 3. రామచంద్రుఁడు గల్గిరి. చిన్నభార్యవలన 1. రామన్న 2. రాఘవనాయుఁడు 3. చంద్రమౌళి గల్గిరి. కృష్ణామాహాత్మ్యములో భార్యపేరు భవానీదేవి యని యున్నది. వీరపనీఁడు 1670–లో గోల్కొండ నవాబుకడ అబ్దుల్లా కుతుబుషా VII (1626 – 72) నందిగామ పరగణాకు దేశముఖు పదవినందినట్లు కృష్ణాజిల్లా మాన్యూయల్ రచయిత వ్రాసెను. పాపయారాధ్యులవారు దేవీభాగవతములో – "కట్టావారికి నల్లుఁడయ్యె" ననియు "సాధించి నాఁడు విశ్వఖ్యాతముగ జమీందారీ విపక్షబృందములు చెదర" ననియు వ్రాయుట "సురరాజ" "రాజరాజ" అను పేర్లుంచుట వలన జమీందారు, దేశముఖు పదవులు లభ్యమైనట్లు స్పష్టము. ఇతనికి

రామన్న, రాఘువయ్య, చంద్రమౌళులు గల్గి యుండుటవలన వీరపనీఁడే యతఁడనుటలో సందియము లేదు. రామన ద్రౌపదీపరిణయములో-

తే. గడిది గడి దుర్గ గండర గండ సమర
విహరణ కిరీటి మన్నె హంవీర మన్నె
రాయముఖ భూరి బిరుదాంక గేయమానుఁ
డగుచు వీరపనీఁడేలె నవని తలము. 1-ఆ. 64-ప.

కం. లే రీతని పాటి జమీం
దారుల నిసుబాలు మెచ్చఁ దగ వేమరక
వీరపనీఁడు ప్రభుత్వముఁ
బ్రారూఢింజేసె ముస్తుఫా న్నగరెల్లన్. 1-ఆ. 67-ప.

ముస్తుఫాన్నగరనఁగా - కొండపల్లి, ముర్తుజాంనగరనఁగా - కొండవీడు.. ఈయన నందిగామను రాజధానిగా నొనర్చుకొని కొండపల్లి ప్రాంతమును బాలించెనని చెప్పవచ్చును. వాసిరెడ్డీయములో

గీ. లే రితని తుల్యులగు జమీం దారులనుచుఁ
దగవరులు మెచ్చ ముస్తుఫా న్నగరుపేరి
వివిధరాష్ట్రాలు మన్నె హంవీరుఁడగుచు
నీతిఁబాలించె వీరపనీఁడు నాఁడు. . .ఇట్లున్నది.

తాత సంపాదించిన చౌదరితనముతో వీరపనీఁడు దృష్టిఁ జెందక నందిగామ సీమకు దేశముఖ్ పదవిని జమీందారీ సనదును గోల్కొండ నవాబువద్దఁ బడసియుండెను. నందిగామనుగూర్చి వ్రాయుచు దీనికిఁ దూర్పున రెండు మైళ్ల దూరమున మూనేరు కడ్డముగా రాఘువపురము గలదని యందు - క్రీ. శ. 1686 లో వాసిరెడ్డి చౌదరి రామయ్య నిర్మించిన కోటశిథిలములు గలవని మెకంజీ వ్రాయుటచేత - ఈ చౌదరి రామయ్య వీరపనీఁడు కుమారుఁడని వాసిరెడ్డీయమున "రాఘువయ్యయును చౌదరిరామన చంద్రమౌళియున్" వ్రాయుటచేత నీయన

క్రీ. శ. 1686లో రాఘవపురమునఁ గోట నిర్మించెనని తెలియుచున్నది. ఈ రామయ్య "రికార్డు"లను బట్టి కీలక సంవత్సరము మొదలు ప్రభవ వత్సరము వఱకు (1668 - 1686).[18] పదునెనిమిది సంవత్సరములు పాలించెనని తెలియవచ్చుటచేత రాఘవపురము కోటను క్రీ. శ. 1668లో నిర్మించెనని తోఁచుచున్నది. "రాఘవపుర వరధుర శ్రీ ఘన సామ్రాజ్యభద్ర సింహాసనము" అని రామనకవి ద్రౌపదీపరిణయమున నుడివెను. ఈ రామభూపతి క్రీ. శ. 1678 లో నందిగామయందలి శివాలయమున నొక ముఖమంటపమును గట్టించి శాసన మొకదానిని వ్రాయించుటచేత - నితఁడా కాలమునకుఁ గోటను గట్టుకొని రాజ్య పాలన మొనర్చుచున్నట్లు తేటతెల్లమగుచున్నది. ముఖమంటపమును గట్టించిన వృత్తాంతము ద్రౌపదీ పరిణయమున నున్నది—

చం. అరయఁగ శాలివాహశక హాయనముల్ వెయినాఱునూరు వో
మఱిదగు పింగళాబ్దమున మాఘమునందలి శుద్ధపంచమిన్
విరివిగ వాసిరెడ్డి ఘన వీరయరామన నందిగామలో
స్మరహరుకై యమర్చె ముఖమంటప మాశశి భాస్కరంబుగన్.

వీరపనీఁడు తన యనంతరము నిజపుత్రులు వివాదపడఁగలరని తానే రాజ్యమును బంచి యిచ్చెనని, రామన్నకు మాగంటి పరగణాను (రాఘవపురమనికొందఱు), రాఘవయ్యకు రాఘవపురము పరగణాను (మాగంటియని కొందఱు), చంద్రమౌళికి - చింతలపాటి పరగణా నొసఁగెనని "మాన్యుయల్" వంశచరిత్రాదులు తెల్పుచున్నవి. వారు తమ పరగణాలకేగి కోటలు నిర్మించుకొనిరి. రాఘవపురములో కోట నారంభించినది రాఘవయ్య; కాని గోల్కొండ నవాబు ప్రతినిధియగు రాజారామను నతఁడు రాఘవేంద్రు నవమానించుటచేత నాయన యాత్మహత్య చేసికొనెనఁట. విభాగములు జరిగినది క్రీ. శ. 1668 లో

(18) G. Mackenzie K. D. M. P–222 - Nandigama. "Two miles to the east across the Maneru is Raghavapuram with the remains of a fort built in 1686 by Vasireddi Choudari Ramaiah."

నని తెలుచున్నది. కాన క్రీ. శ. 1650 ప్రాంతమున వీరపనీఁడు నంది గామ పరగణా దేశముఖ పదవిని నందెనని చెప్పనచ్చును. రాఘు వేంద్రుని మరణకారణము విచారింపఁ దానీషా పూనుకొనఁగా రాజా రాము ప్రాధేయపడుటచేత రామన్న తన యన్న హృద్రోగంబున మరణించెనని చెప్పెను. దీనికిఁ గృతజ్ఞతగా రాజారాము తానీషాతోఁ జెప్పి నందిగామ సీమను ముసుంసావరాలకు "ఫర్మానా" దయ చేయించెనని యింకను రామన సోదరుఁడగు రాఘువుని పేర రాఘున పురమును గట్టించెనని జంపనివారు మఱి యితరు లనుభవించు "చౌదరి మిరాసీల"ను ఏటూరి భాస్కరరావు మున్నగువా రనుభవించు దేశ పాండ్యాలను గైకొని నందిగామ సీమ యేలెనని యింకను చామర్తి సమితివారు రామనతోఁ బోరినందున వారి నోడించి వారి సమితిని దన పాలనలోనికిఁ దెచ్చెనని విరోధులైన జంపనివారి నోడించి వారాక్ర మించిన చింతపల్లి కోటను బట్టుకొని యచటఁ దన సైనికుల నుంచెనని యాకాలము రికార్డులను బట్టి వ్రాసిన వేంకటాద్రీంద్ర చరిత్ర తెలుపు చున్నది.[19]

రామన్న పాదుషా వలనఁ జౌదరి బిరుద మందెనని ద్రౌపదీ పరిణయము—

కం. భూమిపరిపాలనము పా
ద్షామెచ్చఁగఁజేసి ముస్తుఫా నగరున కా
రామన పాదుషహాచేఁ
బ్రేమ నుపార్జించెఁ జౌదరీ యను బిరుదున్.

కాని వేంకటాద్రినాయని కాలముననున్న రికార్డులనుబట్టి నందిగామ మిరాసీదారుగా బెజ్జనీఁడు గలఁడని యీాయనకే కట్టా నరసింహామను పేరు గలదని యీాయన వీరపనేనికి మేనమామ యని మేనమామ కుమార్తెల నిరువురఁ జేసికొనుటచేత రెండవ కుమార్తెకు సంతా నము గల్గిన తరువాత బెజ్జనీఁడు తన యన్నకొమారుఁడగు బుచ్చన్న

(19) విష్ణుభొట్ల శ్రీరామశాస్త్రిగారు వా॥ వేంకటాద్రీంద్ర చరిత్రము. పుట17-19

చేత, పెద్దకుమార్తెయగు లింగమ్మచేత హక్కు విడుదలపత్రము వ్రాయించుటవలనఁ జిన్న కుమార్తె పుత్రులకు హక్కు గలిగినదని తెలియుచున్నది. ఈ హక్కు ధ్రువపఱుచుట్కై వీరపనీఁడు గోల్కొండకేగి యుండవచ్చును. వీరపనీఁడు కుమారులు ముఫ్వురు. 1. రాఘవయ్య 2. చౌదరిరామయ్య, 3. చంద్రమౌళి యనువారు శాశ్వతమైన జమీ సంపాదించుటకు ఢిల్లీకిఁబోయి పాదుషా వలన నంది గామ సీమకు జమీందారీ మిరాసీ కొన్ని బిరుదములు సంపాదించుకొని వచ్చిరని రామనకవి ద్రౌపదీ పరిణయములో వ్రాసెను.

సీ. సరవి ఢిల్లీపురి కరుదెంచి పాదుపా
హా దర్శనముచేసి యాత్మవిక్ర
మ క్రియారచన నాత్మావల్లభాగ్రణి
భావంబు సంతోషపఱిచి యతని
చేత నంద్రిగామ సీమకెల్లను సుస్థి
రపు జమీందారీ మిరాసి మన్నె
చౌదరి రాజా బహాదురు దేశాయి
సర్ దేశముఖ ముఖ్య సరస బిరుదు
లలఘుతర భద్రదంతావళానకాది
మహిత బహుమానముల నంది మరలి వచ్చి
స్వార్జితాఖిల రాజ్యలబ్ధాతివిభవ
కలితసౌఖ్యాను భూతి శోభిలిరి మఱియు.

నానారాజ చరిత్రములోఁగూడ వీరు ఢిల్లీ కేగి క్రీ. శ. 1628–1658 వఱకుఁ బరిపాలించిన షాజహానునుదర్శించిరని యచటఁ జక్రవర్తిని మెప్పించి యనేక బహుమానంబులు నందిగామ పరగణాకు సనదు గైకొని వచ్చిరని యున్నది. కాని వీరు ఢిల్లీనగరమున కేగు సనసరము కాన్పింపదు. గోల్కొండ రాజ్యము సర్వస్వతంత్ర రాజ్యమై యుండఁ క్రీ. శ. 1657 లో జరిగిన సంధి వలన బీజపూరు గోల్కొండ నవాబులు ఢిల్లీసుల్తానగు షాజహానునకుఁ గప్పము కట్టుట కంగీకరించిరి. ఔరంగ

జేబు కాలమున (క్రీ. శ. 1658-1707) గోల్కొండ నవాబుతో క్రీ. శ. 1687 సెప్టెంబరు 21 వ తేదిని యుద్ధము జరిగెనని యా యుద్ధమున సర్దారుల రాజద్రోహము వలన - అబుల్ హుసేను తానీషా - కుతుబ్ షా VIII ఖైదీగాఁ బట్టువడుటచేత దౌలతాబాదు కారాగారమున 14 సంవత్సరములుంచిరని తర్వాత చనిపోయెనని తెలియుచున్నది. గండికోట కైఫీయతునుబట్టి - "అటుతర్వాత క్షయ సంవత్సరమున ఢిల్లీశ్వరుఁడు వచ్చి గోల్కొండ విజయపురము సాధించి హిమసేతు పర్యంత మేలె" నని పార్థివ సంవత్సరమునకుఁ బూర్వము గోల్కొండ రాజ్యము కుతుబ్ షావారిదని తెలియుచున్నది. క్రీ.శ. 1687 క్షయ యగుటవలన ఔరంగజేబు వచ్చి గోల్కొండను జయించుట స్పష్టము. ఔరంగజేబు తన ప్రతినిధులను గోల్కొండలోనుంచి వారివలన రాజ్యపాలనముఁ జేయించుచుండెను. మొత్తముమీఁద ఔరంగజేబు క్రీ. శ. 1682-1707 వఱకు దక్కనులోనే యుండి పియాలతోను - మహారాష్ట్రులతోను బోరాడుచు దుదకు 1707 ఫిబ్రవరి 20 వ తేది మరణింపఁగా దౌలతాబాదునకు వాని శవమును దీసికొనిపోయి సమాధి యొనర్చిరి. ఈ రీతిగా 25 వత్సరములు దక్కను యుద్ధములతోఁ గడపుటచేత వీరపనీని కుమారులు ఢిల్లీకిఁ బోవలసినపనియే గన్పట్టదు. వీరు పోయినది ఢిల్లీకిఁగాక గోల్కొండకయి యుండవచ్చును. షాజహానును వీరు దర్శించు నవసరము గాన్పింపదు. రికార్డులలో రాజారామను మంత్రి తానీషా దర్శనము చేయించెనని యుండుటచేత నతఁడే నందిగామ సీమ నిచ్చుటచేత నిది తానీషా రాజ్యకాలము క్రీ. శ. 1674-1687 లో నై యుండును. అనఁగా క్రీ. శ. 1674 లో - తానీషాను దర్శించి యుందురు. మఱియొకసారి దర్శించియున్నచో ఔరంగజేబు ప్రతినిధుల క్రీ. శ. 1688లో గోల్కొండ స్వాధీనమైన తరువాత దర్శించి యుండవలెను. ముమ్వురు సోదరులు 'పంపిణీకి' హైదరాబాదు సుబాదారువద్ద కేగినచో నది 1676లో నై యుండవచ్చును. వీరు బిరుదములు సైతము గోల్కొండ నవాబుకడనే పొందియుండ వచ్చును. అప్పటికి రామన్న 1686 లో మృతుఁడై యుండెను.

వాసిరెడ్డి చినపద్మనాభుఁడు - చింతపల్లికోట నిర్మాణము

వీరపనేని కుమారుఁడైన చాదరి రామనకు - ఆఱుగురు పుత్రులుండిరి. వీరు వరుసగా 1. రాఘవయ్య, 2. చినపద్మనాభుఁడు, 3. చంద్రమౌళి, 4. పెదనరసన్న, 5. వీరన, 6. రామలింగన్న లని పాపయారాధ్యులవారు వ్రాసిరి. కాంచీమాహాత్మ్యము, వంశచరిత్ర, ద్రౌపదీ పరిణయము, వాసిరెడ్డీయము మున్నగువానిలో భిన్నముగా నున్నది. చినపద్మనాభుఁడు మూఁడవ కుమారుఁడని కొన్నిటిలో నున్నది. కొన్నిటిలో నైదుగురి పేర్లు మాత్రమున్నవి. ఎట్లైనను - చిన పద్మనాభుఁడు రామన కుమారుఁడని పెదపద్మనాభుఁడు రామన సోదరుఁడగు రాఘవయ్య కుమారుఁడగుట నిక్కువము. చినపద్మనాభుని పద్మనాభరామన, చినపద్మరామన యనియుఁ బిల్తురు. ఇతఁడు శూరాతి శూరుఁడు, పరాక్రమశాలి, సాహసోపేతుఁడు, ప్రజ్ఞా బల సమన్వితుఁడై యుండెను. ఈయన సోదరుల నణఁచి రాజ్యము నాక్రమించుకొనెను. ఈయనకు - చింతపల్లి యొంటు దొరయగు చినపద్మనాభుఁడను పేరుండెను. ఇతఁడు మాగల్లు, పెనుగంచిప్రోలు, బేతవోలు సంపాదించెనని కృష్ణానదికిఁ గుడివైపునఁ జింతపల్లిలోఁ గోట నిర్మాణ మొనర్చెనని శ్రీ జి. మెకంజీ వ్రాసెను.[20]

చింతపల్లి కోటను గట్టినది యీయనయే యని రామనకవి వాసిరెడ్డీయములో నిట్లు వ్రాసెను.

సీ. "పెట్టించినాఁడహో పృథులశతఘ్నిగా
తత్యభేద్యముగఁ జింతపలికోట"

ఇంకను మహేశ్వరాచ్యుత మందిర ప్రాకార మండపాదులఁ గట్టించె

(20) G. Mackenzie K. D. M. P-308 "One account says it was the same China Padmanabhudu of Magallu, Penukanchiprolu, and Betavolu and that he built the fort at Chintapalli on the right bank of the river"

నని యు వాసిరెడ్డి వంశచరిత్రలోఁగూడ – చింతపల్లి యొంటు దొర యగు చినపద్మనాభుఁడని పేర్కొనఁబడినది. మఱియు నా కవియే – "పురాతన సంస్థాన నగరంబు మాగల్లు నిజరాజ్యంబున కొక మూలయై యుండు కతన – కృష్ణాతీరంబు పుణ్యక్షేత్రంబు గావునఁ దత్తీరంబున నొక నవీన పట్టణంబు నిర్మింపంజేయు టుచితంబని తలంచి శాస్త్రోక్త మార్గంబునఁ జింతపల్లి యను పేర నగరంబుం గట్టించి యందొక సౌధంబు నిర్మింపంజేసి దానికిం దగు ప్రాకారాదికంబులఁ గల్పింపంజేసి నిజమంత్రి పురోహితాదులకు వలయు దివ్యభవనంబులు గట్టించి కార్తాంతికోక్త సుముహూర్తంబున సుప్రవేశంబు గావించి" అనియుండు టచేఁ జినపద్మ రామన్నయే చింతపల్లికోట నిర్మాతయని తేలుచున్నది. కాని వాసిరెడ్డివారి రికార్డులలో జంపనివా రాక్రమించిన చింతపల్లి కోటలో రామన్న తన పటాలముల నుంచెనని యుండుటచే రామన్న కాలమునకుఁ బూర్వమే కోట గలదనుట స్పష్టము. చినపద్మనాభ రామన్న – ఆ కోటను మరమ్మతు చేయించి నూత్న సౌధముల నిర్మింపఁ జేసెనని తోఁచుచున్నది.

ఈ కోట పొడవు 190 అడుగులు, వెడల్పు 130 అడుగులు, ఎత్తు 30 అడుగులు అని కుంపిణీవారి రికార్డులందున్నది.[21] చింతపల్లిని గూర్చి వ్రాయుచు నిది చారిత్రక ప్రసిద్ధి గాంచినదని, దీనికి దక్షిణమున క్రీ. శ.1239 నాఁటి శాసనము గలదని యిది గుడిమెట్టదే వాలయమున కిచ్చిన దానమును వర్ణించునని గ్రామస్థులే దీని నొసంగిరని వాసిరెడ్డి జమీందారుల కోట యిచ్చటఁ గలదని యిది 250 గ×160గ. లని రెండు ద్వారములలో 6 బురుజులు గల్గి యుండెనని ప్రస్తుతము శిథిలావస్థలో నున్నదని వాసిరెడ్డి వేంకటాద్రినాయని జ్ఞాతి లవణాసు గైకొనుచు నచట నివసించుచుండెనని మెకంజీ వ్రాసెను.[22] మొదట

(21) Guide to Guntur – A. D. 1795 – 1835.—P. 207.

(22) G. Mackenzie–K. D. M. "The fort was 250 yards by 160 and had six bastions with two entrances. It is now in ruins. The grand-son of Venkatadri Naidu's cousin lives here in receipt of a pension."

నున్న దానికంటెఁ దరువాతఁ గోటను బెంచియుండ వచ్చునని తోఁచు చున్నది.

చినపద్మ రామన్నను గూర్చి వింతవింతలైన కథలు గలవని మెకంజీ వ్రాసెను; కాని యవి యన్నియు శత్రువులైన జంపనివారు వెలమవారు కల్పించినట్లు తోఁచును. చినపద్మనాభుఁడు యువకుఁడు గా నున్నప్పుడు కుదువగా (Hostage) ఢిల్లీపాదుషా సైనికులు తీసికొని వెళ్లిరని యంతఃపురములోని యొక కాంత చక్రవర్తికి నితనికి మధ్యవర్తిత్వము నెఱపు వఱ కందఱు మఱచి పోయిరనియు మఱియొక కథ– ఇతఁడొకనాఁడు రాజాస్థాన సమీపమునఁ గూర్చుండి తల దువ్వుకొను చుండ నవాబు జనానాలోని బీగము గవాక్షమునుండి యీతని నిరుపమాన సౌందర్యాతిశయమునుగాంచి ముగ్ధురాలయ్యె ననియు – ఇంకొక కథ – ఇతఁడు రత్నాభరణభూషితుఁడై యుండ నా దేదీప్యమానమైన నవరత్నవితతి నూడఁదీసి యొక అవికపైఁ గుట్టెనని దీనిని ముస్లిము రాణులకు బహుమతిగాఁ బంపినందున వారు మధ్యవర్తిత్వ మొనర్ప జక్రవర్తి వీనిని విడుదల యొనర్చెనని యా సమయమున నొక యస్వాధీనపుఁ దురఁగ మొసఁగఁబడెనని యపుడు చిన పద్మనాభుఁడు దాని నెక్కి యదృశ్యుఁడై పోయెనని సభికులందఱు ప్రాణంబులు గోల్పోయెనని తలంచిరని కాని మఱుదినము రాజాస్థానంబునకు 24 గంటలు హయంబు మీఁదఁ గడపి వచ్చెననియు గుఱ్ఱము దగ్గఱ పనివాండ్రు వచ్చి కళ్లెము పట్టుకొనఁగా నురుగు దబ్బలు పడుచున్న హయము క్షణకాలములో నసువులు బాసెననియు – పాదుషా వాని సామర్థ్యంబున కానందించి మూఁడు పరగణాలకు సనదు నిచ్చి చినపద్మనాభుని స్వదేశమున కంపె ననియు మెకంజీ వ్రాసెను.[23] ఈ కథలన్నియుఁ బెదపద్మనాభునకుఁ జెందినవని నానారాజన్య చరిత్రలోఁ గలదు. అది సరికాదు.

తండ్రి మరణానంతరము క్రీ. శ. 1686లో నితఁడు రాజ్యపాలనమునకు వచ్చెననుట స్పష్టము. అప్పటి కింకను గోల్కొండలో అబుల్

(23) G. Mackenzie – K. D. M. – P. 308,

హుసేను తానీషా ప్రభుత్వము (1674 – 1687) సాగుచునే యుండెను. అందువలన నితనిని ఢిల్లీకి బందిగాఁ దీసికొని వెళ్లుట మొదలగు కథలు కల్పనలే యగును. తానీషా చినపద్మరామన్న మున్నగు సామంతులను హైదరాబాదు రమ్మని యుత్తర్వులు చేసెనని మంత్రియగు – అక్కన్న వారికి మరియాద లొనర్చెనని యచట చినపద్మనాభుఁడు రత్నాదులచేఁ గూర్పఁబడిన హారమును నవాబునకు బహుమతిగా నిచ్చెనని యంతటఁ బాదుషాహా తన యశ్వశాలలో నొక మదహయంబు గలదని దానిని స్వాధీన మొనర్చుకొనిన వారి బలపాటవంబులఁ బాటింతునని చెప్పఁ జినపద్మనాభుఁ డాహయము నధిరోహించి దాని గర్వము నణఁచి స్వాధీన మొనర్చుకొని వచ్చెనని యపుడు తానీషామెచ్చి నందిగామ, కంభంమెట్టు, వినుకొండ, కొండవీడు, మొదలగు పంచశత గ్రామంబులను సర్ దేశ్ ముఖు హుకుమును, సుఫీదిర్ఘుండాదీన్ మషాల్తీ, రోజునకు మూఁడుఖూనీలు,మన్నె సుల్తానుబహదూరు మొదలగుబిరుదములను రజిత పత్రంబుపైఁ దదధికారంబుల మ్లేచ్ఛలిపితో "తహరీరు ఫర్మా"యించి కంఠసర్ తురాయి కరితురగాద్యనేక బహుమ్యానంబుల "సర్ఫరా" చేయించి పంపించెనని వంశచరిత్ర తెల్పుచున్నది. ఇతర ప్రమాణములఁ బట్టి యిది సత్యముగానున్నది కాని తానీషా చినపద్మనాభుని హైదరాబాదు పిల్చిన సంవత్సరము 1060 ఫసలీయని శా .శ. 1573 అని క్రీ. శ. 1651 అని యున్నది. వేంకటాద్రీంద్రచరిత్రములో నిట్లే యున్నది. ఇది సరికాదని చెప్పవచ్చును. ఔరంగజేబు గోల్కొండను జయించు ముందు క్రీ. శ. 1686 లో నిది జరిగి యుండుట స్పష్టము.

వేంకటాద్రినాయని యాస్థానకవియగు పాపయారాధ్యులవారు దేవీభాగవతములోని యవతారికలోఁ జినపద్మనాభుఁ డేగినది హైదరాబాదునకని నవాబుచే ననేక బహుమానము లందెనని యీరీతి వ్రాసెను.

సీ. అప్రతీప ప్రతాపాన్వితుండైన యీ
చినపద్మనాభ రాట్సింహమూర్తి
హైదరాబాదు సాహసియై ప్రవేశించి
యవనరాజన్య సైన్యంబు తనదు
సొమ్ముగా సాధించి శూరత మెఱయించి
కొండవీడును వినుకొండ మొదలు
మృత్తుజాసర్కారు మెచ్చుగా మన్నె వా
ర్దేశముఖి పర్వుఁ దెచ్చి రుసుము
సాగరంబులు కైసేసి జాగిరులకు
నరుల నిర్జించి సాటి భూవరుల మించి
చిరతరంబుగ రాజ్యంబు చేసెఁ బ్రజలు
రామరాజ్య సుఖంబుగా రంజిలంగ.

రామన కవి వ్రాసిన వాసిరెడ్డీయమును బట్టి చినపద్మనాభుఁ డేగినది హైదరాబాదునకని యితని బలపరాక్రమములు పరీక్షింప బెబ్బులిని నిల్పి దానిపైకి హయంబును దుమికించి వధింపఁ గోరఁగా నట్లే తుని మెనని నవాబు పెట్టిన పందెములన్నిట నెగ్గి మెప్పుల నందెనని తెలియు చున్నది. ఇంకను బిరుదము లందెననియు రామన కవి వ్రాసెను.

సీ. పాదుషా యీ మెహర్బానిట్లు గిలాకల్పి
చినపద్మనాభుఁ డింపెనయ చేత
వోలును బెనుగంచిప్రోలులోనైన నా
నాసీమలకు జమీందారి సనదు
మన్నెవారీరు సమున్నతి గడిదుర్గ
పతులచేఁగొను వతందారి సనదు
తెల్లజెండా పగల్దివ్విటీ భూచక్ర
గొడుగు నాప్తాగిరి ఖూని సెలవు

సలఘు దేశముఖీ పరువాజి పటహ
హస్తితురగాది బహుమతు లల నవాబు
వలనఁ గొనివచ్చి సత్రంబు లలవరించి
బ్రాహ్మణావనకారియై ప్రభుత సల్పె.

పై బిరుదము లన్నియు హేమపత్రంబుపై వ్రాయించి యిచ్చెనని మఱియొక ప్రమాణము తెల్పుచున్నది.

పైఁ గథలన్నియు విచారింపఁ జినపద్మనాభుఁడు పారిశ్రామిక విద్యా నైపుణ్యము గలవాఁడని మణులతో దుస్తుల సంసిద్ధమొనర్పఁ గలాఁడని ధూర్తాశ్వముల నెక్కి స్వాధీనముఁ జేసికొనునని హైదరాబాదునుండి యేకశిలానగరము (వరంగల్) వఱకు మదహయంబుపై నెక్కి తిరిగి రాజాస్థానంబున కేగుటచేత హయారోహణ రేవంతుఁడని నిరుపమాన సౌందర్య రాసియని వీరాగ్రేసరుఁడని స్పష్టమగుచున్నది. ఈ చినపద్మనాభుఁడు చామర్తికోటలోని జంపని వారిని, జమీందార్లను, సైనికులను లక్ష్యపెట్టకుండుటచేత వీరి కొండెములు విని నవాబితనిని బట్టి తెండని యాజ్ఞాపించెనని పెండ్లి నెపంబున జంపనివారు తోడ్కొని పోయిరని యచట నేడవ దినంబున నవాబు సైనికులువచ్చి బంధించి రని ఆ సమయమున జంపనివారు గేలిసేయఁగా వారిని సర్వనాశనమొనర్చి వారికోట పునాదులు త్రవ్వించెదనని శపథమొనర్చి యట్లే తన ప్రతిజ్ఞ నెరవేర్చుకొన్నట్లు కథగలదు. ఈకథలోఁ గొంతసత్యము లేకపోలేదు. ఇతఁ డొనర్చిన శాత్రవ సంహారమును గూర్చి వాసిరెడ్డీయమున—

సీ. నమ్మించి తన్ను మోసమ్మొనర్చిన రామ
రాజు మంత్రప్ప ఘోరాజిఁ దునిమె
ఖులుల గోల్కొండరాజుల నెల్లఁ జంపి త
త్ప్రబలదేశము వశపఱుచుకొనియె
శరణన్న సామంత ధరణీ ధవుల చేతఁ
బ్రతివత్సరమ్ము కప్పములఁ గొనియె

మరలఁ బాటెడిన జంపన్నివారి దునిమి త
త్సీమ మాత్మీయంబు చేసికొనియె
స్వపరిహాసుల నెఱ్ఱుపాలెంపు వెలమల
హరియించి తద్రాష్ట్ర మాక్రమించెఁ
బగతుర జయించు మాత్రానఁ బగ సడలక
యరుల కోటలు దున్నించి యాముదంపు
వెదలు వేయించె మన్నెహంవీరుఁ డగుచు
నరకృతస్తుతి చినపద్మనాభ నృపతి.

ద్రౌపదీ పరిణయమునఁగూడ నితఁ డిట్లే వ్రాసెను.

కం. తన కెదిరించిన నృపులన్
దునిమి పగర కోటలెల్ల దున్నించి ముదం
బున నాతఁ డాముదపు వెద
లనువుగఁ బెట్టించె మన్నెహంవీరుండై.

పాపయారాధ్యులవారు నిట్లు వ్రాసిరి.

గీ. అరుల కోటలు దున్నించి యాముదంపు
వెదలు పెట్టించె మున్మహావీరుఁడగుచు—

చామర్తి కోటలోని జంపని జగ్గరాజు కుటుంబమును నిర్మూలన మొనర్చి కోటగోడలఁ ద్రవ్వించి చదునుజేసి యందాముదపు వెదలు వెట్టించిన వీరాగ్రేసరుఁడీ చినపద్మనాభనృపాలుఁడు. ఇతఁడు పాల్వంచ మార్గమున వచ్చుచు — అశ్వారావువారిని — ఎఱ్ఱుపాలెము వచ్చి కల్వకొలను వారిని సాధించి చింతపల్లికిఁ జేరెను. అందనేక నూతన సౌధముల నిర్మింపఁ జేసెను. ఇట్లు రాజ్య విస్తీర్ణత నొనర్చెను.

ఇతఁడు ప్రతి సంవత్సరము శరన్నవరాత్రములలో దేవీ పూజ నొనర్చి యన్నదానము చేయువాఁడని బ్రాహ్మణులకు ఘృతమ్మును

ముమ్మరముగాఁ బోయుచుండునని. యందుచే నేతిపద్మనాభుఁడని యితనిని బిల్తురని పాపయారాధ్యులవారు, రామనకవియును వ్రాసిరి.

గీ. వ్రతముగా నవరాత్రోత్సవ మ్మొనర్చి
దంపతీపూజ లొనరించుతతి ఘృతంబు
ధారలుగఁ బోయఁ బేరినఁ ద్రవ్వి పోయ
నతనికిని నేతి పద్మనాభాఖ్య తనరె.

రామనకవి వాసిరెడ్డీయములో

చం. ప్రణుత వదాన్యుఁ డాతఁడు శరన్నవరాత్ర మహావ్రతార్చి తౌ
దనములఁ బోయు నాజ్యములు ధారుణిఁజేరి కరుల్లుగట్టు నె
ట్టన నవి పాఱలన్ సెలగుటన్ ఘటియించిరి నేతి పద్మనా
భ నృప సమాహ్వయం బఖిల బాడబు లన్నెఱమన్నె వీరికిన్.

ద్రౌపదీ పరిణయములో, కాంచీ మాహాత్మ్యములో సైత మీ విషయము గలదు. కనుక నిది సత్యమై యుండును. మృష్టాన్నప్రియు లీ పేరితని కిడినట్లు రామనకవి చెప్పియున్నాఁడు.

చం. కడు నవరాత్ర ఘుస్రములఁ గాంక్ష నతండిడు నన్నదాన మం
దుడుగకపోయు నాజ్యర్ఘురులుర్విని జేరి కరుల్లు గట్టఁగా
వడినవి పాఱలన్ సెలగివై చుటఁ బెట్టిరి నేతి పద్మనా
భుఁడను సమాహ్వయం బఖిల భూసురు లన్నరపాళ మాళికిన్.

బ్రాహ్మణులగు మానూరువారు, వెలమవారగు మాణిక్యా రావుగార్లు చినపద్మనాభుని సమకాలికులు. కొండవీటి సీమ పంపిణీ సైతము వీరి మువ్వురి మధ్యనే క్రీ. శ. 1712 లో జరిగెను. హైదరాబాదులోనున్న ఔరంగజేబు ప్రతినిధులు – రోహల్లాఖాను, భషారతు ఖానను వారు క్రీ. శ. 1690 లో వినుకొండ పరగణాగాక తక్కిన ముర్తుజానగరు సర్కారునకు దేశముఖుగాను, దీనికే మన్నవరుగా

నేర్పాటు చేయుచు నొక ఫర్మానాను మాణిక్యారావు రామారావు కొసంగి యుండిరి. ఈ హక్కునుగూర్చి వాసిరెడ్డి కుటుంబమువారు సవాలు చేయుచుండిరి.[24] అంతకుఁ బూర్వము 1686లో - కృష్ణానేని మాణిక్యారావు తానీషాయొద్ద ఖిల్లాదారు, మన్నెవరు, దేశముఖు పదవుల నందియుండెను. L. R. 19- ముట్లూరు కైఫీయతును బట్టి శా. శ. 1608 (క్రీ. శ. 1685) క్రోధన వత్సరమున సుల్తాను అబ్దుల్లా హుసేను పాదుషా అక్కన్న మాదన్నల ప్రధానత్వములో - "పున్నెపల్లి గోత్రోద్భవులైన కృష్ణానేని రఘుపతి మాణిక్యారాయనింగారు ఆ పూర్వానురీతి కొండవీటికి ఖిల్లా నాయకత్వరీగా కొన్ని గ్రామాదులు అమరం అనుభవిస్తూ వుండురు గనుక ఆయన కుమారుడు జంగమయ్య మాణిక్యారావు దక్షిణామూర్తి సోమయాజులవారిని వెంటఁబెట్టుకొని గోలుకొండ తర్లి వెళ్లిరి. కనుక అక్కడ అక్కన్న మాదన్నగారి మూలకంగా పాదుషాహగారి దర్శనంచేసి కొండవీటి దేశానికి దేశాయి మన్నెరికం వరమానా వ్రాయించుకొని వచ్చిరి" అని యుండుటచే క్రీ. శ. 1685 లో నతఁడు గోలుకొండ వెళ్లుట స్పష్టము.

అది విని చినపద్మనాభుఁడును గోలుకొండరాజ్యము పడిపోవు ముందు క్రీ. శ. 1686లో తానుగూడ నట్టి హోదాలను - అనఁగా మన్నెవరు, దేశముఖు పదవులను మూఁడు పరగణాల యధికారమును బొందియుండెను. బ్రాహ్మణులైన మానూరివారు సత్తెనపల్లి, చిలకలూరిపేట జమీందారులై యున్నారు. ఔరంగజేబు పరిపాలనాంతమున (1707) వారిని జమీందారులుగ శెరిస్తాదారులుగాను నియమించుచు

(24) G. Mackenzei — K. D. M. - P. 319 "Their oldest documents are two firmans dated A. D. 1690 from Rohallah Khan and Bhasharat Khan, Aurangzib's lieutenants at Hyderabad, appointing Manikyarao Ramarao, to be Mannavar of the whole 'Murthajanagar Sarkar' and Desamukh of the same with the exception of the Vinukonda Paragana. This claim is contested by the Vasireddi family."

నొక పట్టా నొసంగిరని కుటుంబనామముతోపాటు "ముజుందారు" అను దానిఁ గూడ వారు వాడుకొందురని మెకంజీ వ్రాసెను.[25]

తాతయైన వీరప్పనాయుఁడు నందిగామ పరగణాకు దేశముఖుగా నుండునట్లు వ్రాయించి తెచ్చుకొనెను. తరువాత తండ్రి రామన 1674 ప్రాంతమున నందిగామ సీమకు సనదును వ్రాయించి తెచ్చుకొనెను. చినపద్మనాభుఁడు తానీషాయొద్ద 1686లో మూఁడు పరగణాల కాధిపత్యమును దేశముఖు పదవిని దెచ్చుకొనెను. ఈతఁ డౌరంగజేబు వద్దకుఁ గాని యాయన ప్రతినిధుల యొద్దకుఁగాని పోయిన యాధారములు లభింపవు. మూఁడు పరగణాల యాధిపత్యమును ఢిల్లీ నవాబగు ఔరంగజేబు కడ నందె ననుకొన్నను ఢిల్లీకిఁ జినపద్మనాభుఁడు పోనవసరములేదు. 1682 - 1707 మధ్యకాలములో దక్కను యుద్ధములలోఁ జిక్కుకొని యౌరంగజే బచటనే యుండుటచే నీతఁడు ఢిల్లీ చనిన వృత్తాంతమసత్యముగా నున్నది.

క్రీ. శ. 1707 - 1710 మధ్యకాలములో వెలమవారగు మాణిక్యారావు గారికి బ్రాహ్మణులగు మానూరివారికి సతతము వివాదములు జరుగుచుండెను. దక్కను సుబహోదారు మానూరి వారికి మాణిక్యారావు కుటుంబమువారికిఁ బోటిగానుండుటకు క్రీ. శ. 1710లో వాసిరెడ్డి కుటుంబమువారికి మఱియొక ఫర్మానా కొండవీటిరాజ్యములో 1/3 వంతున కధికారము గల్గునట్లు జారీ చేసిరి.[26] నది కావలివైపున

---

(25) G. Mackenzie — K. D. M. - P. 320 — "They have an imperial grant dated 1707, the last year of Aurangzib's reign, appointing them Zamindars and Seristadars of Murthuja Nagar Sircar. They make use of the title Muzumdar in addition to their family name."

(26) Ibid — 308. "The Subhohdar of the Deccan bestowed upon the Vasireddi family authority over 1/3 of the Kondaveedu Circar, that there might be a counterpoise to the two disputants."

గుంటూరు ప్రాంతము కాలిడిన వాసిరెడ్డివా రెవ్వరో తెలియదని, చిన పద్మనాభుఁడని యొక కథ, క్రీ. శ. 1710లో రాఘువపురము నేలు చౌదరి రామయ్య వంశీకులని యొక కథ కలదని మెకంజీ వ్రాసెను. కాని చినపద్మనాభుఁడు చౌదరి రామయ్య కుమారుఁడే యగుటచే నితనికే కొండవీటి సీమ 1/3 వంతును దక్కను సుబహాదా రొసగె ననుట స్పష్టము.

నవాబిచ్చిన హక్కు పత్రములు ఫర్మానాలను బట్టి వాసిరెడ్డి వారికి మానూరి వారికిఁ దగవులు జరిగెను. మాణిక్యారావు హక్కు పత్రము నంగీకరింపక తామే ముర్తుజానగరు సర్కారు కంతటికిని మన్నెవరలమని గోలకొండ నవాబు కాలమున వారు బాకీపడుటవలన 2/3వంతు నవాబు గైకొనెనని చినపద్మనాభుఁడు వాదింపసాగెను. వాసిరెడ్డికుటుంబమువారు నందిగామను వీడి కృష్ణానది దాటి క్రీ. శ. 1710 లోపుగా రాలేదని వారి కేవిధమగు హక్కులేదని మాణిక్యారావు కుటుంబమువారు వాదింప సాగిరి. మానూరివారికి మాణిక్యారావువారికి జరుగు పోరాటమును గాంచి దక్కను సుబహాదారు మాణిక్యారావు నెదుర్కొని యతని నుండి కొండవీడును గైకొని శాంతిభద్రతల నేర్పఱచి ముర్తుజానగరు సర్కారులోని 1/3వంతును వాసిరెడ్డిజమీందారున కొసంగి తా నార్కాటున కేగెను. అంతటితో నీ వివాద మంతరించెను.[27] అపుడు పల్నాడు తాలూకా ఆర్కాటు నవాబు క్రింద నుండెను.

ముర్తుజానగరు సర్కారు ముజుందారు వెంకన్న పంతులు (మానూరివారు) మాణిక్యారావువారలు చినపద్మనాభుని ధాటిని జూచి యాతనితో సఖ్యమొనర్చుకొనిరి. నూతక్కి సముతు చౌదరి మిరాసీ దారగు వాసిరెడ్డి పాపన్న సంతానహీనుఁడై చినపద్మనాభుని జేరుటచే నూతక్కి సముతు సైతము వీని దయ్యెను. కూచిపూడి సముతు

(27) G. Mackenzie — K. D. M. — P. 319.

చౌదరి మిరాసిని పెనుగంచిప్రోలు దేశపాండ్యాలతోఁ బోరుసలి స్వాధీన మొనర్చుకొనెను. గొట్టుముక్కలవారి యొద్ద బేతవోలు సీమను గొనెను. ఇంకను నవాబు ననుగ్రహమున బెల్లంకొండ, కొండవీడు, వినుకొండ, పల్నాడు సీమలను నిజాంపట్టణపు సర్కారు సాధించి వరహాకు - పావువంతున - చౌతాయి యుంచుకొనెనని కేవలము రాయపూడి పరగణాల యేలికల నుంచి వానిని గైకొనెనని వేంకటాద్రీంద్ర చరిత్ర తెలుపుచున్నది.[28]

నాదెండ్ల సముతులోని తుర్లపాడు గ్రామ కైఫీయతు ననుసరించి చూడఁగా - అమీలు, చౌదరి, దేశపాండ్యాల పరముగా నవాబుల రాజ్యపాలనము సాగెనని క్రీ. శ. 1710 లో - కొండవీటి సీమను బంచినపుడు మానూరి వెంకన్నవంతులో వచ్చిన వేలూరు సముతు తొమ్మిది గ్రామములు "ముఠా" చేసి చింతపల్లి జమీందారగు పద్మనాభముగారికి విక్రయించిరని తెలియుచున్నది.[29] నాదెండ్ల సముతు కోపట్టు కైఫీయతులో డబ్బుకొఱకై వేలూరి వగైరా తొమ్మిది గ్రామములు కలిపి మానూరి వెంకన్న పద్మనాభునకు విక్రయించిరని, చినరామలింగన్న తరువాత రామన్న 1176 ఫసలీలో ప్రభుత్వమునకు వచ్చెనని యున్నది.[30] ఈ గ్రామములు తుర్లపాడు, కొప్పట్టు, సొలస, చిరుమామిళ్ల, కావూరు, గోవిందపురము, బైసికా పురము, గన్నెపూడి యనునవి తొమ్మిదని L. R. 50 తెల్పుచున్నది.

ఈయన తానీషావలన మూఁడు పరగణాలపై నధికారము సంపాదించెను. వానిలో నైదువందల గ్రామము లుండెను. వీనిలో నందిగామ, కమ్మంమెట్టు, వినుకొండ కొండవీటి సీమలోని సంతరా

(28) వేంకటాద్రీంద్ర చరిత్ర - పుట 33 (29) L. R. Vol. III - P. 492 — L. R. Vol. 60 — P. 63 (30) L. R. — 57 - కోపట్టు కైఫీయతు.

పూడు, కూచిపూడి, రాయపూడి, పెనుగంచిప్రోలు, చేతవోలు మున్నగు గ్రామములు గలవు. ఇవిగాక తాను జయించిన యనేక సీమలు, విక్రయమునందిన వేలూరు సముతులోని గ్రామములు గలవు.

అనేకములైన కైఫీయతులలో - కొండవీటిసీమ పంపిణీ చేసినపుడు ఫలానా గ్రామము వాసిరెడ్డి పద్మనాభుని వంతులో వచ్చినదని యుండుటవలన క్రీ. శ. 1710 నాటి కితడు జీవించియున్నట్లు తెలియుచున్నది. నాదెండ్ల సముతు – ఎఱ్ఱగుంటపాలెము కైఫీయతు ననుసరించి వాసిరెడ్డి చినపద్మనాభునిగారి ప్రభుత్వము క్రీ. శ. 1693 నుండి 20 సంవత్సరముల కాలమని తెలియును. అట్లైన నీయన పాలనము 1693 – 1712 వఱకని చెప్పవచ్చును. ఎఱ్ఱగుంటపాలెము కైఫీయతులో మఱి యొకచోట నితఁడు డిరువదియేడు వత్సరములు పరిపాలించెనని యున్నది.[31] కనుక 1686–1712 అనుట యుక్తము. పద్మనాభునినుండి వెంకటాద్రినాయని వఱకుఁగల పేర్లు కొన్నిచోట్ల పాలనావత్సరములు తాళ్లూరు, పొణుగుపాడు, చేబ్రోలు మొదలగు కైఫీయతులలోఁ గాన్పించుచున్నవి. ఆ పట్టి చివర యీయఁబడినది. వీనినిబట్టి చూచిన నీయన క్రీ. శ. 1651లో గోల్కొండ పోయెననుట సరికాదని యప్పటి కాయన జన్మింపలేదని చెప్పవచ్చును. వీనికి సంతానము లేనందున రాఘవపుర సంస్థానపాలకుఁడగు పెదపద్మనాభుని కుమారుఁడగు బుచ్చిరాఘవరాయని దత్తత గైకొనెనని యీయన పేరిట జమీను దెప్పించెనని పాపయారాధ్యులవారు వ్రాసిరి. వంశచరిత్రగూడ నీ దత్తతనే వ్రాసెను.

గీ. పాదుషాహా మెహర్బాను బాదుకొల్పి
దత్తుఁడౌ బుచ్చిరాఘవ ధరణి విభుని
పేరిట జమీను వ్రాసి తెప్పించె దీర్ఘ
సత్రములు వేసి సత్కీర్తి సంఘటించె.

---

(31) L. R. 56 పుట 564

ఈ దత్తత వలన రెండు సంస్థానము లేకమైనట్లు గాన్పించుచున్నది. వాసిరెడ్డీయములో మాత్రము చినపద్మనాభుని యనంతర మతని రాజ్య మతని యన్నయగు వీరపనేని పుత్రపౌత్రకుల పాలయ్యెనని యున్నది. కాని యది సరియని తోఁపదు—

కం. అతఁ డార్జించిన రాజ్యము
లతనికి సుతులౌదవమిం దదగ్రభవాగ్రో
దితుఁడగు వీరపనీఁడను
కుతలేశ్వరు పుత్ర పౌత్రకుల పాలయ్యెన్.

చినపద్మనాభుని సోదరుఁడు రామలింగన్న గుంటూరులోని రామచంద్ర పురాగ్రహారమును గట్టించి యిరువురు బ్రాహ్మణులకు 30 కుచ్చెళ్ల భూమి నొసంగుచు శా. శ. 1640 హేవళంబిలో నొక శాసనము వ్రాయించెనని తెలియుటచే నీ కాలము క్రీ. శ. 1718 యగుటచే నంతకుఁ బూర్వమే చినపద్మనాభుఁడు కాలము చేసి యుండుట తథ్యము. ఇతఁడు క్రీ. శ. 1712లో మరణించెనని తెలియుచున్నది. అనఁగా-పంపిణీ జరిగిన కొలది కాలముననే మరణించియుండుట నిశ్చయము.

చిన నరసన - చిన రామలింగ భూపతులు

వీరపల్లిపాయ (బీరల్లిపాయ) కనుమన యుద్ధము :

రామన్న యార్గురుపుత్రులలో నైదవవాఁడగు వీరన్నకు సూర భూపాలుఁడు జన్మించెను. ఈ సూరయకుఁ జిననరసన్న – చినరామలింగ భూపాలుఁడను కుమారులు గలిగిరి. ఈ యిరువురు రామన్న కుమారు లని మెకంజీ వ్రాసెనుగాని యది సరికాదు. చినపద్మనాభుని దత్తుఁడగు బుచ్చి రాఘువయ్య మూఁడేండ్లు పాలన మొనర్చి నిస్సంతుగాఁ జని పోయెనని తరువాత చంద్రమౌళి యెనిమిది సంవత్సరములు పాలించెనని తర్వాత పెదనరసన్న యైదేండ్లు పాలించెనని కైఫీయతులను బట్టి

తెలియుచున్నది.[32] కృష్ణాజిల్లా మాన్యూయల్ రచయిత యితనిని జిన నరసయ్య యని తలంచి క్రీ. శ. 1725లోనే మాంచాల గ్రామము లోని భూదానమునుగూర్చి పేర్కొనెను.[33] పెదనరసన్న తరువాత వీరన్న కుమారుఁడగు సూరన్నకు సంస్థానము సంక్రమించెను. ఇతఁడు 12 ఏండ్లు పాలించిన పిమ్మటఁ జిన సూరన మూఁడేండ్లు పాలించెను. ఈయన కుమారులే పైని జెప్పిన చిననరసన్న - చిన రామలింగ భూపాలురు. వీరి పరాక్రమమును గూర్చి పాపయారాధ్యులవా రిట్లు వర్ణించిరి.

కం. వారికి సరిగా నెదుటన్
బోరికి నోర్వక విపక్ష భూపాలవరుల్
చేరిరి కొండల దండల
దూరిరి; యద్దొరలఁ బొగడ దొరకొను నోకో.

కం. ఆ రాజకుమారులలో
ధారాధర వితరణైక ధారాపటిమన్
ధారాధర జయ లక్ష్మీ
పారముగని రామలింగ పరివృఢుఁ డలరెన్.

ఈ చినరామలింగము దేవరకోట ప్రభువగు యార్లగడ్డ కోదండ రామన్న కుమార్తెయగు - అలివేణి రంగమ్మను బెండ్లాడెనని సంతతిలేక 1760 లో మరణించెనని చనిపోవుముందు పెదపద్మనాభుని మూఁడవ కొడుకగు నాగన్నను దత్తత గైకొనెనని మెకంజీ వ్రాసెను.[34] కాని

(32) L. R. Vol–56 - P. 564 ఎఱ్ఱగుంటపాలెము కైఫీయతు.

(33) G. Mackenzie — K. D. M. - P. 308. - "In Manchala village near Chebrolu, is a grant of land by Narasanna in 1725"

(34) Ibid — "Ramalingam married a daughter of Kodanda Ramanna of Devarakota, but died without issue in 1760 — — Childless Ramalinganna adopted him (Naganna) but died in 1760."

నాగన్న రెండవ కుమారుఁడగు జగ్గయ్యను దత్తత గైకొనెనని పాప యారాధ్యులవారు తన సరసజన హృదయానురంజనమున నిట్లు వ్రాసిరి. రామనకవియు నిట్లే వ్రాసెను. కాన నీ విషయమే సత్యము.

శా. రంగాంబా చినరామలింగ మహీరా డత్నంబు లార్యాశివుల్
గంగానందనుచే ముదంబలరు రేఖన్ జగ్గధాత్రీ విభున్
శృంగార ప్రథమావతారు సుతుగాఁ జేకొంచు నుప్పొంగి యు
త్తుంగ శ్రీలలితాష్టభూతి విభవో ద్యుక్తిన్ విజృంభించుచున్.

ఉ. ఆ ప్రభుజాతిలోపలఁ గ్రమాగతరాజ్యుఁడు చిన్న రామలిం
గ ప్రభుఁడుం దనూభవులఁ గాంచమి దత్కృతరాజ్యమెల్లఁ ద
త్ప్రప్రపితామహాత్మీతిప పౌత్రక పౌత్రకుఁడైన జగ్గనా
ఖ్య ప్రభుఁ డాక్రమించె నిఁక నా ప్రభువంశ చరిత్ర మెన్నెదన్.

క్రీ. శ. 1757 నాఁటికిఁ జిన రామలింగభూపతి యున్నట్లు గోవింద పురపు కైఫీయతు చెప్పుచున్నది. ఫ్రాన్సువారి అమలు 1162–1167 ఫసలీ వఱకుండునెడల గోవిందపురములోని భీమేశ్వరస్వామి వారి నిత్య దీపారాధనలకుఁ జిన రామలింగము 6 కుచ్చెళ్ల యీనా మిప్పించినారని తెలియుచున్నది.[35] ఈ కాలము క్రీ. శ. 1752–1757 అగుచున్నది. ఇంకను క్రీ. శ. 1748లో (శా. శ. 1670) విభవనామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమిూలు వల్లుట్ల గోత్రోద్భవులైన వాసిరెడ్డి నరసన్న సర్ దేశముఖ్ మన్నెవర్ కవుతా సూరప్పకు లక్ష్మీ నృసింహాపురములో 20 కుచ్చెళ్లు బీటి పొలమును వాసిరెడ్డి రామ లింగన్న కవుతాగ్రహారమును, పంగనామముల వేంకటకృష్ణయ్య, ఈశ్వర ప్రగడ రామున కిచ్చినట్లు చేతవోలు కైఫీయతు తెలుపు చున్నది.[36] కారసాల కైఫీయతులో (L. R. 56) నరసన్నగారు 18ఏండ్లేలిరని బొమ్మరాజుపల్లె కైఫీయతులో (L. R. 56) శా. శ.1662 సిద్ధార్థి చైత్ర శుద్ధ 15–న (క్రీ. శ. 1740) వాసిరెడ్డి రామలింగన్న దేశ

---

(35) L. R. – 56 గోవిందపురము కైఫీయతు
(36) L. R. 12. చేతవోలు కైఫీయతు

ముఖ్, మన్నెవపు - అని యుండుటచే నప్పటికే యతఁడు ప్రసిద్ధుఁడై యుండెనని చెప్పవచ్చును. క్రీ.శ.1725లో మంచాల కొసఁగిన యగ్రహార మును ధ్రువపఱుచుచుఁ దిరిగి క్రీ. శ. 1749లో నొక సనదును నరస భూపతి వ్రాసి యిచ్చినట్లు కైఫీయతులు (L. R. 5, 12) తెల్పుటచే - క్రీ. శ. 1749 నాఁటికి నరసన్న రాజ్య మేలుచుండెనని చెప్పవచ్చును. కావ్యావతారికలను బట్టి కైఫీయతులను బట్టి మాన్యూయల్ కంపెనీ వారి రికార్డులనుబట్టి వంశ చరిత్రాదికమును బట్టి వాసిరెడ్డి పాలకుల రాజ్యపాలనాకాల మిట్లున్నది.

1.	క్రీ. శ.	1668 - 1686	రామన్న	...	18 సం.
2.	,,	1686 - 1712	చిన పద్మనాభరామన్న	...	27 సం.
3.	,,	1712 - 1714	బుచ్చిరాఘవయ్య	...	3 సం.
4.	,,	1714 - 1722	చంద్రమౌళి	...	8 సం.
5.	,,	1722 - 1727	పెద నరసన్న	...	5 సం.
6.	,,	1727 - 1738	పెద సూరన్న	...	12 సం.
7.	,,	1738 - 1740	చిన సూరన్న	...	3 సం.
8.	,,	1740 - 1758	చిననరసభూపతి	...	18 సం.
9.	,,	1758 - 1760	చిన రామలింగము	...	3 సం.
10.	,,	1760 - 1763	నాగన్న (రామన్న జగ్గన్నల తండ్రి)		3 సం.
11.	,,	1763 - 1783	రామన్న (నందిగామ ప్రభువు)		18 సం.
12.	,,	1763 - 1765	జగ్గన్న (వరపు బుచ్చన్న) (చింతపల్లి ప్రభువు)	...	3 సం.
13.	,,	1783 - 1816	వేంకటాద్రినాయఁడు	...	33 సం.

ఎఱ్ఱగుంటపాలెము కైఫీయతునుబట్టి (L. R. 56) చంద్రమౌళి-8, పెద నరసన్న-5, సూరన్న-12, చిన నరసన్న-3, చిన రామలింగన్న-12, బుచ్చయ్య-4, రామన్న-18, వేంకటాద్రినాయఁడు-33, అని తెలియు

చున్నది. వేమూరి కైఫీయతులో (L. R. 5) బుచ్చయ్య (జగ్గయ్య) 1178 ఫసలీ 1180 ఫసలీ వఱకు మూఁడేండ్లు పాలించెనని యున్నది. రాజ్యపాలనా కాలము మూఁడేండ్లు సరిపోవునేకాని యారంభాంతములు సరికావు. తాళ్లూరి గ్రామ కైఫీయతునుబట్టి (L. R. 56 P. 326) క్రీ. శ. 1712 లో పంపిణీ జరిగినదని యిది పద్మనాభము వంతులో వచ్చెనని తదాది పద్మనాభము, చంద్రమౌళి, పెద రామలింగన్న, పెద నరసన్న, సూరన్న, నరసన్న, రామలింగన్న, జగ్గయ్య, రామన్నలు ప్రభుత్వము చేసిరని తరువాత వేంకటాద్రి నాయఁడు 35 ఏండ్లు పాలించెనని తెలియును. బుచ్చిరాఘువయ్య పేరు లేదు. అల్ప కాలమగుటచే వదలియుండ వచ్చును. గోవిందపురము కైఫీయతులో-చిన పద్మనాభుఁడు విషుసంవత్సర (1701) 20 ఏండ్లు పాలించెనని మొత్తము వేంకటాద్రినాయని వఱకు 116 ఏండ్లని యున్నది. కాని యిది సరికాదు. చిన రామలింగన పాలించినది 12 ఏండ్లని యొకచోట 10 ఏండ్లని యొకచోట నున్నది. (L. R. 5 — 579, L. R. 56-564) చిన నరసభూపతి రాజ్యకాలములోనే యీాయన ధర్మములు చేసి యుండుటచే నుభయులు గలిసి పాలించినట్లు గాన్పించును. చంద్రమౌళి (క్రీ. శ. 1714-22) కాలములోనే వీరవల్లిపాయ కనుమ యుద్ధమున కంఠురార్పణ మేర్పడినది. ఈ వెలమ కమ్మల యుద్ధము పెక్కు కైఫీయతులలో వర్ణింపఁ బడినది.

అన్నవరము గ్రామ కైఫీయతునుబట్టి సర్కారు డబ్బు తొందరతో మల్రాజు సూరన్న 25-ఊళ్లు వంటుచేసి పెదనరసన్నగారికి విక్రయించి యిచ్చిరని తెలియుచున్నది. దీనిలో బొప్పూడియుఁ గలదు. ఈ రెండు గ్రామములను మానూరి వెంకన్నగారికి మనువృత్తి క్రింద నిచ్చిరని తెలియుచున్నది.[37] ఇంకను వినుకొండ పరగణా కథ యను కైఫీయతునుబట్టి చూడఁగా మలరాజు సూరన్నకుఁ గొన్ని గ్రామములు వచ్చెనని క్రీ. శ. 1715 జయవత్సరమున వాసిరెడ్డి

37) L. R. Vol-3. అన్నవరము కైఫీయతు

చంద్రమౌళికి 8 వేలవరహాలు కిచ్చెననియుఁ దెలియుచున్నది.[38] మఱియు గుట్లపల్లి, గంగుపల్లి, జూలపల్లి కైఫీయతులఁబట్టి వినుకొండ పరగణాలో మలరాజు పెదరామరాయనింగారి దగ్గర వాసిరెడ్డి చంద్రమౌళి క్రయమునకుఁ బుచ్చుకొనిరని యీ మూఁడు గ్రామములను-చంద్రమౌళి, పెదరామలింగన్న, పెదనరసన్న, సూరన్న, చిన నరసన్న, చిన రామలింగన్న, జగ్గన్న, రామన్నలు ప్రభుత్వము చేసిరని తరువాత వేంకటాద్రినాయఁడు ప్రభుత్వము చేసెనని తెలియుచున్నది.[39] వినుకొండతాలూకా తంగేడుమల్లె గ్రామ కైఫీయతునుబట్టి మలరాజు పెద సూరన్న బాకీపడి వాసిరెడ్డి చంద్రమౌళి గారికి విక్రయించెనని యీ గ్రామము కర్ణాటకములో శ్రీపతి మల్లికార్జున పండితారాధ్యులవారి కగ్రహారముగా నడచెనని తెలియుచున్నది.[40] వినుకొండ పరగణా-ఉప్పరపల్లె కైఫీయతునుబట్టి యిది మల్రాజు పెదసూరన్నగారి గ్రామమని పాతికవంటు గ్రామాదులు చంద్రమౌళిగారికి వెల కిచ్చినారని తెలియుచున్నది.[41] వినుకొండ పరగణా గుండెపల్లి కైఫీయతులోను మల్రాజు పెదరామారాయనింగారు పరగణాకు జమీసంపాదించి పాతిక వంటు ఖరీదు క్రింద - చంద్రమౌళిగారి కిచ్చిరని యున్నది.[42] వినుకొండ తాలూకా వెల్లటూరు గ్రామ కైఫీయతునుబట్టి సర్కారు పైకము బాకీపడిరని మలరాజు పెద రామారాయనిగారి కాలమున 25 - ఊళ్లు చంద్రమౌళికి వచ్చినవని తెలియును.[43] కనముల చెరువు కైఫీయతునుబట్టి పెద రామారాయనిగారు జమీ యేలుచుండెనని వాసిరెడ్డి చంద్రమౌళికిఁ గ్రయదత్తముగాఁ బాతికవంతు గ్రామములు

---

(38) L. R. వినుకొండ పరగణా కథ (39) L. R. Vol. 56. P. 359 (40) L. R. Vol. 56. తంగేడుమల్లె కైఫీయతు (41) L. R. ఉప్పరపల్లి కైఫీయతు (42) L. R. గుండెపల్లి కైఫీయతు (43) L. R. Vol 56 - వెల్లటూరి కైఫీయతు

12 వేల వరహాల కిచ్చిరని తెలియును.[44] వినుకొండ తాలూకా శ్యావల్యాపురము కైఫీయతునుబట్టి జమీ మల్రాజు వారివని సర్కారు బాకీక్రిందఁ జంద్రమౌళిగారికి వారి గ్రామాలు ఖరీదున కిచ్చిరని తెలియు చున్నది.[45] ఇంకను కనుమర్లపూడి కైఫీయతునుబట్టి యీ గ్రామ మును మల్రాజువారు చంద్రమౌళిగారికి విక్రయము చేసిరని తెలియు చున్నది. ఈ గ్రామములోనే కంచెర్ల కృష్ణ గంధర్వరాజు కుమార్తెను పల్నాటి వీరుఁడగు బ్రహ్మనాయుని యన్నయగు పెద్దన్న వివాహ మాడెను. ఇక్కడ యుద్ధము వచ్చుటచేత దీనినే కదమర్లపూడి యని పిల్చిరి.[46] శానంపూడి కైఫీయతులో సర్కారు బాకీక్రింద మల్రాజు వారు వాసిరెడ్డి చంద్రమౌళిగారికి విక్రయించిరని తెలియుచున్నది. కొచ్చెర్ల గ్రామ కైఫీయతులోను పై విధముగా నున్నది.[47] జలాయు పురము కైఫీయతునుబట్టి వాసిరెడ్డివారికి ఖరీదుక్రింద వచ్చిన గ్రామమని తెలియుచున్నది.[48] వినుకొండ తాలూకాలోని పెదనందిపాడు కైఫీ యతునుబట్టి మల్రాజు సూరన్న రామారాయనిగారు ద్రవ్యార్థమై విను కొండ సీమ 25–గ్రామములు వాసిరెడ్డి నరసన్నగారికి విక్రయించి యిచ్చిరని తెలియును.[49] వినుకొండ తాలూకా యిడుపులపాడు కైఫీయతునుబట్టి సూరన్న రామారాయనిగారి యధికారములో డబ్బు కొఱకై వినుకొండ సీమలో 25–ఊళ్లు వంటుచేసి వాసిరెడ్డి నరసన్నగారికి విక్రయించిరని తెలియుచున్నది.[50] ఇంకను వినుకొండ కైఫీయతును బట్టి చూడఁగా క్రీ. శ. 1711 లో మలరాజు సూరన్న చంద్రమౌళి దగ్గర 8 వేల వరహాలు దీసికొని చెల్లింపలేక క్రీ. శ. 1714 జయ సంవత్స

(44) L. R. కనుమల చెఱువు కైఫీయతు (45) L. R. Vol. 56 - శ్యావల్యాపుర కైఫీయతు (46) L. R. కనమర్లపూడి కైఫీయతు (47) L. R. కొచ్చెర్ల కైఫీయతు (48) L. R. జలాయుపురము కైఫీయతు (49) L. R. Vol. 57. P. 59 (50) L. R. Vol. 14. P. 211

రములో విక్రయించి పైకము సర్కారువారికిఁ జెల్లించి గామాగాయని గారిని వదలించు కొనిరని యుండుటచే మనుష్యుని సైతము కుదువ యుంచిరని తెలియుచున్నది. నవబ మల్రాజు సూరన్న మనోవ్యాధిచేత నంతరించెనని యీ కైఫీయతు తెల్పుచున్నది.[51] కొండవీటి కైఫీయతునుబట్టి చూడఁగా మల్రాజు సూరన్న రామరాయనిగారు పైకము తొందరకై వినుకొండసీమ పాతిక గ్రామాలు వాసిరెడ్డి నరసన్నగారికి విక్రయించిరని తెలియుచున్నది.

ఈ కైఫీయతులనుబట్టి వాసిరెడ్డి వంశచరిత్రనుబట్టి చూడఁగా మల్రాజు సూరన్న వాసిరెడ్డి వారి వద్ద 8 వేల వరహాలు బాకీగాఁదీసి కొని ఋణము దీర్పఁజాలక 25 గ్రామముల విక్రయము చేసెననుట స్పష్టము. అప్పటినుండి మల్రాజువారికి వాసిరెడ్డివారికిఁ గలహములు జరుగుచుండెను. నందిపాటి వంటు క్రయము చేసినది 1124 ఫసలీ జయ సంవత్సరములోనని వాసిరెడ్డి వంశ చరిత్రములోఁ జెప్పబడియున్నది. ఇది క్రీ. శ. 1714 అగును. కాన - చంద్రవహాళి రాజ్యమునకు వచ్చిన సంవత్సరములో నగుట - బాకీగై కొనుట క్రీ. శ. 1711లో నగుట నిశ్చయము. ఈ యుద్ధము వీరవల్లి పాయవద్ద జరుగుటచే వీరవల్లిపాయు కనుమ యుద్ధమని పేరువచ్చినది. దీనిని మెకంజీ బీరవల్లిపాయ యని వ్రాసెను. నేఁడది బీరవల్లి పాయయనియే వ్యవహరింపఁబడుచున్నది. పిండారీల దండు వచ్చినపుడు చుట్టుప్రక్కల గ్రామస్థులందఱు గలసి క్రీ. శ. 1816లో నిచ్చోటికిఁ జేరి పిండారీల నెదుర్కొనిరని మెకంజీ వ్రాసెను.[52] ఈ యుద్ధమును గూర్చి నాచే రచింపఁబడిన సూర్యదేవర రాజన్య చరిత్రలో నిట్లున్నది. "సూర్యదేవరవారు" పాల్గొన్న యొక యుద్ధము చరిత్రగ్రంథములందు దుల్లేఖింపఁ బడియున్నది. ఈ యుద్ధము కమ్మవారగు చింతపల్లి ప్రభువు వాసిరెడ్డి నరసభూపాలునకు- పాతూరు పట్టణపు (నరసరావుపేట) రాజు వెలమవారగు మల్రాజు సూర భూపాలునకు మధ్య క్రీ. శ. 1747 ప్రభవ సంవత్సరములో జరి

(51) L.R. Vol. 60 వినుకొండ కైఫీయతు (52) జి. మెకంజి K.D.M-P. 17.

గెను. వెలమవంశ సంభూతుండైన పానుగంటి శేషయ్య నరసభూపాలుని కొలువులో నాయనను ధిక్కరించి మాటాడినందున బయటికి వెడల గొట్టించిరి. శేషయ్య దుర్బోధలు చేయుటలోఁ గొండెములు చెప్పుటలోఁ బేర్గాంచినవాఁడు. ఇతఁడు మలరాజు సూరభూపాలుని కొలువులోఁ బ్రవేశించి వాసిరెడ్డి సంస్థానమునఁ నపకారముగా జెప్పుకొనెను. క్రీ. శ. 1715 సంవత్సరములో - అనఁగా జయ సంవత్సరములో వాసిరెడ్డి చంద్రమౌళి నాయనికి మలరాజు సూరన్న వినుకొండ సీమలో నాల్గవ భాగము నందిపాటి ఫిర్కా గ్రామములు కొంత ద్రవ్యము ఋణముగాఁ గైకొని యనవగా నుంచెను. నాల్గేండ్లవరకును ఋణ మీయనందున ఋణదాత గెలిచి దఖలుపఱచుకొనెను - చిన సూరనృపాలుఁడు నందిపాటి ఫిర్కా గ్రామములు విక్రయము చేసియిచ్చెను. ఈ రీతిగాఁ గొన్న విక్రయపు దాఖలా లున్నవి. ఈ విషయములో వాసిరెడ్డివారికి మల్రాజు వారికిఁ గలహములు జరుగుచుండెను. ఈ సమయమును బురస్కరించుకొని త్రాఁచుఁబాము పగఁబట్టిన పానుగంటి శేషయ్య మలరాజువారి గ్రామములను వాసిరెడ్డివారు అక్రమముగాఁ గైకొనిరని దుర్బోధలుచేసి వారిని యుద్ధమునకుఁ బ్రేరేపించెను.

అంతటఁ గమ్మవారు వాసిరెడ్డి నరసరాజు లేఖలఁ జూచుకొని యిరువదివేల దండుతో గజతురంగములతో యుద్ధమునకు సంసిద్ధులైరి. వెలమవారు చింతపల్లికి నైఋతి మూలఁగల మేడసాల దుర్గమునకడ 17 వేల 5 వందల కాల్బలముతో నాల్గువేల గుఱ్ఱములతో రెండువందల యేన్గులతో సమాయత్తమైరి. నరసరాజు సోదరుఁడు చిన రామలింగ భూపతి సంధికిఁ బ్రయత్నించి విఫల మనోరథుఁడాయెను. రామచంద్రరావు, రామారావు, పానుగంటి శేషయ్య మున్నగు వెలమదొరలు మలరాజువారి సేనానాయకులు. చిన రామలింగన్న, దేవరకోట ప్రభువగు కోదండరామన్న, సూర్యదేవర సంజీవరాయఁడు, మున్నగువారు వాసిరెడ్డివారి సేనానాయకులు. మూఁడుదినములు యుద్ధము జరిగిన మీఁదట వెలమదొర లనేకులు రణరంగమున మడియుటచే వారు నిరుత్సాహులై నాల్గవ దినమున నచటకి 12 మైళ్ల దూరమ్మునంగల

చీరవల్లి పాయయను గ్రామంబులోఁ బ్రవేశించిరి. దీనికిఁ జుట్టు వలయా కారమ్ముగా నొక కొండ గలదు. ఉత్తరదిక్కునఁ బది గజముల వెడల్పు గల మార్గ మొక్కటియే కలదు. ఈ యిరుకుత్రోవ నుభయసైన్యము లకు భయంకరమైన యుద్ధము జరిగెను. శతసైన్యాధిపతి సూర్యదేవర సంజీవరాయణముగారు చూపిన పౌరుష ప్రతాపములు శ్లాఘనీయములు. చివర కుభయసైన్యములలో వేలకొలఁది వీరులు మడిసిన పిమ్మట వాసిరెడ్డి సంస్థానమువారు విజయము గాంచినట్లు తద్వంశచరిత్ర తెల్పుచున్నది. మెకంజీయు నీ యుద్ధము నభివర్ణించుటచే నిది చరిత్ర ప్రసిద్ధినందిన యుద్ధ మనుటలో సందియము లేదు. పొట్లపాడు కైఫీయతులో 357వ పుటలో (L. R. 56) ఈ యుద్ధము వర్ణింపఁ బడినది. వాసిరెడ్డి పద్మనాభముగారి కొసఁగిన 13 గ్రామముల విషయములో నీ వివాదము సంప్రాప్తించెనని మల్రాజు సూరన్న, కేతనరపు మాలపల్లెలు తిరిగి స్వాధీన మొనర్చు కొనవలెనని బెల్లంకొండకుఁ దూర్పున నున్న నాగవరమువద్ద 'మకాము' వేసి వాసిరెడ్డి చిననరసన్నతో జయింపలేక వీరవల్లిపాయకుఁ బాఱి పోయెనని చిననరసన్నగారు ప్రబలుఁడై నందున యుద్ధములో మల్రాజు సూరన్నగారిని శిరచ్ఛేదము గావించి తిరిగి తమపాళెము పట్టగు చింత పల్లి కేతెంచిరని యిందు లిఖింపఁ బడినది. తరువాత సూరభూపాలుని కుమారుఁడగు నరసరావునకుఁ బట్టము గట్టుటచే నితని పేరితో-పాతూరి పట్టణమునకు నరసరావుపేట యను పేరు వచ్చినది. అమరవాది రామన కవి తాను రచించిన వాసిరెడ్డీయములో. వాసిరెడ్డి సూరయ్య కుమారుల చిననరసన్న, చినరామలింగముల వర్ణించుచు నీ యుద్ధ విషయము నిట్లు విరచించెను.

సీ. అమ్మన్నె హంవీరుఁ డాత్మీయ పూర్వ భూ
నరులచే మలరాజు వారి యొద్ద
విలువ కార్జించిన వినుకొండ పాతిక
వంటూళ్లు నాత్మ దౌర్బల్య కాల
మందుఁ దద్వంశీయుఁడౌ సూరయక్షితీ
శ్వరుఁ డాక్రమింప నిసైన్యుఁడయ్యు

నీతికోవిదుఁడౌట నిజకమ్మజాతికే
జాత్యభిమానం బెసంగజాబు
లంపి సమాత్మీయవర్గ సైన్యంబుగూర్చి
కొని యరిగి బీరవలిపాయ సని విరోధి
సైన్యము జయించి సైజరాష్ట్రంబు సనేము
వర్చుకొనియె యశంబుర్వి నాఁటుకొనఁగ.

ఈ యుద్ధములోఁ బాల్గొన్న కమ్మవీరులు – కంతేరు – తుమ్మపూడి – చేకూరు – మోరంపూడి మొదలగు గ్రామములవారని మొదట వెలమ యోధుఁడగు రామారావు క్రోధాగ్నిలోఁ గమ్మవారి కొంపలు గ్రుగ్గి పోయిరని కొంపలు పాటిపోయిరని చినరామలింగ నృపుఁడు వెనుకకుఁ దిరిగిన వారిని గొంతులుకోసెదనని నిజఖడ్గమును ఝుళిపించెనని చివరకుఁ గమ్మవారికి జయము లభించెనని కమ్మవీరుల విజయము తెల్పుచున్నది.

అమరవాదిరామన్న తన ద్రౌపదీపరిణయమున వాసిరెడ్డి సూర భూపతి తనయులగు చిననరసన్న, చిన రామలింగ భూపాలుర వర్ణించెను

మ. ఘనమాద్యన్మతి నాత్మరాజ్యపుహ్యాతిన్ గావించు మహారాష్ట్ర సా
రన శీర్షంబు వధించి ఘోరరణగోత్రన్ వ్రేలఁగట్టించెఁ దొం
పెనయన్ దర్పహాణాత్మసీమఁదిరుగా నే మన్నెహంపీకుఁడో
నన సాధించె నతంము చిన్నసరసక్ష్మానీశ్వరుఁ డల్పుఁడే.

కం. ఆ చిననరసన తమ్ముఁడు
వాచాద్రుహిణుండు దర్పవత్పరిపంథి
క్ష్మాచలభిజ్జల రణకే
ళీచణుఁడై చిన్నరామలింగన వెలసెన్.

ఇట్టి యుద్ధము చారిత్రక ప్రసిద్ధి నందెను. –[53] ఈ రామలింగన్న కవి వైన బ్రాహ్మణభక్తి గలవని కవుతా – అగ్రహారముచ్చిన తెజవా

(53) గ్రంథకర్త : సూర్యదేవర రాజన్యచరిత్ర—పుట 42-46.

చేతవోలు కరణాలకు వ్రాసిన లేఖ తెలుపుచున్నది. పంగనామముల వేంకటకృష్ణయ్య, ఈశ్వరప్రగడ రామునికి వాసిరెడ్డి రామలింగన్న గారి దండములు.

"ఇక్కడ కుశలం, అక్కడ శుభ శ్రీ తాల్లు వ్రాయించి పంపవలెను. క. చేతవోలు పొలంలోను శ్రీమధ్వజనాటి పట్టుకున్న సుపాను లైన కన్నుతా సూరప్పగారికి సరసన్నగారు లక్ష్మీ నరసింహాపురమను నే అగ్రహారం ఏర్పరచి వ్రాయించి యిక్కడనుండి అనగా ఆ పొలంలోని తాటిచెట్లు ఉండగా అలాహిదిగా మోతరఫా జమచేస్తూ ఉన్నారట. బ్రాహ్మణులకు యిప్పించిన తర్వాత ఆ స్థళములో ఏటునున్న ఆ పని సంబంధం పోవచ్చునా! కాబట్టి యింతటినుంచి అగ్రహారం పొలములోని వున్న తాడిచెట్లకు కలారివాంగ్లవల్ల మీరు ఏటుపుచ్చుకోవలసినది. సూరప్పగారి విషయమై ఎంగెండములకు కూర్చుకోరానలెను –(కొట్టి వేసియున్నది.)

ప్రజోత్పత్తి మార్గశిర బ ౧౧ సవరహి కొత్తావారి అగ్రహారమునకు సనదుకు నకలు.

శ్రీ మత్సకల గుణసంపన్నులైన శ్రీ మహాత్మ్యరసమానా ఘాడులైన పంగనామముల వెంకటకృష్ణయ్య ఈశ్వరప్రగడ రాముడికి" ఇంకను చింతపల్లి తా. గోవిందపురము కైఫీయతునుబట్టి "కోటీవారు" అను లింగబలిజలు భీమేశ్వరస్వామి ఆలయము కట్టించిరని తెలుసునాడు చిన రామలింగన్నగారు ఫ్రాన్సువారి యమలు ఫ1162–67వరకు ప్రభుత్వము చేసేయెడల నైవేద్యాదులు సరిగా జరుగనందున 'పోతుకచ్చి రాముడు' (ఎడవల్లి అగ్రహారీకుడు) శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము జీర్ణోద్ధారము చేయించినారు గనుక స్వామివారి నిత్యదీపారాధనలకు చిన రామలింగన్న గారు 6 కుచ్చెళ్ల పొలము ఈనాము ఇప్పించినారని తెలియుచున్నది..

దేశ రాజకీయముల మార్పులు :

వీరి కాలములో గమనింపఁదగిన ముఖ్యమైన మార్పులు గలవు. దక్షిణ హిందూస్థానములో ఫ్రెంచివారికి - ఆంగ్లేయులకు యుద్ధము జరుగుచుండెను. ఔరంగజేబు తరువాత మొగలాయి రాజులు బలక్షీణులై పోయిరి. క్రీ. శ. 1754లో రెండవ యక్బరని పేరుగాంచిన అలంగీర్ II రాజ్యమునకువచ్చెను. నాదిర్షా దండయాత్రల వలన అహమద్షా దురాని నాల్గు దండయాత్రల వలన, మహారాష్ట్రుల గొల్లా యుద్ధములవలన దేశమంతయు నరాజక స్థితిలో నుండెను. క్రీ. శ. 1759లో దురాని నాల్గవ దండయాత్రకు వచ్చినపుడు రెండవ ఆలంగీరును వాని వజీరే వధించెను.

షాఆలం II నామకప్రభువై యుండెను. ఢిల్లీ చక్రవర్తియగు మహమ్మదుషా క్రీ. శ. 1719 సెప్టెంబరులో మూర్ధాభిషిక్తుఁడాయెను. 1748వఱకుఁ బరిపాలించెను. 1713నుండి దక్కను సుభేదారుగానున్న నైజాముల్ ముల్కు, మహమ్మదుషా కాలమున హైదరాబాదులో స్వతంత్రుఁడై క్రీ. శ. 1748 వఱకు రాజ్యపాలన మొనర్చెను. వానికి 1. ఘియాసుద్దీన్ ఖాను 2. నాజరుజంగ్ 3. సలాబత్ జంగు 4. నైజామాలీ 5. బసాలత్ జంగు - అను నైదుగురు కుమారులును, ఒక కుమార్తెయు నుండిరి. ఇందులోఁ బెద్దవానిని 1752 లో విషము పెట్టి చంపిరి. రెండవవాఁడగు నాజరుజంగును, నైజాము కొమార్తెకొడుకగు ముజఫరుజంగును సింహాసనమునకై పోరాడు చుండిరి. నాజరుజంగు - ఆంగ్లేయుల ప్రక్కనుండి క్రీ. శ. 1748 - 50 రాజ్యమేలెను. ముజఫరుజంగు ఫ్రెంచివారి ప్రక్కనుండెను. ఇంతలో నాజరుజంగును - కడప నవాబు 1750 డిసెంబరులోఁ గాల్చి చంపెను. ముజఫరుజంగు ఫ్రెంచి గవర్నరగు డూప్లే సహాయముతో వెంటనే హైదరాబాదు నవాబాయెను. ఫ్రెంచివారి సైన్యము నీయనకు సాయముగా నుండెను. ఫ్రెంచివారి కీయన కొంతద్రవ్యమును గొన్ని పట్టణముల నుచితముగా నొసఁగెను. ముజఫరుజంగును ఫ్రెంచి సేనానాయకుఁడు బుస్సీ కాపాడు

చుండెను. ఐనను స్వల్ప యుద్ధములో శీఘ్రము మరణించెను. అప్పుడు బుస్సీ నైజాముగద్దెను మూఁడవ కుమారుఁడగు సలాబత్ జంగునకు అప్పగించెను. ఇతఁడు క్రీ. శ. 1751–61 వరకుఁ బాలించెను. ఇతఁడు తన కొనర్చిన సాయమునకై ఫ్రెంచివారికి – క్రీ. శ. 1753 లో ఉత్తర సర్కారులను – అనఁగా గంజాము, విశాఖపట్టణము, గోదావరి, కృష్ణా నొసఁగి సైన్యవ్యయమునకు వానినుండి వచ్చు సిస్తు పనులకు వినియోగింపుమని చెప్పెను. బుస్సీని దనకు సలహాల నిచ్చువానిగా నుంచుకొనెను. కనుక క్రీ. శ. 1753–1759 ఏప్రియలువరకు 7 సంవత్సరములు ఉత్తర సర్కారులు ఫ్రెంచివారి హస్తగత మాయెను. సలాబత్ జంగు సంపూర్ణాధికారి యాయెను. పరాసు మహాసామ్రాజ్యమును నిర్మింపఁ బూనుకొన్న డూప్లేను 1754 లో ఫ్రెంచివారు స్వదేశమునకుఁ బిలుచుకొనిరి. క్రీ. శ. 1758 లో క్లైవుచేఁ బంపఁబడిన "కలనల్ ఫోర్డ్" కొండూరునకడ ఫ్రెంచివారి నోడించి 1759 ఏప్రియలులో మచిలీపట్టణమును లోఁబరచుకొనెను. సలాబత్ జంగు 1760 లో ఫ్రెంచివారి సంబంధమును వదలుకొని ఉత్తరసర్కారులను కంపెనీ ప్రభుత్వమునకుఁ గలిపివేసెను. క్రీ. శ. 1760 లో జరిగిన "వందవాసి" యుద్ధములో బుస్సీ పట్టుబడెను. క్రీ. శ. 1759 మే 14. న తేది సంధిప్రకారము సలాబత్ జంగు – బందరు, నిజాము పట్టణము సర్కారులను – కంపెనీ వారి కిచ్చెను. క్రమముగా ఫ్రెంచివారి ప్రతిష్ఠ క్షీణించి పోయెను. నైజామలీ తనయొక్క పెద్ద సోదరుఁడగు సలాబత్ జంగును 1761 జూలై 18–న తొలగించి తానే ఆ సంవత్సరమే సింహాసన మెక్కెను. తరువాత నుత్తర సర్కారులు క్రీ. శ. 1765 లో మొగలుచక్రవర్తి షాఆలం II ఇచ్చిన ఫర్మానా ననుసరించి యాంగ్లేయులకు హక్కు, శాసన సమ్మతి మాయెను. కాని యవి వెంటనే యమలులోనికి రాలేదు. నిజామాలీని [illegible] దక్కను సుభాదారుగా గుర్తించెను. 1766 లో నైజామునతో జరిగిన ఒడంబడిక వలన నుత్తర సర్కారులు కంపెనీవారి స్వాధీన మాయెను. ఈ ఒడంబడిక మూలముననే కొండవీడు, కొండపల్లి పాలనమును

కుంపిణీవారి యధీన మాయెను. వినుకొండ కైఫీయతులో 1198 ఫసలీ (1788)లో కొండవీటి పరిపాలనము కుంపిణీవారి స్వాధీన మైనట్లున్నది.

ఇంక ఫ్రెంచివారి 7 సంవత్సరముల పాలన నడిచెనని యనేకము లైన కైఫీయతులు తెల్పుచున్నవి. చందవోలు కైఫీయతునుబట్టి (L. R. 19) 1160 ఫసలీ (క్రీ.శ.1750) ఫరాసువారి యధికారమునకు — 1756లో సత్యానంద పాదిరీ కలండని 1167ఫసలీలో ఫ్రెంచివారికి అప జయము గల్గుటవలన – కుంఫిణీ పాలనము వచ్చినదని తెలియును. నిజాం ఉల్ ముల్కు పెద్దకుమారుడగు నాజరుజంగు 1160ఫసలీలో ఫ్రాంసు వారికిచ్చెనని నల్లూరి (L. R. 3) రేపల్లె (L. R. 5) కొండవీడు, పులివర్రు చేబ్రోలు, అమృతలూరు కైఫీయతులు తెల్పుచున్నవి. ఈ ఫ్రెంచి వారి యేలుబడి యేడేండ్లు సాగినదని గోవిందపురము, రేపల్లె, కొండ వీడు, పులివర్రు, వినుకొండ, అమృతలూరు కైఫీయతులు తెల్పు చున్నవి. ఫ్రెంచివారి కాలములో దేవాదాయ, బ్రహ్మదాయములకు విఘ్నములు గల్గెనని రేపల్లెలోని మదనగోపాలస్వామివారి దేవాలయ మును బ్రద్దలుగొట్టి యాభరణాలు, తామ్రశాసనాలు తీసికొని పోయి రని యిట్లే యేడేండ్లు – అధర్మకార్యములు చేసిరని తెల్పుచున్నవి. రేపల్లె పులివర్రు కైఫీయతులనుబట్టి వరదరాజస్వామి దేవాలయ ప్రాకారమును విప్పించి "ముశ్శల శ్శనుదార" పడమర మీద కట్టించెనని, ఆముదాలపల్లి కైఫీయతులో ఫ్రాంసువారి కాలములో పూజాపుర స్కారములు లేవని ధర్మానుకూలురైన కుంఫిణీవారు వచ్చినను, చేబ్రోలు కైఫీయతులో బరాసువారి కాలమున నాలయములు శిథిలము లాయెనని, తుర్లపాడు కైఫీయతులో (L. R. 60) ఫ్రెంచివారి కాల మున నర్చనలు లేవని, ఖిలపరిచిరని యున్నది. వీరి పాలనకాలములోనే రామలింగభూపతి ప్రభుత్వము నడచెను. ఈ సమయముననే బొబ్బిలి యుద్ధము జరిగెను.

క్రీ. శ 1761లో నిజామాలీ గోల్కొండ సింహాసనమునకు వచ్చి యాంగ్లేయ పక్షము వహించుచు 1761–1783 వఱకు పాలించెను.

ఇతఁడు పాలనకు వచ్చుట తోడనే కొండవీటి సీమలోని జమీందార్లందరును సోదరుఁడగు బసాలత్ జంగునకుఁ గప్పము చెల్లించునట్లు శాసించెను. ("Obtained Guntur as personal estate") ఇట్లు బసాలత్ జంగునకు ఈ ప్రాంతము నకుఁ బోషణ ఏర్పాటు చేయఁబడెను. గుంటూరు జిల్లా కీయన నవాబగుటచే వాసిరెడ్డివారు, మాణిక్యారావువారు, నరసరావుపేట వారు వీని యనుగ్రహ మొందుటకుఁ బ్రయత్నించుచుండిరి. "మల్రాజు మాణిక్యారావు 1127 ఫసలీ (1717) ప్రభుత్వానికి వచ్చి రామచంద్రాపురం కోట పెట్టించి ఆయన తమ్ముడు సీతన్న మాణిక్యారావును అక్కడ ఉంచి తమరు రాచూరులో ఉండి స్వాతం తాలూకాలు ప్రభుత్వం చేస్తూ తతిమ్మా తాలూకాలకు మామూలు ప్రకారం జమీం ఖర్చులు పుచ్చుకొంటూ 1160. ఫసలీ వరకు పాలన చేసెను. రాజగోపాలరావుగారి తండ్రి రాయనింగారు ప్రభుత్వానికి వచ్చి పేరూరులో కోటకట్టించి బసాలతు జంగు అనుగ్రహం పొందిరి" అని దేవస్థాన కైఫీయతు (L. R. 5) లో నున్నది. "1160 ఫసలీలో సీతన్న మాణిక్యారావు అన్నకొడుకు రాజగోపాల మాణిక్యారావు ప్రభుత్వానికి వచ్చి రాజా బసాలతు జంగు బహద్దూరు దర్శనానికి 1167 ఫ (1757)లో ఆదోని వెళ్ళి వారిచేత బహుమానం పొంది తిరిగి తాలూకాకు వచ్చి సదరహి ఫసలీ లగాయతు 7 సంవత్సరములు ప్రభుత్వముచేసి దేవాదాయ బ్రహ్మదాయములు జరి గించినాడు" అని కమ్మరివరున కైఫీయతు (L. R. 56) తెలుపుచున్నది.

బసాలత్ జంగు కడప నవాబులో మైత్రిగానుండి యెక్కువ కాలము - ఆదోనిలోఁ గడుపుచుండెను. క్రీ. శ. 1759 అక్టోబరులో నితఁడు కడప కేగినట్లు చరిత్రలు తెలుపుచున్నవి. కనుక గుంటూరుజిల్లా జమీందార్లు వీని దర్శనమున కాదోని వెళ్ళుచున్నట్లు కాన్పించుచున్నది. కైఫీయతుల ననుసరించి యితఁడు 1757 నాటికే గుంటూరుజిల్లాకు నవాబైనట్లు తెలియును. కాని చరిత్రలలో 1761 నుండి యుద్ధకాలమునకు వచ్చినట్లున్నది. సలాబత్ జంగు కాలములో నితఁడు గుంటూరు సీమకు నవాబైనట్లు కాన్పించుచున్నది. ఇతనిక్రింద సుశిక్షితమైన ఫ్రెంచిసైన్యము, "లాస్ ఎన్సైను" అను ఫ్రెంచి సేనాధిపతి

యుండెను. బసాలత్ జంగు [illegible] 1779 [illegible] ఫ్రెంచి సైన్య మితని [illegible]. 1782 [illegible] పోయెనని మాన్యుయల్, [illegible]. కుంపిణీ రికార్డులలో రాజా [illegible] (నాగన్న [illegible]) [illegible] దేవరకోట జమీందారు [illegible] 11-7-1778 [illegible] సిస్తు చెల్లింపు సక్రమముగా [illegible] నప్పటి కతడున్నట్లు స్పష్టము. 1765 [illegible] మండలముల నిచ్చి [illegible] ఏర్పాటు చేసెనని తెలియుచున్నది.

వాసిరెడ్డి జగ్గన్న - రామన్నల ప్రభుత్వము

వాసిరెడ్డి పెదపద్మనాభుని మరణించిన [illegible] జగ్గన్న 1761లో పాలనమునకు వచ్చెను. చింతలపాటి [illegible] వీరప్పనాయని వంశమునందినవాడగు [illegible] లక్ష్మన్న (లక్ష్మీపతి) రాజమహాలియను కొమరు లుండిరి. ఈ లక్ష్మీపతి నాగన్న కలిసి వాసిరెడ్డివారి భూభాగములపై నాధిపత్యము [illegible] పాలించినట్లు కాన్పించును. 1761లో ఢిల్లీచక్రవర్తి షా ఆలము నాగన్న లక్ష్మీపతులకు నైజామాలీ మూలమున [illegible]. దీనిం బట్టి కొల్లూరు, కేతవరము, బెల్లంకొండ, వినుకొండ [illegible] పంచమహల్లులోను, హవేలిమహల్, [illegible] గ్రామములకు మన్నవరు [illegible], ప్రతి గ్రామములోను 3% రుసుమును, మామూలు రుసుములయందు [illegible] గల్గి యుండెను. పిమ్మట కొద్ది రోజులకే వాసిరెడ్డివారు చింతలపాటి శాఖ వారికి వంశానుగతముగా వచ్చిన భూముల నంటిపెట్టుకొని యుండిరని తక్కిన వాసిరెడ్డివారికి

సంబంధించిన సంస్థాన పాలనమంతయు నాగన్నపాలుఁడే గైకొన్నట్లు మాన్యుయల్ రచయిత వ్రాసెను.[54]

క్రీ. శ. 1760లో మరణించిన చిన రామలింగభూపతి [illegible] పుత్రుఁడే జగ్గయ్యయని వెనుక వ్రాసితిమి. ఈతఁడు బాలుఁడగుటచే రాజ్యము శత్రుహస్తగతము గాకుండ తండ్రియగు నాగన్నయే పాలింప సాగెను. నాగన్నకు రామన్న జగ్గన్న వేంకటాద్రియను ముగ్గురు పుత్రులు గలరు. మూఁడవ కుమారుఁడు నాయుఁడమ్మగారని వాసిరెడ్డి [illegible] యము పేర్కొనుటచే వేంకటాద్రికే నాయుఁడమ్మ యను పేరు గలదని చెప్పవచ్చును. వాసిరెడ్డి వారి రాజ్యమునకు జగ్గయ్యగారు [illegible] పాపయారాధ్యులవారు –

శా. రంగాంబా చినరామలింగ మహీరాడ్రత్నంబు [illegible]
గంగానందనుచే ముదంబలరు శ్రీమత్ జగ్గధాత్రీవిభుం
శృంగార ప్రథమాన తారసుతుఁగాఁ జేకొంచు [illegible]
త్తుంగ శ్రీలలితాష్టభూతి విభవ [illegible]

ఇట్లు వ్రాసిరి. జగ్గభూపతి శౌర్యధురంధరుఁడు. భుజబల సముద్రుఁడుగా నుండెను. నాగన్న పిమ్మట రామన్న [illegible] జగ్గన్న

(54) G. Mackenzie K. D. M. P-308 "There is an imperial grant of the Emperor Shah Alam, dated 1761, issued through the Nizam to Naganna and Lakshmipati, giving them the office of Mannavar in the 5 Mahals of Kollur and Kethavaram, Bellamkonda, Vinukonda and Kuchipoodi and the Haveli Mahal, along with Ravuru and Kuchipoodi, their remuneration being fixed at certain land in each village, 3 ., on the collections and the usual fees. But very shortly after this date, the Chintapadu branch of the family appear to have been restricted to their own limited hereditary domains and Naganna was paramount over all the other possessions of the Vasireddi family"

శ్రీ రాజా వేంకటాద్రి నాయుడు

చింతపల్లి పరగణాను నాయుడమ్మయను వేంకటాద్రి జనుగించిప్రోలు బేతవోలను పరగణాలను పాలింపసాగిరి. రామన్న జగ్గన్నలను వాసిరెడ్డి శాఖవారగు చింతలపాటి కుటుంబములకున్ను తీవ్రమైన క్రోధానల ముండెడిది. పరిపాలకుల కిది సహజముగదా!

ఈ జగ్గన్నృపాలుడు చేన చంద్రయ్యగారి కుమార్తెయగు అచ్చమాంబను వివాహమాడెను. చేనవారు చంద్రపాలెము నుండి యీ గ్రామపాలన మొనర్చుచుండిరి. చింతపల్లి కెదురుగా - కృష్ణ కావలియొడ్డునఁ గల కొండనటికల్లునకుఁ దూరాన్నగాఁ చంద్రపాలెము గలదు. ఈ దంపతులకు క్రీ. శ. 1761 ఏప్రియలు 27 తేదీని వేంకటాద్రి నాయుఁడు జన్మించెను. వీరుఁడగు జగ్గన్న రాజ్యమునకు వచ్చినది మొదలు 6 వేల సిపాయీల నుంచుకొని వరుసగా కదన యుద్ధముల జయించెను. ఇతని విజయముల రామన కవి వర్ణించెను.

సీ. లలిఁగిలార్చుచు మూఁక లగ్గపట్టించి గ
గ్గోల్చేసి రాఁదీసెఁ గొండవీడు
శౌర్యంబు మెఱయ మీసముదువ్వి మూఁకతో
వెఱపించి చేపట్టె విన్నకోట
ఎదిరించుమన్నీల నదలించి సన్నిలఁ
గ్రుమ్మించి కైకొనెఁ గొండపల్లి
కలివీరభద్రుఁడౌ చులికి విరోధి రౌ
తులు వాఱ సాధించె బిలముకొండఁ
బోర నోహరి సాహరి మోహరించు
దిట్టల జయించి కంథముమెట్టు ముఖ్య
దుర్గ వర్గంబు స్వవశమందున ఘటించె
మన్నె హంవీరుఁడగుచు జగ్గన్నగారు.

పాపయారాధ్యులువా రిట్లు వర్ణించిరి.

గీ. కొండవీడును వినుకొండ కొండపల్లి
మొదలుగాఁగల్గుదుర్గముల్ మసరికసరి
లగ్గలకు నెక్కి సాధించి మొగ్గరముల
గండఁడై బెండు పడిచె జగ్గప్రభుండు.

ఈయన చినరామలింగన పాలించిన రాజ్యమును తాను సంపాదించిన రాజ్యమును గలిపి యేలుచు నవాబులచే బాలితోషికములు పొంది కమ్మబెబ్బులి యని పేర్గాంచి కుంపతటాకాదులఁ బ్రతిష్ఠించి బ్రాహ్మణుల కగ్రహారాదికము నొసఁగెను. ఇతఁడు షట్సహస్ర నియోగి ప్రధాన [illegible] సేవ్యమానుఁడగు చుండెనని రామనకవి వర్ణించెను. జగ్గప నాల్గు సంవత్సరములు పాలించెనని పొట్లగుంట పాలెము కైఫీయతు[55] మూఁడేండ్లు పాలించెనని వేమూరు కైఫీయతు[56] తెల్పును. అధికారమునకుఁ జూచిన నితని పాలనము మూఁడేండ్లు మాత్రమే యని తేలుచున్నది. ఇతనికి బుచ్చయ్యయను నామాంతరము గలదు. జగ్గన్న [illegible] యాత్రలతోను, ముక్త్యాల సంస్థానాధిపతి సీతన్నను జగ్గయ్య క్రీ. శ. 1763లో వధించుటతోను గుంటూరు ప్రభువైన బసాలత్ జంగునకు కష్టము గల్గెను. వాసిరెడ్డివారు తన కప్పము చెల్లింపకయు, జగ్గన్న [illegible] చేసి యుండెను. జగ్గభూపతి తీర్థయాత్రలఁ దిలకించి తనకంటె బలవంతుఁడగు చున్నాఁడని బసాలత్ జంగు భయపడుచుండెను. కృష్ణా గుంటూరుమండలములలోని జమీందారులెల్లరు జగ్గన్న [illegible] యత్త చిత్తులగుచుండిరి. వారెల్లరు జగ్గన్నపైఁ [illegible] లను బసాలత్ జంగుతో సూచనసాగిరి. ఆయన వాని [illegible] విడి జగ్గన్న నొక సమావేశమునకు రమ్మని యుద్దేశ్యము [illegible]

(55) L. R. 56 P-364 (56) L. R. 5 వేమూరు కైఫీయతు

నాహ్వానించి తన సైనికులఁ బ్రేరేపించి శిరచ్ఛేదము గావింపఁజేసెను.[57] విషాదాంతమైన యీ మరణవార్త నచ్చమాంబగారాలకించి మూర్ఛితురాలాయెను. ఆ సమయమున నామె చేతిలోని సన్నపు బంగారుపూసల హారమును [illegible] సహగమన మహావ్రతమున కాయత్తురాలై శీఘ్రగతిని సన్నాహము లొనర్చుకొనియెను. కృష్ణా జిల్లాలో నంతిమ సతీ సహగమన మిదియే యైయున్నది. అచ్చమాంబ జ్ఞాపకార్థము వాసిరెడ్డి కులాంగన లట్టిహారమును ధరింపరని మెకంజీ వ్రాసెను. క్రీ. శ. 1750 సంవత్సర ప్రాంతమున వాసిరెడ్డి రాజన్న యను - అన్నవరపుపాడు భూస్వామి సహస్ర గోధనములుగల శ్రీమంతుఁ డుండెను; తన కుమార్తెను - చేబ్రోలు స్థలాధికారియైన దేశభక్తుని వీరన్న కిచ్చిరి. ఇతని నొక మొఱుకలవాఁడు పొడువఁగాఁ జేబ్రోలులో భర్తతోపాటు నీమెయు సహగమన మొనరించుకొనెను. నేటికి సి గుండమును జేబ్రోలులోఁ జూపించెదరు. ఈ వీరన్న శిస్తు వసూలు చేసి యనేక వత్సరములు ప్రభుత్వమువారి కీయక తానే వ్యయము చేసికొనుచు కొనువాఁడట. వేమూరు కైఫీయతునుబట్టి బుచ్చయ్యగారు [illegible] వంతులని కాశీనాథుని వీరన్న యయ్యవార్లకొక పుచ్చెలు భూమి ఈనాముగా నిచ్చి 1178 – 80 ఫసలీ వఱకు మూఁడేండ్లు పాలన మొనర్చి "మొవాసి" వలన మరణించెనని తెలియుచున్నది.[58] ఇది క్రీ. శ. 1770 యగునుగాన సరికాదు. కాని రాజ్యపాలన కాలము మూఁడేండ్లు సరిగా నున్నది. క్రీ.శ. 1765 మే నెలలో - అనఁగాఁ బార్థివ సంవత్సర వైశాఖ శుద్ధ పౌర్ణమీ వాసరమున వాసిరెడ్డి జగ్గన్న సర్ దేశముఖ్ మన్నవరు - ఎట్టిం సెట్టి వెంకటపతికి ముఖాసా యిచ్చిరని బొమ్మరాజుపల్లి

(57) G. Mackenzie - K. D. M. P–309 — "The younger of these two brothers, Veeranna, was killed in 1763 by Jaggayya of Chintapalli and in the following year 1764, Jaggayya himself met the same fate, being invited to a conference by one of Basalat Jungh's Officers and beheaded."

(58) L. R-5 వేమూరి కైఫీయతు

కైఫీయతులో నుండుటచేతను, అదే సంవత్సరములో రామన్న దాన ముండుటచేతను జగ్గన్న చనిపోయినది మెకంజీ వ్రాసినట్లు 1764 లోఁ గాక 1765 అని దలంచుచున్నాను. ఇంతను శా. శ. 1688 పార్థివ సంవత్సరములో (క్రీ.శ.1765) రామన్న పాలనమునకు వచ్చినట్లున్నందుచే జగ్గయ్య క్రీ. శ. 1765లో మరణించుట నిశ్చయము. జగ్గయ్య 1763 - 1765 మూఁడేండ్లు పాలించెను.

రా మ న్న

జగ్గన్న మరణానంతరము సోదరుఁడగు రామన్న చింతపల్లి, నంది గామలఁ గైకొని క్రీ. శ. 1768 వఱకుఁ బాలించి పిమ్మట తమ్ముఁడగు వేంకటాద్రికి నందిగామ నిచ్చి తాను జింతపల్లిలో నుండెను. క్రీ. శ. 1770 నాఁటికి బసాలత్ జంగు తన క్రిందనున్న బల్లమాన క్రింది [illegible] ముసు సైన్యాధిపతియగు "లాన్ ఎన్స్లాను" తోఁ [illegible] చింతపల్లి కోటను బట్టుకొనుమని యాజ్ఞాపించెను. తత్ క్షణమే నాఁడు ఆ చింతపల్లి కోటను శరవేగమునఁ బట్టుకొనుటలో రామన్న [illegible] కారములోనున్న నందిగామకు నదిదాటి పాఱిపోయెను. 1770 నాఁటికి నందిగామ సీమ కుంఫిణీవారి పాలనలో నుండెను. బసాలత్ జంగు [illegible] మంతటితో నాఁగలేదు. క్రీ. శ. 1763 లో నష్టపఱచబడిన ముక్త్యాల సంస్థానాధిపతియగు వీరన్న కగ్రసోదరుఁడగు పెదరామలింగన్నకు ముగురు కుమారులు గలరు. పెద్దవాఁడు రాజమౌళి, తరువాతివాఁడు బసాలత్ జంగు దయకుఁ బాత్రుఁడగుటచే నవాబతనికి రాజాయను బిరుదము నొసఁగి గుంటూరు సర్కారునకు లోఁబడి యుండునట్లు మక్త్యాల [illegible] వాసిరెడ్డి భూభాగమునకు 1771 లో జమీందారుగాఁ జేసెను. [illegible] పాటి శాఖకుఁ జెందిన వాసిరెడ్డి కుటుంబమువారికి మహోత్కర భాగ్య మెన్నాళ్లు గలిగెనో తెలియదు. ఈ రెండు శాఖల వైరమునకుఁ గా రార్పణము 1771 నుండి కలిగెననుటలో సందేహము లేదు. 1772 లో

నందిగామలోనున్న వేంకటాద్రి చనిపోయెను. [illegible] రామన్న మరణించిన వేంకటాద్రి కాత్యేష్టి తనయునకున్నను నందిగామపై హక్కును గోరెను. మదరాసు ప్రభుత్వమువారు పోషకుని బిల్లను బోషించు 'షర్తు'తో రామన్న కధికార మొసంగెను. [illegible] కాలములో రామన్నకు బసాలత్ జంగుతో రాపిడి కలుగుటచే క్రీ. శ. 1777 లోఁ దిరిగి రామన్న చింతపల్లి కోటలోఁ బ్రవేశించెను.

చింతపల్లి చేరిన పిమ్మట రామన్న సుఖముగాఁ బాలించుచుండెను. ఆ కాలమున సూరిశేని వేంకటరామనారాయణ జమీందారు మైలవరము నేలుచుండెను. అతఁడు బాల్యమైన నిపుల కోడిపోయి రామన్న చెంతఁజేరి శరణు చొచ్చెను. మచిలీపట్టణము కౌన్సిలువారు నందిగామ సీమను జప్తుచేయఁ బూనుకొనుటలో రామన్న లొంగిపోయి తనకు కుదురైన యా జమీందారును వదలివేసి మైలవరము జమీనుపై నున్న బాకీలను దాను చెల్లించునట్లు హామీ నొసఁగి రాజీకి వచ్చెను. క్రీ. శ. 1778లో రామన్న మరణించుటచే నతని రాజ్యముపై నధికార మతని పుత్రుఁడగు నాగయ్య (వరప్పు) పాపయ్యకుఁ గాక జ్ఞాతియగు జగ్గన్నపతి కుమారుఁడు ప్రఖ్యాత చరిత్రుఁడగు వేంకటాద్రినాయునికి సంక్రమించెనని మెకంజీ వ్రాసియున్నాడు.[59]

రామన్న 1778లోఁ జనిపోయెనని మెకంజీ వ్రాసెను. కాని కొప్పట్టు గ్రామకైఫీయతునుబట్టి యితఁడు 1176 ఫసలీ (క్రీ. శ. 1766) ప్రభుత్వమునకు వచ్చి 1192 ఫసలీ (క్రీ.శ.1783) వఱకుఁ బ్రభుత్వము చేసి మరణించిరని యుండుటచే 1783 లో వేంకటాద్రినాయుని పట్టాభిషేక మగుటచే మెకంజీ యిచ్చిన రామన్న మరణ సంవత్సరము సరి కాదని నిస్సందేహముగాఁ జెప్పవచ్చును. క్రీ. శ. 1763 తండ్రి మరణించిన సంవత్సరముననే రామన్న జగ్గన్నతోపాటు రాజ్యమునకు

(59) G. మెకంజీ. K. D. M.P. 310

వచ్చుట నిశ్చయము. ఇనుపులపాడు కైఫీయతు (వినుకొండ) లో నిట్లున్నది. "నిజాముల్ ముల్కు సుభాదారు ఈ గ్రామం మల్లా రమణ రాజుగారికి జాగీరు యిచ్చిరి. 45 సంవత్సరములు జాగీరు అనుభవించిరి. వాసిరెడ్డి రామన్నగారు తమ సంతులో వున్న గ్రామమని వీరు జాగీరుక్రింద తెచ్చుకొని అనుభవిస్తూ వున్నారన్న ఆక్రోశంబునను సమీపానికి సిబ్బంది తీసికొని రమణరాజు నూటితో నుండగా వాడిమీదపడి రమణ రాజుగారిని పట్టుకొని గ్రామం లూటీచేసి రమణరాజుగారు కట్టించిన బిరుదులు పగులగొట్టివేయించి గ్రామయజమానులకు మల్లరాజు యిచ్చిన కుం.౨యీనాములపొలం జప్తుచేసుకొని వారు ఇచ్చిన భటవర్తి మాన్యాలుకూడ తీసికొని తదనంతరం రమణరాజుగారిని విడిచిపెట్టి 1184 ఫసలీ 1192 ఫసలీవరకు 9. సం.లు ప్రభుత్వంచేసి యీ సంతు పూర్వం మల్రాజుగారి దగ్గర ఖరీదుకు తీసుకొన్న పాతిక సంట్లో దాఖలు చేసినారు."[60] దీనిం బట్టి రమణరాజును విడిచిన తరువాత క్రీ. శ. 1774–1783 వరకు రామన్నపాలనమని తేలుచున్నది. రామన్నపాలనలో జరిగిన యీ ముఖ్యవిషయము కొప్పర్తి కైఫీయతులోనున్నది. "చిన రామలింగన్న తర్వాత రామన్న ఫసలీ 1176న ప్రభుత్వానికి వచ్చి సర్కారు జమీందారులు అయిన మాణిక్యారావువారి సానరాల నిమిత్తము గిట్టమిచేతను విస్తరించి కల్పను గురించి తమకు సహాయము నిమిత్తమై అద్దంకిసీమ ప్రభువులైన మందపాటివారి సంస్థానంలో సర్దారులో వున్నటువంటి కమ్మవారు మేదరమెట్లవారు నరహరిగారు బత్తిని శింగరప్పగారు బత్తిని నరసన్నగారు మేదరమెట్ల గోపన్నగారు బొల్లపల్లి తిరువెంగళప్పగారు వీరు బహుశౌర్యవంతులై యుండెడు గనుక పిలిపించుకొని వీరికి సనదాలు యిచ్చి 50 మంది కమ్మవారితోటి నిజాం కార్యకరామతుల్కు సహాయం అయ్యేటట్లుగా నిశ్చయించి యీ

(60) L. R. 14. P. 217

గ్రామంలో వుండే ఆత్మస్థావరంను సిబ్బంది వారి జీతములకు గ్రామం కట్టుబడిగానున్నా మేర్పరిచి వారిని గ్రామములో కాపురం వుంచి వారి సహాయంవల్ల నుంచిన్నీ జయప్రదమైన సవరహీ ఫసలీ లగాయతు 1192 సం. వరకు ప్రభుత్వముచేసి పైన వ్రాసిన ప్రకారం జరిగించినారు. తదనంతరం రాజా వేంకటాద్రినాయడుగారు ఫ. 1192 ప్రభుత్వానికి వచ్చి పైన వ్రాసిన ప్రకారం జరిగించినారు. తదనంతరం రాజా వేంకటాద్రినాయుడుగారు ఫ. 1192 ప్రభుత్వానికి వచ్చి పైన వ్రాసిన కమ్మ వారికి రామన్నగారు నిర్ణయించిన వసతులు మూడు సంవత్సరములు జరిగించి తదనంతరం జరిగించలేదు''. 61

దీనినిబట్టి రామన్నపాలన క్రీ. శ. 1783 వరకు జరిగినట్లు తరువాత నా సంవత్సరమే వేంకటాద్రినాయడు పరిపాలనమునకు వచ్చినట్లు కలదు. క్రీ. శ. 1783 లో నాయడు పాలనకు వచ్చుట నిశ్చయము. ఈ రామన్న బ్రాహ్మణభక్తిపరుడని దాసూరువారు, వేమూరు, ఎద్దన పూడి మున్నగు కైఫీయతులు తెల్పుచున్నవి.

వాసిరెడ్డి వారి సాహితీ పోషణము

వాసిరెడ్డి ప్రభువులు కవులకు, బ్రాహ్మణులకు అగ్రహారములు భూదానములు మున్నగునవి చేయుటయేకాక సాహిత్యమునం దభిమానము గలవారై పలురకములైన గద్య పద్య కావ్యములను వ్రాయించి వానికిఁ గృతిభర్తలై వెలసిరి. ఈ ప్రక్క పట్టికను జూచిన నీ విషయము తెల్లమగును.

(61) L. R. 57 కొప్పుల్లు కైఫీయతు P. 67

నం.	కవిపేరు	కాలము	గ్రంథము	ఎవరి ఆస్థానకవి	కృతిభర్త
1.	మంచెళ్ల వాసుదేవకవి	1758	గంధవహము	రామలింగవిభుఁడు	మంగళగిరి
2.	దివి రమణకవి	1758	శృంగారధామము	,,	,, నృసింహస్వామి
3.	అకలంక కృష్ణకవి	1760	శకుంతలా పరిణయము	వాసిరెడ్డి నాగన్న అల్లుఁడు నాయఁడమ్మ	నాయఁడమ్మ
4.	వేమనారాధ్యుల సంగమేశ్వర శాస్త్రి యను పాపయారాధ్యులువారు	1794	అహల్యాసంక్రందన విలాసము (మిశ్రకావ్యము)	వాసిరెడ్డి చంద్రమౌళి II	
			సరసహృదయానురంజనము,	వేంకటాద్రినాయఁడు	
			వేమనారాధ్యచరిత్ర, దేవీభాగవతము	,, వాసిరెడ్డి జగన్నాథబాబు	కాశీవిశ్వనాథస్వామి
5.	దిట్టకవి రామచంద్రకవి	1800	వాసిరెడ్డి వంశచరిత్ర	వేంకటాద్రినాయఁడు	
6.	తాతంభట్టు గురుమూర్తి శాస్త్రి	1820	కృష్ణామాహాత్మ్యము	చిన వేంకటాద్రి	
7.	కొప్పరాజు సుబ్బరాయకవి	1828	కాంచీమాహాత్మ్యము	భవానీ ముక్తేశ్వర నాయఁడు	
8.	అమరవాది రామన	1828	ద్రౌపదీ పరిణయము	,,	
9.	,,	1835	వాసిరెడ్డీయము	వేం.లక్ష్మీనృసింహనాయఁడు	
10.	(పేరు తెలియదు)	1900	సదాశివనాయని చరిత్ర	వ్రాఁతప్రతి	
11.	వాసిరెడ్డి వేం.సుబ్బారావు	1914	వాసిరెడ్డి వంశచరిత్ర	—	
12.	విష్ణుభట్ల శ్రీరామ శాస్త్రి గారు	1930	వేంకటాద్రీంద్ర చరిత్రము	హరిహరప్రసాదు బహద్దరు, మన్నె సుల్తాను	
13.	కొడాలి లక్ష్మీనారాయణ	1963	శ్రీ రాజా వేంకటాద్రి నాయఁడు	—	శ్రీభావనారాయణ స్వామి వారి దేవస్థాన

ధర్మకర్త శ్రీ రాజా వాసిరెడ్డి శ్రీరామభావభూపాల్ బహద్దరువారు మేనేజరు కాట్రగడ్డ అనంతపద్మనాభ రావుగారు.

నాల్గవవారగు పాపయారాధ్యులవారు - అక్కమాంబా సంగమేశ్వరా రాధ్యులవారికిఁ బౌత్రుండని భ్రమరాంబా వీరనారాధ్యులకుఁ బుత్రుండని యితఁడు శతాధిక గ్రంథకర్తయని యహల్యా సంక్రందన విలాసకర్త యీయనయే యని సర్వమధునోష్ఠాతములోఁ దాడేపల్లి వేంకటప్పయ్య శాస్త్రులవారు వ్రాసిరి. వేమనారాధ్య చరిత్రలో నిట్లున్నది.

సీ. సరసశృంగారానుషంగముల్ తవణి చూ
 పఁగ నహల్యావధూ పరిణయంబు.

గీ. సరసరుచిసాంద్ర సంగమేశ్వరకవీంద్ర

అందువలన నీ రహల్యాసంక్రందన విలాసము వ్రాయునాఁటికే వీరికి సంగమేశ్వరశాస్త్రియని పేరున్నట్లు తెల్లమగుచున్నది. మఱియు శ్రీగురు పట్టభద్ర వేమనారాధ్య సంగమేశ్వరశాస్త్రియని పిల్చుచుండిరి. ఇది తల్లి దండ్రులిడిన నామముగా నున్నది. పాపయారాధ్యులవారను పేరు పాపాయియను ముద్దుపేరు నుండి వచ్చెనేమోయని చెళ్లపిళ్ల వేంకట శాస్త్రిగారు వ్రాసిరి. ఈ యూహ సరిగానే యున్నది. ఇంకను వేమ నారాధ్య యనునది వంశనామమని మఱుఁగు గృహనామమని యూహింప వచ్చును. వీరి పూర్వులు తరువాత వీరు మొదట లక్ష్మీపురమను పేర వెలసిన చింతపల్లిలోనుండి పిమ్మట 1797లో వేంకటాద్రి నాయఁడు - అమరావతి చేరిన తరువాత సకుటుంబముగా నిచటకుఁ జేరిరి.

పాపయారాధ్యులవారు సంస్కృతాంధ్రములలోఁ బండితుఁడు, కవి, శివపూజాధురంధరుఁడు, కేవలాద్వైతవాది, ఐహిక సంపదల కాశింపని మహాత్ముఁడు, దారిద్ర్యములోఁ గాపుర మొనర్చుచుఁ దన గ్రంథములఁ దాళపత్రములపై వ్రాసి కాలధర్మమందెను. పెక్కురు కవులు కృతిభర్తలను గోరంతలు కొండంతలు చేసి పొగడినవారే కాని చారిత్రక సత్యముల హెచ్చుగాఁ బ్రసాదించిన వారు గారు. వీరు వేంకటాద్రినాయనిదత్తపుత్రుఁడగు జగన్నాథబాబుగారి యాస్థానకవి

యగుటచే వీరి వ్రాఁతలు చారిత్రక సత్యములఁ బ్రసాదించుచు నమూల్య విషయముల నొసంగినవి. ఇతఁడు 1756-1846 వఱకు జీవించి యుండుట వలన జగ్గయ్య మరణమును రామన్న పరిపాలనము వేంకటాద్రినాయని జగన్నాథబాబు పాలనములను వారి రాజ్యవైభవంబులను నేత్రానంద కరముగాఁ జూచి యానందించెను. తిరిగి యవసాన దశలో వ్యాజ్యములను, ధననాశనమును జూచి చింతించి యుండవచ్చును. ఈ చరిత్ర రచనా సందర్భమున వీరి వ్రాఁతలను బ్రథమ ప్రమాణముగాఁ గైకొంటిని. దిట్టకవి రామచంద్రకవి వేంకటాద్రినాయని యాస్థానకవి. కాని వాసిరెడ్డి వంశచరిత్ర నాకు లభ్యముకాలేదు.

వేంకటాద్రినాయని

జననము - బాల్యము - విద్య

వేంకటాద్రినాయఁడు క్రీ. శ. 1761 ఏప్రియల్ ఇరువదియాఱవ తేదిని - అనఁగా వృష సంవత్సర చైత్ర బహుళాష్టమీ సోమవారమున నుదయాది పంచదశ ఘటికానంతరమున సూర్యాదిగ్రహము లుచ్చస్థితి నుండు తరుణమున జన్మించెను.[62] వంశచరిత్రలో 1174 ఫసలీ (క్రీ. శ. 1765) సర్వజిన్నామ సంవత్సర వైశాఖ బహుళైకాదశి సోమవారానురాధ నక్షత్రముననని యున్నది. ఫసలీయును క్రీస్తుశకము సరిపోయిన తెలుఁగువత్సరము 1767 కిఁగాని సరిపడదు. క్రీ. శ. 1765 పార్థివ యగుచున్నది. కాన మీఁది సంవత్సరము సరికాదని నుడువ వచ్చును. పాపయారాధ్య ప్రణీతమగు సర్వమధుర గ్రంథపీఠికలో - తాడేపల్లి వేంకటప్పయ్య శాస్త్రులవారు వీరి జననము క్రీ. శ. 1756 - అని మరణము క్రీ.శ.1816 అనియు వ్రాసిరి. మరణసంవత్సరము సరియైనను జనన కాలము సరికాదని చెప్పవచ్చును. బసాలత్ జంగు సైనికులు నాయని జనకుండగు జగ్గనృపతిని జంపినది క్రీ. శ. 1765అని తేలుటచే నాతని రాజ్యపాలనా కాలముకూడ 1763-1765 అగుటవలన 1761 నాయని జనన సంవత్సరమని స్పష్టముగాఁ జెప్పవచ్చును. నాయని బొమ్మలక్రిందనున్న శాసనము దీనినే ధ్రువపఱుచు చున్నది. ఇది నాయని జీవితకాలములోనే వ్రాయఁబడినది.

---

(62) అమరావతిలోని శాసనము - వి. శ్రీరామ శాస్త్రిగారు - వేంకటాద్రీంద్రు చరిత్ర - పుట 43.

పుత్రోత్సవమును రాజదంపతు లెట్లు జరుపుకొనిరో వ్రాయు నక్కఱలేదు. తలిదండ్రులు పక్షము దినములైన పిమ్మట వేంకటాద్రి నాయఁడను పేరిడి యాబాల గోపాలమునకు మధురాహారంబుల నొసంగి సంతుష్టాంతరంగులఁ జేసిరి. నాయఁడు శుక్లపక్ష చంద్రునివలె దినదిన ప్రవర్ధమానుఁ డగుచుండెను. నాల్గేండ్లు గడచినవి. ఐదవయేట నొక శుభముహూర్తమున నక్షరాభ్యాసము గావింపఁ బడెను. క్రీ. శ. 1765లో జననీజనకు లిరువురు మృతులగుటచేతఁ బెదతండ్రి రామన్న గారే సంస్కారములన్నియు వైభవముగా జరిపించు చుండెను. రామన్న దంపతు లితనిని బుత్రవాత్సల్యముతోఁ బెంపసాగిరి. అచ్చమాంబ సహగమన మాచరించుటకు ముందు తన యేకైక పుత్రుని మంచిచెడ్డల మాటను రామన్న భార్యకే యప్పగించెను. తలిదండ్రులు చనిపోవు నాఁటికి నాయఁడు నాల్గేండ్ల బాలుఁడై యుండెను. విద్యాభ్యాసము జరుగు సమయముననే యీయన సర్వసద్గుణ సంపన్నుఁడై యుండెనని రామనకవి యిట్లు వ్రాసెను.

సీ. అతఁడు విద్యాభ్యాసియగునాఁడె తద్గుణా
వళి తత్‌జ్ఞ జిహ్వానివాసి యయ్యె.

ఈయన విద్యాగురువు సంగమేశ్వరశాస్త్రియని పేర్గాంచిన పాపయారాధ్యులవారని కొందఱు వ్రాసిరి. ఉభయులు [illegible] సమవయస్కులు. పారమార్థిక విద్యాబోధనమును పంచాక్షరీ మంత్రమును నుపదేశ మొనర్చినది పాపయారాధ్యులువారని తోఁచుచున్నది. వారి యక్షరాభ్యాస మొనర్చిన గురువు పేరు తెల్లముగుట లేదు. సర్వజ్ఞనామ ముపోద్ఘాతములోఁ దాడేపల్లి వేంకటప్పయ్య శాస్త్రులవా రిట్లు వ్రాసిరి. "జగత్ప్రసిద్ధుఁడగు శ్రీ రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయునివారి సంస్థానమున వీరు ప్రధాన పండితులు, ప్రథమ మిత్రులు, గురువులుగా నున్నవారు" దీనిఁబట్టి వీరు పరావిద్యను బోధించిన గురువులనుట స్పష్టము.

వేంకటాద్రినాయని గురువు, శిష్యునకు సంస్కృతాంధ్రముల బోధించెను. చదువుట, వ్రాయుట, గణితశాస్త్రబోధ –(3rs Reading, Writing and Arithmetic) చేసియుండ వచ్చును. హైందవ మతమును వర్ణాశ్రమ ధర్మముల హెచ్చుగా బోధించి యుండెను. అక్షరాభ్యాస మొనర్చిన గురువు పాపయారాధ్యులవారి శిష్యులో తానో యై యుండనోపును. లేదా పాపయారాధ్యుల గురునగు శ్రీ శంభులింగము గారు గావచ్చును. వీరలవద్ద నాయఁడు రాజశస్త్రముల కనువైన సాముగరిడీలు, ధనుర్విద్య, అశ్వారోహణాదికము నుస్తుఁ భాలస నేర్చి యుండుట తథ్యము. శత్రుసంహారము, దుష్టశిక్షణము, అలయనిర్మాణము తులాదానము, కళత్రయోగము, బ్రాహ్మణపూజ, వర్ణాశ్రమ ధర్మ పాలన మాచరించుటలో నితనిని శ్రీకృష్ణదేవరాయలతోఁ బోల్పనచ్చును. ద్రౌపదీ పరిణయములోని యీ సీసపాదము ననుసరించి సంగీత సాహిత్య విద్యా పారంగతుఁడని అద్వైతియని పంచాక్షరీ మంత్ర జప పరాయ ణుఁడని తేలుచున్నది.

సీ. ఇద్ధసంగీతసాహిత్య విద్యాశేషుఁ
డద్వైత మతరహస్య ప్రవేది
బహుసప్త సంతాన పారీణుఁడమల పం
చాక్షరీమంత్ర నిష్ఠాన్వితుండు

శైశవముననే జ్ఞానసంపన్నుఁ డాయెనని కవులు వర్ణించు చున్నారు. దేవీభాగవతములో నితని గుణగణముల నిట్లు వర్ణించెను.

సీ. చిఱుత కాలమునాఁడె చేదోయి కిదిసని
యంచు నర్థులకిచ్చె నర్థసమితి
బాలప్రాయమునాఁడె పలుకేలదర్థమం
చని సత్యవచనంబులాడఁ దొడఁగె

ఆటప్రాయమునాఁడె యంగవిద్యాక్రియ నంచు
హరిహరసేవచే నెరపవనరె
చిన్ననాటనుగోలెఁ జిత్తశుద్ధిఁగున
నంచు నధ్యాత్మ మభ్యాసపఱిచె
నేమి చెప్పుదు నన్యాసుధీశసుతుండు
నిరుపమానగుణాక్రియా నిరతిఁ దవిలి
దివ్యలీలా విభూతులఁ దేజరిలుట
వేంకటాద్రిక్షితీశుఁ డవ్వేంకటాద్రి.

దీనినిబట్టి యీయన బాల్యమునుండి దానశీలుఁడని [illegible] భక్తిపరాయణుఁడని తెల్లము. "బాల్యప్రాయమునుండి భక్తి [illegible]" గలవాఁడని పరాక్రమశాలియని వంశచరిత్ర. చిన్నప్పటినుండి [illegible] రాజలక్షణాలుగల్గి న్యాయాధీశునివలె నుండి [illegible] దీర్చుచుండిరని తెలియును. ఈయన బహుభాషా [illegible] వ్రాయుట వలనఁ దెలుఁగు, సంస్కృతము, [illegible] భాషలు చదువుట వ్రాయుట తెలియుఁగునేమో యని [illegible].

యౌవనారంభము
వివాహములు, సంతానము, పట్టాభిషేకము

నాయనికిఁ బదునెన్మిదేండ్లు వయసు వచ్చెను. పెదతండ్రి రామన్న పరిపాలనము నచ్చని పట్టుల నతనిని ధిక్కరించుచుండెను. యౌవనము వచ్చుటతోడనే వివాహము చేసికొనవలెనను సంకల్పము జనించెను. తనతల్లి యచ్చమాంబ చేవ చంద్రయ్యగారి పుత్రిక. చందర్లపాటి పురవరంబునేలు చేవ వంశము సువిఖ్యాతమైనది. చాటువులలో వీరిని గూర్చి యిట్లున్నది.

సీ. అరయఁగఁ దమవాసి ననుసరించెడు మంచి
చేవచేమించెడు చేవవారు.

తన మేనమామ చందర్లపాటి యేలికయైన చేవ వెంకయ్య పుత్రిక, ధన్య రూపగుణ విద్యాసంపదలు గలిగినదని గ్రహించి నిజసేవకుఁడగు వేంకట దాసును బిలిచి తనకుఁ జేవ వెంకయ్య కుమార్తెయగు వెత్తెమాంబను పాణిగ్రహణ మొనర్చుకొను వాంఛగలదని పెదతండ్రి రామన్నతోఁ జెప్పి వేగముగాఁ గళ్యాణ కార్యములు గావింపవలెనని చెప్పి పంపెను. రామన్నయుఁ ద్వరితగతిని వెంకయ్య యొద్దకు బ్రాహ్మణుల నంపెను. వెంకయ్య మిక్కిలి మక్కువతో సుముహూర్తమును నిశ్చయింపఁజేసి వచ్చిన విప్రుల సత్కరించి పంపెను. నిర్ణయించిన సుముహూర్తమున వెత్తెమాంబా వేంకటాద్రులకు వివాహ మహోత్సవ మతి వైభవముగా

జరిగెను. చేవ వంశోద్భవలగు కన్యలనే వేంకటాద్రి నాయనింగారును, వీరి తండ్రియగు జగ్గభూపాలుడును వివాహ మాడిరి. జగన్నాథ రాయలు కూడ చేవ రంగమ్మను పెండ్లాడెనని వంశచరిత్ర తెల్పుచున్నది. కాని పాపయారాధ్యులవారు చిరుమామిళ్ల పాపయ్య కూతురగు - అచ్చమాంబను చిఱుమామిళ్ల శివరాముని కూతురు రంగాంబను వివాహ మాడినట్లు వ్రాసిరి. ఇందేది సత్యమో తెలియకున్నది. - వంశచరిత్రలో నాయని పినతండ్రి రామన్నయని యున్నది. కాని యిది సత్యము కాదు. చినరామలింగభూపతి నాగన్న కుమారులలో పెద్దవాడగు రామన్నను దత్తతగా దీసికొనక రెండవవాడగు జగ్గన్నను దత్తత గైకొనెనని పాపయారాధ్యులు వ్రాయుటచే రామన్న పెదతండ్రి యగుచుండగాని పినతండ్రి కాడు. పెద్దవానిని దత్తత నీయక రెండవవానినే దత్తత యిచ్చు నాచారము హిందువులలో నేటికి గలదు.

తలిదండ్రులు లేకపోయినను పినతండ్రి రామన్న, వీని భార్యయును వివాహమును వైభవముగా జరిపిరి. తన కుమారుని వంటివానికి వివాహము జరిపించుటచేత క్రీ. శ. 1778 మే నెలలో - వైశాఖ మాసంబుననొక సుముహూర్తంబున జరిగినట్లు తెలియుచున్నది. 1778లో రామన్న చనిపోయెనని మెకంజీ వ్రాయుచున్నారు. కాని శ్రీ కృష్ణస్వామి సేకరించిన కాలిన్ మెకంజీ వ్రాతల రీతి నితడు 1782 లేక 1783లో మృతుడైనట్లు తేటతెల్లమగుచున్నది. వేంకటాద్రినాయుని పట్టాభిషేక సంవత్సరము 1783 అగుటవలన జి. మెకంజీ వ్రాసిన రామన్న మరణ సంవత్సరము సరియనుకొన్నచో మధ్య 1778-1783 నడుమ రాజ్యపాలకులెవరో తెలియకున్నది. ఈ కారణమున వివాహానంతరము మరి నాలుగేండ్లవఱకు రామన్న జీవించి యుండుట తథ్యము. వివాహ మాయనే చేసెనని రామభూపాలుని ధిక్కరించి రాజ్యమును స్వాధీనము చేసికొని భూపరిపాలనము కొనసాగించెనని వంశచరిత్రలో నున్నది. రామన్న వివాహానంతరముగూడ జీవించెననుట నిశ్చయము. ప్రథమ కళత్రమైన వెంకమాంబ వలన రాజ్యలక్ష్మి యను పుత్రికారత్నము

జనించెను. పుత్రసంతాన హీనుఁడగుటచే వెఙ్కమాంబ యనుసతితోఁ గోచ్చెర్ల పురి వాస్తవ్యురాలైన నీరుకొండ వంశమున జనించిన పార్వతమ్మను ద్వితీయ కళత్రముగా గైకొనెను. పానయూరాఘ్యులవారీవిషయమున నిట్లు వ్రాసిరి.

ఉ. ఆ వసుధాసుధాంశునకు సంగనలైరి ధరిత్రి వెఙ్కమాం
బా వనితాలలామకులపాలికలై తగుపార్వతమ్మయు
ప్పావనల న్నుతించుఁ గవిపాళిరసజ్ఞత సాత్త్వికమ్ములౌ
కేవల సుజ్ఞలంచుఁ బరికింపఁగ నింపు ఘటిల్లఁ గాసిచో.

సీ. నూరువేలని యననేరదర్థుల కర్థ
మిచ్చుచో వారల మెచ్చుచోట
ఉత్తమాధమభేద మొందదు విప్రులఁ
దనుపుచో దయచేసి మనుపుచోట
పరులు నావారను భ్రాంతి నూనదు ధర్మ
మెంచుచో సత్యమార్గించు చోట
తలఁక దించుకయైన దైవవ్రతమ్ముల
సలుపుచోఁ జిత్తమ్ము నిలుపుచోట
విభు వధూటుల మేల్బంతి వెఙ్కమాంబ
దాన దాక్షిణ్య కరుణా నిధానమగుచు
బతికి ననురాగమున బహిఃప్రాణమనఁగఁ
గనఁగ రతిఁబోలు సౌందర్యగరిమఁ దనరె.

సీ. పతికినోడక యర్థభాగంబుగొని చంక
నెక్కని హిమభూధరేంద్రకన్య
నాథుని వేఱుగానఁగనీక ఱొమ్మెక్కి-
చలచిత్తగాని యజ్జలధిపుత్రి
తలవాకిలి మెలంగి ధవునింటఁ దనమాట
సభకురాగోఁరని శారదాంబ

కాంతు నెవ్వారిని గననీక తనలోన
నణఁచివేయని శంబరాత్మజాత
ధైర్యసంపత్ప్రశస్తి సౌందర్యములను
నవని నారాజపత్నియం చఖిలజనము
లభినుతింపంగఁ బార్వతమ్మాభిధమున
వేంకటాద్రీంద్రు రాజ్ఞియై వెలసె నిలను.

ఈయన ప్రథమ కళత్రము వలనఁ గలిగిన రాజ్యలక్ష్మమ్మయను తనూ
జను – కొచ్చెర్లకోట నివాసియగు శాకమూరి వెంకయ్య పరిణయ
మయ్యెను. శాకమూరి వారు చారిత్రకఖ్యాతిఁ గాంచిరి. శాకమూరి
యెల్లయగారి జన్నయఁ గూర్చి

కం. బాలుఁడు వెతలంబెట్టినఁ
దాళవలెం దల్లి యర్థి తగ బాధింపన్
తాళవలె దాతయితరుల
కేలా మఱి శాకమూరి యెల్లయజన్నా.

ఇట్లున్నది. శాకమూరివారు నాయునివద్ద సేనాపతులుగా నున్నట్లొక
చాటువు.

సీ. సేనాధిపత్యంబుచేతను మెప్పించు
శూరవర్యులు శాకమూరివారు.

పైఁజెప్పిన కొచ్చెర్లకోట గ్రామమును చారిత్రక ప్రశస్తి గాంచినది.
ఇది వినుకొండ తాలూకాలోనిది. వళోత్పత్తిగ దేవుఁడు, కోటబసవరాజును
జంపెనని యిందుఁ గలదు. ఈ కైఫీయతునందిట్లున్నది. "ఈ గ్రామము
వాసిరెడ్డి వారి వంటుక్రింద వచ్చిన లగాయతు ఈ గ్రామము వాసిరెడ్డి
వారి సంబంధులైన శాకమూరు వారసేనపతులవారికి ముఖాసా యిచ్చి
నారు గనక వారు యీ గ్రామంలో కోట గట్టుకొని బహు దినాలుగా
పారంపర్యంగా అనుభవిస్తూ వున్నారు" ఇంక నీ గ్రామములోని
చెన్నకేశవ స్వామివారి యాలయము, ఆంజనేయులగుడి, విఘ్నేశ్వరుని

గుడి శాకమూరివారే ప్రతిష్ఠించిరి. నిత్య దీపారాధనాదికమును వారే చెన్నకేశవస్వామి కేర్పాటు చేసిరి. దేవాలయాది ప్రతిష్ఠ లొనరించిన వారై తమకు సములుగానున్న శాకమూరివారితో నాయఁడు సంబంధము నొనర్చెను.

వివాహమైన కొలఁది కాలమున కాబాలికామణి కోటకొమ్మలం బచేరిమ సల్పుచుండ నామె పాదంబులు తొట్రుపడి నేలఁగూలి ప్రాణముఁ గోల్పోయెను. ఏకైక పుత్రిక మరణించుటచే వారికిఁ గల్గిన సంతాప మింతింతని వాక్రువ్వ వలనుగాదు. "అపుత్రస్య గతిర్నాస్తి" యను వాక్యంబున విశ్వాసముగల వేంకటాద్రినాయనికిఁ బుత్రికా వియోగ సంతాప మొకవంక పుత్రులులేని చింత మఱియొకవంక పీడించుచుండెను. నాయనికి ద్వితీయ మెప్పుడు జరిగెనన ప్రథమ కళత్రముసయుఁ గుమార్తె గల్గిన పిమ్మట నెన్నాళ్లకుఁ బుత్రసంతతి గలుగనందున వంశోద్ధరణార్థము వివాహమాడ భార్యతోఁ జెప్పనని యామె యంగీకరించెనని తరువాత పార్వతమ్మను జేసికొనియెనని పిమ్మట రాజ్యలక్ష్మమ్మ మరణించెనని వేంకటాద్రీంద్ర చరిత్ర తెలుపుచున్నది. వంశచరిత్రను బట్టి క్రీ. శ. 1797 లో-అమరావతీ సౌధాంతఃపురంబునఁ బ్రవేశించుతఱి రెండవ వివాహము గాలేదేమోయను సందేహము కలుగుచున్నది. ఐనచో వంశచరిత్రకారుఁడు ద్వితీయ కళత్రమును సైత ముగ్గడించువాఁడే. ఇతఁడు క్రీ. శ. 1795 చింతపల్లిని వీడి యమరావతీ నగర నిర్మాణ మొనరింపఁ జేసెను. వంశచరిత్ర రచయిత యిట్లు వ్రాసెను.

తే. రాజశేఖరురాణి సర్పనిభవేణి
వెత్తెమాంబ సుభూషణ విభవమంది
తేనితో సౌధమునఁ జేరురీతి నెంచి
ప్రేష్యవర్గంబు తోడరా, వెడలెనపుడు.

చింతపల్లిలోఁ గుమార్తె మృతినందుట పుత్రసంతానము లేకుండుటచేత వేంకటాద్రినాయఁడు స్థలాంతరమ్మున కేగినఁ జింతలు దీఱునని పెద్దలు

వచింప నచ్చోటు వాసి యమరావతికిం జని సుఖముండమని తలంచిరని వేంకటాద్రీంద్ర చరిత్ర రచయిత వ్రాసెనుగాని యీ యూహ చారిత్రక సత్యముగానేరదు. చెంచుల నధించినందున దోషము గలిగినదని శివుఁడు స్వప్నములోఁ బ్రత్యక్షమై యమరావతీనగర నిర్మాణ మొనర్చి యందుండుమని చెప్పుటచే నాదేవు నాజ్ఞచే నాయఁడట్లు చేసెనని వంశచరిత్ర దెల్పుచున్నది. ఇదిగూడఁ జారిత్రక సత్యము కాఁజాలదు.

అమరావతీ నగర ప్రవేశమైన తరువాత ద్వితీయ వివాహమైనచో క్రీ. శ. 1797 ప్రాంతమున జరిగి యుండవలెను. అంతకుఁ బూర్వము చింతపల్లిలోనే జరిగినచోఁ గుమార్తె గల్గినపిమ్మట పుత్రులు లేని బాధతో ద్వితీయ వివాహమును బట్టాభిషేకానంతరము క్రీ.శ. 1785 ప్రాంతమునఁ జేసికొని యుండవచ్చును. నూత్న పురంబునఁ బ్రవేశించు తఱి శుభలేఖలు చేనవారలకును మఱి సరసులైన సిరుకొండవాస్తవ్యులకని యుంటచే నప్పటికి 1797 నాఁటికి సిరుకొండ పార్వతమ్మను జేసికొనెనాయని యనుమానము గల్గుచున్నది. ముక్తముమీఁద నిర్దిష్టమని తేల్ప వీలులేకున్నను – పై కాలమునాఁటికే రెండవ వివాహమై యుండవచ్చునని చెప్పుట కవకాశము లేకపోలేదు.

ఈయన పట్టాభిషేక విషయమును బరామర్శింతము. శోభకృత్తు సంవత్సరమగు 1783 మార్గశిర శుద్ధ పౌర్ణమీ దినమున వేంకటాద్రి నాయఁడు పట్టాభిషిక్తుఁ డయ్యెనని కొందఱు వ్రాసిరి. శాసనములోను క్రీ. శ. 1783 శుభకృత్ సంవత్సరమున సింహాసనారూఢుఁ డయ్యెనని యున్నది. 1778 రామన్న మరణ సంవత్సరమని యా సంవత్సరమే యితఁడు పాలనకు వచ్చెనని మెకంజీ యభిప్రాయము. కాని యాట సరి కాదు. బుట్టిపాలెము కైఫీయత్ (L. R. 5) శోభకృతు సంవత్సరములో వేంకటాద్రినాయఁడు పట్టాభిషేక మందెనని యుండుటచేత క్రీ. శ. 1783 సరియైనదనియే చెప్పవచ్చును. వేమూరి కైఫీయతులోను వేంకటాద్రి

నాయఁడు 1193 ఫసలీనుండి 1221వఱకుఁ బాలన మొనర్చెనని యుంటచేఁ ప్రభుత్వారంభము 1783 అగును. ఇడుపులపాడు కైఫీయతులో (L.R.14) "ఈ వంటు పూర్వము మల్రాజువారివద్ద ఖరీదునకుఁ దీసికొన్న పాతిక వంట్లో దాఖలు చేసినాడని తర్వాత రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయఁడు ప్రభుత్వానికివచ్చి ఫ 1193 లగాయతు పాతికవంట్లో దాఖలు చేసినాడని తర్వాత రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు ప్రభుత్వానికి వచ్చి ఫ 1193 లగాయతు (1783) కుంపిణీక్రిందను ప్రభుత్వంచేస్తూ వున్నారు" అని యుండుటవలన క్రీ. శ. 1783 లోఁ బట్టాభిషేకము రూఢియని చెప్పనగును. దావులూరి కైఫీయతులో (L. R. 14) క్రీ. శ. 1784లోవచ్చి 1803లోఁ దాడేపల్లి లింగన్న శాస్త్రులవారి కొక పుచ్చెలు మాన్య మిప్పించినారని యున్నది. ఈ 1784 సరికాదు. 1783 డిసెంబరులో వచ్చుటచే 1784 అని వ్రాసియుండవచ్చును. కమ్మచరిత్ర కారుఁడు క్రీ. శ. 1780 ప్రాంతమున వచ్చెనని వ్రాసెను. అది సరికాదు. పెదతండ్రి రామన్న క్రీ. శ. 1782 లోనో లేక 1783 లోనో మరణించుటచే వెంటనే యుక్తవయస్కుఁడగు నాయఁడు పాలన స్వీకరించి పట్టాభిషేకము క్రీ. శ. 1783 లోఁ జేసికొనెను. కొన్ని కైఫీయతులలో నితని పాలనము 33 ఏండ్లని కొన్నిటిలో 35 ఏండ్లని యున్నది. నాయని మరణము 1816 అగుటచేఁ బట్టాభిషేకము 1783 అగుట సిద్ధించును. కాని కృష్ణాజిల్లా మాన్యూయల్ రచయిత వ్రాతప్రకారము నాగన్న మరణానంతర మతని జమీాయంతయు నతని పుత్రుఁడు నాగయ్య (నరపు పాపయ్య) కుఁగాక కీర్తిగాంచిన వేంకటాద్రినాయనికి సంక్రమించె నను టలో నితఁడు 1778లోనే పట్టాభిషిక్తుఁ డయ్యెనని మెకంజీ యభిప్రాయము.[63] కాని యది సరికాదు. కొప్పర్రు కైఫీయతులో రామన్న

(63) G. Mackenzie — K. D. M. – P. 311 – "In 1778 Vasireddi Ramanna died and the whole of his vast influence passed not to his own son Naganna alias Papayya, but to his nephew Venkatadri, son of Jaggayya, the well-known Venkatadri Naidu."

ఫ. 1176-1192 వఱకుఁ బ్రభుత్వము చేసిరని యున్నది. (1766-1783) అందుచే రామన్న 1783లో మరణించెనని 1783 డిసెంబరులో [illegible] పట్టాభిషేకమని చెప్పవచ్చును. రామన్న చిన్నప్పటినుండి రాజ్య మేలుట యుక్తవయస్కుఁడగు వేంకటాద్రినాయని [illegible] లేకున్నను వాని మనస్సు నొవ్వనీయకుండ [illegible] కొందఱు వ్రాసిరి. రామభూపాలుని ధిక్కరించి రాజ్యమును స్వాధీనము చేసికొనెనని వంశ చరిత్రకారుఁడు వచించెను. కాని యిది సత్యముగా గాన్పింపదు. జగ్గన్న మరణానంతరము [illegible] డగుట నితని పక్షమునఁ [illegible] రామన క్రీ. శ. 1783 [illegible] రాజ్యపాలన మాచరించి మరణించిన [illegible] వచ్చుట సత్యము.

పట్టాభిషేక సమయంబున [illegible] లున్నట్లు తోఁచును. చినరామలింగనను జగ్గన్న [illegible] రామన్నకుమారుఁడు రాజ్యాధ్యక్షత గల్గియుండెను. ఈ [illegible] పాపయారాధ్యులవారిట్లు వ్రాసిరి.

శా. రంగాంబా చినరామలింగ ...... విఖ్యాతిసంగన్.

రామన్న కేవలము నాయని ప్రక్క [illegible] "మైనార్టీ" వెళ్లిన తరువాత రాజ్యాధికార [illegible] మించెను. రామన్న మరణానంతరము [illegible] నాయనితోఁ దన కర్త రాజ్యమున్నని [illegible] తండ్రి కుమారుఁడు [illegible] రామన్న [illegible] వేంకటాద్రినాయని ధిక్కరించుచుండెను. ఈ రీతిగా [illegible] మాయెను.

1783 – 1796

చింతపల్లి, నందిగామలలో వేంకటాద్రినాయని పాలనము - తిరుపతి యాత్ర

నైజాము ఉల్ ముల్కు అసఫ్ జా కుమారుడగు నైజామాలి యాంగ్లేయుల పక్షముండి 1761 – 1783 వఱకుఁ బాలించి మరణించెను. ఇతని కాలములోనే గుంటూరు సీమను జాగీరుగా ననుభవించుచు జమీందార్లపై నధికారమును నెరపిన నైజామాలి సోదరుఁడు బసాలత్ జంగు ప్రబలమైన ఫ్రెంచి సైన్యముతోఁ బాలించి 1782 సంవత్సరమున మరణించెను. బసాలత్ జంగు జీవించి యుండఁగనే గుంటూరుగాక తక్కిన యుత్తర సర్కారులు కుంపిణీ ప్రభుత్వ స్వాధీనమునకు వచ్చెను. ఫ్రెంచివారినుండి 1758లో నిజాము స్వాధీన మొనర్చుకొనెను. తరువాత కుంపిణీవారు పెక్కు కానుకలిచ్చి 1766లో వీనిని గైకొనుట జరిగెను. 1779 ఫిబ్రవరి 27–వ తేదిని కుంపిణీవారికి బసాలత్ జంగుతో రాజీ జరిగెను. ఆ సంధి ప్రకారము 1779 ఏప్రియలు 19వ తేదిని – కెప్టెన్ హార్ఫరు గుంటూరును స్వాధీనము నొనర్చుకొనెను. దీనితో ఫ్రెంచిసైన్యమటనుండి హైదరాబాదున కేగెను. ఈ ఫ్రెంచిసైన్యమచట 1798లో నైజామునకు లార్డు వెల్లస్లీకి జరిగిన సంధి ప్రకారము 'ఖాళీ' యాయెను. దీనిప్రకారమే యైరోపీయునినైనఁ దన సైన్యములోనికి నాంగ్లేయుల యనుమతి లేక తీసికొనరాదు. తిరిగి కుంపిణీవారి యాజ్ఞలప్రకారము గుంటూరుసీమ బసాలత్ జంగునకే యీయఁబడెను. ఈ ప్రకార మితని జీవితకాలము మనువృత్తిగా నీయఁబడిన గుంటూరు

సీమ యతని క్రిందనే యుండెను. 1788లో గుంటూరు సీమయును కొండవీటి సర్కారుగూడ - కుంపిణీక్రిందకు వచ్చెను. దీనివలన నాలుగు గొప్ప జమీందారీ కుటుంబములైన 1. వాసిరెడ్డి 2. మల్రాజు 3. మాణిక్యారావు 4. మానూరువారు కుంపిణీవారికి లోబడి వంశ పారంపర్యాధికారములతోఁ బాలింప సాగిరి. నందిగామసీమ మున్నగు వాసిరెడ్డివారికి సంబంధించిన భూభాగములుగల కొండపల్లి ప్రాంతము కుంపిణీవారికి 1766లో స్వాధీన మాయెను. అప్పటినుండి కుంపిణీప్రభుత్వము మచిలీపట్టణములో - కౌన్సిలు నేర్పరిచి పాలించుచుండెను. ఈ కౌన్సిలును 1794లో రద్దుచేసి గుంటూరుజిల్లా మచిలీపట్టణపు జిల్లాలను వాని నేర్పాటుచేసి కలెక్టర్ల పాలనలో నుంచెను. 1802లో - పర్మనెంటు సెటిల్మెంటు మఛుల, గుంటూరుజిల్లాలలోఁ బ్రవేశపెట్టఁ బడెను. దీని ప్రకారము జమీందార్లు కలెక్టర్లకు లొంగియుండవలెను.[64] తిరిగి క్రీ. శ. 1859 డిసెంబరులో సర్ ఛార్లెస్ ట్రెవిలియన్ ప్రభుత్వకాలములో రెంటినికలిపి కృష్ణామండలముగాఁ జేసిరి. మరల 1904లో గుంటూరు మండలమును విడఁదీసి యొక మండల కర్త్రగాహి క్రింద నుంచిరి.

పై విషయముల ననుసరించి వేంకటాద్రి నాయఁడు పట్టాభిషిక్తుఁడగునాఁటికి (1783 డిసెంబరు) కొండవీటి సీమ సేలు బసాలత్ జంగుగాని గోల్కొండ సీమను బాలించు నైజామాలిగాని జీవించి యుండ లేదు. 1783 లో నిజాము నవాబు అసఫ్జా వంశీయుఁ డింకొకఁడు నచ్చుట జరిగెను. ఇతని క్రింద సిఫ్ జంగు - అనువాఁ డేజంటుగా నుండి వ్యవహారించుచుండెను. గుంటూరు సర్కారింకను గుంపిణీపాలనలోఁ జేరకపోవుటచే గుంటూరు సర్కారుకు "నాయక్వారీ"గా నిజాము నవాబునకు లోబడి యత్రకమఖాను పాలించు చుండెను. కృష్ణాజిల్లాలోని వాసిరెడ్డి భూభాగ

(64) G. Mackenzie K. D. M. P-344 — "Machuleepatnam Council was abolished in 1794 - Guntur formed a separate district - Permanent settlement was introduced in Machula and Guntur districts in 1802."

ములు నందిగామసీమ ప్రాంతము కుంఫిణీవారి పాలనలో నుండుట, గుంటూారు సీమలోని వాసిరెడ్డివారి జమీా నైజాముక్రింద – ఏజంటు, గుంటూారుసీమకుఁ బ్రత్యేకముగా 'నాయకార్వారీ' పాలనక్రింద నుండుట తటస్థించెను. ఇట్లు చింతపల్లి వంటు గుంటూారుసీమలో నుండుటచేత నాయఁ డొకవైపున నైజాము నవాబుకు నందిగామసీమ కుంఫిణీవారి పాలనలో నుండుటచేత నట కుంఫిణీవారికి లోపడి పాలింపవలసి యుండెను. దూరముననున్న నైజాము నవాబుకాని మచిలీపట్టణము లోని కుంఫిణీ ప్రభుత్వముకాని వేంకటాద్రి నాయని ప్రభుత్వారంభ కాలములో హెచ్చు జోక్యము గల్గించుకొన కుండిరి. అందుచే నాయఁడు తన రాజ్యమును స్వతంత్రముగాఁ బాలింప సాగెను.

నాయఁడు, పాలనకు వచ్చుటతోడనే వైరముతోనుండి తన రాజ్యమును గబళించు తలఁపుతోనున్న పెదతండ్రి రామన్న కుమారుఁ డగు నాగన్న (వరఫుపాపయ్య) అను వానిని, పినతండ్రి వేంకటాద్రి కుమారుఁడగు చంద్రమౌళి యనువానిని బట్టికొని చింతపల్లికోటలో నిర్బం ధించెను.[65] ఇది 1794లో జరిగెను. పరాక్రమ సౌశీల్య సంపదలవలన నతని పలుకుబడి సర్వదిశల నభివృద్ధి గాంచెను. 1785లో మచిలీ పట్ట ణము కౌన్సిలువారు నభివృద్ధి చెందు నితని రాజ్యమును విజృంభణమును గాంచి మద్రాసు ప్రభుత్వమువారికి 1771లో బసాలత్ జంగుచేతఁ దొలఁగింపఁబడిన రాజమౌళి ద్వితీయ సోదరుఁడగు వాసిరెడ్డి లక్ష్మీపతికి వేంకటాద్రి నాయని రాజ్యములో సగభాగము పంచి పెట్టిన బాగుండు నని సూచించిరి.[66] నాయని చెవుల కిది సోఁకినంతనే శరవేగంబునఁ

(65) G. Mackenzie - K. D. M. P–311 — "The first step of this nephew, Venkatadri was to imprison his uncle's sons, Naganna alias Papayya and Chandramouli."

(66) Ibid – In 1785 the Machuleepatnam council suggested to the Madras Govt. that it would be well if his immense power were divided with Vasireddi Lakshmipathi, the second brother of the Rajah Mouli, whom Basalat jung had temporarily elevated in 1771."

దన సైన్యముతోఁ గృష్ణానదిని దాఁటి 1785 లోఁ గొల్లపల్లి సర్కారునఁ బ్రవేశించి లక్ష్మీపతియున్న ముక్త్యాల కోటను స్వాధీనము చేసివైచెను. ఈ భాగము కుంపిణీవారి సరిహద్దులో నుండుటచే మచిలీ పట్టణము కౌన్సిలువారాగ్రహావేశ పరవశులైరి. కాని శాసన ధిక్కార మొనర్చు నాయని (The lawless Venkatadri Naidu) నేమియుఁ జేయ జాలక మిన్నకుండిరి. ఒక జ్ఞాతిని శిక్షించుటకు నది దాఁటిపోవుట, చింత పల్లి కోటలో నిరువుర దాయాదుల నిర్బంధించుట, తన యిచ్ఛవచ్చినట్లు చేయుట మున్నగు పనులన్నియు నిరంకుశత్వమును సూచించు చున్నవి. లక్ష్మీపతిగారీ సమాచారమును ఆలోచన సభయందు సహాయులుగానున్న పడ్డర్ దొరవారికి విన్నవించుకొనఁగా వారిరువదియైదు గ్రామము లతోఁ గూడియున్న చింతలపాటి సంస్థానమును మాత్రము వీరి స్వాధీన మొనర్చిరని నానారాజన్య చరిత్ర తెలుపుచున్నది.[67] ఇంకొకచోట "అంత వేంకటాద్రి నాయఁడుగారు అవకాశమును జూచుకొని ముక్త్యాలఁ బ్రవేశించి ముదిరించిన వానిని వధించుచు కోట ఖజానా సన్నదులను మఱికొన్ని ప్రాణతుల్యమైన పత్రాలను దీసికొని పోయిరి. అట్లు ముక్త్యాలయు వారి యధీన మాయెను. వారిని నిరోధింపఁగలవా రెవ్వరు లేకపోయిరి.[68] మఱియొకచోట – వీరు (చంద్రమౌళి) తమ పెద్దలచేఁ బోఁగొట్టుకొనఁబడిన చింతలపాటి సంస్థానములోని మిగిలిన గ్రామములను దిరిగి స్వాధీన మొనరించుకొన నెంచుచుండ నీ సంస్థాన మును వేంకటాద్రినాయఁడుగారాలించి తన పాలనమున స్వాధీనపఱచుకొని యుండిరి. చంద్రమౌళిగారును తమ దుస్థితిని మచిలీపట్టణమునందున్న – "కలెక్టరు"గ నుండిన జాన్ రీడ్ దొరవారికి నివేదించిరి.[69] నాయని నిరంకుశత్వమున కివి నిదర్శనములు. వీని వివరములు కుంపిణీ రికార్డు లలోఁ గలవు.

కుంపిణీవారి ప్రభుత్వము ఫ.1196 (1786) లో వచ్చినప్పుడు చెన్న భూపాల పట్టణమను పేరుగల నిజాము పట్టణము కైఫీయతులో నున్నది.

(67) శ్రీ రామ్ రామబ్రహ్మంగారు. నానారాజన్య చరిత్రము. పు 61
(68) Ibid — P-62 (69) Ibid — P-62

ఇంగ్లీషు కంపెనీవారు ఫ. 1167న నిచటికి వచ్చి ఆండ్రూస్, స్కాటు, ఓక్సు మొదలగువారి యధికారముక్రింద నిజాంపట్టణమును వేలము వేసి రని నాయఁడు కొనెనని ఫ. 1196 మొదలుకొని హానరబిల్ కంపెనీ వారు హమానీ మాల్గియతు జరిగించుకొనుచు నున్నారని యున్నది.[70] దీనిఁబట్టి 1787నుండి కుంపిణీ ప్రభుత్వము గలదని ఓక్సు పేరుండుటచే నితఁడు 1790 ప్రాంతమున నుండుటచే నపుడు నిజాము పట్టణమును నాయఁడు కొనెనని తేలుచున్నది. చారిత్రకముగా 1788నుండి గుంటూరిసీమ పాలనమును – కుంపిణీదని వెనుకనే వ్రాసితిని.

21—3—1785 :—

1. నందిగామ జమీందారయిన నాయఁడు సుభాక్రింద ముత్తు జాంనెగరు జమీందారు సైతమై యున్నారు. సుభాకు జమీందారు బాకీలు పడియుండి వానిని చెల్లింపకయే కుంపిణీవారి యధికారమందున్న నందిగామను జేరుకొనెను. గుంటూరు సర్కారు "నాయక్వారీ" యయిన అక్రమఖా నునువాఁడు గొప్పసైన్యముతో మార్గమధ్యము లోని గ్రామములను దోచుకొనుచుఁ గంపెనీవారి భూభాగమునఁ బ్రవే శించెను.

2. కుంపిణీవారి ముఖ్యాధికారిని, జమీందారును బట్టుకొని తన కప్పగింపవలెనని యక్రమఖాను ప్రార్థించెను. జమీందారు – అక్రమ ఖాను చేసిన నాశనమును గూర్చి కుంపిణీ ముఖ్యాధికారికి ఫిర్యాదు చేసెను.

3. ఆలోచన సభవారును, దాని కధిపతియైనవారును గలిసి దేశ మును నాశనముచేయుటను మానుకొనవలసినదిగా – అక్రమఖానుతోను

70) L. R. 56. P. 392

కుంపిణీవారికి నైజాముకు మధ్య సాగుచున్న శాంతి సుహృద్భావమునకు భంగపఱచుటకు నేవిధమైన పనులు చేయరాదని జమీందారుకు తెలిపిరి.[71]

25—3—1785 :—

నైజామున కేజంటయిన సిఫ్‌జంగుచేత నందిగామ జమీందారగు వేంకటాద్రినాయఁ డతని జమీందారీనుండి పారద్రోలఁబడెను. కంపెనీవారిక్రింద జమీందారు రక్షణ కోరుకొనెను. ఆంగ్లేయ సభ వారు, దానికధిపతి మచిలీపట్టణములోని పేటలో నతనికి రక్షణము నొసఁగి సిఫ్ జంగును వెంటనే సైన్యములతో నుపసంహరించుకొమ్మనెను. సిఫ్ జంగు - అతని సైన్యముపసంహరించుకొనుచున్నట్లుగాఁ [illegible] కొనవలసినదిగా - కొండపల్లిలోనున్న లెఫ్టినెంటు మార్టిన్ [illegible] [illegible]

(71) Guide to the records of Machula Dt. Vol. I

Nandigama — 21-3-'85 "1. Vasireddi Venkatadri Naidu, the Zamindar of Nandigama also owns the Zamindari of Murthuja Nagar under the Subha. The Zamindar having been in arrears to the Subha, came to Nandigama, which is under the management of the company. Ackram khan, the Naik of the Guntur circar, entered the company's territory, with a large army, plundering villages on the way.

2. Ackram khan requests the chief to seize the Zamindar and hand him over to him, whereas the Zamindar complains about the devastation caused by Ackram khan.

3. The chief and council inform Ackram khan that he should desist from ravaging the country and the Zamindar that he should do nothing to disturb the peace existing between the company and the Nizam.

బటిచిరి. హైదరాబాదులోనున్న రెసిడెంటుకు, గవర్నరుకు, కౌన్సిలుకు సంగతులను దెలియఁ జేయుటయైనది.72

28—3—1785 :—

2. వేంకటాద్రినాయనిని – కుంపిణీవారికి బాకీపడియున్న తిరుపతి రావును దన కప్పగింప వలసినదిగా కౌన్సిలుకు, దాని ముఖ్యాధికారికి సిఫ్ జంగు తెలియఁ జేసెను. కాని తిరుపతిరావును స్వాధీనము చేయ కుండుటకే – కౌన్సిలు దాని ప్రధానాధికారి నిశ్చయించిరి. తన సైన్య ముల నుపసంహరించుకొన వలసినదిగా సిఫ్ జంగు సహకార పూర్వక ముగాఁ గోరియుండిరి.

3. సిఫ్ జంగుయొక్క దోపిడి నాపి దేశమును రక్షించుటకు వేంకటాద్రినాయని సైన్యములు – ఐరోపీయ సైన్యరక్షణముక్రింద నంది గామకు వెడలు చుండెను.73

4—4—1785 :—

1. వేంకటాద్రినాయఁడు తాను జెల్లింప వలసిన సిస్తు బకా యీలను జెల్లింపక కొన్ని గ్రామములను దోచుయించెను. నిజాము నవాబు

(72) Ibid — 25-3-'85— "V. V. N. Zamindar of Nandigama was driven away from his Zamindari by Syff Jung, an agent of the Nizam. The Zamindar seeks protection under the company. The chief and council gave him protection in the Peta of Machuleepatam and direct Syff Jung to with draw immediately and Lt. Mac Neil at Kondapalli to take such measures as to make Syff Jung and his army to withdraw. The circumstances were communicated to the resident at Hyderabad and the Government and council."

(73) Ibid-28-3-'85 2."Syff Jung informs the chief and council that V. V. N. and Thirupathirao who are in large arrears to the company, may be handed over to him. The chief and council resolve not to hand over Thirupathirao. Syff Jung is ordered to withdraw. 3. V. V. N's troops are accompanying to Nandigama under the escort of European troops to protect the country from Syff Jung's depredation.

వేంకటాద్రినాయనిని బట్టి తీసికొనిరమ్మని సిఫ్‌జంగును సైన్యముతో [illegible] బంపెను. కాని నాయఁడు మచిలీపట్టణములో – [illegible] రక్షణలో నుండెను.

2. నాయని హైదరాబాదున కంపవలసినదని [illegible] లను సిఫ్‌జంగు కోరెను.[74]

20—9—1785 :—

1. జమీందారు తాను—కుంపిణీవారి సిస్తు [illegible] దసని సిఫ్‌జంగు దోపిళ్ల వలనఁ గలిగిన నష్టము [illegible] నని వేంకటాద్రినాయఁడు విన్నవించుకొనెను. [illegible] కారి జమీందారి యగు [illegible] రావలసిన యాస్తులను తిరిగి [illegible] జెందిన భూములను సాగు చేయుటకై [illegible] — కుంపిణీవారి యనుగ్రహము పోగొట్టుకొనునని [illegible] పతినాయనిని బంపించివేసినని వాని [illegible] స్వాధీనమునకు సాగుచేయుట [illegible] త్తర మొసఁగెను.[75]

(74) Ibid -- 4-4-'85 — V. V. N. -- failed to pay arrears - plundered some villages -- Nizam's orders to seize the Zamindar — V. V. N. taken refuge in Machuleepatam.

(75) Ibid 20-9-'85 — Nandigama -- 1. The Zamindar represents that he would pay the company's arrears and says that he is not able to bear the losses caused by Syff Jung's inroads.

2. The chief informs the Zamindar that if the personal effects are not returned to Lakshmipathi Naidu and if the inhabitants of his villages taken by the Zamindar to cultivate his lands, are not released, he will lose the favour of the company.

3. The Zamindar replies that Lakshmipathi Naidu was sent back, that his effects were not seized and that his inhabitants were not allowed to cultivate his lands.

9—12—1785 :—

1. జిల్లాలోని దోపిళ్లలో సిఫ్ జంగు దేవరకోటసీమను సర్వనాశన మొనర్చెను. దేవరకోట ప్రభువగు కోదండరాములు వేంకటాద్రి నాయని మూలమున జరిగిన నష్టములకుఁ బరిహారము కోరెను.

2. వేంకటాద్రినాయఁడొనర్చిన దుష్కృతములవల్లఁ దా సనవసరముగా జిల్లాను వదలివేయవలసి వచ్చినదని, అతని దివానుసెయొక్క సోదరునియొక్క ప్రాణముల రక్షింపవలసినదిగా రాజా వాసిరెడ్డి రాఘవయ్య "ఫిర్యాదు" చేసెను.

3. లక్ష్మీపతినాయని వెంటనే విడుదల చేయవలసినదని, అతని సొమ్ముల, వేంకటాచలము సొమ్ములఁ దిరిగి యీయవలసినదని సిఫ్ జంగు దోపిళ్ల వలని నష్టములను బరిష్కరించుటకు మచిలీపట్టణమునకు నొక గుమాస్తాను బంపవలసినదని, అతని కోటను బునర్నిర్మాణము చేయింప వలెనని, కుంపిణీవారి కీయవలసిన సిస్తును జెల్లింప వలసినదని మచిలీపట్టణపు కౌన్సిలు, దాని ముఖ్యాధికారి వేంకటాద్రినాయని కొక యాజ్ఞాపత్రమును జారీచేసిరి. లక్ష్మీపతినాయని విడుదలగాక తక్కిన వాని నేమియుఁ జేయ కూరకుండెను.

4. లక్ష్మీపతినాయఁడు మచిలీపట్టణమునకుఁ బోవుచుండ వేంకటాద్రి నాయఁడు త్రోవకాచి యతనిని బందరు పోనీక నిరోధించెను.

5. నందిగామ జమీలో వేంకటాద్రి నాయనితోపాటు తనకును సమానమైన హక్కు గలదని లక్ష్మీపతినాయఁడు భాగమును గోరుచుండెను.

6. వేంకటాద్రినాయని యవిధేయతాపూర్వకమైన చర్యలను, లక్ష్మీపతినాయని భాగస్వామ్యమును, లక్ష్మీపతినాయనిపై జరుపు దౌర్జన్యమును, మచిలీపట్టణ మండలి కౌన్సిలువారు దాని ప్రధా

నాధికారి మదరాసు గవర్నరుగారికి వారి కౌన్సిలుకుఁ దెలియ పఱచిరి.[76]

22—12—1785 :— నందిగామ

వాసిరెడ్డి వేంకటాద్రినాయనికి సిఫ్ జంగునకు మధ్య వివాదములు గల్గిన వర్తమానము తన కందినదని, చింతపల్లి జమీందారగు వేంకటాద్రినాయఁడు నందిగామ జమీందారీని, స్వాధీనములో పట్టినట్లు కొన్నంతవఱకు వివాదములు కొనసాగుచునే యుండునని మచిలీపట్టణము

(76) Ibid - 9-12-85 — Nandigama - 1. Syff Jung, in his recent inroads into the district, devastated the country of Devarakota Kodandaram, the renter of that country, wants compensation from V. V. N. for the losses sustained by him.

2. Raja Vasireddi Raghavayya complained that he was unnecessarily forced to leave the district by the unmannerly action of Vasireddi and requests that the lives of his dewan and his brother may be saved.

3. The chief and council have issued an order to V. V. N. to release Lakshmipathi Naidu and return his effects, as also the effects of Venkatachalam, to send a clerk to Machula, to settle about the losses sustained by the inroads of Syff Jung, to rebuild his fort and to pay the arrears due to the company. V. N. did not do any one of these things except to release Lakshmipathi Naidu.

4. When Lakshmipathi Naidu was on his way to Machula, V. N. way laid him and prevented him from going to Machulapatam.

5. Lakshmipathi Naidu claims a share in the Zamindari of Nandigama as he has an equal right to it with V. N.

6. The chief and council report to the Governor and council the refractionary behaviour of V. N., the claim of Lakshmipathi Naidu to the Zamindari equal to that of V. N. and the misconduct of the former towards the latter.

కౌన్సిలు ప్రధానాధికారి గవర్నరునకు - కౌన్సిలునకుఁ దెలియఁ బఱిచెను.[77]

29—12—1785 :— నందిగామ

1. వాసిరెడ్డి వేంకటాద్రినాయఁడు సమస్త విధములైన యల్లర్లను జేయించుచుండెనని పైరుపంటలను, పశుసంపదను దోపిడి చేయించుచుండెనని లక్ష్మీపతినాయఁడు మచిలీపట్టణము కౌన్సిలువారికిఁ బ్రధానాధికారులకుఁ దెలిపెను. అట్టి దౌష్ట్యములు జరుప కుండునట్లు నిలుపు చేయింపవలసినదిగా లక్ష్మీపతి ప్రధానాధికారిని ప్రార్థించెను.[78]

11—1—1786 :—

మద్రాసు గవర్నరు వారి కౌన్సిలిట్లు తీర్మానించెను.

I. A. జమీను రెండుగాఁ జీల్చుటకుగాని, జమీందారులిరువు రుండుట గాని శ్రేయస్కరముగాదు.

B. ప్రస్తుతము జమీందారయిన వేంకటాద్రినాయఁడు తనసిస్తులను జెల్లించుటలో గడవును దప్పకుండుటచేత నతనిని దొలఁగించు పద్ధతి మంచిది గాదు.

C. ప్రస్తుతము చెల్లించు కప్పమునకు రెట్టింపుఁ జెల్లించెదనను లక్ష్మీపతి వాగ్దానము సాధ్యమైనదికాదు, భావ్యమైనదికాదు.

(77) Ibid 22-12-'85 Nandigama. "The chief reports to the Governor and council that he has received intelligence that a dispute has arisen between V. N. and Syff Jung and that such disputes would be continual so long as the Zamindar of Chintapalli (V. N.) holds the Zamindari of Nandigama in the territory.

(78) Ibid 29-12-'85 — Nandigama - "1. Vasireddi Lakshmipathi Naidu complains to the chief that V. N. is committing all sorts of disturbances and plundering crops and cattle. He requests the chief to prevent him from committing atrocities and thus prevent blood shed.

II. వారియుభయులకుఁగల [illegible] యోగ్యమగు పరిష్కా[illegible] — [illegible] మగు పద్ధతి యని మేము సూచి[illegible] ము[illegible].[79]

24—2—1786 :—

1. సిఫ్‌జంగు యొక్క [illegible] "[illegible]" వేసినదని చింతపల్లిలోని [illegible] దండెత్తి రానచ్చునని యు, [illegible] పెట్టు చుండెననియు — వీని తెలుప [illegible] డంగీకరించెనని కెప్టెన్ స్కాలదు [illegible].

2. ఈ దిగువ కారణములు [illegible] హాజరగుట ముఖ్యము.

A. జమీందారికి వారసత్వ [illegible] "[illegible]" డెవఁడో నిర్ధా[illegible] చే[illegible].

B. నాయుని బంధు[illegible] అతని కోటను [illegible] కొనుట ముఖ్యగు [illegible] వ్యవహరించినాఁడు. [illegible] నాయునికి దేవర[illegible] నాయుఁడు సక్ష[illegible].

(79) Idid – 11-1-1786. Governor and Council.

I. (a) Two Zamindars not well - division of Zamindari not good.

(b) The policy of removing the present Zamindar in paying his kists.

(c) The promise of Lakshmiputi Naidu to pay thrice the tribute is neither possible nor probable.

II. They suggest that the best way would be to bring them round to an amicable settlement of their differences.

C. అతఁడు నైజాము నెదిరించి నందులకు సిస్తు బకాయిక్రింద నైజాము సైన్యాధికారిచేత నతని జమీా జప్తుచేయఁబడ నున్నది.

D. ఆ కారణమునఁ గోటను, నందిగామ జమీాందారీని స్వాధీన పఱుచుకొనునట్లు కుంపిణీ యధికారులు కెప్టెన్ స్కౌలరునకు సూచించిరి.[80]

1—3—1786 :— నందిగామ కోటను బట్టుకొనుట —

(1) నందిగామ కోట వరదలచేఁ గొట్టికొనిపోయినదని రక్షణ కనుకూల స్థితిలో లేదని కెప్టెనుస్కౌలరు కౌన్సిలు ప్రధానాధికారికిఁ దెలిపెను.

---

(80) Ibid - 24-2-'86 "1. Captain Scouler roports that V. V. N. has agreed to send his Vakil as his fort at Chintapalli is being threatened and he is in constant expectation of being attacked by Syff Jung where is army his encamped nearly.

2. His presence is essential - Reasons.

(a) The right of succession to the Zamindari has to be ascertained.

(b) He has been exceedingly reprehensible in levying war against his relative Lakshmipathi Naidu, razing his fort and plundering his effects. He has to pay compensation to Lakshmipathi Naidu and Kodanda-ram for the losses sustained by them.

(c) He is in rebellion against the Nizam and his Zamindari is about to be attached by the Nizam's Fouzdar for arrears of revenue

(3) They therefore direct captain Scouler to take possession of the fort and the Zamindari of Nandigama.

(2) మాగల్లుకోట మంచిస్థితిలో నున్నదని దానిని స్వాధీన పఱుచు కొనుట కుద్దేశించు చుంటినని తెలియఁ జేసెను.

(3) సమీపములో సిఫ్ జంగు విడిది చేయకుండ నాయఁడు కేసూరు చెరువులోని నీటిని బయటకుఁ దోడించి నేలనంతయుఁ దడిపి వేసెను.

(4) వ్యవహారముల సుగమముగాఁ బరిష్కరించుట కవకాశములు గలవని కెప్టెన్ స్కూల రభిప్రాయపడు చున్నాఁడు.

(5) బోర్డువారి ముందునకువచ్చి జమీందారు కన్పించువఱకు కతని జిల్లాలోని పైరు పంటలన్ని కంపెనీవారి రెవెన్యూ భద్రతకై జప్తు చేయఁబడి యుండునని కౌన్సిలు దాని ప్రధానాధికారి జమీందారుకుఁ దెలియ పఱిచిరి.

(6) ఈ వివాదములకు సంబంధించిన విషయములు గవర్నరుకు - కౌన్సిలునకుఁ దెలియ పఱుచుట యైనది.[81]

---

(81) Ibid – 1–3–'86 — Nandigama – Seizure of the fort.

1. Capt. Scouler informs the chief that the fort of Nandigama has been washed away is not in a fit state of defence.

2 Magallu fort is in a fairly good condition and he intends taking it soon.

3. V. N. drained the water of a tank, Kesoor tank to prevent Syff Jung from camping in the neighbourhood.

4. Captain Scouler thinks that there is every prospect of matters being settled smoothly.

5. The chief and council inform the Zamindar that the crops of his district will remain attached for the safety of the company's revenue till he appears before the board.

6. The Governor and Council are informed of the circumstances of the case.

13—3—1786 :—

కెప్టెన్ స్కౌలరు రిపోర్టు–నందిగామకు రైతులు పంట గ్రహించు టకుఁ జేరుట.[82]

29—3—1786 :—

జమీందారుకు సిఫ్‌జంగుకుఁ గల వివాదములు పరిష్కారమైనవి. వేంకటాద్రి నాయని వకీలు సిస్తు బకాయిలను చెల్లించుట కేగెను.[83]

24—11—1787 :—

చింతపల్లి, నందిగామల రెండింటికి వేంకటాద్రినాయఁడు జమీం దారుఁడగుట.[84]

22—1—1788 :—

సిస్తు బకాయీలను చెల్లించుటలో - కుంఫిణీవారికి నమ్మకము లేనివారలలో నందిగామ జమీందారయిన వేంకటాద్రినాయఁ డొకా నొకఁడై యున్నాఁడు. నైజాము క్రిందనున్న భాగములలో నొకటియైన చింతలపూడి జమీందారీలో నివసించు చున్నాఁడు. సమనుల నంపిన జవాబురాలేదు. ఈ ప్రదేశములో నున్న వీని న్యాయవాది యతనిని గూర్చి యెప్పు డెట్లు కుంఫిణీవారి సిస్తు బకాయీలు చెల్లించునది చెప్ప లేననుచున్నాఁడు.[85]

---

(82) Ibid 13-3-'86 Captain Scouler's report - Ryots in Nandigama take possesion of the crop.

(83) Ibid - 29-3-'86 — Zamindar and Syff Jung - close - recalled Vakil went to pay the arrears.

(84) 24-11-'87 — V. N. Zamindar of both.

(85) Ibid - 22-1-'88. V. V. N. (Nandigama) is one of those on whom the company places little reliance for the payment of the balance. He resides in his other Zamindari of Chintalapudi under the Nizam's group. He never responds to summons. His Vakil at this place acknowledges that he cannot give us any information as to how or when he will be able to discharge his arrears to the company.

4—1—1789 :—

నందిగామ బకాయీల చెల్లింపు పరిష్కారము.[86]

ఈ ప్రకారము క్రీ. శ. 1788 వఱకు వేంకటాద్రినాయుని ప్రవర్తనము, దుడుకుతనము, నిరంకుశత్వము సిఫ్ జంగును నాయుడు గల్గించిన యడ్డంకులు కుంపిణీవారి రికార్డులనుబట్టి తెలియుచున్నవి. క్రీ. శ. 1788 లో – కొండవీడు సర్కారు కుంపిణీవారి స్వాధీనమాయెను. నాయని పరాక్రమమును, పలుకుబడిని నణచుటకు వీలులేనంత శక్తిమంతమై యుండెను. అతని శక్తి సంపదనంతయు వినియోగింపఁ జూచి కుంపిణీవారు వినుకొండ, బెల్లంకొండ పాలకులగు గుండారావుల సిరుపుర జమీపాలనమును వేంకటాద్రి నాయనికే యప్పగించిరని చూపించి వ్రాసెను. కాని కుంపిణీ ప్రభుత్వమువారు వేంకటాద్రి నాయని నణచుటకు సమయమునకై నిరీక్షించు చుండిరి. ఈయన మేధావి, తాంత్రికుఁడై యుండెను. ఒకవైపున – కుంపిణీవారికి మఱియొక వైపున నైజామున కితఁడు లొంగియున్నట్లు నటించుచు స్వతంత్రముగాఁ బాలించుటకు యత్నించు చుండెను.

క్రీ. శ. 1789 ఆగష్టు 29వ తేదిని వీరిని కుంపిణీ ప్రభుత్వము వారు మచిలీపట్టణమునకు రావలసినదిగా సమను జేసిరి. సిస్తు బకాయీలింతవఱకుఁ జెల్లింప కుండుటకుఁ గారణముల విశదపఱుప వలసినదిగా "సంజాయషీ" కోరిరి. (V 2992 పుట 235) 1789 సెప్టెంబరు 2వ తేదిని దాను గుంటూరు పోవలసి యున్నదని యవసరమైన పనులున్నవని తెలిపెను.[87] (V 2997 పుట 150) తిరిగి 1789 అక్టోబరు 16వ తేదిని

(86) 4–1–'89 – Nandigama — Payment of arrears – Adjustment. Guide to Guntur - V. V. N. summoned to Machula - payment of arrears – explanation called for.

(87) Ibid - 2–9–89 V. V. N. necessary in Guntur.

పల్లికి లేఖ వ్రాసి పంపిరి. నాయఁడు తన న్యాయవాదిని బంపెనుగాని కదలలేదు.[88] కుంపిణీవారిని నాయఁడు నిర్లక్ష్యభావముతోఁ జూచుచుండెను.

క్రీ. శ. 1789 డిసెంబరు 31న లేదిని వ్రాయఁబడిన కుంపిణీవారి దినచర్యలలోఁ జాలకాలము వఱకుఁ జింతపల్లి కుటుంబమువారు తమ మన్నవరు - అధికారము నమలు జరుపుట లేదని మాణిక్యారావు కుటుంబమువారు దాని నమలు జరుపుచుండిరని వ్రాయఁబడి యున్నది.[89] (V 2907 - పుట 148)

1791 సెప్టెంబరు 19-వ లేదిని జమీందారగు వేంకటాద్రినాయని ప్రవర్తనమునుగూర్చి కుంపిణీవారు శంకింపసాగిరి. భూసంబంధమగు లెక్కలనుసంసిద్ధపరచు కరణాలు వాసిరెడ్డి వెంకటాద్రినాయని చెప్పుచేతలలో నుండి దొంగలెక్కలను దనకనుకూలగాముఁ జేయుచుండిరి. ఆయన తమ సమక్షమునకుఁ గరణముల నైతము పిలువనంపెను.[90] (Zamindar's misconduct - Karnams called for to the Zamindari- Mr Cockrane altered order of the Karnams) ఈ విషయములఁ గనిపెట్టి కుంపిణీ యధికారులు "కాక్ రేన్" అను నధికారి నంపిరి. అతఁడు వచ్చి కరణముల కిచ్చిన హుకుములను 23-9-1791 న లేదిని మార్చించి తమ కనుకూలముగాఁ బనిచేయునట్లు లేర్పాటు గావించెను. కాని క్రియ శూన్యమనియే చెప్పవచ్చును. కరణములకు నాయఁడన్న భయము, అభిమానముండి చెప్పుచేతలలో నడచుచుండిరి. దీనివలన సరియైన లెక్కలు

---

(88) 16-10-89 Letter to Chintapalli - Vakil sent

(89) Guide to Guntur — P-148 "31-12-1789 Chintapalli.
The Mannavar right has not been exercised by this family for a long time, the Manikyarao family having exercised it.

(90) Ibid - 19-9-'91 — Zamindar's misconduct - Karnams called for to the Zamindari — Cockrane sent.

తయారుకాక కల్పితములైన తప్పుడు లెక్కలే తయారగు చుండెను. (fictitious accounts) కుంపిణీ యధికారులు నాయుడు మొదలగు గుంటూరు మండలములోని జమీందారులను గమిటీ యెదుట 'హాజరు' గావలసినదని కోరుచు 1791లో సమనుల నంపిరి.[91] దీని ప్రకారము రావలసియున్న తేదికి రెండు దినములు ముందుగానే తన సిబ్బందితో వచ్చి తగిన వసతు లేర్పాటు చేయలేదని రాజోచిత మర్యాదలు జరుగ లేదని కుంపిణీ యధికారులకు 1791 అక్టోబరు 18-వ తేదిని లిఖిత పూర్వకమైన విన్నపము చేసికొన్నట్లు కుంపిణీవారి రికార్డులు తెలుపు చున్నవి.[92] ఈ విధముగా నధికారులను నిర్లక్ష్య మొనర్చుచు నామ మేమాత్రమున్నను వానిని బయలు పఱుచుచు నధికారుల సహాయ్యము పాలొనరించు చున్నట్లు పై సంగతులు విశదము చేయుచున్నవి. ఆ విధ ముందే మచిలీపట్టణము కౌన్సిలు వారిని – చింతపల్లి జమీందారు చాల నిర్లక్ష్యముతోఁ జూచుచుండెను. ("The Chintapalli Zamindar treated the Machulapatnam Council with disdain.")

వేంకటాద్రి నాయుని కాంగ్ల వైద్యముమీఁద నాస్థ లేదు రాజ వైద్యులమీఁద నమ్మకమున్నట్లు గాన్పించు చున్నది. 1793 ఫిబ్రవరి 12-వ తేదినాఁటి కుంపిణీ రికార్డులనుబట్టి నాయుని యారోగ్యము క్షీణించెనని యాయన భగందర వ్యాధిచే బాధపడుచున్నట్లు తెలియు చున్నది. (Vol. 2889) 1793 జనవరి 22-వ తేది యారోగ్యమై యున్నఁ డగు డాక్టరు ఫిట్జరాల్డు పరీక్షించెను. తిరిగి ఫిబ్రవరి 3-వ తేదిని పరీ క్షించి యాయనకు భగందరవ్యాధి గల్గినదని శస్త్రచికిత్స నంగీకరించనం పోవుటచే డాక్టరు ఫిట్జరాల్డు బాహ్య చికిత్సలైన పట్టీలు మొదలగు

(91) Ibid – 11–10–'91 – V. V. N's return to Guntur two days before time – asks for provisions for his men.

(92) Guide to Guntur – 18–10–'91 — "The Committee is not giving him allowances for stay at Guntur.

నవి వేసి నయము చేయుచుండెనని కుంఫిణీవారి రికార్డులు తెల్పు చున్నవి.[93] (Vol 2889 - P-178, 180)

క్రీ. శ. 1794 ఫిబ్రవరి 10వ తేదిని వేంకటాద్రినాయఁడు చింతపల్లి నుండి నందిగామచేరుకొనెను.[94] ఆత్మాభిమానముగల నాయఁడు (The proud chief) చేయు సాహస కృత్యముల కంతులేకుండెను. క్రీ. శ. 1794 జూను 26–వ తేదినుండి కుంఫిణీవారి దినచర్యను జూడఁగా వారి సిస్తు బకాయీలను జెల్లించుటకు మానూరి వేంకటేశము సాహుకారి నడిగి పైకమును ఋణముగాఁ గైకొన యత్నించుచుండ నాయఁడతని నడ్డగించి తనకు ఋణము పుట్టకుండఁ జేయుచుండెనని కలెక్టరువారికి మానూరి వేంకటేశము తెలియఁ జేసెనని తెలియుచున్నది.[95] ఇంకను ముజుందారు మానూరి నరసన్న తన దగ్గరనున్న పాటకాఁడగు నౌకరును బంపనందులకు నాయఁడు విచ్చుకత్తులతో నూర్గురు మనుష్యుల నతనిని జంపుటకుఁ బంపెనని జిల్లాకలెక్టరునకు నివేదించెను. ఇంకను నరసన్న తన మేనల్లునకు నాయఁడు దుర్బోధచేసి దుర్మార్గవృత్తికిఁ ద్రిప్పుచున్నాఁడనియు నధికారులకుఁ దెలిపెను.[96]

---

(93) Ibid–12-2-'93 — V. N's. health – Surgeon's accommodation.
22–1–'93 — Dr. Fitzerald.
3–2–93 — Examined V. N. and reports that he is suffering from Fistula. He undertakes to heal it by external application of medicines as the patient does not want an operation to be performed.

(94) Ibid – P. 188 – 10–2–'94 – Vasireddi left for Nandigama.

(95) Ibid – 26–6–'94 — Manuri Venkatesam represents to the Collector that Vasireddi prevents a sowcar from giving him a loan for the liquidation of the Company's arrears.

(96) Ibid – P-191. "Muzumdar Manuri Narasanna complains that Vasireddi sent 100 men with drawn swords to put him to death for having refused to send him his servant who is a singer. He also subsequently represents that his nephew was seduced by Vasireddi.

నాయఁడు బలవంతుఁడగుటను కుంపిణీవారు సహింపలేక పోయిరి. సమయము కొఱకు నిరీక్షించుచున్న కుంపిణీ యధికారులు బలవంతులగుటచే, నుత్తర సర్కారులు సంపూర్ణముగాఁ దమ క్రిందనుండుటచేతను, ఫ్రెంచివారనామకులగుటచేతను దమ యధికార బలమును ప్రయోగించి యంతకుమున్ను చింతపల్లికోటలో నిర్బంధములోనున్న నాయని జ్ఞాతుల నిద్దఱను పెదతండ్రి పినతండ్రి కుమారులు–చంద్రమౌళి, నాగన్న యనువారల 1794లో విడుదలఁ జేయించిరి. అంతియగాక 1794 జులై 3–వ తేదిని జులై 13–వ తేదిని – చంద్రమౌళి పెట్టుకొన్న "యర్జీ" ప్రకారము కుంపిణీ యధికారులతని హక్కును గుర్తించి చంద్రమౌళి నాగన్నలకు నెలకు నూరురూపాయలు భృతినిచ్చునట్లు 1794 ఆగస్టు 31–వ తేదిని 1794 సెప్టెంబరు 2–వ తేదిని – ఆజ్ఞాపత్రములు జారీ చేసిరి.[97]

చింతపల్లిలో ఆంగ్ల సైన్యము

ఇంతటితో నాఁగక వేంకటాద్రి నాయని యధికార బలమును దగ్గించుటకుఁ జింతపల్లికోటలో రెండు దళముల సైన్యము నుంచవలసి యుండునని కలెక్టరు వేంకటాద్రి నాయనికిఁ దెలిపెను. అంతట నాయఁడు కలెక్టరుకడకు స్వయముగా వెళ్లి చింతపల్లి కోటలో "ఖాళీ" స్థలము తక్కువగానున్నదని సైన్యములుంచుట సాధ్యము, సౌకర్యము కాదని 1795 జూను 30–వ తేదిని నివేదించెను.[98] జమీందారు కుటుంబమునకసౌకర్యము గలుగకుండఁ జింతపల్లి కోటను స్వాధీనమొనర్చుకొన వల

(97) Ibid – Claim of Chandramouli – 3–7'94, 13–7–'94, 31–8–'94 2–9–94 – V. N. pays allowance Rs. 100 for month.

(98) Ibid 199 – 30–6–'95 — V. V. N. represents to the Collector that as the space in the Chintapalli fort is very small, it is neither possible nor convenient for the Company to place their soldiers there.

సినదిగా రెండు దళముల సైనికులను లెఫ్టినెంటు కలనల్ వించ్ నాయ కత్వముక్రిందఁ గుంపిణి యధికారులు 1795 జులై 1-వ తేదిసంపిరి. ఆ సైన్యము చింతపల్లికోటను స్వాధీనము చేసికొనెను.[99] మాన్యుయల్ రచయిత క్రీ. శ. 1794 లో ఒక్క-దళమే పంపెనని వ్రాసెను. సరికాదు. తరువాత భూపయ్య మున్నగు వారలల్లరులు జరుపు చుండిరని వారి నణఁపవలసినదని వేంకటాద్రి నాయఁడు 1795 సెప్టెంబరు నాల్గవ తేది నధికారులకు మహజరునంపుకొనెను. (Vol 3047 - పుట 55?) ఈ భూపయ్య స్థానికముగానున్న యొక దుండగీఁడు గావచ్చును.[100]

క్రీ. శ. 1795 సెప్టెంబరులో వేంకటాద్రి నాయఁడు దసరా యుత్సవములఁ జింతపల్లి కోటలోనే జరుపుకొనెను. తాను చెల్లింప వలసిన సిస్తు బకాయీల నన్నింటిని గుంపిణీవారికిఁ జెల్లించెను. కలెక్టరు నకుఁ దనకోటలోనున్న సైన్యములఁ దొలఁగింపుమని మహజరును 11-9-1795 తేది నంపుకొనెను. కాని బూడిదపల్లెఁ బోసిన పన్నీరువలె మొఱలన్నియు నిష్ఫల మాయెను. చెల్లింపవలసిన సిస్తు సంతటిని 1795 జూను 23 తేదికే చెల్లించి కలెక్ట రనుగ్రహము సంపాదించుటకు యత్నించుచుండెను. కలెక్టరును నాయఁడు నియమిత కాలములోఁ బన్నులు చెల్లించినందుల కాతని సత్ప్రవర్తన కానందించి శ్లాఘించుచు నొక లేఖ వ్రాసెను. చింతపల్లి కోటనుండి మాత్రము హూణ సైన్యములఁ దొలఁగింపఁడాయెను. ("The Collector praises the Zamindar for his punctuality and good conduct. Vol 2691 Pages 40-41)

(99) Ibid - 1-7-'95 - Lt. Col. winch - Two companies of Sepoys-Orders to take possession of the Fort without putting Zamindar's family to inconvenience.

(100) Ibid 4-9-'95 - Complaint about Bhupayya and his disturbances.

11-9-'95 — Removal of troops from Chintapalli-Petition to Collector - Dasarah celebrations in Chintapalli - arrears paid.

నాయుడు - చంద్రమౌళి వివాదము

విపులమైన పిమ్మట వాసిరెడ్డి చంద్రమౌళి తానే జమీందారీకి నిజమైన హక్కుదారుడనని యంతకంటె నెక్కువ కప్పము గట్టుటకు సిద్ధముగా నుంటినని యధికారులకు 5-10-1795 తేదిని సూచించెను. అధికారు లాయనను సమనుజేసి పిలిపించిరి. వేంకటాద్రి నాయుడు తనకు హాని చేయకుండ వేంకటాపురములోని తన కుటుంబమునకు వారిని గాపాడుటకు నౌకరులనిద్దరుం బంపవలసినదిగాం జంద్రమౌళి యధికారులం బ్రార్థించెను.[101] (Vol 2992 - 11) 1796 జనవరి 12వ తేదిని - చంద్రమౌళి కంపెనీవారి కొక ఫిర్యాదు చేసెను. ఈ ఫిర్యాదులకు జమీందారగు వేంకటాద్రి నాయుడు శేషాచలమును సొమ్మంత నంతయు దోపిడి చేసెననియుం దన పరగణానుండి వెడలం గొట్టినాడని యున్నది. ఈ ఫిర్యాదునకలును జమీందారు వకీలునకొసంగి నాయుడు గారికిం బ్రత్యుత్తర మీయవలసినదని యధికార పూర్వకముగా నధికారుల నడిగిరి.[102] (Vol. 2992 - 186)

నాయని భయముచేత దివిలోనే యుండుటకు స్థానమొసంగ వలసినదిగా - చంద్రమౌళి 1796- ఫిబ్రవరి 20-వ తేది నధికారులం గోరెను.

(101) Guide to Guntur – 5–10–'95 — Succession – Vasireddi Chandramouli states that he is the real proprietor to the Zamindar and proposes that he is ready to pay an increased tribute. This person is summoned. He requests that a couple of peons may be sent to escort his family to Venkatapuram where they will not be molested by V. V. N. (Vol. 2992 - 11)

(102) Guide to Guntur 12–1–'96 — Vasireddi Chandramouli "He complains that the Zamindar has plundered one Seshachalam of all his property and has turned him out of the Pargana. This is given to the Vakil of the Zamindar to obtain his master's answer. (Vol 2992 – 186)

అట్లుండుటకుఁ జంద్రమౌళి కధికారపూర్వకముగా ననుమతించిరి.[103] క్రీ. శ. 1796 లోనే యాక్రమణములఁ గూర్చిన వివాదాలు సైతము నాయనిపైఁ బడెను. జిల్లాకలెక్టరు, బోర్డువారికి ఫిర్యాదు చేసెను. దాని ననుసరించి బోర్డువారు భీమనారాయణరావు నైపున - కలెక్ట రేర్పఱి చిన ప్రతినిధి యధర్మముగా వేంకటాద్రి నాయనిపైఁ జర్య తీసికొనె ననుట న్యాయమని యందువలనఁ బ్రాతినిధ్యము, కోరిన ఫలిత మీయ లేక పోయెనని నాయఁడు వీని కన్నిటికి బోర్డువారికి జవాబుదారి వహింప వలెనని యింతలో దౌర్జన్యములు జరుగకుండ హెచ్చరింపవలెనని కలెక్టరును బోర్డువారు కోరిరి.[104]

వేంకటాద్రి నాయని నదుపులోఁ బెట్టఁదలఁచి కొన్నాళ్లుగా వారు లాయనను గుంటూరులో సైన్యపర్యవేక్షణక్రింద నుంచిరి. ఇఁకఁ దూర్పిండియా కంపెనీవారిపై బలప్రయోగ మొనరింపలేనని నాయఁడు గ్రహించి తంత్రజ్ఞుఁడై యిరువదేండ్లు జాగరూకతతోఁ బరిపాలించెను. (G. Mackenzie "Venkatadri Nayudu himself was for a time placed under a guard at Guntur. The proud chief was obliged to recognise the fact that he could no longer use force against the power of the East India Company. But what weapons were still left to him he did use and by intrigue and careful management, continued to extend his power for twenty years more. ఈ విషయమును 1796 నాఁటికి గుర్తించెను. నానారాజన్య చరిత్ర

(103) 20–2–'96 — Vasireddi Chandramouli – requests for his remaining in Divi - Fear of V. V. N. - Orders issued (2992V - 235)

(104) Encroachments–The Board, on the complaint of the Collector of Guntur, orders that the Collector's representative, Bhima Narayana Rao, that he improperly proceeded against Vasireddi is just. As such, a representation has not produced the desired effect, he will have to answer the consequences to the Board. Meanwhile it asks the Collector to warn Vasireddi against any attempt of violence."

ములో వీరబ్రహ్మముగా రిట్లు వ్రాసిరి. పుట 63- మఱియు వేంకటాద్రి నాయఁడు కొంతకాలము గుంటూరున నుండ నియమింపఁ బడుటచే వారు తమ రాజధానిని జింతపల్లినుండి యమరావతికి మార్చుకొనిరి. ఇదియుఁ గొంతవఱకు విశ్వాసపాత్రముగానే యున్నది.

తిరుపతియాత్ర (క్రీ. శ. 1796)

వేంకటాద్రి నాయని యిష్టమునకు వ్యతిరేకముగా దాయాదులను జింతపల్లి కోట కారాగారమునుండి విడుదల చేయుటయు, [illegible] నిప్పించుట, చేయు పనులనెల్ల నధికారవర్గము కుంపిణీ ప్రభుత్వమునకుఁ దెలుపుట, కలెక్టరు మున్నగువారు హెచ్చరికలొసఁగుచుండుట, ప్రతి మాటికి సంజాయిషీ నడుగుట, గుంటూరులో సైనిక పర్య[illegible]నుంచుట, సివిలుకోర్టు లేర్పఱచుట, ఏకైకపుత్రిక మరణించుట, పుత్ర సంతానము లేకుండుట మొదలగు కారణముల వలన నాయఁడు మనః శ్శాంతికొఱకుఁ బుణ్యార్జనము కొఱకుఁ దిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుటకు వేంకటాచల మేగఁదలంచెను. 1796 జనవరి 9-వ తేది తిరుపతి పోఁదలంచితినని తీర్థయాత్రకు వెడలులోపు చింతపల్లి కోటలోని సైనికులఁ దొలఁగింప వలసినదని కలెక్టరునకొక విజ్ఞాపన పత్రమును దాఖలు చేసెను.[105] (Vol 3047-742, 782) 1796 ఫిబ్రవరి 12-వ తేదిని కుంపిణీ ప్రభుత్వమువారు నాయని తిరుపతి యాత్ర కంగీకరించుచు వాని యాత్రకుఁ గావలసిన వసతులు మార్గమధ్యమునఁ జేయవలసినదని నవాబును గోరిరి. రైలుబండ్లు లేని యా కాలమున నాయఁడు పల్లకీల పైన భద్రగజములపైనఁ బ్రయాణ మొనరించెను. 1796 ఫిబ్రవరి 20-వ

(105) Guide to Guntur – 9-1-'96 — Zamindar's pilgrimage - Request to Collector for withdrawal of troops - Permission to go to Thirupati.

తేది బయలుదేఱి మార్చి 6-వ తేదికిఁ దిరుపతిచేరి యచ్చటి ప్రాంతములఁ దర్శించి తీర్థరాజముల సేవించి పరిసరములనున్న క్షేత్రములఁ బరికించి మేనెల 1-వ తేది నాఁటికి మరలఁ దిరుపతిచేరి తరువాత నమరావతికిఁ జేరెను.[106] క్రీ. శ. 1795 సంవత్సరములోనె నమరావతి నగరు సంస్థాపనగ తరువాత నాయఁడు కొన్నాళ్లు గుంటూరు, అమరావతులలో నున్నట్లు గాన్పించుచున్నది. ప్రస్తుతము పెద్ద పోస్టాఫీసుగల గృహములోనే గుంటూరులో నున్నప్పుడు నివసించుచుండెను. దీని చుట్టునున్న యావరణ నాయఁడుగారిది. ఆంగ్లేయ సైన్యములను చింతపల్లి కోట నుండి పంపుటకుఁ జేసిన ప్రయత్నములన్నియు నమ్మకుట చేతఁ దిరిగి చింతపల్లికిఁ బోక యమరావతీ నగర నిర్మాణమొనర్చి యందే నివసించుచుండెను. ఈ నగర నిర్మాణ మొనర్చునపుడు నాయఁడు డమరావతి గుంటూరులందే యుండెను. తిరుపతియాత్ర కేగినపుడు 1796 మార్చి 10-వ తేదిని వాసిరెడ్డి చంద్రమౌళి నిజమైన వారసుఁడు తానేనని తననే జమీందారుగ నిల్పవలసినదని కలెక్టరును ప్రార్థించెను.[107] కాని యది నెఱవేఱలేదు. తిరుపతినుండి నాయఁడు వచ్చిన పిమ్మట ననావృష్టిచేఁ బంటలు పండలేదని కలెక్టరుకు మహజరు పంపుచుఁ దనకుఁ బదియేండ్ల వఱకు - కబోల తీయవలెనని కోరెను.[108] 1796 ఆగష్టు నెలలోఁ జింతపల్లి కోటలో నాంగ్లసైన్యముల కధిపతిగా సేనానాయకుఁడుగా 'కెప్టెన్ పవల్' అనువాఁ డుండెను. చింతపల్లి వాస్తవ్యులు తమ నాంగ్లసైన్య

(106) 12-2-'96— Govt's consent to go to Thirupathi - The Navob is requested to accommodate him on his journey.

20-2-'96, 6-3-'96, 1-5-96 - Thirupathi. (3047 - 742, 782)

(107) Ibid - 10-3-'96 - Chandramouli's request to Collector to restore him.

(108) Ibid - 20-5-'96 - Petition to Collector - Fail of crops for 10 years Kaboliath.

మవమానించుచు హింసించుచున్నదని నాయనికి విన్నవించిరి.[109] దీనిని నాయఁ డధికారుల దృష్టిలోనికిఁ దెచ్చినను ప్రయోజన మేమియు లేకుండెను. అసలీ సైనికులను చింతపల్లి కోటలో నిల్పుటకుఁ గారణము నాయని బిరుసుఁదన (Turbulence) మణఁచుటకే యనుటచేఁ గూడ ఆంగ్ల ప్రభుత్వమువారు సైనికులఁ దొలఁగించుట కంగీకరింపలేదు. ఈ సైన్యము తోనే నాయఁడు చింతపల్లి కోటలో నడుగిడఁ దలఁపలేదు.

---

(109) P-205 – 26–8–'96 — **Captain Powell's troops at Chintapalli - Complaint to Zamindar that the Sepoys are insulting and beating them.**

చెంచువాండ్ర వధ
దారిదోపిడి దొంగలతో యుద్ధము

వేంకటాద్రి నాయఁడు పాలనకు వచ్చిన కొలఁది వత్సరములలో 1790 - 92 మధ్యకాలములో హైదరాబాదు దక్కను మద్రాసు రాష్ట్రములలో గొప్ప క్షామము సంభవించెను. ఈ క్షామములో మూఁడువంతుల ప్రజలు మరణించి యొకవంతు మాత్రమే మిగిలిరి. 18 వ శతాబ్ద్యంతములో 1864 నవంబరులో వచ్చిన (దీపావళి యమావాస్య) తుపానుతోఁగూడ నైదు క్షామములు వచ్చెనని 'విలియం డిగ్బీ' వ్రాసెను. ఈ క్షామసమయములో - కుంపిణీవారు చాల ద్రవ్యమును వినియోగించి గోదావరి జిల్లాలో బీదలను రక్షించినట్లు తెలియుచున్నది. ఈ సమయమున నాయఁడు దోపిడిచేయు చెంచులను, దోపిడి దొంగలను బట్టి చిత్రవధ చేసినట్లు గన్పించును. ఈ విధముగా శాంతిభద్రతలను గాపాడెను. ప్రజలకొనర్చిన గొప్పసాయమిదియే.

నాయని పాలన కాలములో మేదరసాలను మనికి చేసికొని కొందఱు చెంచుదొరలు మహారణ్యములఁ దిరుగుచు స్త్రీ పురుషాదుల హింసించుచు సొమ్ముల నపహరించుచు బాటసారుల భీతిల్లఁ జేయుచుఁ దిరుగుచుండిరి. ప్రజలెల్లరు భీతిల్లి నాయనికి దొంగల బాధల మనవి చేసికొనిరి. నాయఁడీ దుర్మార్గముల నెల్ల విని తన సేనాధిపతియగు భుజంగ రావును బిలిచి యరణ్యంబుల కేగి సామదానంబులఁ జెంచువారలఁ

కోడ్కొని రమ్మని పంపెను. ఆ సేనాధిపతి వెళ్లి చెంచుల నాయకుడగు రామదాసుతో నెమ్మదిగా సంభాషించి వేంకటాద్రిప్రభుఁడు వారి కే కొఱంత లేకుండఁ బోషించునని చెప్పఁగా నమ్మి వారు నాయని చెంగటఁ జేరిరి. ఇట్లు వచ్చినవారు 500 అని వీరి నాయకుఁడు జెల్లా కృష్ణా నాయకుఁడని వంశచరిత్ర. వీరదాసను మఱియొక నాయకుఁడు గలఁడు. వీర లెల్లరు చింతపల్లిలోనుండి కొలువుకూటమ్మున రాజసేవ చేయు చుండిరి. నగరిలోనుండియు వారి సహజగుణమును వీడక యథాప్రకా రము తమ దుష్కృతముల సాగించుచు స్వేచ్ఛావిహారాసక్తులై సంచ రించుచుండిరి. చెంచులు చేయు చేష్టలం గని నగరవాసులు భయము పడి ప్రభువుతో విన్నవించుకొనిరి.

ఒకనాఁడు రాజువెంటఁ దన సైన్యముతోఁ జెంచునాయకుఁడగు జెల్లా కృష్ణానాయకుఁ డరణ్యమున కేగెను. అచటఁగూడ వారు తమ సహజవృత్తిని మానరైరి. తమ సమక్షముననే చెంచు లిట్లు స్వేచ్ఛా విహార మొనర్చుట నాయఁడు చూచి భయపడెను. మఱునాఁడు సభలో జరిగిన విషయ మంతయుఁ జెప్పి పెద్దలఁ గుప్తాలోచనముఁ గావించి మాయోపాయమున వారిని దుదముట్టింప నిశ్చయించెను. నాయని తండ్రి కాలమున నాలువేల సైన్యముండెను. వేంకటాద్రి నాయని చెంత మూఁడువేల సైన్యము మాత్రమే యుండెను. అవసరమైనచో వీరు నైజామునకు సాయ మొనర్పవలసి యున్నది. కొందఱు మరాఠీవారు వీరికి సేనాధిపతులుగా నుండిరి. ఇంకను వీరసింగు, రామసింగు, భద్ర సింగు, భుజంగరావు మొదలగు హరిజనులు కోటాజీ, సదాశివజీ రామోజీ మున్నగు మరాఠా సర్దారు లీయన సైన్యములో నుండిరి. నాయఁడు తన సైనిక వీరులఁ బిల్పించి చెంచులందఱ నేకకాలమునఁ జంపుఁడని యాజ్ఞాపించెను. అట్లే సైనికవీరులు వారితో స్నేహముగా నున్నట్లు నటించి యొకనాఁడు వారి నెల్లర బంధించి నిర్దాక్షిణ్యముగా వధింపఁజొచ్చిరి. అనేకులు చనిపోయిరి. కాని కొందఱు వీరులు ఎదిరింప లేక సేనాధిపతులు రాజున కెఱింగించిరి. రాజుకూడ స్వయముగా వచ్చి

దుష్ట కృత్యముల నొనర్చినవారిని జంపిన దోషంబు లేదని చెప్పి తక్కిన వారిని గూడ వధింపుఁడని పలికెను. చెంచుల లోని రామదాసు, శ్రీకృష్ణదాసు, భీమదాసు వేంకటదాసు, వీరదాసను వారల శిరస్సులు ఖడ్గములకు గండ్రగొడ్డండ్రకు సైత మలవికాకుండెను. ఎన్ని బాధలు పెట్టి నను వారు మరణింపలేదు. అప్పుడా చెంచునాయకులు వారు పెట్టు బాధ లకుఁ దాళలేక తమశిఖలఁగల తాయెత్తులను దీసి తునిమివేయుఁడని ప్రార్థించిన సేనానాయకులట్లే యొనర్ప వారు త్రుటికాలములోఁ బ్రాణ ములుగోల్పోయిరఁట. అంతలో బోయెతలు వచ్చి మృతులైన భర్తలఁ జూచి నాయని ననేకవిధమ్ముల నిందించి శాపములఁ బెట్టిరి.

ఇట్లు చంపినది దారి దోపిడిగాండ్రగు పచ్చపువాండ్రనని, వారిని బంధించి తలారులచేఁ దలలు నరికించి జనులకుఁ జోరభీతి మాన్పిరని చాటు పద్యరత్నాకరము దెల్పుచున్నది. పుట 155 చాటు పద్య మణి మంజరి యిట్లు దెల్పుచున్నది. "అటనుండి కొట్టుక రమ్మన్నాడు" అను సామెతకు వేంకటాద్రి నాయఁడే జనన కారణము. ఆ కాలమునందు దారి దోపిడిగాండ్రు నిండుగా నుండిరట. అనేకుల ప్రాణములఁ గొనుచుఁ బ్రజలకు మిక్కిలి పీడఁ గలిగించుచున్న యీ పచ్చపు దొంగలలో బహు ప్రయత్నమున వేంకటాద్రి నాయఁడు నూర్వురను బట్టించి వరు సగా నిలువఁబెట్టి తలలు నఱుక ప్రారంభింపఁబోఁగా నచ్చటివాం డ్రట నుండి కొట్టుకొనుచు రమ్మని కోరిరఁట. (కొందఱు నరికిన తరువాత నేని జాలివడయక పోదని) నాయఁడుగారును నట్లే రెండవప్రక్కనుండి యారంభింపఁజేసి నిశ్శేషముగనే సంహరించి ప్రజలకుఁ జోరభీతి మాన్పిరఁట.[110]

మెకంజీ, పేర్లనొసఁగక యతని జమీందారీని దోపిడి చేయు చెంచుల గుంపును నిర్మూలించుట కాయన నిశ్చయించెనని 150 మంది నొక విందునకుఁ బిల్పించి యందఱ శిరచ్ఛేదము గావింపించెనని యీ ద్రోహమునకు శాపము నొసఁగిరని భోజనమునకుఁ గూర్చుండినపు

(110) వేటూరి ప్రభాకరశాస్త్రిగారు. చాటుపద్య మణిమంజరి. పుట 66-67

దన్నము పురువులుగా మారుచుండెనని యీ [illegible] మిక్కిలి ధర్మకార్యము లొనర్చెనని యిప్పు [illegible] కథలు చెప్పుకొనుచుండిరని యీ సంఘటన [illegible] గలిగిన కాలములో జరిగెనని వ్రాసిరి.[111] కనుక [illegible] 500 చెంచులనని చాటు పద్యమునందునది బట్టి సూచ్య[illegible] వ్రాతలనుబట్టి 150–అని తెలియుచున్నది. చెంచుల [illegible] నను వారిని మాయోపాయముచే జంపిన [illegible] నాయనికిఁ జెంచులఁ జంపిన పాపము సంప్రాప్తించెనని [illegible] జూచినను చెంచుల ప్రేతరూపములు గాన్పించెనని [illegible] సంభవించెనని శిన్నయను బ్రాహ్మణుడు [illegible] యమరావతీ నగర నిర్మాణము [illegible] పల్లిని వీడి యమరావతిని గట్టించి [illegible] చున్నది. కాని యివి చారిత్రక సత్యములు గావు. [illegible] తరువాతనే దారిదోపిడి దొంగల నణచెను. నాయని [illegible] దిలకించిన రాజ్యపాలనమున కష్టమవచ్చినను వారిని [illegible] కాడలేదు. దుష్టకృత్యముల నాచరించు చెంచుల, దొంగల [illegible] నతఁడు వెనుకంజ వేయలేదు. నిర్భీత సమానముగ [illegible] గప్పము చెల్లించుచు నల్లైగై తులనుండి సిస్తు వసూలు [illegible] సిఫ్ జంగు కొన్ని గ్రామములు దోపిడిచేయ నితఁడు [illegible] గ్రామ ముల దోపిడి చేయించెను. ప్రజసమూహమున [illegible] ఇట్టి వాఁడగుటచేఁ జెంచులఁ జంపినందులకు [illegible]

(111) G. Mackenzie – K. D. M. P-312. "It is said that during his energetic days, he had determined to get rid of a tribe of Chenchus who pillaged his Zamindari and so, inviting 150 of the men of the tribe to a feast, he had them all beheaded. Remorse overwhelmed him for his treachery and whenever he sat down to his meals, the grain turned into insects - such is the popular legend."

యుండఁడు. పాపము సంభవించి యున్నను పుష్కలముగా [illegible], బోయెతల శాప నివారణార్థము ధర్మకార్యము లొనర్చెను, అమర లింగేశ్వరుఁ బ్రతిష్ఠించి యమరావతీ నగర నిర్మాణ మొనర్చెను చారిత్రక సత్యములనుట కాధారములు లేవు. [illegible] నందులకు రాజానందించెననియు [illegible] యుండగు నాయఁడు 1790 తరువాత గూడఁ జేసినది చరిత్ర తెల్పును. కొండజాతి వారగు చెంచుల వధించుట [illegible], ఆస్థానపండితులు అమాత్యవర్యులు [illegible] సాహసకార్య మొనర్చెనని వంశచరిత్ర తెలుపును. [illegible] విడువని నాయఁ డీసందర్భమునఁ జింతపడి యుండెడివాఁడని నేను గట్టిగా విశ్వసించుచున్నాను.

ఆంగ్లేయ సైన్యములు చింతపల్లికోటలో 1795 లో ప్రవేశించెనని వెనుక వ్రాసితిని. నాయఁడు తరువాత నచట నివసించె నందున చెంచులవధ చింతపల్లికోటలో నతఁడుండఁగనే జరిగి యుండును. ఇది యెపుడు జరిగినది వేంకటాద్రీంద్ర చరిత్ర యిట్లు తెల్పుచున్నది. "వేంకటాద్రీశుం డసహాయశూరుండై పాంథుల బాధించు [illegible] బరిమార్చుటయేకాక చోరశిఖామణులఁగూడ [illegible] చేసెను." కుంపిణీవారి రికార్డులను జూడఁగా 1791లో చిన్ని పాపయ్య నాయకుఁడు మొదలగు దొంగలతో యుద్ధము జరుగుట వారిని బారద్రోలుట జరిగెనని తేలును.[112] అంతకుఁ బూర్వమే చెంచుల వధ జరుగుటచే 1790లో నిది జరిగియుండవలెను. పైని వ్రాసిన చోరశిఖామణులు చిన్న పాపయ్యనాయకుఁడు మున్నగువారే. 1790లో జరిగిన చెంచుల వధ వలనఁ బాపము గలిగెనను మాటునాఁడే యమరావతి నగర నిర్మాణ

(112) Guide to Guntur – P-162 – 25–9–'91 – His offer to seize the robbers be accepted-Permission to seize Chinnu Papayya Nayaka on 28–10–'91 – Maj. Burr and Zamindar's peons drove out the robbers on 11–11–'91.

ప్రారంభమైనచో నది 1790 లో జరిగి యుండవలెను. అట్లుగాక 1795 – 1796లో జరిగినది. ఈ కారణమువలనఁ బాపము గలిగినగాథ సత్యముకాదు. ఇఁక నమరావతీ నిర్మాణమునకుఁ జారిత్రక కారణములు గాన్పించుచున్నవి. 1795 జులై 1–వ తేదినుండి చింతపల్లి కోటలో రెండు దళములుగా నాంగ్ల సైనికులు దిగుటవలన నదే కోటలో సకుటుంబముగా నుండుట కిష్టపడక నూత్నముగా నమరావతీ నగర నిర్మాణ మొనర్చు కొననని యెఱుంగవచ్చును. కాని మెకంజీ 1794–అని, ఒక దళమేయని వ్రాసెను.[113] ఇది సరికాదు. ఆంగ్లసైన్యము చింతపల్లి నాక్రమించిన పిమ్మట నాయనికి విసువు కలిగి తన నివాసము నమరావతికి మార్చెనని మఱియొకచోట నున్నది.[114] ఈ రీతి చెంచులఁ జంపిన యేడు సంవత్సరముల తదనంతరము నాయఁడమరావతి కేగినట్లు గాన్పించుచున్నది. ఈ సైన్యముల నంపుట కాయన విశ్వప్రయత్నముల నాచరించెను గాని కలెక్టరు మున్నగు నధికారు లంగీకరింపమిచే విసువు, నిరుత్సాహము గల్గి స్థలాంతరమున కేగెను గాని పాతకము గల్గుట వలనఁ గాదని స్పష్టముగాఁ జెప్పవచ్చును. ఎదురులేని వానికీ దుస్థితి సంభవించినదని బాధపడినట్లు దెలియుచున్నది. చింతపల్లి కోటలో నేకైకపుత్రిక చనిపోవుటచేత, పుత్రసంతానము లేకపోవుటచేత

(113) G. Mackenzie – K. D. M. P-165 "Additions were made to the temple at the close of the last century by the Rajah Vasireddi Venkatadri Naidu, who removed his residence from Chintapalli to Amaravathi, because a battalion of Company's sepoys had been stationed at Chintapalli to keep him in order."

Ibid – "He never returned to Chintapalli after it had been desecrated by Company's sepoys and fixed his residence at Amaravathi, lower down the river bank."

(114) Ibid – P-169 – "In 1794, a battalion of Company's sepoys was sent to garrison Chintapalli and the Zamindar, in disgust, changed the residence to Amaravathi."

స్థలాంతరమున కేగిన సంతానము [illegible] యమరావతికిఁ జనెనని యందురు గాని [illegible] లభ్యము కాలేదు. 14-4-1846 తేదిని వ్రాసిన [illegible] వాసిరెడ్డి కుటుంబమును గూర్చి [illegible] వ్రాసిన రిపోర్టులో నిట్లు వ్రాసెను. "నాయుడు [illegible] టకుఁ గోటలో నొక దళమునుంచుట యవసరమైనందున [illegible] పల్లిలో నున్న కుటుంబమును విసుగుదలతో [illegible] ఉద్యానవనములతోఁ గూడిన [illegible] చెను." చింతపల్లినుండి యమరావతికి [illegible] కంటెఁ జక్కఁగా నెవరు వివరింపఁగలరు? "He removed in disgust from his family residence of Chintapalli because it was judged necessary to curb his turbulence by placing a garrison in the fort, and built a new town with palaces and gardens at Amaravathy."

చిన్న పాపయ్యనాయఁడను మొదలగు దొంగలు క్రీ. శ. 1790-1792 మధ్య వచ్చిన క్షామబాధచే విజృంభించి [illegible] కార్యము లాచరించుచు స్త్రీ పురుషాదుల బాధించుచుండిరని చెప్పుచున్నారు. నిజాం ప్రదేశములోనున్న నైజాము వీరి నణఁచుటకు [illegible] పంపుటచే నాయఁడు వారిని బట్టుట కనుమతిని గోరుచు 25-9-1791 తేది కంపెనీ వారికొక మహజరు నంపెను. 28-10-1791 తేది కనుమతి యొసఁగెను. అప్పటికే గుంటూరుసీమ కంపెనీవారి పాలనలో నుండుటచే '[illegible]' అనువాఁడు కొంత సైన్యముతో వచ్చెను. జమీందారు [illegible] మీా సైన్యము వెంట బయలుదేరిరి. 1791 నవంబరు 11వ తేదిని దొంగలతో వీరికి యుద్ధము జరిగెను. అందు దొంగలు కొందఱు మరణించిరి. మఱికొందఱు పలాయనమై పాఱిపోయిరి. దీని తరువాత దొంగల బాధ లెచ్చటఁ గాన్పింపవు. [illegible] కలవిగాని [illegible] రులను నాయఁ డణఁచుటచే నైజాము మాసూరి సుల్తాను ముఖ్యముగ బిరుదముల నొసంగెనని కొందఱు వ్రాసిరి. కాని యిది చారిత్రక సత్యముగాఁ గాన్పింపదు. నైజాము బిరుదము లిచ్చినది 1791 [illegible]

బరులో నగుటచేత, బిరుదావళి నంగీకరించినది అక్టోబరగుటచేత, పాపయ్య నాయకుఁడు మున్నుగు తస్కరులతో యుద్ధము చేసినది పాటి ద్రోలినది 1791 నవంబరులో నగుటచే నైజాము బిరుదులిచ్చుట తస్కరుల యుద్ధమునకుఁ బూర్వమే యగుచున్నది. కనుక నైజాము బిరుదులు వేఱు కారణమున నీయఁబడి యుండవలెను. యథార్థముగా దొంగలఁ బాఱఁద్రోలినందులకుఁ గాదని నైజాము నవాబున కీయన లక్ష రూపాయలు కాన్కగా నంపెనని దానివలన మానూరి సుల్తాను బిరుదు నొసంగెనని మెకంజీ వ్రాసెను.[115] ఇది సత్యమే.

నైజాము నవాబున కలవిగాని యీ పనిని వేంకటాద్రి నాయఁడాచరించుటచే నైజా మాయనను బిలిపించెనని గోల్కొండకు లక్ష పూలవరహాలతో చేగెనని నైజాము ప్రభువు తన యతిథిగా నాలుగైదు దినంబు లుంచుకొని మధిర, కంభంమెట్టు సీమల నేలుకొమ్మని సనదు నిచ్చుచు మన్నె సుల్తాను బిరుదు నొసంగెనని వేంకటాద్రి నాయఁడపుడు స్వదేశమునకు వచ్చెనని వేంకటాద్రీంద్ర చరిత్ర తెలుపు చున్నది. 14–4–1846 తేదిని వ్రాసిన విలియట్ సహితము నాయఁడు లక్ష పగోడాలను నైజామున కిచ్చి మన్నె సుల్తాను బిరుదు నందెనని వ్రాసెను. ("The title of Manne Sultan was purchased from the Nizam by a Nuzzer of a Lakh of Pagodas.") లక్ష పగోడాలనఁగా నాలుగు లక్షల రూపాయ లగును. మొత్తముమీఁదఁ గొన్ని లక్షల రూపాయలనిచ్చి యీ బిరుదును గొనెనని స్పష్టమగు చున్నది. వేంకటాద్రి నాయని శాసనములో రెండు లక్షల రూపాయలు నైజామున కిచ్చెనని యుండుటచే నిదియే సత్యమని చెప్పవచ్చును. మొత్తము మీఁదఁ జెంచులను – ఎదురు తిరిగిన పాలెగాండ్ర నణఁచిన తరువాతనే నాయఁడు హైదరాబాదునకు రెండు లక్షల రూపాయలతో నేగి

(115) G. Mackenzie – K. D. M. "From the Nizam, he obtained the title of Manuru Sultan, nominally because he extirpated robbers, but really in consideration of a lakh of rupees, sent."

నైజాము నవాబునకు సమర్పించి మన్నె సుల్తాను బిరుదము పొందినట్లు గాన్పించుచున్నది. మన్నె సుల్తాను పాలెమును గూర్చి మెకంజీ యిట్లు వ్రాసెను. "ఈ లోయలలో దక్షిణాన కల గ్రామము మన్నె సు గ్రామము. కొందరు తిరుగుబాటుదారులైన పాలెగాండ్రను చింతపల్లి జమీందారు జయించుటచేత నైజాము నవాబుగారు బిరుదనిచ్చిన మన్నె సుల్తాను నామమున నీ పాలెము పిలువబడుచున్నది."[116] తిరుగుబాటు చేసిన కారులైన పాలెగాండ్రను జయించినట్లు వ్రాసెను. చెంచుల పాలెము అను గ్రామమునకు, పాలేగర్, రామనాయకుడు అను పేరుగల గ్రామమైన కమ్మలచెర్వును వేంకటాద్రి నాయనికి నైజాము నవాబుగారు యిచ్చిరి. పాలేగర్, రామనాయక్ నుగూర్చి వ్రాయుచు మన బుక్కను[117] అతని గ్రామములు వాసిరెడ్డి వేంకటాద్రి నాయనింగారికి యీయబడెను జి. మెకంజీ వ్రాసెను. ఇందువలన చెంచుల పాలెమునకు చెందు గ్రామములకు పాలెగాండ్రగు రామనాయకుడు మున్నగువారిని నాయుడు జయించెనని వారి గ్రామములను నైజాము, నాయుడుకిచ్చినట్లు తెలియు చున్నది. ఈరీతి నాయుడు చెంచులను మహాయోధుడై జయించి ఎదురు తిరిగిన రామనాయుడు మున్నగు పాలెగాండ్రను జయించి నైజా మొసంగిన మన్నె సుల్తాను మొదలగు బిరుదులనంది పిమ్మట చిన్న పాపయ్యా నాయకుడు మున్నగు తిరుగుబాటుల నణచి శాంతి భద్రతల

(116) G. Mackenzie — K. D. M. P-171. "The most southernly village in these valleys Manne Sultan palem, a name which commemorates, the title bestowed by the Nizam upon the Chintapalli Zamindar for his prowess in subduing certain rebel poligars."

(117) Ibid P-202 "His village Kammalacheruvu was given to Vasireddi Venkatadri Naidu (Chenchu village – Poligar named Ramanayak.)"

నేర్పఱిచి చింతపల్లి పరిసరములయందు బాటసారులు నిర్భయముగాఁ బోవునట్లు చేసెను. పై నుదాహరించిన మన్నె సుల్తాను పేట నేఁటి గుంటూరులోని కొత్తపేటయే యని క్రొత్త భావయ్యచౌదరి వ్రాసెను. సరికాదు. వేంకటాద్రీంద్ర చరిత్రలో నాయఁడు గోల్కొండలోని తానీషాను దర్శించి బిరుదులు పొందెనని వ్రాయుట సరికాదు. క్రీ. శ. 1687 నాఁటికే ఔరంగజేబు గోల్కొండను జయించి తానీషాను జెఱనుంచెను. కాన నాయఁడు బిరుదుల నందినది 1791 ప్రాంతమని, యప్పటికి – అసఫ్ జా వంశీయుఁడగు నైజాము నవాబుపాలన మొనర్చు చుండె ననుట స్పష్టము.

అమరావతీ నిర్మాణము
నాయని నగర ప్రవేశము

ధనకటకము, ధాన్యకటకము, ధరణికోట యను ప్రసిద్ధి చెందిన కృష్ణానదీ తీరమునందలి చారిత్రక ఖ్యాతి గడించినది. శాతవాహనులకిది రాజధానిగా వర్ధిల్లెను. ఇచట జైన – బ్రాహ్మణుల వివాదములు గల్గెను. ధరణికోట యనునది ముక్కంటి లేక త్రిలోచన పల్లవుని రాజధానియని యిచట జైనులకు బ్రాహ్మణులకు వివాదము లుత్పన్నమైన వని మంత్ర తంత్రములలో జైనులు ఓడింపబడిన వారు నిర్దాక్షిణ్యముగా హింసింపబడి నూనెగానుగలలో త్రొక్కబడిరని సెవెల్ వ్రాసెను. (**"Capital of Mukkanti or Trilochana Pallava - Disputes between Jains and Brahmins — The Jains were overcome by magic and were ruthlessly destroyed and crushed in oil mills."**) క్రీ. శ. 7వ శతాబ్దిలో వచ్చిన హ్యూనుత్సాంగు ధాన్యకటకమును బౌద్ధ క్షేత్ర మునుగా నెంచెను. ఈ స్తూపము 2వేల యేండ్లకుముందు మహాసాంఘికులు మున్నగు వారిచే నిర్మింపబడినది. ఇదియే శిథిలావస్థలో నమరావతీ స్తూపమని పేరందినది. క్రీ. శ. 184–194 లోని వాడగు నాగార్జునాచార్యు డిచటి స్తూపమునకు వెలుపలి ప్రాకారమును గట్టించెనని టిబెటీయ చరిత్రకారుడు తారానాథుడు వ్రాసెను. వేయేండ్లక్రిత మిచట నమరలింగేశ్వరాలయ మున్నట్లు గాన్పించు

చున్నది. బౌద్ధులకు హిందువులకుఁ బోరాటములు జరిగినట్లు లా పోరాటములో హిందువులు బౌద్ధులను వెడలఁగొట్టి వారి స్తూపరాజమును-అమరేశ్వర లింగముగా మార్చినట్లు తెలియుచున్నది.

క్రీ. శ. 12 శతాబ్దిలో సూరదేవుఁడను - ఓఢ్రరాజు తన క్రింద నొక సామంతుఁడుగనుట కమరావతీ పట్టణమును స్థాపించెనని యుత్కళదేశ చరిత్ర తెల్పుచున్నదని చరిత్రకారులు వ్రాసిరి.* దేవాలయ మప్పుడే నెలకొల్పఁ బడినట్లు ఊహ గలుగుచున్నది. బౌద్ధుల కాలములో విశ్వ విద్యాలయము మున్నగువానితో మహోన్నత స్థితిలో నున్న యమరావతి క్రమముగా శిథిల మాయెను. పై దేవాలయము జీర్ణస్థితిలో నుండ 14వ శతాబ్దిలోఁ గొండవీటి సీమను పాలించిన రెడ్లు మరమ్మతు చేయించిరి. అమరేశ్వరాలయమునకు సంబంధించిన శాసనము ముద్రింపఁ బడియే యున్నది. (S. G.G. Vol 6 P. 243) S. G. G. నెం. 224 అమరావతి శాసనములో 1104 (1182 క్రీ.శ.) నాఁటి కోట కేతరాజు శాసనము గలదు. చోళ చాళుక్య సామంతుఁడని, ధాన్య కటకపుర వరాధీశ్వర, అని యుండుఁ గలదు.

అమరావతినిగూర్చి మెకంజీ యిట్లు వ్రాసెను. - "అమరేశ్వర దేవుని గాలిగోపురములో నున్న మంటపానికి తూర్పున నిల్చు స్తంభాన ఉండే శిలాశాసనం శ్రీమంతు వేమనంగారు శకవర్షంబులు 1283 అగు ప్లవ సంవత్సరము శ్రావణ బహుళ పంచమీ గురువారము, అనపోతయ రెడ్డిగారి శ్రీ ధాన్యవాటీ పురంబున నధీశ్వరుండైన అమరేశ్వర శ్రీమహాదేవునకు - ఆచంద్రార్క-ము ప్రతిష్ఠ చేసిరి." (క్రీ. శ. 1361) దీనిఁబట్టి వేమన పునఃప్రతిష్ఠ గావించెనని తిరిగి ముస్లిములు పాడుచేసిరని తెలియుచున్నది. క్రీ. శ. 1515లో శ్రీకృష్ణదేవరాయలు తన భార్యలతో వచ్చి తులాభారమును జరిపి రెండు గ్రామముల నమరేశ్వర

* కా. వి. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము. ౮. సంపుటము.

స్వామికి సమర్పించెను. మహమ్మదీయులు శిథిల మొనర్చిన తరువాతనే 1626లో-పెద అప్పయ్యగారు తిరిగి మరమ్మతు చేయించినట్లు తెలియుచున్నది.[118]

పై దేవాలయము జీర్ణదశలోనుండ వేంకటాద్రి నాయుఁడు ఒకటి మేడ గట్టించి యమరేశ్వరాలయమును నిర్మించి దానికి గల ప్రాకారము కోనేరులఁ గట్టించుటకు దిబ్బగానున్న యమరావతి స్తూపమును త్రవ్వించి యందులోని పాలరాళ్లను నాపబండలను లావుపాటి యిటుకలు నుపయోగింప సాగెను. ఇది 1795 ఆగష్టునుండి 1797 జనవరి మధ్య కాలములో జరిగినట్లు కాన్పించును. స్తూపమును త్రవ్వించిన నాటి యాకారము మాఱిపోయెను. అది లోయగా మారెను. దీనిని కోనేరుగా మార్పవలయునని నాయుఁడు ఉద్దేశించెనని యీ భాగము స్తూపమో, విహారమో, దేవాలయమో, తెలియక కుండనని నాకు వ్రాతలవలనఁ దెలియు చున్నది. మఱియు నాయుఁడు తూర్పు దిక్కునున్న దిబ్బను త్రవ్వింప నొక చిన్నగుడి దానికిఁ బహుమధ్య స్తంభములు గాన వచ్చెను. స్తూపపుఱాళ్లనిచ్చవచ్చినట్లు పగులఁ గొట్టించుటచే నన్నియుఁ ముక్క బగులు వాఱినట్లు గన్పించినవని యందులోని చెక్కడపు బొమ్మలన్నియుఁ స్వస్వరూప నాశన మొనరింపఁ బడినవని యమరావతి స్తూపమును వర్ణించిన పాశ్చాత్య లేఖకులు వ్రాసిరి. కొన్ని రాళ్లను బావులు, కోనేరుల ప్రక్కల కుపయోగించెను. నాపరాళ్లను జలువరాతి పలకలఁ దూర్పున నుండు గోడలలోను శాసనముగల యొక రాతిని వ్యాసముకడను మిగిలిన వానిని దేవాలయ సోపానముల కుపయోగించెను. ఇట్టి మూల్యమైన శిల్ప సంపదను నాశ మొనర్చుటకు, బౌద్ధస్తూపములఁ ద్రవ్వించుటకు నాయుఁడే హేతుభూతుఁడు. స్తూప నాశనమునకు ముఖ్య కారణములు కాన్పించుచున్నవి. అమరావతిలోని భవనములకు – అమరేశ్వరాలయ

(118) Mackenzie – K. D. M. – P-164 "Another dated 1626 records the reconsecration of the temple by పెద అప్పయ్యగారు, perhaps after some pollution by Muhammadans."

నిర్మాణమునకుఁ గావలసిన రాయి స్వయప్రయాసల నుండ సమీపమున లభించుట దీపాలదిన్నె మధ్యభాగములో నిధి నిక్షేపములు లభించునని యాశించెను ("Expected a treasure.")

ఈ సమయమున నిరుగు పొరుగువారు పాలరాళ్లను, నాఁప రాళ్లను, బండలను – పెద్ద యిటుకలను గైకొని పోయి కాల్చి సున్న మొనర్చుకొనుచుండిరి. గృహనిర్మాణముల కిటుకలు గొన్ని రాతి పలకలఁ దీసికొని పోఁజొచ్చిరి. సున్నితముగాఁ జెక్కిన శిల్పములుగల విగ్రహము ముక్కు- తీసివేయుటలోఁగాని చేతులు తొలఁగింపుటలోఁగాని పసుల కాఁపరియగు హైందవ బాలుఁ డానంద మనుభవించునని మెకంజీ వ్రాసెను.[119] శిల్పము విలువ వారికేం తెలియును. రాజా వేంకటాద్రి నాయుఁడే ప్రసిద్ధ ప్రఖ్యాతి గడించిన యమరావతీ స్తూపమును గృహనిర్మాణమున కనవసరమైన రాళ్లకు వెదకుచు ధ్వంస మొనర్చెనని మెకంజీ వ్రాసెను.[120] ఆంగ్లేయ విజ్ఞాన సర్వస్వమున నీ విషయమే యున్నది. క్రీస్తుశకం 1797 సంవత్సరములో – కలనల్ కాలిన్ మెకంజీ మద్రాసు రాష్ట్రమునకు సర్వేజనరలుగానుండి ప్రజలు గనులున్న స్థలములు వీక్షించుటకై యిచట కేతెంచెను. ఆంధ్ర

(119) G. Mackenzie – K. D. M. – P-166. "It seems to afford a Hindu herds-boy some pleasure when he knocks the nose or arm off a delicately chiselled figure"

(120) Ibid – P-164. "It was Rajah Vasireddi Venkatadri Naidu who, in searching for building materials, first laid open the famous Buddhist carvings at Amaravathi, so well known now to savants all over the world."

"It was in digging to obtain stone for these buildings that the Rajah's people unearthed portion of the famous Buddhist ruins at Amaravathi, first described by Colonel Colin Mackenzie."

దేశమును వజ్ర దేశముగా [illegible] గ్రంథకారులు [illegible]. ధరణి కోటకు నుత్తరపుదిశఁ బరిటాలయను వజ్రపు గనులున్నవి. [illegible] రాజ పుత్రిక తన మగనితోపాటు [illegible] చుండ వజ్రాలటిన్నికట [illegible]. [illegible]

క్రీ. శ. 13వ శతాబ్దిలో [illegible], [illegible] నికోలాకాంటీ మొదలగు విదేశీయ [illegible], [illegible] ప్రభువులు, గోల్కొండ నవాబు లాంధ్ర దేశమును వజ్ర దేశముగా [illegible]. నేటికి వజ్ర కరూరు మున్నగుచోట్ల వజ్రములు [illegible]. అమరావతి కెనిమిది మైళ్లపు [illegible] మెకంజీ గుర్తించెను. [illegible], [illegible] ములుగల [illegible] – అమరావతి [illegible]. [illegible] మెకంజి వచ్చునాటికే శిల్ప సంపద [illegible] భాగము పూర్తిగానైనది. అమరావతి [illegible] పూర్తిగానైనది. స్తూపములో నాయునికి [illegible], [illegible] ముత్యము కొన్ని యస్థికలు లభ్యమాయెను. [illegible] చిత్రవస్తు ప్రదర్శనశాలలో నున్నవి. 1797 లో – [illegible] యింక ముందీ శిల్ప సంపద నాశనము కాకుండ ప్రభుత్వము వారితోఁ దగిన యేర్పాటులఁ గావించెను. "[illegible]" [illegible] నింగ్లాండున కంపెనని యింపీరియల్ గెజిట్ 1 సంపుటి [illegible]. మెకంజి యమరావతిలోని శిల్పము నాశనమగుచుండగా [illegible] కట్టడములఁ జక్కఁదనమును జూచి 1807 లో [illegible] వ్రాసెను.[121]

తిరిగి రెండవతూరి 1816 లో నమరావతికి వచ్చి యా ప్రాంతము నంతయు సర్వే చేసి చిత్రకారులతోఁ బటముల గీయించి [illegible] గ్రంథ మును రచించెను. నేఁడీ గ్రంథము బ్రిటిషు మ్యూజియములో నిండియా ఆఫీసు

(121) C. C. Mackenzie – Asiatic researches for 1807 – Vol IX – P. 272.

గ్రంథాలయములో నున్నది. ఇచట సంప్రాప్తమైన 11 రాళ్లు మచిలీ పట్టణమునకుఁ జేర్పఁబడి యటనుండి 7 కలకత్తాకు 4 ఇంగ్లాండునకుఁ జేర్పఁబడెను. ఈయనదే మఱియొక వర్ణనము 1823 సం॥ సెలులో 15 సంపుటము 464 పుటలో వ్రాసెను. (Asiatic Journal) 1830లో బందరు కలెక్టరు రాబర్టుసన్ వచ్చి వీనిని జూచి మిక్కిలి ఆనందించెను. 1840 లో వాల్టర్ ఇలియట్ అమరావతిని పరికించి 90 చలువ రాళ్లను మద్రాసున కంపెను. పిమ్మట నివి లండనుకు చేరెను. 1855లో టయిలర్ వీనిఁగూర్చి వర్ణించుచు వ్రాసెను. వేఱొక గ్రంథకర్త గ్రీసునకుఁ దూర్పున నున్న వానిలో నిది చాల సభిరుచి గల్పించు ప్రాచీన వస్తు సముదాయమని కొనియాడెను. (K. D. M. P. 166. – Revd W. Taylor says it was never surpassed at any time or place and another author says that this is the most interesting monument of antiquity, east of Greece.) 1867 లో ఫెర్గూసన్ 1877 లో రాబర్టు సూయల్ 1881 డిసెంబరులో జేమ్సు బర్గస్ 1882లో కెప్టెన్ కోల్ వీనిని జూచి ఆనందించి వ్రాసిరి. చివరకు కోల్ కు లభ్యమైన 132 చలువరాతి ఫలకములలో 18 లండనుకు 2 బందరుకు రెండు మద్రాసుకు 11 కలకత్తాకుఁ జేరఁగా మిగిలినవెల్ల గ్రామస్థులచేత సున్నముకొఱకై కాల్పఁబడెను. బర్గస్ ఈ నగరము నదివరదల వలన నాశనమైనదని వ్రాసెను. నాయని మనుమలు రాబర్టు సూయల్ కు – అతని పరిశోధనలో విశేషముగా సాయపడిరని బ్రాహ్మణు లడ్డగించినను బర్గస్ ను దేవాలయములోనికిఁ దీసికొనిపోయి శాసనములఁ బరిశోధింపఁ జేసిరని మెకంజీ వ్రాసెను.[122] శాస్త్రజ్ఞులు మ్లేచ్ఛులని యట్టి వారాలయ ప్రవేశ మొనర్ప వీలులేదని చేసినచో

(122) G. Mackenzie – K. D. M. – P. 164. "They greatly assisted R. Sewell in his investigations and it was through their courtesy in Dec. 1881, that Dr. Burgess was enabled to enter the temple and inspect the inscriptions not withstanding the opposition of the Brahmins."

సంప్రోక్షణ మొనర్ప వలయునని యర్చకుల విశ్వాసము. ఇట్టి నమ్మకములతో మూఢ విశ్వాసములతో దేశము నాశనమై పోయినది. 1795లో అమరావతిలో శంఖుస్థాపన మొనర్చినది మొదలు 1797 జనవరి నాటికి నమరావతి నిర్మాణము జరిగెను. మంత్రిని బిలిచి నాయఁడు సర్వము నగర నిర్మాణ మొనర్పు మన నతఁడు సుప్రసిద్ధులగు శిల్పాచార్యుల రావించి శీఘ్రగతిని నగరమును నిర్మింపఁజేసెను. బాటసార్ల నిరంతరము విస్తరింప వీలుగా వీధుల నేర్పఱిచెను. బ్రాహ్మణులకు మట్టి మేడలు నిర్మింపఁ జేసెను. నేటి కొక మట్టిమేడ గన్పించుచున్నది. గజతురగములకు శాలలు, కొట్టములును సేనకును నివాసమ్ముల నేర్పఱిచెను. నందనోద్యాన వనమ్మును, సుదర్శనము రాజసభను గట్టించెను. దేవాలయ ప్రాకారాదుల దిద్ది తీర్చెను. ఒక పుష్కరిణినిగూడ దేవాలయమునకుఁ దూర్పు భాగమునఁ ద్రవ్వించి నగరాలంకార ప్రాయముగాఁ జేసెనని వంశచరిత్ర తెల్పుచున్నది. చక్కని ప్రాకారములతో, బంగారు కప్పుతో శోభించు రాజప్రాసాదమును నిర్మింపఁ జేసెను. విశాలమైన రాజవీధులు ధర్మశాలలు నిర్మింపఁ జేసెను. అమరేశ్వరాలయమును బునరుద్ధరించెను. ఇంద్రుని నగరమగు నమరావతివలె నీ యమరావతియు శోభిల్లెను. రామకవి యిట్లు వర్ణించెను.

కం. సుమనస్తతి సుమనోబృం
దము, జాహ్నవికృష్ణ, నందనమునందనము
య్యమరావతి యమరావతి
యమరేంద్రుఁడు వేంకటాద్రినాయఁడు లరనె.

మఱియొక కవి యిట్లు వ్రాసెను.

కం. అమరావతియమరావతి
యమరంగనింద్రుండు వేంకటాద్రీంద్రుండే
యమరులు గోత్రామరులే
కమనీయమునందనమ్ము ఘననందనమే.

రామనకవి వాసిరెడ్డీయములో విప్రులకు మేడలిచ్చిన సంగతి యిట్లు చెప్పెను.

సీ. "తనరాజధానులందున నేక సౌధాళిఁ
దీర్చినాఁడార్యులఁ జేర్చినాఁడు"

వేంకటాద్రినాయని కైరావతమను గజము గలదు. శివకేశవులను భేద భావము లేక యనేకాలయములఁ గట్టించెను. ఆయన నిర్మింపఁజేసిన ధ్వజస్తంభములకు బంగారు మొలాము వేయించెను. అమరేశ్వరాలయ విమానమునకు బంగారు పూఁతగల తొడుగును వేయించెను. వేంకటాచలములో శ్రీకృష్ణదేవరాయలు స్వామి కెదురుగా నమస్కరించుచు నిలిచి యున్నట్లు శిలావిగ్రహము గలదు. అట్లే నాయఁడుగూడ నమరేశ్వరుని కెదుట నిలిచినట్లు శిలావిగ్రహము వేయించుకొని దానిపై బంగారుపూఁత పూయించెను. ఈ శిలావిగ్రహము జీవకళతో నుట్టిపడుచు నేత్రానందకరమై యానందనమును గొల్పుచున్నది. అమరావతిలోనే యేకలగ్నమున 108 లింగములఁ బ్రతిష్ఠించెను. అనేకోద్యావనముల వేయించెను. రాగిరేకులతోఁ గప్పబడిన రాజభవనమును గట్టించి యింద్రునివలెఁ దాను నివసింపసాగెను. విష్ణువర్ధన మహీపతి కుమారుఁడగు విజయాదిత్య నరేంద్రుఁడు 48 సంవత్సరములు పాలించి 108 యుద్ధము లొనర్చి 108 శివాలయములఁ గట్టించెనని (L. R. 60. సం - పుట 25) తెల్పును. పిఠాపురములోని కుంతీమాధవాలయమును గట్టించిన దీ మహారాజే. ప్రోలయ వేమారెడ్డిగూడ 108 ఆలయములఁ గట్టించి లింగప్రతిష్ఠలఁ జేసెను. నాయఁడును జమీందారయి యుండి వీరి ననుకరించెను. పాశ్చాత్య లేఖకులును నాయఁడు గట్టించిన నగరమును బహువిధముల వర్ణించిరి. మెకంజి యిట్లువ్రాసెను. విశేషవ్యయముతో నారామములు, దేవాలయముల నిర్మించెను. మండలమంతయుఁ గొనియాడునట్లు లోక రాజహర్మ్యమును దానిని రాగిరేకులతోఁ

గప్పెను.[123] మఱికొన్నిచోట్ల మొకంజీ గుర్తు వ్రాసెను. అమరావతిలో నివసించుటకు అనేక వర్తకుల నాహ్వానించెను. సమకోణములు గలవోట విశాలమైన వీధులు నేర్పఱచెను. ఉద్యానవనములు నిర్మించెను.[124]

చింతపల్లి, పెనుగంచిప్రోలు, నందిగామ కొండవీడు మున్నగు స్థలములనుండి వైశ్యులను రప్పించి వారికి గావలసిన నివాసస్థానములను కూర్చి నగరము సభసృష్టిలోనే దెచ్చెనని, వారి కొఱకు ప్రత్యేకమైన వాడ లేర్పఱచిరని చరిత్రకారులు వ్రాసిరి. నాటిని మెకంజి నాయనికి సమకాలీనుడై అనేక పర్యాయములు నాయనితోఁ గలిసి మెలసి మాటాడి నగరములో నివసించెను. వీరు మన రాజాగారిని వేనోళ్లఁ బొగడిరి. "నక్ వాల్యుక్ ఎజెమట్" ఇట్లు వ్రాసెను. "నాయుఁ డమరావతిని రాజధానిగాఁ జేసికొని సుందరసౌధములు, ఉద్యానవనముల నిర్మించెను. అనేక దేవాలయములఁ గట్టించెను." ("He built a new town with Palaces and gardens at Amaravathy -- and built a lofty Gopuram at Mangalagiri besides numerous Pagodas at Amaravathy, Chebrole etc.')

నగరము పూర్తియైన పిమ్మట బంధుమిత్రులకు నాయుడు లేఖల నంపెను. సుబ్బదాసు వంశచరిత్రలో—

సీ. రాచూరిసీమకు రాజనర్యుండగు
సూర్యదేవర వంశ సోముఁడైన...

(123) G. Mackenzie - K. D. M. P-311 — "Where, at a great cost, he laid out gardens, restored temples and erected a palace, the roof of which covered with sheets of burnished copper, was the admiration of the District."

(124) Ibid P. 164 "The Rajah invited merchants from elsewhere, to take up their abode in Amaravathi, laid out broad streets at right angles, planted gardens". Also see 'Burgess's Amaravathi.' Page 14.

గీ. నారసింహాహ్వయునకును జారుమతికిఁ
జానవారలకును మఱి సరసులైన
నీరుకొండాన్వవాయుల కేలుపడఁగ
నంపుమా శుభలేఖల ననియె నంత.

చాపవారి యింటిపడుచు వీరి ప్రథమ కళత్రము. నీరుకొండవారి కన్య రెండవభార్య. రాచూరి సీమకు రాజన్యుఁడైన సూర్యదేవర నారసింహునకు శుభలేఖ పంపుట సత్యదూరము. నారసింహభూపతి యున్నట్లే లేఁడు. క్రీ. శ. 1700లో – పులివర్తిసీమ కతఁడు చివర చౌదరుగా నున్నపుడు కృష్ణాసేని మాణిక్యారావను వెలమ వీరుఁడతని వధించెను. నారసింహ చౌదరికి మాణిక్యారావునకు సమకాలీనుఁడు వాసిరెడ్డి చిన పద్మనాభుఁడై యుండెను. 1797 నాఁటికి (అమరావతిలో గృహప్రవేశము) రాచూరు వెలమవారి పాలనమున నుండెను. 1795 – 1799 మధ్యకాలములో మాణిక్యారావు సీతన్నారావు రాచూరి జమీందార్లై యుండెను. కనుక నరసింహ చౌదరి కెట్లు శుభలేఖ నంపును? కనుక నీ విషయ మసత్యమై యుండనోపును.

అమరావతిలోఁ బ్రవేశించుటకై నీయన క్రిందనున్న సామంతులు పెక్కు కానుకల సమర్పించిరని వేంకటాద్రీంద్ర చరిత్రలో నున్నదని యితరులు వ్రాసిరి.

మ. వరిగొండమ్మరసేని కొల్వకొల నప్పారావు మల్రాజు కీ
సర మానూర్వెలిగోటిరావు కలివశ్వారావు మాణిక్యరా
నరి బండేరులగడ్డ కాండ్రడగుల ముఖ్యానంతసామంత భూ
వరు లారాయన వేంకటాద్రి విభుఁడై శ్వర్యోన్నతిన్ శోభిలన్.

ఈ పద్యమున రాయన నాయనికిఁగల సామంతుల నామములఁ జేర్చె నెను. ఇందులో నప్పారావు, మల్రాజువారు, మానూరివారు, వెలిగోటి వారు, మాణిక్యారావు, ఏర్లగడ్డవా రాకాలమునఁ బ్రసిద్ధిగాంచిన జమీందారులే కాని నాయనికి సామంతులు గారు. కాన వీరెల్లరు శుభ

లేఖల నంది నగర ప్రవేశ సమయమునకు నడిగొండి కావ్యము సమర్పించి యుండవచ్చును. సూర్యదేవరవారి పేరును లేకున్నను చేర్పులేక వీరు రాచూరు, రేపల్లె, పులివర్తి సీమలు పాలించినవారుగా తెలియుట స్పష్టము. కనుక వంశచరిత్రకారుని వ్రాత నమ్మదగినదని చెప్పవచ్చును.

క్రీ. శ. 1797 ఫిబ్రవరిలో నాయుడుగారు చింతపల్లినుండి పరివారముతో సమరావతిం బ్రవేశించెను. అప్పటినుండి రాజధాని యమరావతియై యుండెను. ఇటనుండి 20 సంవత్సరములు పాలించెను. ప్రవేశోత్సవ సమయమున విద్యాపారంగతులగు సత్పురుషులకు 66 అగ్రహారములు బ్రాహ్మణులకనేక మాన్యములు నొసంగెను. అమరావతిలో నొక సత్రమును గట్టించి యందు బ్రాహ్మణులకన్నప్రదానము జరుగునట్లాజ్ఞాపించెను. పాపయారాధ్యులవారు, రామునకవి 100 అగ్రహారముల నిచ్చెనని వ్రాసిరి. రామునకవి యిట్లు వ్రాసెను.

సీ. తజ్ఞాగ్రహారాయిత గ్రామశతకుడు

అని ద్రౌపదీ పరిణయములో—

సీ. అగ్రజన్ములకగ్రహారముల్ నూరూళ్లె
మఱచినాఁ డిడినవి మఱచినాఁడు

వాసిరెడ్డీయములో వ్రాసెను. పాపయారాధ్యులవారు—

సీ. అగ్రహారశతంబు లగ్రజన్ములకిచ్చి
బహుకోటులర్థముల్ పంచిపెట్టి

అని దేవీభాగవతమున వ్రాసిరి.

"అగ్రహారశతంబు నను గ్రహించి
బ్రాహ్మణులకిచ్చె నేరాజు బ్రహ్మభక్తి"

అని సుబ్బదాసు వంశచరిత్రలో వ్రాసెను.

1797 నుండి 1804 వఱకు
నా య ని పా ల న ము

నాయఁ డంకానాయని దాఁచుట

నాయఁ డమరావతిలోఁ బ్రవేశించి పాలించునపు డొక విశేషము జరిగినట్లు కుంపిణీవారి రికార్డులు తెల్పుచున్నవి. 1797 సెప్టెంబరు 27వ నాఁటి దినచర్య - దేవరకోట జమీందారు పెద్ద కుమారుఁ డంకా నాయఁడు నాయఁడు పేటలోని తన తండ్రి యింటిని దోఁచి కొంతసొమ్ము నెత్తుకొని పోయెను. గట్టిగా నతనిని బట్టుకొనవలసినదని కలెక్ట రాజ్ఞా పత్రమును జారీచేసెను. వేంకటాద్రి నాయఁడే యితనిని దాఁచెనని యతని రక్షణలో - అంకానాయఁ డుండెనని యనుమానింపఁ బడు చుండెను.[125] ఇట్లు లధికారుల దృష్టిలో మేధావి, తాంత్రికుఁడని తేలు చున్నది.

అంకానాయఁడు 1798లో దేవరకోట జమీందారాయెను. ఈ అంకన్న నాయఁడు పేటనుండి చల్లపల్లికిఁ దన రాజధానిని మార్చు కొనెను. చల్లపల్లిలో రు. 1,32000 లు వ్యయముతోఁ గోటను గట్టెను.

(125) Guide to Guntur — 17–5–1835.

27–9–'97 – "Ankanaidu, the eldest son of the Zamindar of Devarakota plundered his father's house at Naidupeta and had absconded. The Collector's orders are requested for strict search. He is suspected to be taking shelter with Vasireddi Venkatadri Naidu."

ఇతఁడు కాశీయాత్ర [illegible] కీర్తి గట్టించెను. కాశీయాత్రలో [illegible] కొని "శ్రీమన్" [illegible] పఠించెను. బందరు [illegible] (పుట 311) [illegible]. "క్రీ.శ. 1715లో సూరనంగారు, [illegible] అంకినీఁడు అనే కన్య, [illegible] మల్లని అనే అన్నవారిని ప్రతిష్ఠచేసి [illegible] ప్రతిష్ఠ చేసినారు. ఆ స్థలానికి [illegible]. [illegible] గట్టించి బ్రాహ్మణులకు అగ్రహారంగా [illegible]." [illegible] విశేష ద్రవ్యముతో దేవాలయ[illegible] వ్రాసెను.[126]

నాయని మనోవర్తనము

అమరావతిలోఁ బ్రవేశించిన [illegible] సాగుచునే యుండెను. శాసన ధిక్కారములోఁ [illegible] (Lawless Violence) చివరకు 1798 లోఁ [illegible]. 1771 లో [illegible] జంగుచే వాసిరెడ్డి సంస్థానమున [illegible] ప్రభువుగాఁ [illegible] రాజ మౌళి కనిష్ఠ సోదరుఁడైన చంద్రమౌళి [illegible] నాల్గవ కుమారుడై యున్నాఁడు. ఇతఁడు [illegible] యుండును.[127] ఇతనినే 1785లో నాయఁడు [illegible]. 1798లో చంద్రమౌళిని – చింతలపాటినుంచి [illegible]. [illegible]

(126) G. Mackenzie – K. D. M. P-325.

(127) G. Mackenzie – K. D. M. P. 311. "The last instance of lawless voilence on the part of V. N. was in 1798 when he turned out of Chintalapadu Vasireddi Chandramouli, the fourth son of Peda Ramalinganna."

దినము లంతరించినవి. బందరు కలెక్టరు జె. కేన్ గారు [illegible]
1801 లో - కృష్ణానది కెవల నైపునున్న ముక్త్యాల జమీందారీ [illegible]
బంధువైన చంద్రమౌళిని నాయుడు [illegible]
వచ్చెను. న్యాయస్థానములు స్థాపించిన పిమ్మట [illegible]
మును స్వాధీన మొనర్చుట కొరకు [illegible]
కాబడెను. చంద్రమౌళి యొక్క పుత్రుడగు చిన [illegible]
యీయబడుటచే ముక్త్యాల, భీమవరము [illegible]
వశమాయెను. ఇతనికి రాజా భవానీశంకర ప్రసాద [illegible]
నొక కుమారుడు గలడు. వీరు వంశపారంపర్యముగా [illegible]
పాలింపసాగిరి.

క్రీ. శ. 1780 నాటికి నందిగామ జమీందారగు నాగన్న [illegible]
వెంకయ్య యను వారు నూజవీడు జమీందారగు అప్పారావు నాయని
ముతో నల్లరులు చేయుచు శాంతిభద్రతల భగ్నము గావించుచుండిరి.
1781 లో స్ట్రాటస్ (Strathom) అను ఆంగ్ల సేనాని [illegible],
ఆండ్రుస్కాట్ అను సేనాని రాఘవపురములోను [illegible]
లతో మకాము వేసిరి. కొన్నాళ్లకు [illegible]
మాగిపోయెను. నాయుడు వీరి [illegible]
ప్రయోగము సరియైనది (Might is Right) యను దినములు గతించినవని
గుర్తించెను.

క్రీ. శ. 1794 నాటికి బందరు కౌన్సిలు రద్దయి కలెక్టరు [illegible]
లోనికి వచ్చెను. అపుడే కృష్ణా, గుంటూరు జిల్లాలు ఏర్పడెను. [illegible]
ప్రభుత్వము సర్వాధికారము గలదగుటచే - కలెక్టరులు జమీందారుల [illegible]
సర్వాధికారులగుటచే నాయుని పరిపాలనము సాగుటకు [illegible]
లేకుండెను. ఈ కారణమున 22-2-1800 తేదిని వాసిరెడ్డి చంద్రమౌళి
తనకు జమీందారీలో వాటా గలదని పెట్టుకొన్న యర్జీకి వేంకటాద్రి
నాయుడు సుముఖుడాయెను. [illegible] 1800 నాటికి [illegible]

నట్లు గాన్పించును. 13-11-1801 నాటి కలెక్టరు, బోర్డుకు వ్రాసిన రిపోర్టునుబట్టి నాయుఁడు బహుమతుల స్వీకరించ వచ్చినప్పుడు బాకీలు చెల్లించెనని కొల్లూరు సెటిల్మెంటును గూర్చి యడుగఁగా రు. 4000 చెల్లింప నంగీకారయోగ్యమైన మొత్తమును సిస్తు చెల్లింపు నిశ్చిత కాలమున జాగ్రత్తతోఁ జెల్లించునని యందుచే నాయనికే యీయవచ్చునని తెలియవచ్చుచున్నది.[128] 1801 సెప్టెంబరులో నాయనికిఁ గుంఫిణీ వారు మర్యాద లొనరించిరని తెలియుచున్నది.[129]

శాశ్వతపు జిరాయతి - సంస్థాన విస్తీర్ణత

క్రీ. శ. 1802లో కుంఫిణీ ప్రభుత్వమువారు బందరు జిల్లాలో జిరాయతీ హక్కును ప్రవేశపెట్టిరి. భూములపై నచ్చు సకలపు పంటలో (Gross Produce) సగభాగము మీఁద $\frac{2}{3}$ వంతును జమీందారులెల్ల "పేష్కసు"గాఁ జెల్లింపవలెను.[130] వేంకటాద్రి నాయుఁడు తన దాన ధర్మములచే, నుదారగుణములచే గ్రామకరణముల లోఁగొనుచుండెను. అందువలనఁ దనక్రిందనున్న భూభాగముల నిజమైన విలువను గరణముల

(128) Guide to Guntur – 13-11-1801 — "The Collector reports to board that Vasireddi, when he came to receive presents paid the whole dues. When he was asked about the settlement of the Kolluru village, he agreed to pay a rent of Madras Rs. 4000. This is a reasonable sum and the village may be rented to him for some years as he is very prompt in payment of Kist."

(129) Ibid – 9-01. — Honours for V. V. N.

(130) Guide to the records of Machulapatam District - Vol I - P-4. "In 1802, Government introduced permanent settlement in the Machulapatam District. Each Zamindar has to pay a Peshcash calculated on 2/3 of the half the gross produce of the lands."

పలుకు బడిలో దాచఁగలిగెను. దీనిప్రకారము మదరాసు ప్రభుత్వము వారికడఁ దన కనుకూలించు సక్రమమైన జిరాయతీ హక్కును సంపాదించెను. ఇట్టివిశేషాదాయమును గ్రామములనుండి సంపాదించెను.[131] కరణములు దాచిన లెక్కలనుగాక "శాశ్వత జిరాయతీ హక్కు"ను జెల్లించు సొమ్ము మితముగానుండ మదరాసు రెవెన్యూబోర్డు తగ్గించెను. రాజోచితముగా వ్యయ మొనరించుచున్నను ధన మార్జించఁ గలిగి తన భూభాగము ననేకవిధముల నభివృద్ధి గావించెను. భవాని ముక్తీశ్వర నాయనిగారి చింతలపాటి సంస్థానాధీశులు తమ పేష్కషును నాయనికే చెల్లించుట, నాయఁడు మొత్తము గలిపి కుంఫిణీ వారికిఁ జెల్లించుట జరుగుచుండెను.

రేపల్లె జమీందారులగు మాణిక్యారావు కుటుంబమువారు ఋణ గ్రస్తులై యప్పునకుఁ బెట్టఁగా నగిపురమును, సిస్తు బకాయి నిమిత్తము విక్రయించిన కొల్లూరు నిజాము పట్టణములను గాక విను కొండ జమీలోని గొప్ప భూభాగమును గుత్తకుఁ దీసికొనెను. ఇంకను ప్రాంతమునఁగల ఇనగుదురు, ఆకులమన్నాడు, అంబుదీపులు, నగ్గిండి, మేడూరుఘాట్, జములవాయిలోని భూభాగమును రాజమహేంద్ర

(131) G. Mackenzie -- K. D. M. P-312. "In 1802, when the permanent settlement was made, he had influence sufficient over the village Karnams to conceal the real value of the territory under his control and so obtained an unduly favourable settlement from the Madras Government. He thus derived a large income from his villages." Ibid 348. "Especially that of V. V. N., Peshkush was not only fixed too low, being based on fictitious accounts but was still further reduced by the Board of Revenue of Madras, anxious that the permanent settlement should be moderate."

వరములోని యుత్తర భూభాగములతోపాటు విక్రయము నందెనని మెకంజి వ్రాసెను.[132]

రాచూరి జమీందారులగు మాణిక్యారావువారి నుండి వంగిపురము సంతును బాకీక్రింద తీసికొనినట్లు కైఫీయతులు తెల్పు చున్నవి. వంగిపురము కైఫీయతులో ఫసలీ నందు మాణిక్యారావువారు ద్రవ్యావసరమునకై వారి 22 గ్రామములు నాయనింగారికి తాకట్టుక్రింద నుంచిరని యున్నది. ఇది విక్రయముగా మారెను. జంపనిపురము కైఫీయతులోను మాణిక్యారావు జమీందారు శ. 1214లో (క్రీ. శ. 1804) వాసిరెడ్డివారికి ఇచ్చిన సంస్థానము నిజాముపట్టణముక్రింద జెల్లుచున్నదని యున్నది. శ. 1211 (క్రీ. శ. 1801)లో సర్కారువారు వేలమువేసిరని నాయుడు కొని శ. 1224 నుండి కథకారు ననుభవించిరని యున్నది.[133] 1804 (శ. 1214)లో - మాణిక్యారావు గారి 22 గ్రామములు కొన్నట్లు కైఫీయతులు తెల్పుచున్నవి. (L. R. 3) కొల్లూరు పూర్వము సూరాజువారిక్రింద నుండెను. వేలముపాట లో దీనిని గొనెను. అనవేమన కొల్లూరు స్వగ్రామముగా చేసి కొనెను. నిజాము పట్టణము కైఫీయతునుబట్టి 1803లో నిజాము పట్టణమును

(132) G. Mackenzie – K. D. M. P–132 "Although his expenditure was on a princely scale, he was able continually to add to his territory. He took the Vangipuram quarter of Repalle Zamindary in satisfaction of a debt due by the Manikyarao family. He purchased Kolluru and Nizampatnam, sold for arrears of revenue, and rented a great part of the Vinukonda Zamindari. On the Machulipatnam side of the river, he purchased 'Inaguduru, Akulamannadu, and the six islands, Kaldindi and part of the Medurghat and Jamalavayi territory along with other lands in the Rajahmundry district." See also Iliot's report.

(133) L. R. 56 — జిలాయపురము కైఫీయతు

సర్కారు వేలము వేసెనని దానిని నాయనింగారు కొనెనని తెలియును. 1803లో – సంపిణీదారు కొన్ని గ్రామములు వేలములో కొనుక్కొని వాని గొని బాపట్ల భావనారాయణస్వామివారికి కట్టి [illegible] అనుభ వించునట్లు చేసెనని బాపట్ల కైఫీయతు తెల్పుచున్నది. నాయనింగారు నాల్గు లక్షల వరహాలు ఖర్చుకొని నైజాము "మన్నెసుల్తాను" బిరుదము నొసంగి మరల, కంపెనీవారిచ్చిన సీమలు [illegible] నిచ్చెను. శాసనములో రెండు లక్షలని కలదు. 1802లో – [illegible] లను, గ్రామములను మార్జరు [illegible] వేలముగా [illegible] విక్రయించుకొనెను. శాసన మిట్లున్నది. "శ్రీ. శ. 1802 [illegible] నందిగామ పరగణా, [illegible], కొండపల్లి పరగణా [illegible]. ఇనుమపుడుపు వగైరా 204, [illegible], రాంపుపూడి, [illegible] సమూహము, [illegible] పరగణా, [illegible], రాయుల కొండమాడు పల్లెలు. కొల్లూరు, మునగాల, [illegible] వగైరా 344, రాజమహేంద్రవరము [illegible], [illegible], [illegible] నాల్గు గ్రామములను మరియు '[illegible]' [illegible] జాగీర్దారీ వలన ఉద్భవిల్లిన వగైరా గ్రామములను [illegible]" అని కలదు. దీనిబట్టి నాయనింగారు 552 గ్రామములు [illegible]. కాని సంపిణీలో 551 గ్రామములు మాత్రమే [illegible]. కొండపల్లి కైఫీయతునుబట్టి మునగాల పరగణా [illegible] మూడు మరియు [illegible] క్రింద 18 గ్రామములుండినవని "దర్శనము" ఇక్కడ [illegible] 18 గ్రామములు జాగీరని తరువాత "[illegible]" [illegible] వని తెలియుచున్నది.[134] కొల్లూరు సమీపమున, [illegible] సరించి ముగ్గురు జమీందారులు [illegible] చున్నవి. వీని పేర్లు కొండవీటి గోపీనాథపురము, [illegible] నగరని పేర్లు గలవు. ఈ గ్రామ [illegible], [illegible] గ్రామములను బట్టి

(134) L. R. 14 కొండవీటి కైఫీయతు.

వచ్చియుండును. ఇతఁడు నైజాము నష్ట మూఁడువేల రూపాయలు నచ్చు మన్సబుదారి నందెనని శాసనము. చింతపల్లి సంస్థానముతోపాటు రేపల్లె సంస్థానములోని భాగమగు వంగిపురమును, కొల్లూరు, నిజాంపట్నములం గొనెనని సర్ వాల్టర్ ఇలియట్ సైతము వ్రాసెను. కృష్ణా పశ్చిమప్రాంత ములలోను గ్రామములుండుట మెకంజీ కాగితములు గల్పి చింతపల్లిలో నివసించు వాసిరెడ్డి జమీందారులకు దూరముగనున్న కొండిపూడి, సంతరావూరు గ్రామములు గలవని రేపల్లెలోనుండు సుబ్రహ్మణ్యరావును సత్తెనపల్లి తాలూకా మధ్యలో 2 గ్రామములు గలవని వ్రాసెను. వేంకటాద్రి నాయనికి "హవేలి" రాజా యను పేరుగలదని హవేలీ గ్రామములను గొనుచుండెనని మెకంజీ వ్రాసెను. మచిలీపట్నములోని వీరు గట్టించిన భవనమును హవేలీ భవనమందురు.[135]

నాయని సంస్థానములో రత్నములు, వజ్రములు గల గ్రామములు గలవు. కృష్ణానది తీరమునఁగల కొల్లూరును గుత్బుషా చేకొని రాజ్యములోఁ గలిపెను. ఇచట లభించిన శాసనములు నందు గీసిక-కొండలూరు, కొడలూరు, అని పేర్లు గలవు. ఇదియే కొల్లూరుగా మారినది. "టావర్నియర్" అను విదేశ యాత్రికుఁడు క్రీ. శ. 1645లోఁ జూచెను. తిరిగి 1653లో - కొల్లూరు గనిలో నొక వజ్రమును గొనెను. అది యండముగా, నిమ్నముగా నున్నదని నాణ్యమైనది 36 మాంగలీనుల తూకమని (66 క్యారెట్లు) [illegible] వ్రాసెను. ఇచటనే కోహినూరు వజ్రము లభించెను. ఈ గ్రామము కోట కేతరాజు పాలనమునుండి విఖ్యాతి గడించినది. ఇంకను వీని రాజ్యములోని కొడవటికల్లును గ్రామములో వజ్రసీపల్లి ముత్యాలను

(135) G. Mackenzie -- K. D. M. - P-348 "V. V. N. was called in Machula the Haveli Rajah and a large building he erected in that town was known as the Haveli Kacheri. He brought also Haveli lands - V. V. N. brought the Haveli lands of Kondapalli, the Nizampatnam Haveli and the Akula Mannad and Inuguduru Havelis near Machula."

వర్తకుఁడుండెను. ఇతఁడు రత్నపరీక్షలో నిపుణుఁడు. ఇతఁడమరావతిలో నివసించును. శ్రీ నాయుఁడయ్య వీరసాహసములు చేయుచుండెను. ఒక న్నాఁడు కొండపల్లికంటి వాసియగు గొల్లఁడు తన యావుల మంద యేటిలో దొరకిన రాయిని తెచ్చి ముత్యాలశెట్టి కిచ్చి గొప్ప కానుకను దీసికొనెను. ముత్యాలశెట్టి యంతయు నాయునితోఁ జెప్పఁగా నాయుఁడు రథగజాశ్వమ్ములతో గొల్లని వెంట నిడుకొని యచ్చోటి కేగి యచ్చోట దొరకిన రాళ్ళనెల్లఁ బ్రోవుచేసి శకటములపై నిడి యమరావతికిఁ జేర్చెను. కొండపల్లికి చింతపల్లి సుమారుగా - నన్ని మైళ్ళ దూరము గలదు. ఇది యమరావతికి దూరముగాను - చింతపల్లి దగ్గఱ దూరములోను నున్నది. అందువలన ముత్యాలు చింతపల్లి నాయని గొల్లఁడు కొండపల్లినుండి యచటకు వచ్చి యున్నాఁడని వెంటనే వెళ్ళి యమూల్యములగు వజ్రములఁ దెచ్చుకొనెనని చెప్పు చుట కవకాశముగలదు. కాని కొండపల్లి చరిత్రలో నీ విషయము చింతపల్లిలోఁ గాక యమరావతిలో జరిగినది యున్నది.

వినుకొండ తాలూకా రెంటచింతలలోను రత్న, వజ్ర, వైడూర్య, గోమేధిక పుష్యరాగ, మౌక్తికాదుల తగిన వెలగారని, ఇంగ్లీషువారు రాజును కట్టి యధికారమిచ్చిరని వజ్రాకరముగ దొరకుచుండుటచే - కోట కేత రాజధికారమునకు వచ్చెనని యొక గ్రామము కైఫీయతు తెల్పుచున్నది. (L. R. 56) ఇట్టి గ్రామము లనేకములు నాయని పాలనలో నుండుటచే బాజీరావు పీష్వాకుఁ గిరీట భుజకీర్తులు చేయించు వాని కిచ్చుటకు వజ్రరత్నములకు లోపము లేకుండెను.

నాయని రాజ్యములోని కొన్ని గ్రామములు చిన్న సన్నాహముతో సంపాదించెను. కొన్నిటిని నాయని తండ్రియగు జగ్గభూపాలుఁ డార్జించెను. శత్రువుల చేతులలోఁ బడిన కొన్నిటిని మరల నాయుఁడు సంపాదించి చక్కఁగాఁ బాలించెను. ఇతఁ డమరావతిలోఁ గీర్తిధ్వజమును బ్రతిష్ఠించెను. చనిపోవునాఁటికి వెనుక చెప్పిన గ్రామము లీతని పాలనలో నుండెను. 50లక్షల కుంఫిణీ రూపాయలు 5లక్షల వరహాల బంగారము

నిలువ యుండెను. రాగి [illegible] భాగమునందున్న రాజభవనము మున్నగునవి పు[illegible]చెను.

లాము, చేబ్రోలు, అమరావతి మున్నగు [illegible] ములు లభ్యమైనట్లు గా[illegible]. [illegible] స్థలములఁ బూడ్చిబడియుండెను. అవి [illegible] న్నది. ఇట్లు విశేష ధనమును [illegible]. [illegible] ఎన్ని వ్యయము లొనరించినను, [illegible] రము భంగి ధనాగారమునందు [illegible]. [illegible] వలన బలమంతయు [illegible]. అట్టిదైన నాయనికిఁ గలవానిని [illegible].

సంప్రాప్తమైన ధనములో నాయఁడు [illegible] గ్రామ [illegible] లనుఁ వేలములో వచ్చిన గ్రామములను, [illegible] గ్రామములను గొని వానిమీఁదఁ [illegible] ప్రభుత్వమువారి జోక్యమును [illegible] దప్పకుండ నిక్కమముగాఁ జెల్లించుచుండెను. 136 [illegible] నాయఁడు కాళికిఁబోవుముందు తన రాజ [illegible] తలంచి ముందుగా [illegible] లన్నియు [illegible]. వీరికిఁగల గుంటూరు, బందరు, రాజమహేంద్రి [illegible] గ్రామములు పాలకుఁడై సకాలములో [illegible] వసూలు చేయుచుఁ గుంఫిణీ ప్రభుత్వమునకు "[illegible] [illegible] హక్కు" ప్రకారము కప్పము చెల్లించుచుండెను. [illegible] విధేయుఁడై వారి కానందము గల్గించునట్లు [illegible] యిట్లు వ్రాసెను.

---

(136) G. Mackenzie – K. D. M. — P. 312 "In paying the Peshkush due on all these lands, he was always punctual, so to avoid going any pretent to Govt. for interference."

చం. స్వకృతవిభుత్వవేళను [illegible]
త్వకలితమై విపన్నములరాదట [illegible]
యి కలుగ వారిచేస్వయము [illegible]
త్పనలుగ వేంకటాద్రి [illegible].

కుంపిణీవారి రికార్డులంబట్టి యితఁడు 1801 జూను 9వ [illegible] 20వ తేదిని వారణాశి కేగుట కనుజ్ఞ [illegible] యును.[137] కలెక్టరు నాయునిఁ గలిసికొని [illegible] వ్యయము శాశ్వతమైన [illegible] గూర్చి మార్గమధ్యమునఁగల [illegible], [illegible]-రాది బాధలఁ గూర్చి ముచ్చటించెను. [illegible] కింకను యుద్ధములు జరుగు సూచనలుండెను. [illegible] యుండెను. విషయముల గుర్తించి [illegible]. రెండవ మహారాష్ట్ర యుద్ధము క్రీ. శ. 1803 లో జరుగుట [illegible] పలుకుబడి యీ సంగ్రామమునకు [illegible] నేర్పడెను. [illegible] బోయినఁ దిరిగిరాను సాధ్యము [illegible]. 1802 [illegible] 21వ [illegible] శ్రీరంగము, రామేశ్వరయాత్రల కేగుటకు నాయుఁడు కలెక్టరు [illegible] కోరెను.[138] కలెక్టరు [illegible] "[illegible] సెటిల్మెంటు" [illegible] - కుంపిణీ ప్రభుత్వ [illegible] తింపలేదని తెలియుచున్నది. తరువాత 6-9-1803న [illegible] నాయుఁడు యాత్ర సల్పెను.

---

(137) Guide to Guntur – 9-6-01, 20-6-01, Pilgrimage to Benares-Collector's permission to go, - But expenses - permanent - settlement expenses – inconveniences etc."

(138) 21-7-02 — Pilgrimage to Sreerangam and Rameswaram-Guntur Collector sends V. N.

దత్తపుత్ర యోగము

క్రీ. శ. 1783లో వేంకటాద్రినాయఁడు రాజ్యమునకు వచ్చి పాలనము సాగింపనెంచి పెదతండ్రి, పినతండ్రి కుమారులగు నాగన్న, చంద్రమౌళి యనువారలఁ జింతపల్లికోటలోఁ బంధించెనని, వీరు 1794లో – కుంపిణీవారి జోక్యమున విడుదల నొందినని వారికి రాజ్యాధికార మొసంగక పోయినను నాగన్న నరప్పు పాపన్నయ్యకుఁ జంద్రమౌళికిఁ బ్రభుత్వమువారు భృతిని ప్పించిరని వెనుక వ్రాసితిని. నాయనికిఁ బుత్రసంతతి లేసందున – అపుత్రస్య గతిర్నాస్తి యను వైదికనమ్మకములు గలవాఁడగుట 1798లో – చంద్రమౌళి కుమారుఁడైన జగన్నాథబాబును, మొదటి భార్యయగు వెంకమాంబా సమేతుఁడై దత్త పుత్ర స్వీకారము గావించుకొనెను. ఇట్లు పుత్రులులేని కొఱంత దీర్చుకొనెను. ఈ బాలుఁడు రామనాథబాబుకంటె వయసునఁ బెద్దవాఁడు.

నాయని ద్వితీయకళత్రమగు పార్వతీదేవికిని సంతానము లేదు. ఆమెయుఁ దనకు దత్తపుత్రుని బ్రసాదింపుమని వేఁడుకొన క్రీ. శ. 1807లో నాగన్న పుత్రుఁడగు రామనాథబాబను బాలుని పార్వతీ సహితుఁడై దత్త పుత్ర స్వీకారమును గావించుకొనెను. దీనింబట్టి నాయనికి నాగన్న, చంద్రమౌళులందు ద్వేషభావము లేదని మెకంజి వ్రాతలు సత్యముగానున్నట్లు దోఁచుచున్నది.[139] మొదట శత్రువనిపించుకొన్న వేంకటాద్రి నాయఁడు దాయాదులకు మిత్రుఁడాయెను.

(139) G. Mackenzie – K. D. M. — 'He seems to have borne no active ill will towards the two cousins, who were released from imprisonment at Chintapalli in 1794."

చంద్రమౌళి రెండవ కుమారుఁడగు జగన్నాథబాబు 1797 సం జంద్రమౌళికి జన్మించెనని 1798లో దత్తతయని 1803లో సితాసిత - అచ్చమ్మ రంగమ్మయను నిరువుర బాలికలఁ బెండ్లిచేసెనని శాస్త్రి 1806లో రామనాథబాబను కుమారుఁడు నాగన్న ఉరఫు పాపయ్యకుఁ గల్గెనని రామనాథబాబునుగూడ 1807లో దత్తత గైకొనెనని మెకంజి వ్రాసెను.[140] 1816 సెప్టెంబరు 16వ తేది నాయఁడు మరణించుటచే తండ్రి చనిపోవునాఁటికిఁ బెద్దవానికి 19 సం. 2 నెలల వయస్సని కంపెనీ రికార్డులు తెల్పుటచే నితఁడు 1797 జులై లో పింగళనామసం॥ ఆషాఢములో జన్మించెనని తోఁచుచున్నది. రామనాథబాబునకుఁ దండ్రి మరణించునాఁటికి 16 స. 3 నెలల ప్రాయమని పై రికార్డులు తెల్పుటచే నితనిజననము 1800జూను రౌద్రి జ్యేష్ఠమాస మగుచున్నది. కనుక మెకంజి వ్రాసిన జననకాలము 1806 కాదనుట స్పష్టము. ఈతఁడు నాగన్నకు రెండవ కుమారుఁడే. సాధారణముగా జ్యేష్ఠుని దత్తస్వీకారమున కొసంగరాదని హిందూ ధర్మశాస్త్రములు నుడువుచున్నవి. దీని ననుసరించియే నాయఁడు దత్తత గైకొనెను. నాయనికి సంతతిలేమి శాస్త్రప్రసక్తిఁదలఁచి దత్తత చేసికొనెనని సమకాలీనులగు సోమనా-రాధ్యులవారీ క్రింది పద్యముల వ్రాసిరి.

సీ. విబుధ దేవేంద్రుఁ డా వేంకటాద్రీంద్రుండు
సంతతిలేమి శాస్త్రప్రసక్తిఁ
దలఁచి పితృవ్యసంపన్నుఁడైన మౌళయ్య
పాపయ్య పతులయం బట్టులైన
యజ్జగన్నాథమణిసుని రామనా
థాధిపుఁ దోడ్తెచ్చి యాత్మజులుగఁ

(140) Ibid – P. 313 "So also when in 1806, a younger named Ramanatha Babu was born to the other cousin, Naganna, Alias Papayya, Raja Venkatadri in 1807 adopted this boy also as his son."

జేకొని యిరువుర చేడెల నన్యోన్య
మర్థి నొసంగి కృతార్థస్ఫూర్తిఁ
గన్న కొమరులకన్నను గన్నులంబముఁ
గన్న కొమరులు వారలుత్కళికఁ దప్ప
దండ్రులకుఁ గూర్మిసస్యాత్రై తనరిరనఁ
జెలువొసంగిన చేగంపుఁ జెట్టులనఁగ.

రామనకవియు నీయన చేసికొన్న రెండు దత్తతలఁ గూర్చి యిట్లు వ్రాసెను.

ఉ. బాపురె నిస్తనూజవిభవమ్ము నిరర్థకమం చుఁ గీర్తి ల
క్ష్మీపతి వేంకటాద్రి నృపశేఖరుఁ డాత్మ పితృవ్యానుమోదన
శ్రీపరమానురక్తిఁ దనజ్యేష్ఠకనిష్ఠ పితృవ్యపుత్రులా
పాపయ చంద్రమౌళులను వారి తనూజుల నిద్దఱన్ రహిన్.

సీ. సభ్యోక్త ధర్మశాస్త్రప్రకారమ్మున
నంగీకరించెఁ దా నాత్మజులుగ
వారిలోఁ బ్రాయంపు వ్యత్యయస్థితిఁబట్టి
ఘను జగన్నాథబాబనెడు వాని
జ్యేష్ఠునిగా నిజజ్యేష్ఠ పురంధ్రికి
నలరామనాథబాబను కుమారు
ని గనిష్ఠునిగ స్వకనిష్ఠపురంధ్రికి
నిరువుర సతులకు నిరువురాత్మ
జులఁ గ్రమంబున దత్తతనలవరించె
స్వాన్వయం బభివృద్ధిగానంతఁ దత్కు
మారులిర్వురు రామలక్ష్మణులమాడ్కి
మహితచర్యల నభివర్ధమానులైరి.

ద్రౌపదీ పరిణయమున నిట్లున్నది.

శా. ప్రజ్ఞానందులు వాసిరెడ్డికుల సత్రామాన్వయోత్కీర్తి ప్రథ
ప్రాజ్ఞుండాత్మ సుపుత్రాణ మాచన నెయున్నప్పు బుత్రేచ్ఛుఁడై
విజ్ఞానేశ్వర కాలమాధవ ముఖానేకోక్త లక్ష్యస్థ భా
ప్రజ్ఞేయార్థ విధిప్రకారముగ దత్తస్వీకృతిన్ బ్రీతుఁడై.

సీ. నిజమహాజ్యేష్ఠ కనిష్ఠపత్ని బ్రాతృ
ఘనులైయున్నట్టి పాపయ్య చంద్ర
మౌళులన్ వారికుమారుల నిద్దర
సంగీకరించె దానాత్మజులుగ
వారిలో యౌవన వీరతమ్మయుఁబట్టి
ఘను జగన్నాథబాబనెడు వాని
నగ్రనందనునిగా నలరామనాథ బా
బనువాని రెండవ తనయునిగను
మర్చివారల స్వప్రసవమున్నట్లెంచు
సతుల కిద్దఱకిద్దఱ సుతుల నేలు
పతిచె హరి రుక్మిణీజాంబవతుల కెలమిఁ
బంచశర సాంబులను గలిగించునట్లు.

నాయఁడా బాలుర నిరువురఁ జదివించి రాజనీతిని నేర్పించి బుద్ధిమంతులఁ జేసెను. పుత్రులవిశేషము కుశలవులవలెనుండి కోమలమైన భుజశౌర్యములు గల్గి తండ్రి భక్తితోఁ గొల్చుచుండిరి. వారలు పదునా వంతులైన పిదప సనుమూన నయోగుణభాసితలగు రాజపుత్రికలఁ దెచ్చి పరిణయ మొనర్చెనని వెంకటాద్రీంద్ర చరిత్రలో నున్నది. మెకంజీ వ్రాఁతలఁబట్టి జగన్నాథబాబునకు దన యేడవయేటనే తండ్రి యయిన నాయుఁడు నిరువురఁ బెండ్లాడెనని తెలియుచున్నది.[141] దీనినిబట్టి నాయుఁడు సంకుచిత భావములు లేనివాఁడని పూర్వాచారపరాయణుఁడని తెల్లమగుచున్నది.

(141) G. Mackenzie – K. D. M. – P. 313 — "And in 1803, married him to two girls, named Atchamma and Rangamma."

టీకాల వైద్యము

"ఎడ్వర్డు జెన్నరు" అను నాంగ్లేయుఁడు మశూచికము రాకుండ టీకాలు వేయుటఁ గనిపెట్టెను. ఇతఁడు 1749 మే 17వ తేదిని జన్మించి 1823 జనవరి 26వ తేది మరణించెను. 1769 లో జాన్ హంటర్ అను వానియొద్ద శిష్యుఁడుగాఁ జేరెను. 30 ఏండ్లు పరిశోధన మొనర్చెను. 1780 నాఁటి కింకను బరిశోధనము గావించుచు 1799 నాఁటికి టీకాలు వేసిన మశూచికము రావని నిర్ధరించెను. నెపోలియను సమకాలికుఁడై యితఁడు వాని ప్రశంసలనందెను. 1799 లో టీకా లింగ్లాండులో నారంభమై 1801–1804 మధ్య మన దేశమున వ్యాపించెను. 6–6–1801 21–12–1801 నాఁటి కుంపిణీ రికార్డుల ననుసరించి గుంటూరు కృష్ణా మండలములలో మశూచి తీవ్రముగా నున్నట్లు వేనవేలు దీనిచే మరణించుచున్నట్లు తెలియును.[142] టీకాలు వేయు పద్ధతి యపుడే మన రాజధానిలోఁ బ్రారంభమైనది. ప్రజలు టీకాలు వేయించుకొనుటకు జంకుచుండిరి. శాస్త్రీయ పద్ధతి నభిమానించువారు లేరైరి. ఈ చికిత్సను బ్రోత్సహించు బ్రాహ్మణ వైద్యులకు బహుమతుల నిత్తుమని కుంపిణీవారు ప్రకటించిరి. ("But suggest the grant of rewards to intelligent Brahmin doctors who are prepared to come forward to encourage the system.)"

అపుడు "క్లైవు" మదరాసు గవర్నరుగానుండి నాయనిగారిని బిలిచి దీనిఁ బ్రచార మొనర్పఁగోరెను. నాయఁడు ముందుగా టీకాలు

(142) Guide to guntur – 21-12-01, 6-6-01, small pox.

వేయించుకొని దీనివలన హాని గలుగదని ప్రజల కుద్బోధించెను. నాటినుండి ప్రజలెల్లరు గుర్తించి యీచికిత్సను జేయించుకొనిరి. దీనిచే సహస్రులు రక్షింపఁ బడిరి. వేంకటాద్రి నాయని యీ ఔదార్యమునుజూచి క్లైవు మెచ్చుకొని 500 తులముల వెండి పళ్లెమును, అత్తరుదాన్, పన్నీరుదాన్, పాన్ దాన్ అనువానిని సబహుమానముగా సమర్పించెను. ఇది 1804 లో నీయఁబడెను. దీనితో నొక సర్టిఫికెట్టును సహితము నొసఁగెను. వాసిరెడ్డి వారు దాఁచిన ముద్రిత పత్రమునుబట్టి, రామకవి పద్యములఁబట్టి వేంకటాద్రీంద్ర చరిత్రనుబట్టి తెలియుచున్నది. పాన్ దాన్ తక్క- తక్కి-న వన్నియు నాయని వంశీయులకడఁ గలవు.

ముద్రిత పత్రమున నిట్లున్నది. "ప్రేమస్వరూపుడైన భగవంతుని పేరుతో – సర్వశక్తివంతమైన ప్రాగ్దేశసంఘము పక్షమునఁ బ్రజాదరము నందిన, ఘనమైన లార్డు క్లైవు సాహేబు బహదూరు పరిపాలన కాలములోఁ బ్రబలతరమైన యంటువ్యాధియగు మసూచికము పరిసర ప్రాంతములందెల్ల వ్యాపించిన దినములలో – చింతపల్లి జమీందారగు వాసిరెడ్డి వేంకటాద్రినాయఁడు చేసిన మనఃపూర్వక సాహాయ్యసహకారము వలన సత్సంకల్పము వలన సాటిమానవులందుఁగల [illegible] శ్రద్ధవలన వారి సేవల జ్ఞాపకార్థము మొగల్లా జమీందారు మూలమున 1215 హిజరీ శోభన 16వ దినమున నేఁడు తగిన కరుణ, సహన స్వార్థ సమ్మతము, సత్యసమ్మతము గల విశ్వాసముతో నీ పళ్లెము వానికి బహూకరించఁబడినది." (ఇది సరియైన యనువాదము).[143] ఇది క్రీ. శ. 1804 అగుట నిశ్చయము.

(143) వేంకటాద్రి నాయని వంశీయులు దాఁచిన ముద్రిత సర్టిఫికేటు

In the name of the loving God.

On behalf of the powerful East India Company during the administration of the popular and Majestie Lord Clive Sahib Bahadur, with due sympathy, conciousness and sincere belief in respect of the hearty co-operation and assistance rendered in the time of great epedimic small-pox by Vasireddi Venkatadri Naidu, Zamindar of Chintapalli in the surrounding Taluks and in consideration of his good will and humane interest in human lives, this tray is Presented to him in token of his services through Zamindar Mogalla on this day of Shoban of 1215 of Hizary.

రామన్నకవి వాసిరెడ్డీయములో క్లైవు గవర్నరుగా నున్నపుడు మశూచిక సమయమునఁ జేసిన సేవకై నాయనికి కౌప్యపుం బళ్లెర మొసంగెనని వ్రాసెను.

మ. కలితస్ఫోటక రోగహారియగు టీకావైద్యమింగ్లాండు సం
దలిదీ హిందువులొప్పకున్న హితబోధన్ వశ్యలంజేయ రం
జిలి యవ్వానికి క్లైవుగానరు ఘటించెన్ కౌప్యపుం బళ్లెరం
బులు నేతాదృశ వేంకటాద్రి నృపమాన్యుండెన్న సామాన్యుఁడే.

వేంకటాద్రీంద్ర చరిత్రకర్త "బ్రిటిషువారి మన్ననలకుఁ బాత్రుఁడైన క్లైవు భారతావనియందున్న సమయమునఁ గృష్ణా గుంటూరు మండలములందు స్ఫోటక మతివ్యాప్తినంది వేనకువేల నాంధ్రులను దన పొట్టఁ బెట్టుకొనుచుండెను" అని వ్రాసెను. వీరి యభిప్రాయ ప్రకారము క్లైవు రాబర్టు క్లైవు గాఁగలఁడు. బ్రిటిషువారి మన్ననలకుఁ బాత్రుఁడైనవాఁడు రాబర్టు క్లైవు. ఇతని జననము 1724. వీరు 1744లో మదరాసు వచ్చి కుంపిణీ వారికి లేఖకులుగాఁ బనిచేసిరి. క్రమముగా సేనాధికారియై యనేకయుద్ధముల జయముగాంచి 1757 జూను 23వ తేది జరిగిన ప్లాసీ యుద్ధానంతరము బెంగాలులో రాజ్యమును సంపాదించి 1758లో బెంగాలు గవర్నరాయెను. 1760 ఫిబ్రవరిలో నింగ్లాండునకేగి యట 1765 వఱకుండెను. రెండవసారి 1765లో వచ్చి బెంగాలు గవర్నరాయెను. తిరిగి 1767లో నింగ్లాండు చేరెను. అచట 1774లో – ఏఁబదవ యేటఁ దుపాకితోఁ గాల్చుకొని చనిపోయెను. 1774నాఁటికి వేంకటాద్రి నాయఁడు 13 సంవత్సరముల బాలుఁడు. నాయని పట్టాభిషేక సమయమున (1783) రాబర్టు క్లైవు మరణించెను. క్లైవు మరణమునాఁటికి జెన్నరు టీకా వైద్యమును గన్పెట్టలేదు. కనుక నాయనికి వెండిపళ్లెమిచ్చినది రాబర్టు క్లైవు కాదు. లార్డు క్లైవని పేరుగల మఱియొకఁడు 1798–1804 వఱకు మద్రాసు గవర్నరుగా నుండెను. కనుక నాయనికి వెండిపళ్లెము, సర్టిఫికెట్టు మున్నగునవి యిచ్చినది బ్రిటిషు సామ్రాజ్య సంస్థాపకుండగు రాబర్టు క్లైవుగాక లార్డు క్లైవు మాత్రమే. రాబర్టు క్లైవు మదరాసు

గవర్నరుగా నుండలేదు. శాసనముసంగూడ మద్రాసు సర్కారువారి వలన తబఖు అత్తరుదాన్, పాన్‌దాన్, పన్నీర్‌దాన్ మర్యాదగా బహుమతుల నందెనని యున్నది.

క్రీ. శ. 1804 సెప్టెంబరు 17వ తేది కుంఫిణీవారి రికార్డులనుబట్టి పరిశీలింప టీకాలు వేయించుకొన్నవారిని గూర్చి, శాస్త్రమునందు గల్గిన ఫలితములంగూర్చి బోర్డువారు వైద్య సంఘమువారి పత్రాస్తములను ప్రచారముచేసినట్లు కాన్పించుచున్నది.[144] 1893 మార్చి 3వ తేదీని వేంకటాద్రి నాయనికి మహాచినము వచ్చినట్లు కంపెనీ రికార్డులు తెల్పుచున్నవి. (Guide to the records of the Machulipatam District-Vol. II P. 112.)

---

(144) Guide to Guntur – 17-9-1804 — Small-pox inocculation.
The Board communicates the copies of the proceedings of the Medical Board an abstract statement of cases vaccinated by them and the general report of the Medical Board on the effect of vaccination in all parts of the Presidency.
Vol 2953 – 417 –67.

ఆస్థానకవులు - కవితాగోష్ఠి

వేంకటాద్రినాయని సభలోఁ దొమ్మండుగురు కవులు గలరను వినికిడి గలదని చెళ్లపిళ్ల వేంకట శాస్త్రులవారు వ్రాసిరి. అష్టదిగ్గజములుగలరని కొందఱు వ్రాసిరి. ఇది సత్యసమ్మతముగానున్నది. సంగమేశ్వర శాస్త్రియను నామాంతరముగల పాపయారాధ్యులవారు సంస్థాన పండితులలో విఖ్యాతి గాంచినవారు. ఏ సమస్యనైనఁ ద్రుటిలోఁ బూరింపఁగల విద్వత్సార్వభౌములు వీరు. ఇతఁ డక్షరాభ్యాసము చేసిన గురువు కాకపోయినను బంచాక్షరీ మంత్రోపదేశ మొనర్చిన గురువుగాఁ గాన్పించుచున్నది. వీరు 1770లో జన్మించి 1852లో మరణించినట్లు తెలియుచున్నది.

భార్యావియోగము ప్రాప్తించినపు డేకప్రాసతో 27 పద్యముల నాశువుగా రచించెనని నాల్గవచరణము "ముక్తిద్వారము తల్పుదీయఁగదె చాముండా! జగజ్జీవనీ" యను మకుటము గలదై భార్యకు ముక్తి గల్గించు నుద్దేశముతో రచింపఁబడెనని పెద్దలు చెప్పుదురు. అసూయాయత్తచిత్తులగు తోటిపండితులపహాస్యముగా నిక్కడ నితఁడు పద్యములతో ముక్తిద్వారము తీయుమన్నంత నక్కడ జగజ్జనని తల్పు తీయునా! సంగీతమునకుఁ జింతకాయలు రాలునా! యని పల్కిరఁట. నాయఁడట్టి కవులతో నాకును నమ్మకముగలదని వాదించెను. పండితులు వినక "అయ్యా! పరలోకమునందలి ద్వారము మాట

యటుంతము. ఈ శ్లోకము నంపలి యమ్మవారి దేవళము తలుపులు మూయించి పరీక్షింప వలసినదని పల్కిరి. అట్లే తలుపులు మూయించి పద్యములు చదివింపఁ దోఁచనే యమరావతిలోని స్వామి [illegible] దేవాలయ ద్వారములు తీయఁబడెనను కథ గలదని [illegible] శాస్త్రిగారు వ్రాసిరి. తాడేపల్లి వేంకటప్పయ్య శాస్త్రిగారు విన్నమాటఁబట్టి సర్వ మధురమను గ్రంథపీఠికలో నున్నది. వేమనారాధ్యులవారి కీర్తి [illegible] గించు మఱియొకకథ దేవీ భాగవత పీఠికలో నున్నది. ఇవి చారిత్రక సత్యములనుట కెంతమాత్రము వలనుపడదు.

వీరికి మొదట వేమనారాధ్యుల సంగమేశ్వర శాస్త్రి యనెడు పేరు గలదు. వాసిరెడ్డి చంద్రమౌళికి - అహల్యాసంక్రందన విలాస మంకిత మిచ్చినట్లు

సీ. అట్టిసాహస విక్రమార్కాంకయుక్తుఁడైన
వాసిరెడ్డ్యన్వయపయోంభోధి నవవిధుండు
చంద్రమౌళికుమారపాల జనవిభుండు
కొలువుదీరి మహోత్సవాకుంఠగరిమ.

పిలిపించెనని కృతినీయుమని కోరఁగా దీని నిచ్చెనని యున్నది. సర్వ మధురగ్రంథ పీఠికలో రచించిన గ్రంథముల వరుస యిట్లున్నది. 1. అహల్యాసంక్రందనవిలాసము 2. వేమనారాధ్యచరిత్రము 3. సకల హృదయానురంజనము 4. శంతను చరిత్ర 5. ఘుసృణేశ్వర చరిత్ర 6. [illegible]త్మజా పరిణయము 7. సర్వమధురము (అచ్చతెనుఁగు) 8. దేవీభాగవతము. ఇఁక సంస్కృతములో 1. కళ్యాణచంపువు 2. [illegible] చంపువు 3. ఆర్యాశతి శివస్తోత్రము మున్నగునవి. [illegible] సంస్కృతాంధ్రముల శతాధికగ్రంథములు వ్రాసెనని పండితులు వ్రాసిరి. సర్వమధురములో వేంకటాద్రి నాయుని పేరులేక జగన్నాథబాబు పేరుండుటచే నీ గ్రంథము 1816-1825 మధ్యకాలమున రచింపఁబడి యుండవచ్చును. భార్య మరణించినపుడు వ్రాసిన చాముండికా స్తవ

రూప తారావళి, అవసానదశను గూర్చి వ్రాసిన పద్యములు దేవీభాగ వత పీఠికలో నున్నవి. ఈయన కుమారుఁడగు వియ్యన్నారాధ్యులు మను మఁడు బసవయ్యశాస్త్రియు విద్వత్కవులై యుండిరి. వీరివుపు పద్య ములు దేవీభాగవత పీఠికలో నున్నవి. పాపయారాధ్యులవారి విద్యా గురువు శ్రీ శంభులింగము. శివస్తోత్ర సహస్రమాల

అంబుధినిషంగ చాముండికాంతరంగ
చంద్రధవళాంగ క్రౌంచామరేంద్రలింగ

అను రెండు చరణముల మకుటముతో నున్నవి. చంద్రమౌళీశ్వర స్తవ ములో

పుష్పగిరిపీఠసంస్థాన పూజ్యమాన
మన్మతస్థాపనాచార్య సత్యచర్య
శంకరనృసింహ భారతీస్వామిహృదయ
జలజదళమధ్యచర రేఖ చంద్రమౌళి.

యను మకుటము గలదు. ఇంకను, కనకదుర్గా స్తవము, మల్లికార్జున స్తవము, కలితగుణవర్గ బెజవాడ కనకదుర్గ, బెజవాడ మల్లికార్జునలింగా, యను మకుటములతో నీ రెండు స్తవములను

"ప్రస్థానావసరంబు డాసెదరిఁ జేర్ప న్నీవెసూ భ్రామరీ!"

యనుమకుటముతో భ్రామరీ స్తవము నవసానదశయందు వ్రాసిరి. సాహిత్య విద్యావిశారదుఁ డగుటయేకాక సాహిత్య రసపోషణ రామ రాజభూషణ మహాకవివలె గాన విద్యా కళానిధి యయ్యునుండెను. వీరి పుత్రులగు వియ్యన్నారాధ్యులవారును – పర్వతేశ్వర సహస్రమాల, భ్రమరాంబా స్తవ శార్దూలాష్టకము, భీమేశ్వర స్తవ సీసమాలాచతుష్ట యాదికమును వ్రాసిరి.

కళావంతుండగు "బుచ్చివెంకన" కూడ నాయని యాస్థానకవి యని వేంకటశాస్త్రిగారు వ్రాసిరి. ఈ కవివరులను నాక్షేపించుమను మాత్సర్య దోషదూషితుండగు నొకఁ డిట్లనెనట.

గీ. పలుకునఁ గళంక కలుగను కొంచుఁ గొంచుఁ
గేలిగావించి కవుల నేల నొంచెఁ
గవనమునఁ జుంచు సిరియొప్పఁ గాదు బొంకు
బుధజనాటవ్యటస్థుఁడు బుచ్చివెంక.

అపుడే మఱియొకఁ డిట్లనెనట.

కం. కొంకక కవితమాఱాడినయతని
బొంకేలగు వేంకటాద్రి భూపాలక యా
స్వాంకేలవానికింగల
వంకేయిచ్చోటనిల్చు రసనంతమగున్.

కవులు గొందఱు సంస్థాన విద్వత్కవితాగోష్ఠులలో నిట్లు పల్కుచుండఁ బ్రత్యుత్తరముగా బుచ్చి వెంకన క్రింది రీతిని —

ఉ. పన్నిన సత్ప్రబంధమున బాగును నోగును జూపకేసుచే
మన్ననమాలి మాటలమునమాటఁ బలుకుదురే చేమకూర వేం
కన్నకు లోపమేమి? కులమా! కవనాసును వేంకటాద్రి రా
జన్న! గణించి మీరలు సమ్మానముతోఁ బ్రోచిన నాకుఁ జాలదే.

చేమకూరి వేంకటకవి నియోగి బ్రాహ్మణుడని కందుకూరి వీరేశలింగము పంతులుగారు వ్రాసిరి. కాని యది సత్యముకాదని పెద్దలు వ్రాసిరి. నాయని యాస్థానమున వర్ణము విరూపాక్షి. శాస్త్రి యను కవి గలఁడు. ఒకసారి ప్రభువర్యులగు వేంకటాద్రి నాయుఁడుగారు

"వారికివారికిన్ మఱియు
వారికి వారికి వారివారికిన్"

శ్రీ రాజా వేంకటాద్రి నాయఁడు

అను సమస్యనీయఁ నితఁడిట్లు పూరించెనఁట.

ఉ. భూరమణీ మనఃకుముదపుంజసుధా[illegible]
శ్రీ రమణీ నతాంఘ్రియుగ [illegible]
సూరిజనుల్ పదింబదుగ [illegible]
వారికి వారికిన్ మఱియు వారికి [illegible].

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా [illegible]
దిట్టకవి రామచంద్రకవి యను నాతఁడు [illegible].
ఈ కవి 1. ఉద్దండ రాయశతకము, 2. [illegible], 3. రాజ
గోపాలశతకము, 4. మహిషాసుర[illegible], 5. [illegible]
దండకము, 6. వాసిరెడ్డి వంశ [illegible]. [illegible]
కృష్ణారావు గారు వ్రాసిరి. ఈ గ్రంథములు [illegible].
తక్కిన కవీశ్వరులనామములు [illegible]
వాది రామనకవి తన ద్రౌపదీ [illegible]
భాగ్యరాశియని నాయని ప్రశంసించెను. [illegible]
రుగా విద్యాభవనమును నిర్మించి [illegible]
చుండు వాఁడని తెలియుచున్నది. [illegible] శ్రీకృష్ణదేవరాయల [illegible]
విజయ సభాభవనమును బోలియున్నది.

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రులవారు [illegible]
వ్రాయుచు నీ విషయములన్నియు సాకల్యముగా [illegible], [illegible]
పద్య మణిమంజరి మున్నగు గ్రంథములు [illegible]
ముల నుండుటవలన నితఁడు విద్వత్కవుల [illegible]
చెప్పవచ్చును. చాటుపద్య మణిమంజరి (67వ పుట) [illegible]
చున్నది. "ఒకప్పుడు వాసిరెడ్డి వేంకటాద్రి నాయఁడును, [illegible]
మల్రాజు గుండారాయఁడును, నూజవీటి యప్పారావును, [illegible]
యంకినీఁడును, మొదలుగాఁ గొందఱు జమీందారులు [illegible] యిష్టగోష్ఠి
వినోదములు సల్పుకొను సందర్భమున హాస్యదాసుఁడను [illegible]

రాయుడు తన జీవితములు కడచిన తరువాత లోకము మనల నెట్లు ప్రశంసించునో తెలిసికొందమా యనెనట. అంత అంగీకరించి రట. ఇట్లు తీర్మానించెనట. సూరాజుపేటి యప్పారాయుడు చనిపోయెనా! మైలారాజు లందఱును విలపించెదరు. నేను జనిపోయితినా! వేశ్యలందఱు విలపించెదరు. ఈ వేంకటాద్రి నాయుడు చనిపోయెనా! యందఱు నల్లో యని సంతోషించెదరు. అంతవేఁడు చనిపోయెనా! యందఱు నాహాయని సంతోషించెద రనెనట." వేంకటశాస్త్రి గారిట్లు వ్రాసిరి. "బావా! నేను వ్యాపించినను బంధువులు దుఃఖింతురు. నీవు వ్యాపించినఁ బండి లేలును సంతోషింతురని" యిట్టి కట్టుకథ లనేకములు నాయనిఁ గూర్చి కలవు. ఆయనగారి కథలనేకములుఁబట్టి కవి, పండితుల నాయుఁడా దరించుననని, కవితాగోష్ఠి జరిపించుచుండెనని నిశ్చయముగాఁ జెప్పవచ్చును. నాయనిఁ గూర్చి యీ పద్యము కలదు.

గీ. వైభవోపేతుఁడైనట్టి వాసిరెడ్డి
వేంకటాద్రిప్రభుఁ డగ్గిడిగాలి కొసఁగు
నొక్కపూటన్నముంబులి తక్కునట్టి
రాజకోటికి నొకయేఁటి భోజనంబు.

చాటుపద్య రత్నాకరము 163 పుటలో నిట్లున్నది. "ఈపద్యమును రచించిన కవి రాష్ట్రభాండి పట్టాభిరామరాజను భట్టనియు (ఇతఁడు మలరాజువారి యాస్థానకవి) నితఁడు కృష్ణాస్నానమునకై యమరావతి కేగి నప్పుడు వేంకటాద్రి నాయఁడు గారిని దర్శించి చెప్పెననియు – నీ విషయము నెఱిఁగి మలరాజు వేంకట గుండారాయణంగారు రౌద్రమూర్తులై "మన యుప్పుపులుసులోఁ బెరిగి పాటివానినట్లు పొగడిన యా కృతఘ్నుఁడు మన దేశములోఁ నడుగుఁబెట్టినేని ఫిరంగితోఁ గాల్చుఁడు" అని తన సైనికులకు నుత్తరవు చేసెననియు – నీ సంగతి నంతయు విని యా భట్టు వేంకటాద్రి నాయనిగారి వద్దనే యమరావతిలో

నుండి తరువాత కొలఁది కాలమునకే [illegible] వినికి గలదు. అచట నుండియే

ఆ. వెలమదొరలపొందు వే[illegible] చేసిన
గాసువీసమైనఁ గానరాదు
మెచ్చునేని మంచి ముచ్చటల్ చెప్పును
అలిఁగెనేని ప్రాణహానిఁ జేయు.

అను పద్యమును వ్రాసెననియును [illegible]." [illegible] కూడ నొక యాస్థానకవిగా [illegible]. [illegible] గుంటూరు మండలములోని [illegible] గ్రామము మని మైదోలు రామసముద్రమైనని, [illegible], [illegible] ముల వాసయున్నైని, [illegible] పద్య రత్నాకరములో నున్నది.

ధర్మకార్యములు

తులాభారము

నాయఁ డనేక ధర్మకార్యము లొనరించి శాశ్వత యశఃకాముం డయ్యెను. సామాన్యమైన జమీందారయ్యు శ్రీకృష్ణరాయలవలె, రెడ్డి భూమీశులవలె ననేక దాన ధర్మములొనర్చి యనన్య దుర్లభంబగు యశమ్ము నార్జించెను. వీరినిగూర్చి పాపయారాధ్యులవా రిట్లు వ్రాసిరి.

సీ. దుర్గాష్టకంబున్నిఁ దోరణంబులు గట్టి
శత్రుమంత్రాంగముల్ చక్కఁబఱిచి
ధరనిండ శాసనస్తంభముల్ వేయించి
కోట్యన్నదాతయై కొమరుమిగిలి
యగ్రహారశతంబు లగ్రవర్ణుల కిచ్చి
బహుకోటులర్థముల్ పంచిపెట్టి
హరిహరాలయశతం బలరారఁగాఁ జేసి
నిత్యలింగార్చనానియతిఁ గాంచి
ఘనతులాభారనిత్య విఖ్యాతినొనరి
మణికిరీటంబు వెట్టిన మండలీంద్రుఁ
డద్రి రాడ్ధీరుఁ డవ్వేంకటాద్రి విభుఁడు
మన్నెహంవీరుఁ డెన్నఁటి నెన్నఁదరమె.

శ్రీ రాజా వేంకటాద్రి నాయఁడు

రామన ద్రౌపదీ పరిణయములో నిట్లున్నది —

సీ. స్థాపిత స్థానీయ జనపదంబు లగణితము
మఖపుణ్యాలాభ సంపాదకుండు
తజ్జ్ఞాగ్రహారాయిత గ్రామ వితరణు
శాసనిత నసన స్థాపనపరుండు
డాత్మకాశీసేతుయాత్రోత్సవ విశేషుఁ
డగణిత గోదానసత్వ సమేతుఁ
డఖిల పుణ్యక్షేత్రకార్యాన్న సత్రస్థాప
కుంభకుండై ప్రభావాతిభానుఁ
డిద్ధ సంగీత సాహిత్య విద్యాధికుఁ
డద్వైతమత సహస్రప్రవేశ
బహుసస్యసంతాన పాలనాపరుఁడు
చాకిరీమాత్ర నిష్ఠాన్వితుండు
ప్రతిచండికా నవరాత్రి దీక్షాకృతో
నేకసంపత్ప్రచురైక సుకృతి
గండకీజాశ్మ లక్షప్రవాహసవార
తోషిన దాతృత్వ జగదేకశాలి
సకలకవీంద్ర సంచయభాగ్యరాశిసా
గ హిరణ్యగర్భ యాగకరణుండు
భగవతీపూజనాపరుఁడు బ్రాహ్మణభక్త
శేవధితుఁడు సమాశ్రిష్ట గుణుఁడు

గీ. చారుచాముండి కామేశ్వరసువర్ణ
సౌధమంటప గోపురసాలకల్ప
న ప్రథమ కర్తయగుచు నానాధరిత్రి
నేలె నవ్వేంకటాద్రి భూపాలమౌళి.

సీ. ప్రాజ్ఞాగ్రకృతరాప్య పాత్రాన్నదానుండు
క్రౌంచపట్టణ పునర్గ్రంథకారి
నానాదిగంతవిన్యస్త కీర్తిధ్వజుం
డాత్త తులాభారుఁ డరివిదారి ......

చం. క్షితిమనసస్కృత్సమాచరిత సంతత షోడశదానకాలవం
భమున నెసంగు నబ్బహుశపక్షములన్ విబుధాళి కీప్సితా
ర్థములిడు వేంకటాద్రి నృపుఁడానెదిరించి సమత్వమొందలే
కమృతకరుండు దుర్యశముహూర్తి నురస్థకళంకమున్ మిషన్.

రామసకవి వాసిరెడ్డీయములో నిట్లు వ్రాసెను.

సీ. చాముండి కామరేశ్వర సౌధమంటప
ప్రాకార గోపురప్రౌఢకారి
ప్రతిచండికానవరాత్ర వ్రతాయుత
దంపతి పూజైక ధన్యమూర్తి
యఖిల పుణ్యస్థలాధ్వాన్న సత్రస్థాపి
క్రౌంచపట్టణ పునర్గ్రంథకర్త
శతమహాక్రతుపుణ్య సంపాదకుండు సదా
ద్విజభుక్త శేషభోక్తృ నియముండు
టనుదిన పార్థివదేవ సమర్చన
కరుండు పంచాక్షరీ కర్మఠుండు
లలితసాలగ్రామ లక్షదండప్రోక్త
ర శతకీర్తి ధ్వజరచన విదితుఁ
డద్వైతమత రహస్యజ్ఞాని గోదాన
నృగరాజు నిర్మితనగరదశకుఁ
డసకృత్సుధీప్రసంగా కర్ణనరతుండు
బహుసప్త సంతాన మహితసుకృతి

గీ. సర్వసర్వంసహా దేవ్యభర్వనన్న
దివ్యసీమంత సమరాంనః సిహాన
రాజ్యసింహాసనస్థుఁడై ప్రభుగనన్ను
వేంకటాద్రి మనోధృతి వేంకటాద్రి.

మ. ధరణీశు ల్బహుమంది లేర నసమే తచ్ఛ్వర్యవిన్యాయ ను
ర్వర విప్రాళికి వాసిరెడ్డికుల సద్రాజన్యకోటీగ్రగణ్య
ఖరిమాత్రోస్యక్షహిరణ్య గర్భమఖముల్ గావించి సన్మానితో
త్కరతద్భగ్నపిటం బలత్వమఖిద్రవక్కన్నసి నంపిచ్చెనే.

సీ. అగ్రజన్ములకగ్రహారముల్ సూఱూళ్ల
మఱచినాఁ డిడినవి మఱచినాఁడు
ధర్మరాసుల తులాభారము లన్మమ్మార్లు
దూఁగినాఁ డయ్యావి ద్రోఁగినాఁడు
తనరాజధానులందు ననేకసౌధాళి
దీర్చినాఁడార్యులఁ జేర్చినాఁడు
పండితులకుఁ బైఁడిపాత్రల నన్నంబు
సంగినాఁ డవియు నొసంగినాఁడు.

గీ. స్తంభశైల శ్రుతాద్రిప్రధానదుర్గ
దశక పరిపాలనాధాశితప్రభుత్వ
సుఘటితాశాంత కీర్తిధ్వజుం డతండు
నృపతిమాత్రుండె వేంకటాద్రి ప్రభుండు.

ఈకవీశ్వరుల పద్యములఁ దిలకింపఁగా నాయఁ డాచంద్రార్కధర్మకార్యములఁ బెక్కింటి నాచరించినట్లు సుబోధక మగుచున్నది. (1) శాసన స్తంభ ములు వేయుట (2) అన్నదాన మొసఁగుట (3) బ్రాహ్మణులకు నూరగ్రహారము లిచ్చుట (4) కోట్లకొలఁది ద్రవ్యమును ధర్మముగా

నిచ్చుట (5) నూరు హరిహరాలయములఁ గట్టించుట (6) తులా భారంబు మువ్మారు దూఁగి తద్ధనము దానమొసఁగుట (7) దశ గ్రామముల నిర్మించుట (8) నూరు యజ్ఞములు చేయుట (9) గోవుల దాన మొసఁగుట (10) పుణ్యక్షేత్రముల నెల్ల సత్రములు స్థాపించుట (11) సప్త సంతానము లందుట (12) దేవీ నవరాత్రములలో దంపతులఁ బూజించి సమారాధనము లొనర్చుట (13) బంగారు గోగర్భమున దూరి దానిని దానము చేయుట (14) షోడశ దానము లొసంగుట (15) శివలింగముల 101 నేక కాలమున బ్రతిష్ఠించుట (16) 108 కీర్తిధ్వజముల నిల్పుట (17) ఆర్యులకు సౌధములఁ గట్టించి యిచ్చుట (18) పండితులకు హేమపాత్రలలో భోజనంబిడి యవియొసం గుట (19) అనేక దేవాలయములఁ గట్టించి వానికిఁ బ్రాకార గోపుర మంటపాదులనిర్మించుట (20) దేవాలయార్చకులకు మాన్యము లొసఁ గుట(21) ప్రతిసంవత్సరమునిఱుపేదలకు నూర్గురకు వివాహములు చేయిం చుట (22) సంవత్సరమునకు నూర్గురకుపనయనము చేయించుట మున్నగునవి వీని ప్రాశస్త్యమును దెల్పును. ఇలియట్ తన రిపోర్టులో ననేక దేవాలయముల నిర్మించెనని, పుణ్యస్థలములలో 30. అడుగు లెత్తు గల్గి బంగారుపూఁత పూయఁబడిన 108 ధ్వజస్తంభముల స్థాపించె నని వ్రాసెను.[145] కాశీరామేశ్వర యాత్రలకుఁ బోయినపు డనేక ధర్మము లొనర్చెను. నాయని ధర్మము లనంతములుగా నున్నవని జి. మెకంజి వ్రాసెను. ("His charities were lavish")

భారతదేశ నరపతులలో ననేకులు స్వర్ణతులాభారము జరుపు కొని యాబంగారమును భూసురులకు దానమొసంగిన యుదంతములు పెక్కు చరిత్రములలోఁ గాన్పించుచున్నవి. కొండవీటి రెడ్డిరాజులలోఁ జేర్గాంచిన కుమారగిరి ప్రభువు వసంతోత్సవముల విఖ్యాతినందెను. అందులకే యితనిని వసంత రాయలనియు నందురు. తన కుమారునితో వచ్చి దాక్షారామమునఁ దులాదానము జరిపి యతఁడు జయించిన

(145) Sir W. Elliots report

భూమండలమునకుఁ గుమారుని యౌవరాజ్య పట్టభద్రునిఁ జేయఁ బూనె నని చరిత్రలు నుడువుచున్నవి.

ఆంధ్రభోజుఁడైన శ్రీకృష్ణదేవరాయలు కైవసము సర్వేమెలా భారము జరిపెనని శాసనములు కైఫీయతులు చెప్పుచున్నవి. పాలు మంచాల గ్రామ కైఫీయతునుబట్టి రాయలు స్వయము జయించి కొండ వీటికి విచ్చేసి దుర్గము చుట్టు వారు కోటను సన్నద్ధముగా కోపమునఁ ద్రోయించి దుర్గమునిరాఁడ నున్న ప్రతాపరుద్ర గజపతి మహాదేవరాయల కుమారుఁడు వీరభద్రగజపతి రాయలకు భయపడి శరణాగతుఁడై వచ్చి యమరేశ్వర మహాదేవు సన్నిధి తులాపురుష మహాదానము చేయ నవధరించి తమదేవులు యిద్దఱితో మహాదానము చేసెనని చెప్పు చున్నది. (L. R. 15 పుట 432) అమరావతి గ్రామ కైఫీయతును బట్టి "రాయలు శా. శ. 1437 (1515) యువ సంవత్సర మాఘశుద్ధ ద్వాదశి భానువారమున అమరేశ్వర సన్నిధిని తులాపురుష మహా దానం చేయ నవధరించి తమదేవేరులు (రాణులు) చిన్నా దేవమ్మ చేత రత్నధేను మహాదానమును తిరుమలదేవి అమ్మవారి చేత సప్తసాగర మహాదానమును చేయించి నవధరించి తల్లి నాగాదేవి (నాగలాదేవి యని కొన్ని చోట్ల) తండ్రి నరసారాయనింగారికి - అమరేశ్వర ప్రీత్యర్థమై పెద మద్దాలి గ్రామము చతుర్వేద విద్యాపారంగతులైన బ్రాహ్మణోత్తము లకు" ఒసంగెనని తెలియవచ్చుచున్నది.[146] మరియు, ప్రాచీనుల ప్రకా రము రాయలు వివాహమాడిన 12గురు భార్యలలోను మువ్వురు వారు ముఖ్యమైనవారు. అందు - ఒరిస్సా రాజకుమార్తె యొకర్తె.[147] మొదటి భార్య కంబము నుండి వచ్చి యచటనే బ్రహ్మచర్యమున కాలము గడపెదనని చెప్ప రాయ లంగీకరించి నాఁటినుండియు, తండ్రి సంపాదించిన ద్రవ్యమును వెచ్చపెట్టుకొనుచు జీవితశేషమును గడపెను. రాయ

(146) L. R. 38 — అమరావతి కైఫీయతు

(147) R. Seweel - Forgotten Empire - P. 247 — "Out of the 12 lawfully wedded queens of the Rajah, only 3 were regarded the most important and of these was the princess of Orissa."

లాపెను వీడి హంపి కేగెనని సతత మిరువురు భార్యలే వెంటఁ బోవు చుండిరని కొన్ని కైఫీయతులు తెల్పును. తిరుపతిలోఁ గూడ స్వామి ముందు రాయలు తన యిరువురి భార్యలతో నిలిచియున్న శిలావిగ్రహ ములు నేఁటికి మనము గాంచుచున్నాము.

ఆర్కియాలజికల్ రిపోర్టులోను రాయల తులాపురుషదాన మిచట జరిగెనని క్రీ. శ. 1515 లో రాయలు భార్యలు చిన్నాదేవి, తిరుమలదేవి యమరేశ్వరుని దర్శించి తులాపురుష, రత్నధేను, సప్త సాగర దానముల నర్పించిరని దేవాలయమునకుఁ గొన్ని గ్రామములు దాన మొసంగిరని కలదు.[148] లూడస్ ఆచార్యుఁడు (Prof. Ludas) ఎపిగ్రాఫికా ఇండియా 7వ సంపుటములో వ్రాయుచు రాయలు తులా పురుష దానమును అమరేశ్వరస్వామి సన్నిధి నొనర్చిన విషయము తిరువణ్ణామలై రికార్డులోను గలదని వ్రాసెను.[149] పైఁజెప్పిన రాణు లిరువురు రాజ్మహేంద్రవరములో ననేక దానములు చేసిరని శాసనములు దెల్పుచున్నవి. ఈ కుటుంబములోని రాయలు వదినె వరదరాజమ్మ కంభముచెరువు కట్టించెనని కంభముతాలూకా తుర్కిమెళ్ల గ్రామ కైఫీ యతు తెల్పుచున్నది.[150] కొరుకొండ గ్రామ కైఫీయతునుబట్టి రాయలు పొట్నూరునుండి వడ్డాది, మాడుగులపాడు సాధించి గజపతితో యుద్ధముచేయుటచేత రాయలవెంట భార్యలుండి దానధర్మములు చేయు చుండిరని తెలియుచున్నది.[151]

అచ్యుత దేవరాయలు శా. శ. 1454 నందన కటకమాసము శుక్లపక్షము ద్వాదశి భానువారము దినమున భార్య వరదాదేవి కుమారుఁడగు వేంకటాద్రి శిక్కరదయార్ కంచిలో వరదరాజస్వామిని దర్శించి తులాపురుషదానము, సహస్ర గోదానములుచేసి స్వామికి

(148) Archaelogical report – 1903 – 4
(149) Archaelogical report – 1908 – 9-P 1718
(150) L. R. 4 – P. 318
(151) L R. – 19.

సమర్పించిరని మొకంటి శైలశాసనములు చెప్పుచున్నవి. అచ్యుతరాయల పాలనా కాలము క్రీ. శ. 1531 - 1541. ఈయన తులాపురుషదానము సలిపి ముత్యములతోఁ దూఁగి వానిని దానము చేసినట్లు శాసనములు చెప్పుచున్నవి. (Arch. Report. 1903 - 1904, Page 142. Atchutaraya performed the Thulapurusha Dana ceremony: he weighed himself against pearls.)

ఛత్రపతి శివాజి స్వర్ణతులాభారమును జేసి బ్రాహ్మణులకు దాన మొసంగుటచేత రాజపుత్రులలో గొప్ప స్థానమును సంపాదించెను. శివాజి రాజవంశమును ఉదయపూరు నాటి సూర్యవంశమునకు కలుపుటకు బ్రాహ్మణులు ప్రయత్నించిరని "డఫ్" అను చరిత్రకారుడు వ్రాసెను.[152] ఈరీతిగా విజయనగర రాజులు, మహారాష్ట్రులను ఛత్రపతి శివాజి మున్నగువారు సువర్ణతులాదాన సంప్రదాయము గలవారని స్పష్టమగుచున్నది.

వేంకటాద్రినాయఁడు తనకాలమున శాసనములు వ్రాయించిన అమరావతీ నగరమును జూచుచుండ మట్టితిబ్బలు గ్రొప్పవాటి క్రింద శిలాశాసనములు గాన్పించెను. రాయలు తూఁగిన వజ్రవైడూర్యములని శాసనములఁ గాంచి శాసన పరిశోధకులచే జదివింప నాగ్రహారేష్టి శ్రీకృష్ణ దేవరాయలు బంగారుతోఁ దులఁదూఁగి యా స్వర్ణమును మహాపండితు లగు బ్రాహ్మణుల కొసంగిరని యెఱిఁగెను. దీనిఁ జదివిన వెంటనే నాయనికి రాయలవలె స్వర్ణతులాదాన మొసఁగవలెనని యభిలాషయు నధికముగా నుండుటచే ముందుగా రజత తులాదాన మొసఁగి గోవులు భూదానమ్ములతో బ్రాహ్మణులకు బంచిపెట్టవలెనని తలంచెను. తగు నేర్పాటులు గావింపుఁడని మంత్రివర్యుల కాజ్ఞాపించిన వారొక మాటప

(152) **Grant Duff - History of the Maharattas - P. 207. "Sivajee, having been weighed against gold the amount of which was distributed to Brahmins, obtained a high rank among Rajputs, from whom the Brahmins tried to prove his descent."**

రాజంబును సుందరముగా నిర్మింపఁజేసి పందిళ్లు తోరణంబులు గట్టించి యందొక తులనుంచి వెండిబంగారులఁ గావలసినంత దోడ్కొని వచ్చిరి. నాయఁడు నవరత్న ఖచితంబైన కిరీటంబును, భుజకీర్తులను, రత్న హారంబులను, విలువైన దుకూలంబుల ధరించి యొకసారి వెండితోను, మఱియొకమాఱు సువర్ణముతోను దూఁగి యా వెండిబంగారముల ముక్కలుచేసి బ్రాహ్మణులకు దానముగా నొసఁగెను. ఈ విషయమును బాపయారాధ్యులవారు వ్రాసిరి.

గీ. ఘనతులాభార నిత్యవిఖ్యాతి నలరి
మణికిరీటంబువెట్టిన మండలీంద్రుఁ
డద్రిరాడ్ధీరుఁ డవ్వేంకటాద్రివిభుఁడు
మన్నెహంవీరుఁ డమ్మేటి నెన్నఁ దరమె.

అమరవాది రామనకవి వాసిరెడ్డీయములో నిట్లు వ్రాసెను.

సీ. ధర్మరాసుల తులాభారముల్
ముమ్మాఱు దూఁగినాఁ డయ్యాయివ్రేఁగినాఁడు

ఈకవియే ద్రౌపదీ పరిణయములో నిట్లు వ్రాసెను.

సీ. "ఆత్తతులాభారుఁ డరివిదారి"

వాసిరెడ్డి సుబ్బదాసు వంశచరిత్రలో నిట్లు పేర్కొనెను.

సీ. ఘనతులాభారంబు మునుకొని యేరాజు
ముమ్మాఱు దూఁగె సమ్మోద మలర

ఈకవియే మఱియొకచోట నిట్లు వ్రాసెను.

సీ. ఘనతులాభారంబు కాంక్షమీఱఁగఁ దూఁగె
ముమ్మాఱు పృథివి సమ్మోద పడఁగఁ
దత్కాంచనంబును ధారణీసురముఖ్యులకు
నిచ్చెఁ బాపకళంక మడఁగ

పాపకళంక మంగీకరింపక పోయినను నాయుడు మహారాజులు వలెగాని, బ్రాహ్మణులకు దానము చేయుటకు సన్నద్ధుడై యున్నాడు. ఈ తులాభారమును గూర్చి G. మెకంజీ యిట్లు వ్రాసెను. “మూడుసార్లు వెండితో రెండుసార్లు కాంచనముతో తనయెత్తు ధనము బ్రాహ్మణులకు దానము ధర్మముగా నొసంగెను.”[153] ఇలియటు గారి రిపోర్టు యిట్లు వ్రాసెను. “రెండుసార్లు రజితమును, ఒకసారి స్వర్ణమును బ్రాహ్మణులకు దానము చేసెను.”[154] ఈ ప్రకార మితఁడు రెండుసార్లు బంగారముతోను మూడుసార్లు వెండితోను తులాభారముచేసి బ్రాహ్మణుల కొసంగినది స్పష్టమగుచున్నది. ఇది ప్రకటం గావలసిన కాలనిర్ణయము. ఈ తులాభారము నాయుడు మహారా వతిని ప్రవేశించిన పిమ్మటఁ గాన్ని [illegible] నిశ్చయము. ఎప్పుడు జరిగినది నిర్ణయము చేయవలెను. [illegible] శ్రోత్రియతులలో మల్రాజు అగ్రహారమును గూర్చి వ్రాయుచు, “క్రీ. శ.1802 పరీధావి సంవత్సర మార్గశిర శుద్ధ సప్తమీ బుధవారమున [illegible] వారి జమీలోఁ జేరినపని, తులాపురుష మహాదాన [illegible] కాలమందు ఆచార్య దక్షిణగాను అమరేశ్వర సన్నిధానమందు ధారాపూర్వకముగా సర్వాగ్రహారముగాను, [illegible] సుబ్రహ్మణ్యేశ్వర సోమయాజులవారికి యిచ్చినారు గనుక ఆనాటినుండి అగ్రహారముగా జరుగుతూ వున్నది.” అని కలదు.[155] కనుక 1802 నాటికిఁ దులాపురుష దానము జరుగలేదని స్పష్టమగుచున్నది. ఈ [illegible] ప్రామాణ్యమును బట్టి క్రీ. శ. 1806 ఫిబ్రవరి 19వ తేదీని నాయుని తులాభారోత్సవము జరిగెనని స్పష్టమగుచున్నది.

(153) G. Mackenzie – K. D. M. – “And thrice he distribtued his weight in silver and once in gold to Brahmans.”

(154) Elliot's Report – “And twice he distributed his weight in silver and once in gold to Brahmans.”

(155) L. R. 56 - పుట 552 - మల్రాజు అగ్రహారము శ్రోత్రియము

మ. క్షయ సంవత్సర మాఘశుద్ధ శుభ చంచద్ద్వాదశీజీవ వా
రయుతశ్రేష్ఠపునర్వసు ప్రముఖ సద్రాశిం దులాభార మే
నయశీలుం డమరావతీ పురములోనం దూగి నానార్థి సం
చయ హర్షాప్తిధనంబొసంగెఁ గవులెంచన్ వేంకటాద్రీంద్రు రీ
తి యనంగాఁదగి వాసిరెడ్డికులముం దేజంబు చెన్నారఁగన్.

తులాభారము జరిగినపు డొక కవి నాయని సంబోధించెను.

కం. ఇలఁగల నృపతులు నీతోఁ
దులఁదూఁగకయున్న నీవు తులఁదూఁగితివా
భళిభళి బంగారముతో
బలసాంద్రా వేంకటాద్రి పార్థివచంద్రా!

హిరణ్యగర్భ మఖము

అమరావతీ నగరములో 101 శివాలయములు నిర్మించి ప్రతిష్ఠ సుము
హూర్తమున లింగప్రతిష్ఠలు నొనరించినది నానాదేశములు తెలుపు
చున్నది. అమరావతీ సౌధాంతికమునందు ప్రాకారమున సమీపమున
బ్రాహ్మణుల నివేశాగ్రహారమును నిర్మించి మిగిలిన సొమ్మును వారికి
సమృద్ధిగా నన్నదానము నొసర్చెను. గోదాన, భూదానములు, నీ
సమయమున నిచ్చెను. 1797 ఫిబ్రవరి ప్రాంతమున హిరణ్యగర్భదానములు
నవి యన్నియు నప్పుడే జరిగినని చెప్పవచ్చును. ఈ ఉత్సవ కాలమున
నాయుడు బంగారముతో నొక ధేనువును చెయ్యించి దానియందు ప్రవేశించి
సామంతరాజుల యెదుట దాని గర్భమునుండి వెడలివచ్చి దానిని బ్రాహ్మ
ణులకీయ నుంకించుచుండ వాదము బయలుదేరెను దాని పెద్దపోగులుగ
దానిని దమ కీయవలెననియు లేదా పట్టణ గోపురమున నూరారి
బ్రాహ్మణులే మోసి సంస్కరించవలెనని వాదించి చేసికొనగా నాయుడు
బంగారు గోవు వెల మాడిగల నిచ్చి బంగారుగోవును భూసురుల కిచ్చె
నని వాసిరెడ్డి వంశచరిత్ర తెలుపుచున్నది. ఈ విషయమును రామకవి
వాసిరెడ్డీయములో దెలిపెను.

మ. ధరణీశుల్ బహుమంది లేరె కనుమీ తద్భూర్య లెవ్వారు నా
ర్య్వర విప్రాళికి వాసిరెడ్డికుల సమ్రాడ్వేంకటాద్రి ప్రభు
ఖరి మాత్యోక్త హిరణ్యగర్భ మఖముంగావించి సర్వోర్వికో
త్కరతద్భర్మ పిటంబులిట్లమిత ప్రాక్కల్పసి పంచిచ్చె.

జ్యోతిశ్శాస్త్రవేత్తలు రాజచంద్రుడు గోగర్భము ప్రవేశింప సుము
హూర్తంబును నిర్ణయించిరని యప్పుడు పాలెగాండ్రు వచ్చిరని వేంకటా

ద్రీంద్ర చరిత్ర తెలుపుచున్నది. ఇందువలన గృహప్రవేశ తరుణమునఁ గాక మఱియొకతూఱి గోగర్భముం జొచ్చెనని ఆయన యభిప్రాయము. ఏది సత్యమో చెప్పుట కితర చారిత్రక ప్రమాణములు నాకు లభ్యము కాలేదు. మఱియొక తరుణంబున గోగర్భమునఁ బ్రవేశించు వో నా కాలమును దెలిసికొనుట కాధారములు లభ్యము కాలేదు. చరిత్ర కారు లెవ్వ రీ విషయమును బ్రస్తావింపలేదు. శాసనములో శివప్రతిష్ఠలఁ గావించి హిరణ్యగర్భ క్రతు వొనరించి యని యుండుటచేత నమరావతీ నగర ప్రవేశకాలమందే బంగారుగోవును బ్రవేశించెనని చెప్పనగును. సరసహృదయానురంజనములో

"సిద్ధపంచాక్షరీ సిద్ధిఘనుఁడు,
సాంగహిరణ్యగర్భాధ్వర ప్రవణుఁ"

డని పేర్కొని యున్నది. కాని కాలమును జెప్పలేదు. కాంచీమాహాత్మ్యములో నీ క్రతువు నిట్లు వర్ణించిరి.

కం. తగమత్స్య పురాణోదిత
మగునట్టి హిరణ్యగర్భమను నధ్వరమున్
మిగులఁగ ధర్మతనూజుని
యగణిత సద్రాజసూయ మట్టులఁ జేసెన్.

మయూర వాహనారోహణము

మయూర వాహనారోహణ మొనర్చిన పుణ్యాత్ముఁడు మరణ బాధనుండి విముక్తుఁ డగునని మునులు వచించిరి. దీని ననుసరించి పార్వతీ పరమేశ్వరుల కుమారుండగు కుమారస్వామి మయూర వాహనుండై ముల్లోకములఁ దిరిగి మోక్షద్వారమునఁ బ్రవేశించెనని పురాణ గాథలు గలవు. నాయఁడును గుమారస్వామివలె మయూరము నెక్కి మోక్షము నంద నిశ్చయించెనఁట. తత్క్షణమే మంత్రి సత్తముల

రావించి విశ్వకర్మల రప్పించి మయూర [illegible] చేయుమని యాజ్ఞాపించి సువర్ణఖండములఁ [illegible].

ఒక దినంబున నెమలివాహన మెక్కి [illegible] నెంచి ముఖ్యబంధువుల, మంత్రులు, [illegible]. అనేకు లూరేగింపులో [illegible] గెను. నగరవాసులు తమ వాకిళ్ళముందు [illegible]. [illegible] నగరములో సర్వత్రలు దీపాలు గృహములు [illegible]. [illegible] లానందము నందెను. నాయుడు నిజ [illegible] ములకు జాంబూనదాంబరాగ్రహారములు [illegible] చరిత్రలో నున్నది. [illegible] లేదు. ఎప్పుడు జరిగినదో తెలిసికొనుట [illegible]. కాశీరామేశ్వర యాత్రలు జరిగిన పిమ్మట [illegible] 1812–1816 మధ్య జరిగెనని తోఁచుచున్నది. [illegible] వ్రాయఁబడిన శాసనములో "గాంగా [illegible] యాత్ర లొనరించి యసంఖ్యాకముగా [illegible], [illegible], గోదాన ములు మున్నగునవి యిచ్చి నెమలివాహనారూఢుండై [illegible] పురము పిమ్మట సమరావతి రాజధానిగాఁ "[illegible]" యని ప్రకటించి నెమలి వాహనా రోహణమును [illegible] గారణము.

శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయఁడు — అమరావతి



(శ్రీ) రాజా వెంకటాద్రి నాయని ఖడ్గరాజము

అత్తరుదాన్ పన్నీరుదాన్

(శ్రీ) రాజా వెంకటాద్రినాయనిగారికి లార్డ్ వెల్లస్లీచే బహూకరించినవి



శ్రీ రాజా వెంకటాద్రినాయని గారికి లార్డు క్లైవుగారిచే బహూకరింపబడిన 500 తులముల వెండిపళ్లెరము



(శ్రీ) రాజా వెంకటాద్రి నాయనిగారి ఖడ్గరాజము

అత్తరుదాన్ పన్నీరుదాన్

(శ్రీ) రాజా వెంకటాద్రి నాయనిగారికి [illegible] బహూకరించిన వివి



శ్రీ రాజా వెంకటాద్రినాయని గారికి లార్డు క్లైవుగారిచే బహూకరింపబడిన 500 తులముల వెండిపళ్లెరము



శ్రీ అమరలింగేశ్వరాలయము — అమరావతి

ముఖ్య దేవాలయ నిర్మాణము - అమరావతి

నాయనిగారి శాసనములలో ''మంగళగిరి నృసింహస్వామి వారికి అమరావత్యమరేశ్వర స్వామివారికి అద్భుత విమాన మంటప ప్రాకార గోపురములను మఱికొన్ని గ్రామాదులలో శివకేశవాద్యాలయ గోపుర ప్రాకారమంటపాదులను, చేబ్రోలులో బ్రహ్మాలయమును నిర్మింపఁజేసి యష్టోత్తర శతాలయములలో నొక్కపర్యాయ మొక్క లగ్నమున శివప్రతిష్ఠలఁ గావించి సనాతన, నూతన దేవాలయములలో స్వర్ణ ధ్వజ శిఖర ప్రతిష్ఠల నొనరించి'' రని యున్నది. చింతపల్లియను లక్ష్మీపురమునుండి మాఱిన తరువాత రాజధాని యమరావతి కనుక నచట దేవాలయ నిర్మాణమునుగూర్చి ముందుగాఁ దెలిసికొందము.

ప్రోలయ వేమారెడ్డివలె నాయఁ డమరావతిలో 108 శివాలయములఁ గట్టించి యందొకే లగ్నమున ప్రతిష్ఠల నొనర్చెను.[156] కొందఱు 101 శివాలయములని వ్రాసిరి. శాసన మిట్లు చెప్పుటచే మన కిదియే ప్రమాణముగానున్నది. శిథిలావస్థలోనున్న యాలయమును బాగు చేయించి స్వామివారికిఁ గల్యాణమంటపమును విమానప్రాకార గోపురములఁ గట్టించెను. విమానకలశములు, ధ్వజస్తంభములు మొదలగు వానికి బంగారుపూఁతఁ బూయించి ప్రకాశమానము చేసెను. స్వామి వారి పూజాపురస్కారములకు 9మంది యర్చకుల నేర్పాటుచేసి వారి

(156) G. Mackenzie – K. D. M. – P. 11 — Polaya Vemareddi dedicated 108 temples to the worship of Siva."

జీవనోపాధికి తగు ఏర్పాటు గావించెను. ఈ [illegible] నేటినాటి వైదికులు. స్వామివారి [illegible] సంవత్సరమునుంచి తలకొక యజ్ఞోపవీతము (12 [illegible]) [illegible] తన దివాణమునుండి స్నానము, నీరు, [illegible] దయ మును సమర్పించుచు వచ్చెను. శివరాత్రి, [illegible], వసంతోత్సవ, మాసోత్సవ, కళ్యాణోత్సవ, [illegible] జరుపుట కును దివాణమునుండియే [illegible]. ప్రసిద్ధమగు 108 శివాలయములకు, [illegible] లేదు. ఎన్నదైన [illegible] నా సంస్థానము ఏమి గలదని [illegible]. కాని అమరావతిలో [illegible] మనోరం చెను. నాయుడు "[illegible]" [illegible] 314 గ్రామముల జగన్నాథ [illegible] భాగమును 237 గ్రామముల రామనాథబాబు [illegible] 1/4 [illegible] ధర్మ వాహినియను పేరుతో ధర్మార్థము [illegible]. ఈ ధర్మ వాహినియను భాగమును నాయుడు [illegible] దేవాలయములకు, అర్చకుల పోషణకు, వివిధధర్మములకు [illegible]. [illegible] దైవమొకటి తలంచుమని నాయుడు [illegible] అమరావతి దేవాలయమునకు [illegible] మరణించెను.

అమరావతి నమరావతిగను వైకుంఠపురమును శ్రీ వైకుంఠపుర ముగా చేయవలెనని తలచి యమరేశ్వరస్వామివారి దేవాలయము నకు నాల్గువైపుల గాళహస్తీశ్వర, మల్లికేశ్వరాది లింగప్రతిష్ఠల నాల్గిటి గావించెను. అమరావతి, చేబ్రోలులలో పలు దేవాలయము లను, మంగళగిరిలో పెద్దదైన గోపురమును గట్టించెనని యతని రాజ్య ములో ముఖ్యమైన దేవాలయములపై 30 అడుగులు ఎత్తుగల బంగారు పూతగల 180 ఇత్తడి స్తంభముల నిర్మించెనని ఇలియట్ వ్రాసెను.

శ్రీ అమరలింగేశ్వరస్వామి వారు - అమరావతి

అమ్మవారు - అమరావతి

మెకంజీ సైత మమరావతి దేవాలయమును గూర్చి వ్రాసెను.[157] ఇలి యట్, 108 అనుటకు బదులు 180 అని పొరపాటున వ్రాసెను. అమరేశ్వరాలయమును బునరుద్ధరించి తూర్పుదిశ శివగంగయను కోలఁ కును ద్రవ్వించెను.

వైకుంఠపురము

దేవలోకములోని వైకుంఠపురముగా దీనిని జేయవలెనని నాయని తలంపు. కైఫీయతులలో నిట్లున్నది. "కొండకు దిగువను రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయఁడు ఆలయాలు, ప్రాకారాలు కట్టించి రౌద్రినామ సంవత్సర ఆశ్వీజ శుద్ధ పాడ్యమి రోజున (క్రీ. శ. 1800) శ్రీ వేంక టేశ్వరస్వామి వారిని ప్రతిష్ఠచేసి" దిగువ తిరుపతియని నామకరణ మొనర్చిరి. "ఈ ప్రకారంగా వుండబడ్డది గనుక మహాపుణ్యక్షేత్రమని వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడుగారు ఈ వూరికి వైకుంఠపురం అని పేరు పెట్టి శ్రీస్వామివారికి ప్రాతఃకాలం దద్యోజనం మహానైవేద్యం తిరు పణ్యారం మొదలగు నిత్యనైవేద్య దీపారాధనలు జరిగిస్తూ నిత్యోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవములు మొదలగు వుత్సవములు జరిగిస్తూ వున్నారు. ఈ స్థళానికి పూర్వమునుండి స్థానాచార్యులు బంధ విరామభట్టరు. వెంకట భట్టరాచార్యులువారు వుండగా 8 సంవత్సరముల

(157) Mr. Waltier Elliot— "He built a lofty Gopuram (or temple tower) at Mangalagiri besides numerous Pagodas at Amaravathi, Chebrolu etc. He set up 180 pillars of brass, each richly gilt and 30 feet in height at the principal shrines throughout his domain."

G. Mackenzie — K. D. M. - P. 164. "Additions were made to the temple at the close of the last century by V. V. N. It is a fact that he created 108 pillars before various shrines, of gilt copper, 30 feet in height."

క్రింద వీరిని అక్కడ రాజేసి వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు గారు శ్రీరంగ రాజభట్టరు సర్వజ్ఞ భట్టరాచార్యులుగారని స్థాపించినారు. వీరి యింపురు వారు వుండి ఉన్నారు.''[158]

57వ సంపుటమునందు "వైష్ణవులను స్థాపించి, మరియు వేంకటాచార్యు లనువారిని నియమించినట్లున్నది. శా. శ. 1711 (క్రీ.శ. 1789) లో గ్రామమునకు ఉత్తరమున కృష్ణ యొడ్డున మాడ వైష్ణవను బ్రాహ్మణులను నియమించినట్లు తెలియుచున్నది. వల్లుట్ల గోత్ర రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయనింగారు ఫ. 1199 (క్రీ. శ. 1789) అని" వ్రాసినది. "పెదమద్దూరుకు ఉత్తరమున నది గట్టున వైకుంఠపురము గలదు. ఇచట రాజా వాసిరెడ్డి కొందరు వైష్ణవ బ్రాహ్మణులను నియమించి రాగి రేకులతో కొన్ని దేవాలయ శిఖరములు నిర్మించెను.'' అని జి. మెకంజీ వ్రాసెను.[159] ఇంచుమించు నాయుడు నిర్మించిన దేవాలయములలో గొప్పదని చెప్ప వచ్చును.

చేబ్రోలు దేవాలయ నిర్మాణము

వేంకటాద్రినాయని సంస్థానములో చేబ్రోలు ముఖ్యమైనది. మెకంజీ యిట్లు వ్రాసెను. "ఈయన చేబ్రోలులో నివాసభవనము గట్టించి దానికి చతుర్ముఖ పురమని నామకరణ మొనర్చెను.[160] ఇదియునుగాక నిర్మి

(158) L. R. 39 and 57.

(159) G. Mackenzie – K. D. M. – P. 189. "North of Pedda Maddur on the river bank is Vaikuntapuram where Raja Vasireddi established some Vaishnavite Brahmins and embellished some of the temples with burnished copper spires."

(160) G. Mackenzie – K. D. M. – "He built another residence at Chebrolu, which he called 'Chathurmukapuram.'"



జగన్నాథ స్వామి దేవాలయము - [illegible]

శ్రీ భావనారాయణస్వామివారి ఆలయ గ్రంథాలయము, పొన్నూరు

వ్రాసెను.[161] చింతపల్లిని విడిచినతరువాత సంవత్సరములో నాలు మాసములు - అమరావతిలోను, ఆఱుమాసములు చేబ్రోలులో నున్నట్లు తెలియుచున్నది. చేబ్రోలులో నున్నపుడు సమీప ప్రాంతములగు చిట్టడవులకు నాయఁడు వేఁటకుఁ బోవుచుండెడివాఁడని చేబ్రోలులో నేఁటికిఁ జెప్పుకొందురు. చేబ్రోలు నొక ముఖ్యనివాసముగాఁ జేసికొనుటచే 1806 లో నొక హవేలీని గట్టించెను. ఇది సుప్రసిద్ధమైన గ్రామము. దీనిని జైనులు విస్తరింపఁ జేసిరని దేవాలయముల నిర్మించిరని మును ముందు దీనికి జయన్తప్రోలను పేరు గలదని యదియే చేబ్రోలయినదని ప్రతాపరుద్ర మహారాజు సహస్రలింగప్రతిష్ఠ గావించెనని యీ కైఫీయతు తెల్పుచున్నది. ఈ పట్టణ శిథిలములఁ గాంచి జనశ్రుతినిబట్టి యిచట బంగారము లభించునని నాయఁ డాశించెను.

మెకంజి యిట్లు వ్రాసెను.[162] ఇచట వెండి బంగారు నాణెములు లభ్యమైనవి. చింతపల్లి జమీందారు రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయఁడు దాఁపఁబడిన నిధి నిక్షేపముల వెదకుటకై చేబ్రోలులోని ప్రాచీన హిందూ దేవాలయముల నాశన మొనర్చెనని వదంతి కలదు. జమీందారు కొన్ని దేవాలయములఁ బునరుద్ధరణ మొనర్చి చతుర్ముఖపురమని పేరిడెను.

లాము కైఫీయతులో నిట్లున్నది. "ఆ బావి మాదన్న బావియని చెప్పుకొంటారు. అక్కడ ధనం వున్నదని వాడికె కలిగివున్నందున ఈ

(161) Sir Walter Elliot – "He also erected residences at Chebrolu and other places."

(162) G. Mackenzie – K. D. M. – P. 203 – "Gold and Silver Coins have been found here resently and rumour says that much of the destruction of the old Hindu Temples in Chebrolu was due to the search for hidden treasure at the beginning of this century by Rajah V. V. N., Zamindar of Chintapalli. The Zamindar however rebuilt or restored some temples and gave to place its name of Chathurmukhapuram, the city facing the four points of the compass.

కార్తీకమాసంలో రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడుగారు అమరావతినుంచి అక్కడి కొత్త్వాలు అబ్దుల్ గని అనే అతణ్ణి తమ నౌకర్లు యిద్దరు సవార్లున్ను గుర్రపు రౌతులు సవార్లకున్ను కామాటీలను పంపించినారు. సదరు సాహుకారులు లాం వచ్చి సదరహీం కవిత్వముపున్న శాసనం వినమ్మగా పూనుకొని ఆ క్షేత్రా గులు అక్కడ ధనం వున్నమాట నిజమని చెప్పినమీదట వారు చెప్పినప్రకారం మూడు చోట్లను త్రవ్వించినారు. ఆ త్రవ్విన స్థలము సం- శాసనానికి ఉత్తరంగా గజంలోతు × 2 గజాలు చుట్టు, దక్షిణం 1½ గజంలోతు × 3 - తూర్పు 20 గజాలలో 3×5, త్రవ్వగా." నిధులున్న నాయుడు ఆ మూడుచోట్ల బంగారముకొలకు కప్పించి సంపాదించినట్లు తెలియు చున్నది.

కొండవీటి కైఫీయతులో (L. R. 57) రెడ్లకును నిక్షేపము లభించె నని, అనుమకొండ ప్రవేశించిరని, అల్లాడరెడ్డి, తిరువాగ ప్రోలయ 108 శివాలయములు గట్టించెనని యున్నది. రెడ్లకును, బరుసవేది లభ్యమైన దని కొన్ని కైఫీయతులు దెల్పుచున్నవి. 19వ శతాబ్దిలో బంగార మనేక స్థలముల లభ్యమైనట్లు తెలియుచున్నది. 1874లో - వంగోలులో ననేక స్థలముల బంగారునాణెములు, పనివాండ్రకు గొంగాలను గొప్ప యిటుకరాళ్లవంటి బంగారపు టచ్చులతో గూడిన నిక్షేపము లభించె నని మెకంజి వ్రాసెను.[163]

ఈ చేబ్రోలులో 100 ఆలయములవరకు నాయుడు నిర్మించెనని పూజాదికములకు వసతు లేర్పరిచెనని కొన్నింటికి బూజా పురస్కారములు జరగుచుండెనని తాను వింటినని చల్లపిల్ల వేంకటశాస్త్రి వ్రాసెను. వేంకటాద్రీంద్ర చరిత్ర కర్తయు నిట్లు వ్రాసెను. "మతికయు నీ గ్రామంబున లెక్కకు మిక్కుటంబగు దేవాలయంబులును, గుడులును

(163) G. Mackenzie — K. D. M. – P. 204 – "Some workmen came upon a treasure consisting of several masses of molten gold as large as bricks."

గలవు. వేంకటాద్రీశుండు శతాధిక దేవాలయంబుల నిర్మించెనని యుండుటచే నివి యవియేనని కొందఱి తలంపు" కాని కైఫీయతులలో 9 ఆలయములు గట్టించెనని యున్నది. చతుర్ముఖాలయమునకు చుట్టు 8 దిక్కుల 8 ఆలయములు గట్టిరని మొత్తము 9 ఆలయముల నితడు నిర్మించెనని పెద్దలు చెప్పుదురు. కురువింద తోమిన స్తంభాలను వరిగడ్డితో గాల్చిన తరువాత కురువిందరసము పోయెనని యీవల వారావలికి నావలివారీవలికి గాన్పింప కుండిరని దొంగలు పురంబుచొచ్చి కొల్లగొట్టిరని పెద్దలు నేటికి జెప్పుచున్నారు. చేబ్రోలు కైఫీయతులో "క్రీ. శ. 1710 జమీందార్ల పంచుకొన్నపుడు చేబ్రోలు సమితు 22 గ్రామాదులు వాసిరెడ్డి పద్మనాభంగారి వశములో చేరినందున పద్మనాభం, చంద్రమౌళి, పెదరామలింగము, నర్సన్న, సూరన్న, చినరామలింగన్న ప్రభుత్వంలో నిజామత్దాలా పెద్దకుమారుడు నాజరుజంగు – ఈ సర్కారు పరాసువారి కిచ్చిరి. వారు ఖిలము చేసిరి. రామలింగము, జగ్గయ్య, రామన్నగార్లు ప్రభుత్వము చేసిన తర్వాత జగ్గయ్య కొడుకు అయిన రాజా వేంకటాద్రి నాయుడు ప్రభుత్వానికి వచ్చి భీమేశ్వర, కేశవ, ఆంజనేయస్వాముల ప్రమాదీచ సంవత్సరములో (1793) పునఃప్రతిష్ఠలు చేయించి శుక్లనామ సం (1809) సహస్ర లింగేశ్వరస్వామిని, చంద్రమౌళీశ్వరస్వామిని, శ్రీ రంగనాయకస్వామిని, వేణుగోపాలస్వామిని ప్రతిష్ఠ చేసినారు. శుక్లనామ సం. మార్గశిర శుద్ధ ౧.౨ (1809) వేంకటాద్రి నాయుడు ఈ లింగమూర్తిని (సహస్ర లింగేశ్వరస్వామిని) తీసుకొని పోయి పడమటి భాగమందున చిన్న ఆలయముకట్టి ప్రతిష్ఠలు చేయించినారు. ఇంకను. శా. శ. 1728 న (క్రీ. శ. 1806) ముఖమంటపము ముందట భూగోళప్రకారము కట్టిన దేవాలయమందు కురువింద తోమిన స్తంభాలు నాల్గు ఉన్నవి. వాటియందు నీడ చూస్తే చుట్టు ఆమడ దూరముననున్న పల్లెలు, సస్యములు, మనుష్యులు అగుపడెను. చోరులు కూడ కనబడుచుండుటచేత వారు క్రోధముచేత వరిగడ్డితో తగలవేసిరి. ఇంకను ముఖమంటపం విప్పించి ఆ రాళ్లు తీసుకొని పోయిరి.

ఆ పూర్వోత్తరమునను్న కుమారస్వామి విగ్రహాన్ని ఎత్తుకొని బల వంతంచేత కృష్ణదాసు జల్లిసీమలోనున్న పూర్వ క్షేత్రమునకు తీసు కొనివెళ్లి అక్కడ ప్రతిష్ఠ చేసుకొన్నారు.''

"వేంకటాద్రి నాయుడు శ 1222 (క్రీ. శ. 1812)లో నాగేశ్వ బ్రహ్మ అనే దేవస్థల నిర్మాణం చేయించి ఒక కోనేరు నిర్మాణం చేయించి చుట్టు రాళ్లు కట్టించి ఆ కోనేరులో నాగేశ్వ బ్రహ్మను ప్రతిష్ఠ చేసినారు. ఆ కోనేరును బ్రహ్మసరోవర నామము అని అంటున్నారు. శ 1216 (1806)లో చేబ్రోలు గ్రామం మధ్యభాగమున ఒక కోనేరు కట్టించినారు. శ 1226 (1816)లో వేంకటాద్రి నాయుడు మహాదానములు చాలాను చేసినారు. చేబ్రోలునుండి సర్కారుకు సంవత్సరానికి 1 లక్ష వరహాలు అడుగులు తొమ్మిది కరుకు వరహాలున్న మూడు చట్టాలు, ఈ ప్రకారా నికి భూమినల్లనూ అర్థం చెల్లుతూ వస్తున్నది." (L. R. 14) పుట 260 వల్ల తెల్పును "వేయి స్తంభాల మండపం ప్రస్తుతం లేదు. దేవస్థానం జమీందారుడైన యార్లగడ్డ అంకన్నగారు రాళ్లకొరకు గ్రామము సమీపమునగ అక్షయ సంవత్సరములో విప్పించి ఆ రాళ్లు తీసుకొని పోయినారు.

కుమారస్వామి ఆలయం శిథిలమగుచుండగా వేంకటాద్రి నాయుడు తిరిగి సంప్రోక్షణము చేయించి ఉత్తర పార్శ్వం పశ్చిమ పార్శ్వాన ఉన్న ద్వారములు ఎక్కడానికి ప్రయాసగా ఉండగా పూడిపించి తూర్పు ద్వారానకు ముందు జగతికి క్రిందనుంచి ఎక్కడానికి సోపానాలు కట్టించినారు. ఇప్పుడు అర్చనాదులు జరుగుతూన్నవి. లక్ష్మీ నారాయణ ఆలయం శిథిలమవుచుండగా వేంకటాద్రి నాయుడు పునఃసంప్రోక్షణ చేయించేవాడై ఈ స్థలానికివచ్చి లక్ష్మీనారాయణ విగ్రహాన్ని తీయించి ముఖమంటపంలో ఉంచి ఈ గ్రామానికి పడమట భాగమందు పూర్వకమైన దేవాలయము శిథిలమై ఆ స్థలమందున్న చెన్న కేశవస్వామి విగ్రహాన్ని తీసుకవచ్చి లక్ష్మీనారాయణ స్థానమందు ప్రతిష్ఠ చేయించినారు. ఇప్పుడు చెన్నకేశవస్వామి వారి ఆలయం

అంటూ ఉన్నారు. అర్చన జరుగుతూవున్నది. మల్లేశ్వరస్వామిని దేవా బత్తుని రామాచార్యులుగారు ప్రతిష్ఠ చేసినారు. శుక్లనామ సం. (క్రీ. శ. 1809) వేంకటాద్రి నాయుడు ఈ గుంట (కోనేరు) ప్రాంతమున నాల్గు పార్శ్వముల నాల్గు కొద్దిగుళ్లు కట్టించినారు. దక్షిణపార్శ్వమందు రంగనాయకుల విగ్రహం పొన్నూరు భావనారాయణస్వామి గుళ్లో వుండగా తెప్పించి ప్రతిష్ఠ చేసినారు (1810లోనని L. R. 39 లోని పొన్నూరికైఫీయతు.) పశ్చిమం సహస్రేశ్వరుడనే లింగమూర్తి ఆలయం పూర్వం ప్రతాపరుద్రుడు ప్రతిష్ఠచేసిన లింగమూర్తిని తీసుకవచ్చి ప్రతిష్ఠ చేసినారు-ఉత్తరం వేణుగోపాలస్వామి ప్రస్తుత నామంకల వైకుంఠపురం పూర్వం బంధవిరామం గనుక అక్కడనుంచి విగ్రహం తెప్పించి ప్రతిష్ఠ చేసినారు. తూర్పు చంద్రమౌళీశ్వరుడు. వీరు నాగేశ్వరస్వామి వారి ఆలయానికి బయట ఆగ్నేయ భాగమందునను లింగమూర్తి వుండగా తీసుకవచ్చి ప్రతిష్ఠ చేసి చంద్రమౌళీశ్వరుడనే పేరుపెట్టి నారు. ఈ నాల్గు వేంకటాద్రినాయుడుగారు ప్రతిష్ఠ చేసినారు. చేబ్రోలుకు ప్రస్తుతం చతుర్ముఖ పట్టణమని పేరు పెట్టినారు.

ఇంకను తూర్పున జయిన పట్టణము గలదు. జైన విగ్రహాలు లేవు. దీనికి కృతయుగములోని చింతామణి పురమని, త్రేతాయుగమున తామ్రపురమని, ద్వాపరమున జయవోలు అని కలియుగమున - చేబ్రోలు అని పేర్లు కలవు. త్రిభువన మల్లదేవర, కుమారస్వామి ఆలయ ప్రాకారములు ఈశాన్యం గుహారసంచేసి 20 స్తంభాల ముఖమంటపం కట్టించెను. వేయి స్తంభాలతో కట్టించెను. 8 దుర్గా ప్రతిమలున్నవి. జైనులుండుటచే జయప్రోలు అని పేరు వచ్చినది. ప్రతాపరుద్రుడు ఓరుగల్లులో 10 శివాలయములు కట్టించి యిచటికి వచ్చి సహస్ర శివలింగ ప్రతిష్ఠ చేసెను. గణపతి దిగ్విజయయాత్ర చేసెను. సేనతో కొలువుదీరి ఈ గ్రామములు యిచ్చెను. 1. నారికేళపూడి 2. వేజెళ్ల 3. ఉమ్మెత్తలపూడి 4. సుద్దపల్లి 5. సోరపూడి 6. ముల్కలపూడి. అందు స్వామికి సగం కొల్లూరు - అనంతేశ్వరునికి సగం - గుమ్మపూడి - వడ్లపూడి గూడపూడి'' యని కలదు.

క్రీ. శ. 1213 నాటి శాసనము గలదు. శా. శ. 1129 నాటి దేవాలయము. శా. శ. 1157 [illegible] వారికి మామిడూరు గ్రామము ఇచ్చెను. [illegible] నుండి తెప్పించెనని [illegible] నున్నది. క్రీ. శ. 1804 రక్తాక్షిలో నూజివీడు [illegible] వెంకటాద్రి నాయుడుగారు [illegible] లో నుత్తర దిశనున్న "[illegible] వెంకటాద్రి నాయుడుగారు [illegible] ఆ విగ్రహాన్ని [illegible] దేవుట్లే – ఆ విగ్రహాన్ని [illegible] వెలుపల భూస్థానమ్ము [illegible]." (L. R. 39-P. 443)

చందోలు [illegible]. "[illegible] ప్రస్తుత నుండు అష్టకాలభైరవ [illegible] లోకి వచ్చి [illegible] జూచి చేబ్రోలులో [illegible] ప్రతిష్ఠ చేయించవలెనని [illegible] 1216 సం. లో (1806) [illegible] రాలున్నా, [illegible] రాబోతే అనేక విఘ్నములు సంభవించి [illegible] ములు జరిగినవి. కనుక [illegible] వుంచి వెళ్ళినారు" (L. R. 19-P. 446) లో [illegible].

నాయుడు చేబ్రోలులోని దేవస్థానముకు 1. [illegible] భూమి ఇచ్చెను. (L. R. 14) (L. R. 19) ని బట్టి [illegible] గట్టించి 1/4 కు. భూమి భీమేశ్వరస్వామికి 1/2 కు. భూమి వీరభద్ర స్వామికి 1/2 కు. భూమి నాగేశ్వరస్వామికి 1½ కు. భూమి. ఈ దేవాలయములయందు దేవదాసీలు, వాద్యగాండ్రు మున్నగు వారికి 5¼ కుచ్చెళ్ళ భూమి ఈనాముగా ఇచ్చెనని తెలియుచున్నది.

ఈ చేబ్రోలు గ్రామము చారిత్రక ప్రసిద్ధి గాంచినది. 9వ శతాబ్ది నాఁటి యుద్ధమల్లుని కాలమునకే యీ గ్రామము సుప్రసిద్ధి నందెను. ఇచటఁ గార్త్తికేయస్వామి వారి యాలయము గలదు. ఈ స్వామికి బెజవాడలో గుడియు, మఠమును యుద్ధమల్లుఁడు గట్టించెననియు నిచట నుండి యుత్సవ సమయమున - చేబ్రోలునుండి బెజవాడవఱకు జన సమూహము పోవుచుండెనని తెలియుచున్నది. ఇచట లభించిన క్రీ. శ. 1145 నాఁటి శాసనమును బట్టి భీమయపండు వంశమునఁ బుట్టిన దేశటి పండు పట్నుహాస్రావని నేలెనని తెలియుచున్నది.

మంగళాద్రి నృసింహమూర్త్తి గోపుర నిర్మాణము

మనదేశమునఁ జారిత్రక సత్యములుగాని కథలెన్నో వాడుకలోఁ గలవు. రామాపురములో (మునగోడు సమితి) శ్రీరాముఁడు నివసించె నఁట. (L. R. 56) సీతాదేవి ముట్లూరులో రజస్వలయై గుడ్డలాఱవేసె నన్న కథ దీనికి రజస్వాలపురమని పేరు గలదనుట (L. R. 57) భద్రాద్రి వద్ద శ్రీరాముఁడు పర్ణశాలఁగట్టి నివసించెననుట, కిష్కింధయను హంపీక్షేత్రముకడ వాలి సుగ్రీవు లుండిరనుట, పాండవులు మంగళగిరిలో నృసింహస్వామిని బ్రతిష్ఠ చేసిరనుట, మున్నగు కథ లనేకములు గలవు. ఇవి యన్నియు పుక్కిటిపురాణ గాథలని యబద్ధపుఁ బుట్టలని జనరల్ కనింగుహాము వంటివారు చెప్పిరి. చారిత్రకముగా బ్రాహ్మణుల గ్రంథ జాలమంతయుఁ బూర్త్తిగా విలువ లేనిదని మెకంజి వ్రాసెను.[164]

వేంకటాద్రి నాయఁడు మంగళాద్రిని (875 అడుగుల ఎత్తుగల కొండ) మంచి గోపురమును, ప్రాకారమంటపాదులఁ గట్టింపఁ దలఁచి తన రాష్ట్రములోని నిపుణులగు శిల్పుల రావించి వానిని దయారు

(164) G. Mackenzie - K. D. M. P-11. "The Brahminical legends are lying gabbles, a strong phrase used by Gen. Cunningham. The Brahmins' books are singularly valueless in this regard."

చేయుడని సమీప వారను [illegible] సను కొందరు కొని గోపురములు నిర్మించెను. [illegible] లోని గ్రామములనుండి రాళ్లను [illegible] పించెను. శిల్ప శాస్త్రజ్ఞులు [illegible] గోపురముల [illegible] చుట్టు ప్రాకార మంటపములు నిర్మించెను. [illegible], భక్తులు వానిని జూచి పరవశులగుచు [illegible] ముగ, మంగళాద్రి [illegible] ముగా [illegible]. [illegible] నిత్యోత్సవ, పక్షోత్సవాదులు జరుపుటకు [illegible] నిర్ణయించెను.

పని పూర్తియైన పిమ్మట గోపురము [illegible]. దీనిగూర్చి తయారుచేసిన శిల్పి [illegible]. ఒరుగును జూచిన భక్తులు దీనిని శిల్పి [illegible] చెప్ప గోపుర నిర్మాత దాని నాలుగు వైపుల [illegible] గ్రామములకేగి యచట సుప్రసిద్ధుడగు శిల్పితో నీ విషయము [illegible] చెప్ప నతడు కుశాగ్రబుద్ధి యగుటచే గ్రహించి గోపురమ్మునకు [illegible] విడిప్రదేశము లేదా యనెను. దీనిని గ్రహించి గోపుర నిర్మాతయగు మన శిల్పి శీఘ్రముగ నచ్చి గోపురమునకు దక్షిణమున నగాధంబగు కోనేరును త్రవ్వించెను. ఉత్తరమున కొరిగిన గోపురము క్రమక్రమముగా దక్షిణమునకు వంగి తిన్నగా నిలువబడెను. ఆ కోనేరు పాతాళ లోకంబున నున్నట్లున్నది. దీనిని [illegible] కోనేరనియు ప్రజలు [illegible] బిల్చు చుందురు.

ఇది జరిగిన తర్వాత స్వామి యుత్సవాదులకు నాయుడు తగిన యేర్పాట్లుచేసి మాన్యమ్ము లొసంగి యమరావతిలో నుండియే రాజ్య పాలన మొనర్చెను. మంగళాద్రిలో నీ గోపురములు నిర్మించునపుడు సపరివారముగా నాయుడచట నున్నట్లు గాన్పించును. మంగళగి గాలిగోపురమును గట్టించుటకో, మరమ్మతు చేయించుటయో నాయు

వలన జరిగెనని మెకంజి వ్రాసెను.[165] ఇలియట్ సైతము తన నివేదికలో నీ విషయ ముల్లేఖించెను.[166] అమరావతీ నగర ప్రవేశము తరువాత నిది జరుగుటచే నీ నిర్మాణము 1807 ప్రాంతమున జరిగి యుండవచ్చును. నాయఁ డొకసారి మంగళగిరి గుహను బ్రవేశించెనని యందు ఋషీశ్వరు లుండిరని వారెందులకు వచ్చితిరని యడుగఁగాఁ దమ దర్శన భాగ్యమున కేతెంచితిని. నేను గలియుగ దేవేంద్రుఁడను. ఈ పర్వతము నారాజ్యములోనిది. నాయేలుబడిలోనున్న ప్రదేశమునకు వచ్చుట కర్హత గలదని సవినయముగా మనవి చేసెనఁట. అంతట వారు స్వామిని సేవింపుఁడని వచించి తీర్థ ప్రసాదములఁ నొసంగి మఱియొక మార్గమునఁ బంపిరని యీ రహస్య మెవరికిఁ జెప్పవలదని చెప్పిరని యొక కథ గలదు.

మంగళగిరి నృసింహస్వామి పానకము త్రావుట సత్యమాయని పరీక్షించుటకు నాయఁడు తన బావమఱఁదియు, శాక్తేయోపాసకులైన యార్లగడ్డ అంకినీనితోఁ గలిసి పానకాలస్వామి కడకు వెళ్లిరఁట. కరాళ వక్త్రమునఁ దన దక్షిణహస్తము నునుచిరఁట. కొంతవఱకుఁ బోవుసరికి హస్తము నమలుచున్నట్లును విపరీతమైన బాధ కలుగుచున్నట్లుండెనఁట. అంకినీఁడుగారికి వేయి పాములు, వేయి తేళ్లు గఱచినంత బాధగా నుండెనఁట. అపుడు స్వామి వేడఁ జేయి పట్టు వీడెనఁట. రక్తమాంసములు మాత్రము లేక శల్యావశిష్టముగా నుండ వారు విస్మయాన్వితులై స్వామికి నా శరీర మాహారమైనది. నా జన్మము సార్థక మైనదని సంతోషముతో నాలయ గోపురాదులఁ గట్టించెనఁట. ఆనాఁటినుండి నాయని దక్షిణహస్త మశక్తముగా నుండెనని చల్లపల్లి ప్రభువు శ్రీరాజా

(165) G. Mackenzie – K. D. M. P–312 "He built or repaired the lofty Gopuram at Mangalagiri."

(166) Elliot's report — "He built a lofty Gopuram (or temple tower) at Mangalagiri."

యూర్లగడ్డ మల్లికార్జున ప్రసాదరావుగారు [illegible] వారట. ఇది చివరి దినములలో జరిగిన సంఘటన [illegible]. [illegible] చారిత్ర కాధారములు లభ్యములు గావు.

పొన్నూరు దేవాలయము

పొన్నూరు శ్రీ భావనారాయణ స్వామివారి దేవాలయము చారిత్రక ప్రసిద్ధి గలది. (L. R. 39) [illegible] బట్టి మొదట స్వర్ణపురమనీ, [illegible] బట్టి యీ దేవాలయ ప్రాముఖ్యము [illegible]. పొన్నూరునకు నీ నామము గల్గిన [illegible] పెక్కు గలవు. మొదటి యిక్కు ప్రాంతము. [illegible] దాన శాసనము క్రీ. శ. 1109 నాటిది. ఇది భావనారాయణస్వామి పేరిట విష్ణుదేవునకు సమర్పింపబడినది. దీని సంస్కృత నామము స్వర్ణపురి. పొన్నూరు తమిళభాషా సంప్రదాయముగా [illegible] – చోళ రాజులచే నీ నామకరణ మొనర్చబడి యుండవచ్చును.[167] శాసనము లన్నిటిలో – పొన్నూరు భావనారాయణస్వామి [illegible] పొనపూర్లై పొన్నూరై యుండవచ్చునని [illegible].

మొదట [illegible] (L. R. 39) [illegible] పతియైన నంద్యాల నారపరాజు దేవాలయమునకు [illegible]

(167) G. Mackenzie – K. D. M. "Krishna District Manual - P.204 "Kulottunga Chola's grant A. D. 1109 – It is dedicated to Vishnu under the title of Bhavanarayana Swamy and its Sanskrit name is Swarna or golden; Ponnur, being a Tamil form of the name given probably by the Chola Kings."



శ్రీ భావనారాయణస్వామివారి ఆలయము - పొన్నూరు



[illegible] - శ్రీ నారాయణస్వామివారు, [illegible]

చున్నది. కుమార ధూర్జటి రచించిన కృష్ణరాయ విజయములోను, రాయవాచకములోను, అప్పయవారి పేరున్నది. కుమార ధూర్జటి-

ఉ. నిబిగన సోమవాడను గడించిరహీంఖ్ వెలుగోటివారలా
రావెలవారు గూడుకొని రాత్రిపవల్ చతురంగసేనతో—

ఇట్లు వ్రాసెను. ఇంక నంద్యాలవారి పేరు ననేకములైన కైఫీయతులలో నున్నది. (L, R. 15) లోని గండికోట కైఫీయతు ననుసరించి నంద్యాల తిమ్మయ్య గండికోట సీమను బరిపాలించెనని తెలియుచున్నది. నంద్యాల వంశీయులు గండికోట రాజ్యాధిపతులుగా నుండిరి. గండికోటలో వీరి పక్షమున – పెమ్మసాని తిమ్మానాయఁడు గారుండి యధికారము చేయు చుండెనని (క్రీ. శ. 1551–1585) సదాశివరాయని కాలములో (1646) తిమ్మానాయని మనుమని కాలములోఁ గోట నిర్మింపఁబడెనని స్థానికము లైన కైఫీయతులు తెల్పుచున్నవి.[168] పింగళి సూరన నంద్యాల కృష్ణ భూపతియను తాతయగు నారసరాజును బేర్కొనెను. కాని యీ నారస రాజు ప్రసన్నాద్రి దేవాలయ నిర్మాత కాఁడు. కర్నూలు జిల్లాలోని మారుపసీమ, నంద్యాల సీమల నీ నంద్యాల వంశజు లేలినట్లు తెలియుటచే – ఆనుసీడే మారుపసీమ యైనట్లు నిర్ధారించుకొన వచ్చునని పూర్వపు ధర్మకర్తగారైన రాజా శ్రీ వాసిరెడ్డి హరిహరప్రసాదు బహద్దూరు వారు వ్రాసినది సత్యముగానే కాన్పించును. మొత్తముమీఁద నంద్యాల నారసరాజను నారు సీమాధిపతి యాలయ నిర్మాణమును గావించెనని తెలియును. కాని యీయన కాలము తెలియకున్నది.

కాశీభట్టను బ్రహ్మయ్యకును సంతానములేదని, యాతని సోదరి కుమారుఁడగు సంజూరి గోవిందయ్యయని కాశీవిశ్వనాథుని కడ దసదుఁ గూఁతురు గలిగిన మీసల్లుసకీయ వాగ్దాన మొనర్చెనని తరువాత నీయ నందున భావనారాయణస్వామి సాన్నిధ్యమునకు వచ్చెనను కథ గలదని మోకంటి వ్రాసెను. కైఫీయతులో నిట్లే యున్నది. దీనిని శాసనములపై

(168) L. R.XI P. 8.

నిక్కించిరి. విప్రవినోదుల [illegible] భావనారాయణస్వామికి 'శాస్త్రగమైన శ్రీ భావనారాయణస్వామి' — [illegible]. అప్పికట్ల శ్రీభావనారాయణ [illegible] — [illegible] పొన్నూరు, పొన్నూరు భావనారాయణ. [illegible] స్వామి, అప్పికట్ల [illegible]. [illegible] చరిత్రలో [illegible] సంబంధము [illegible]. [illegible] భావ నారాయణస్వామి [illegible]. ఈ [illegible] చిన సమస్త 18 [illegible] 1/2 [illegible] క్రీ. శ. 1750లో [illegible] యున్నవి. కాని వేంకటాద్రి నాయునికి బాపట్ల [illegible] — [illegible] దేవాలయములతో సంబంధము గాన్పించదు. [illegible] దేవాలయము [illegible] గాన్పించుచున్నది. గంగైకొండ చోళ దేవుడు [illegible] రాజరాజ నరేంద్రుని [illegible]. [illegible] చిన కుళోత్తుంగ చోళదేవుడు. [illegible] రాజ్యమంతయు [illegible]. [illegible] క్రీ. శ. 1070 నుండి 1119 వరకు పాలించెను. [illegible] బాపట్ల [illegible] 1068 నుండి [illegible]. [illegible] దేవాలయములో గల్గిన శిలాశాసనములు [illegible].

పొన్నూరు భావనారాయణ స్వామి [illegible] శిలాశాసనము లున్నవి. [illegible] దేవాలయము [illegible] ద్వార ముందున్న స్తంభ శిలా శాసనము. [illegible] శ. 1041 (క్రీ. శ. 1119 వికారి) నాటిది. శ్రీ కుళోత్తుంగ చోళదేవ మహా రాజుల శాసనమై యున్నది. ఈ శాసనములో [illegible], అర్చన భోగములకు, స్థానికులకు, అంగ రంగ భోగ [illegible] గ్రామములు — పొరటూరు (పొరనూరు) కొండముది, [illegible], [illegible] పాడు, ములుకుదురు, గ్రామాదు [illegible]



బ్రహ్మ సరోవర తీరమున శిలా శాసనము - పొన్నూరు



శిలా శాసనము - వేల్పూరు

ఉత్సవిగ్రహములు :-

శ్రీ భావనారాయణస్వామివారి ఆలయం, పొన్నూరు.

దేవాలయ స్తంభముపై శాసనము - పొన్నూరు

చేసినారని ఆచంద్రార్కస్థాయిగా నొసంగిరని యున్నది. ఇందలి పౌర టూరు పొన్నూరని మన్నూరు మన్నవయని చెప్పవచ్చును. బొడలపాడు బోడిపాలెమని శ్రీ హరిహరప్రసాదు దొరవారు తెలిపిరి. అది సరికాదు. "బొడలు" అను జైనుని నామముతో బొడలపాడని వచ్చియుండును ఇదియే బోడపాడయినదని మెకంజి కైఫీయతులో నున్నది. కనుక నిందలి బొడలపాడే బోడపాడనుట స్పష్టము.

♦కుళోత్తుంగుని పిమ్మట గోడ గోపాలదాసుల శాసనము ముఖ్యమైనది. "శా.శ. 1192 యువ చైత్ర శు 15 గురువారము (1270 A. D.) భావనారాయణ దేవరకు శాస్త్రార్థమైన వైశాఖ తిరునాళ్లకున్ను విశేష తిరు ఆభరణాలకున్ను గోడ నారాయణదాసు తమ్ములు - ఎనమదల బలంజగత నారాయణ దాసులవారి తమ్ముడు గోడ గోపాలదాసులు గనెకపాటిలో ఆయూరి విశేష విద్వన్మహాజనులచేతను కాలోచిత మూల్యము పుట్టి విలిచికొని తమ తల్లిదండ్రులకు పుణ్యముగాను ధార వోసి ఆచంద్రార్కముగా ఇచ్చిరి. ఇందులోపలను వాపి పీరు మఠమున క్షేత్రాలు కు ౦౹౺ (3/4) పీరునేల కు ౨ (2) ఈ పుణ్యకాలమందు విలిచి ధారవోసి యిచ్చిన క్షేత్రాలు వంకాయలపాటను కాలోచిత మూల్యముపెట్టి విలిచి యిచ్చినవి. పేర్లు - ఖండీలు వున్నవి. పరిచేత చేతరాజు వంకాయలపాటి పొలమునందు శ్రీ భావదేవరకు తమ తలిదండ్రులకు పుణ్యముగాను ఇచ్చినది. ఖం-౧-(1) గోపాలదాసులు శ్రీ పొరనూరి పొలములో కాలోచిత మూల్యము లిచ్చికొని తమ తలిదండ్రులకు పుణ్యముగాను ధారవోసెను." అని యున్నది.

దీనితర్వాత "శా. శ. 1315 శ్రీముఖ వైశాఖ శుద్ధ 5 గురువారము (1393 - A. D.) లక్కనపల్లి భావన తమ్ముడు అయిన ఇంగరి కొమ్మమూరివారు శ్రీ భావనూరు భావనారాయణ పెరుమాళ్లకు - తమ తండ్రులు పుణ్యముగాను ధారవోసి యిచ్చినది. కొమ్మమూరి ఉత్తర

♦ఈ శాసనము శయన మందిరమునకానుకొని దక్షిణ దిశనున్నది.

భాగాన [illegible] [illegible] [illegible]
[illegible] ౧౧ [illegible] [illegible] [illegible] 3-3"
తరువాత – "శా. శ. 1338 (1416 A. D) [illegible]
నాయుడు [illegible] [illegible] 5 [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible]
లను శ్రీ [illegible] [illegible]
గారు సమర్పించిరి" అని యున్నది.

తరువాత [illegible] "శా. శ.
1437 [illegible] 12 [illegible]
A great error, [illegible]
[illegible] – [illegible]
[illegible] [illegible]
గారు [illegible] [illegible]
శ్రీ [illegible] [illegible]
నారాయణ దేవునికి సమర్పించిరి" అని యున్నది. [illegible]
శాసనము – "శా. శ. 1477 [illegible]. (1555 A. D) [illegible]
రాజయ్య [illegible] 10 [illegible] – [illegible]
శా. శ. 1535 (A. D. 1613) [illegible]
ముత్యాలరాజయ్య [illegible]" అని [illegible].
సంగరాపురాడు [illegible] "[illegible] [illegible]
రాజు" అని కలదు. [illegible] "[illegible]
గుంటుపల్లి ముత్తరాజు" అని కలదు. [illegible]
మల్కిభరాముడు [illegible] (1550-1580) [illegible].
కాని శా. శ. 1585 (A. D. 1619) [illegible] [illegible]. [illegible]

మూలవిరాట్ - శ్రీ భావనారాయణస్వామివారు, పొన్నూరు.

శ్రీ కాశీ విశ్వనాధస్వామివారు, పొన్నూరు.

శ్రీ ఆంజనేయస్వామి వారు
పొన్నూరు



శ్రీ భావనారాయణస్వామి దేవాలయ
దక్షిణకుడ్య శిల్పము - పొన్నూరు



ధ్వజ స్తంభము
శ్రీ భావనారాయణస్వామివారు - పొన్నూరు

శ్రీ వినాయకస్వామి - పొన్నూరు



([illegible]) [illegible] - [illegible]

నందీశ్వరుడు - [illegible]

క్రీ. శ. 1555 లో గుంటుపల్లి ముత్తరాజయ్య నౌకరీ చేయుట కీనాముల నిచ్చుట సత్యముగాఁ గాన్పించుచున్నది.

తరువాత రాజాగారు జమీందారులు శ్రీ మాణిక్యారావు జగ్గన్నారావుగారు ప్రాకారాదులఁ గట్టించిరి. "శా. శ. 1694 నందన (క్రీ. శ. 1772) లో స్వామివారి నిత్య నైవేద్య దీపారాధన నిత్యోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవములు జరుగఁ గలందులకు - పోన్నూరులో 72 మూరపగ్గాన కుచ్చెల కు 64 కుంటల ప్రాప్తిని కు 12½ భూమి ఖండ్రిక పూర్వ నిర్ణయప్రకారము స్వయందాన ధారాపూర్వకముగా సర్పణచేసి ప్రతి సంవత్సరము ధ్వజారోహణాది కళ్యాణ మహోత్సవములు - పూర్ణోత్సవ, నవరాత్రోత్సవ, జయంత్యుత్సవములు జరుపఁ గలందులకు - పోన్నూరు సముతు గ్రామాదుల "యయివేజులలో 250 వరహాలు నిర్ణయముచేసి యీ రీతిగాఁ జాలదినములు జరిపించిరి." వీరి తర్వాత రాజా భావయ్య మాణిక్యారాయనింగారు తండ్రి గారు జరిపిన వానాన్నాసలు చెడకుండ జరుపుచున్నారు. రక్తాక్షి సంవత్సరమున (1804) మాణిక్యారావుగారి నుండి - కుల - వైదికములవలన రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయఁడుగారు సర్వాధికారముగా "మాతలి" వ్రాయించుకొనిరి.

దేవతలు :

1. గర్భగుడి- శ్రీ భావనారాయణ స్వామివారు.
2. ఉత్తరమున- రంగనాయకుల విగ్రహముతీసి 1810 లో చేబ్రోలు చేర్చిరి.
3. నైఋతిమూల- రాజ్యలక్ష్మి దేవాలయము.
4. ద్వారముల ఆగ్నేయమున-గూని గోవిందు దంపతుల విగ్రహములు.
5. పశ్చిమమున-త్రిముఖ బ్రహ్మవిగ్రహమును వేంకటాద్రి నాయఁడు ఉత్తర ద్వారమునను వెలుపల భూస్థాపన మొనర్చెను. ఆలయ మున్నది. విగ్రహము లేదు.

6. ఈశాన్యమున – కాశీవిశ్వనాథాలయము.

7. తూర్పు– గాలిగోపుర ద్వారమును గలదు దాని గోపురము. వెనుక ఆంజనేయస్వామి.

8. విఘ్నేశ్వరు లున్నారు.

9. బ్రహ్మగుండము. చిన్నగా నున్నదానిని మాణిక్యారావుగారు విస్తరింపజేసి కోనేరుగా కట్టించిరి.

వాసిరెడ్డి వేంకటాద్రి నాయనిగారికి చెందిన గ్రామముల విషయమైనదో కైఫీయతులు కొన్ని తెల్పుచున్నవి. ఉదాహరణకు క్రింది విషయము పట్టి "రాజా భావన్న మాణిక్యారావు శ 1201 (క్రీ. శ. 1792)లో అర్ధ తొండపాను గురించి పొన్నూరు పర్గణా 22 గ్రామముల వాసిరెడ్డివారికి ఖరీదుక్రింద యిచ్చిరి.[169] అని తెలియుచున్నది. కాని యిది కాలము సరికాదు. పులిపాక గ్రామపు కట్లూరు కైఫీయతును బట్టి భావన్న మాణిక్యారావు శ 1213 ప్రజోత్పత్తి సంవత్సరమున (1813) పొన్నూరు తాలూకా 20 గ్రామములను వేంకటాద్రి నాయని గారికి విక్రయమున కిచ్చినట్లు నాటినుండి నాయని వారికి అధికారము కల్గియుండెను.[170] శ 1214లో పొన్నూరు మాగాణి 22 గ్రామములను వాసిరెడ్డివారు కొనిరని (1804 A. D.) మాదిపాడు కైఫీయతు తెల్పుచున్నది. తాకట్టు పెట్టినారని వంగిపురము కైఫీయతు తెల్పుచున్నది.[171] వీనిని బట్టి చూడగా జమీందారగు భావన్న మాణిక్యారావుకడ నాయుడు పొన్నూరు పర్గణా 22 గ్రామములు క్రీ. శ. 1804లో విక్రయించుకొన్నట్లు స్పష్టమగుచున్నది. L. R. 39 లోని పొన్నూరు కైఫీయతును బట్టి పులిగడ్డ మల్లయ్య చేత – ప్రతిమా

(169) L. R. II – P. 474

(170) L. R. V – కట్లూరు కైఫీయతు

(171) L. R. III – వంగిపురము కైఫీయతు

ముఖ్య దేవాలయ నిర్మాణము

దూత నామ సంవత్సర పుష్యశుద్ధ 13సోమవారము (క్రీ.శ.8-1-1811)న వ్రాసినట్లు తేలుచున్నది-నిరుటి సంవత్సరమనుటచేత 1810లో నీ దేవాలయము బాగుచేసినట్లు గాన్పించుచున్నది.

చాలకాలమునుండి వేంకటాద్రినాయనిగారికి -పొన్నూరు దేవాలయముమీఁదఁ జూపు పడెనఁట. సమయము కనిపెట్టి డబ్బు కక్కుర్తిగానున్నపుడు మాణిక్యారావుగారికి ధనమిచ్చి విక్రయించుకొనెనఁట.

ఇతర దేవాలయముల నిర్మాణము

పూర్వము [illegible] 44 [illegible] చేసినట్లు [illegible] 36 [illegible] తెల్పుచున్నవి. [illegible] లోనగు [illegible] దేవాలయములు [illegible] గొన్నిగలవని [illegible]. 1752 మొదలు 1758 [illegible] ఖాను [illegible], నప్పుడు ఫ్రెంచివారు [illegible] దేవాలయ ములు విప్పించి [illegible] క్రైస్తవ మతము, [illegible] జేసిరని, [illegible] శ్రీ [illegible] నిలువ [illegible] దేవా లయములో – [illegible] బుల్ కంపెనీవాడు" [illegible].

ఫ్రెంచివారి పాలనాసమయమున ముస్లిములు, ఫ్రెంచివారు కలిసి హిందూ దేవాలయముల [illegible] లలో నున్నది. నిజాము – ఉల్ ముల్కు [illegible] రాజ్యమును ఫ్రెంచివారి కిచ్చియుండెనని వారు దేవాలయము [illegible] దాయముల కుప్రచారముల గల్గించిరని [illegible] తెల్పుచున్నవి. వరదరాజస్వామివారి దేవాలయమును విప్పించి [illegible]

"ముషేవిస్సేను" అను ద్వార యీ గ్రామమునకువచ్చి పరభాగమందు మేడఁ గట్టించుకొని 1167 ఫజలీనఋ కేడేండ్లు ప్రభుత్వముచేసి మరణించి రని – ఓలేటిగ్రామ కైఫీయతు తెల్పుచున్నది. ఈ ప్రకార మనేక దేవాలయములు ధూప దీప నైవేద్యాదులు లేక జీర్ణస్థితిలో నుండ నాయఁడు వానిని మరమ్మతు చేయించి పెక్కు–చోట్ల సర్పకుల నుంచి వారి కీనాముల నొసంగెను. ఈ దిగువ నీయఁబడిన దేవాలయములు నాయని యీనాము లందినవి.

1. అల్లూరు (L. R. 39) :– "ఫ 1212 క్రీ. శ. 1802 లో – కుంపిణీ వారు వేలం వేసినందున రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు బహాద్దూర్ మన్నె సుల్తానుగారు కొని ఖాజీపాలెం గ్రామములో వారు శివాలయము కట్టిస్తే నిత్య నైవేద్య దీపారాధనలు జరుగ గలందులకు కుచ్చెళ్లు కుంట్యం పల్లంమెరక యీనాముగాయిచ్చినారు. సదరహీ ఫజలీ మొదలుకొని ఫజలీ 1220 వఋకు 9 సంవత్సరములు అధికారము చేస్తూ సదరహీ మాన్యాలు జరిపిస్తూ యున్నారు."

2. ఎంద్రాయి :– మొదట హంద్రి కాకోనప్ప కుమాళ్లు అప్పాళ్లు అనంతప్ప శివాలయము కట్టించి ఆంజనేయులవారి ఆలయము కట్టించి ప్రతిష్ఠ చేయించినారు. ఆ శివాలయము తదనంతరము అంతరువుపడి లింగము భిన్నమై పోయినందున యీస్థలం పూర్వమున హంద్రికవారు ప్రతిష్ఠచేసిన స్థలమని రాజా వేంకటాద్రి నాయుడుగారు తిరిగి దేవళము కట్టించి ఆనందనామ సం. లో (క్రీ. శ. 1794) లింగాన్ని తెప్పించి ప్రతిష్ఠచేయించి ఏకాంబరేశ్వరుడని ప్రతిష్ఠ చేయించినారు."

3. లాం :– వేంకటాద్రి నాయఁడు బంగారము కొఱకు మూఁడు చోట్లను త్రవ్వించెనని వెనుక చెప్పితిని.

4. రేపల్లె :– రంగనాయకులు విగ్రహము గైకొనిపోయి చేబ్రోలులో నుంచిరి. త్రిముఖ బ్రహ్మదేవుని నుత్తర ద్వారమునకు వెలుపల భూస్థాపితము చేయించిరి.

5. చందపోలు :— "రాజా వేంకటాద్రి నాయుడుగారు [illegible] ప్రతిష్ఠిత మహాలింగమును కాశీ నుండి [illegible] నాయుడుగారు ప్రతిష్ఠ చేయించినారని శిలాశాసనము శ. 1216 (క్రీ. శ. 1806) లో స్పష్ట మగుచున్నది, [illegible] అనేక విఘ్నములు సంభవించి [illegible] జరిగి నవి కనుక [illegible] లింగమును [illegible] చేయించినారు."

6. చింతపల్లి (L. R. 39) :— "[illegible] కుమారుడైన వేంకటాద్రి నాయుడుగారు [illegible] తననాము చేసికొని మన్నెసుల్తాను, [illegible] సంపాదించి యీగ్రామానికి [illegible] ముగ పంట చెరువు త్రవ్వించి బ్రాహ్మణులకు యినాములు యిచ్చినారు.

కుచ్చెళ్లు ౧ — గాడి రామస్వామి [illegible] శాస్త్రి క్రీ. శ. 1785 శా. శ. 1707

కుచ్చెళ్లు ¼ — 1795 అమ్మాళమ్మ [illegible] శా. శ. 1717

కుచ్చెళ్లు 1 — అమ్మాళమ్మ శేషాద్రి నాయుడు [illegible] క్రీ.శ. 1786 శా. శ. 1708

కుచ్చెళ్లు 1 — 1793సం. ఉప్పాడ [illegible] భట్లు శా. శ. 1715 (కాళహస్తి వారి)

7. తాళ్లూరు :— [172]"చింతపల్లి సర్వాధికారులు. తదుపరి రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు 35సంవత్సరాలు ప్రభుత్వము చేసినారు. ఈ గ్రామ మధ్య మందు గోపాలస్వామి దేవాలయమున్నది. [illegible] ఆనంద సంవత్సరమందు 1794 – రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు జీర్ణోద్ధారం చేసినారు. ఈ దేవస్థానం ఎదురుగా [illegible] ఉన్నది. దీనికి ఉత్తరము శివాలయము ఉన్నది. [illegible] సౌమ్య నామ సం. క్రీ. శ. 1789 .... శాసనం [illegible]" దీనిని

(172) L. R. 56

నైతము నాయఁడు భాగుచేయించి యుండవచ్చును. (L. R. 3), 59 – 60 సంపుటములనుబట్టి యిచట మల్లేశ్వరస్వామికి $\frac{1}{2}$ కుచ్చెలీనా మిచ్చెనని తెలియుచున్నది. ఇందులోని వేణుగోపాల దేవాలయమున కఱ కుచ్చె లీనామిచ్చెనని రొంపిచర్ల సీతారాములను వైఖానసునర్చకునిగా నియమించిరని తెలియుచున్నది. (L. R, 3) సం. తాళ్లూరును గూర్చి యిట్లు తెల్పుచున్నది. "రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు ప్రభుత్వం చేసేటప్పుడు తాళ్లూరు బుచ్చిరాజు గ్రామాని కుత్తరభాగములో సౌమ్య సంవత్సరములో శివాలయము కట్టించి మల్లేశ్వరస్వామి పేర లింగమూర్తి ప్రతిష్ఠచేసి శ్రీ వీరభద్రస్వామి ప్రతిష్ఠ చేసిరి. ముండ్లపూడి జులుపాలుడనే పూజారి వెలనాటి బ్రాహ్మణులను నియమించినారు. కనుక ఈదేవుల నిత్యనైవేద్య దీపారాధనల జరుగ గలందులకు వేంకటాద్రినాయనిగారు కుచ్చెళ్లు ౦ ౪౦ పొలము మాన్యము యిప్పించి మఱిన్ని ఆనందనామ సం. లో గ్రామ మధ్యమందు పూర్వోకమైన విష్ణు స్థలము ఖిలపడి బహు దినాలనుంచి అర్చనాదులులేక విగ్రహములున్ను లేకపోయె. గనుక సదరహీ సం. లో శ్రీ వేణుగోపాలస్వామిని ప్రతిష్ఠ చేయించి యీ స్వామివారిని పూజించటానికి రొంపిచర్ల సీతారాముడనే విఖనసుణ్ణి నిర్ణయించి యీ స్వామివారి నిత్య నైవేద్య దీపారాధనలకు కుచ్చెళ్లు ౦౪౦ మాన్యం యిప్పించి యిదివరకు ప్రభుత్వము చేస్తూయున్నారు. (L. R. 60) సంపుటమును బట్టి సౌమ్య సం. లో తాళ్లూరి బుచ్చిరాజు ఉత్తరమున శివాలయము కట్టించి మల్లేశ్వరస్వామిని ప్రతిష్ఠ చేసిరి" అని తెలియుచున్నది.

8. బాలేముఖు :— ఇది మునుగోడు సముతులోనిది. ఇందలి వీరభద్రాలయమునకు – అఱకుచ్చె లీనా మిచ్చిరని (L. R. 60) సంపుటమువలనఁ దెలియుచున్నది. ఇందలి యాంజనేయాలయమునకు 1. కుచ్చె లీనా మిచ్చిరి. ఆంజనేయ స్థలమున్నదని యీశాన్యమూల దీనిని 30 సం. క్రిందట ముత్తారెడ్డియను సంసారి ప్రతిష్ఠ చేయించినాఁడని నైవేద్య దీపారాధనలకు అ. కు. మాన్యము రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయఁడుగా

రిచ్చినారని దీనికి సన్నదున్నదని తెలియుచున్నది.[173] ఇప్పన్న ప్రభుత్వములో నగ్రహారముగా నున్నది కొండవీన్న స్వస్తిహాగా ప్రాంతమ 50 వరహాల కిచ్చిరి. ఈ స్థలమున భరతలో గుడి యున్న గ్రామము గలదు. ఇచట వేంకటాద్రి నాయుడు దేవుడు చేసినట్టు తెలియుచున్నది.

9. తిమ్మభూపాల పట్టణము :— (నూజివీడు సమీపమున) ఇష్టిండియా కంపెనీ వారు ఫజలీ 1167 ఇనాము ఇచ్చి (Andrews Scott Cakes) దొరగారు వారి యధికారము జరిగినది. ఈ గ్రామమునకు శిస్తు కాలము క్రీ.శ. ఫజలీ. 1112—లో సర్వమాన్యముగా దానము చేసిరి. రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడుగారు సీమలో గ్రామములు ... ప్రాంతములు స్వస్థాన్యాలు పూర్వమర్యాద ప్రకారము జరిగినందున 1225 ఫజలీ వరకు అనుభవము చేసి చనిపోయిన పిమ్మట ఫజలీ 1226 సంవత్సరము — ఇష్టిండియా కంపెనీ వారు అమానీ మన్నించినారు — జప్తుము కొనసాగుచున్నారు.

10. కోపల్లె:— (చేబ్రోలు సమీపమున) వేంకటాద్రినాయుడు పింగళ నామ సం. లో 1797 శ్రోత్రియులకు జోస్యుల అన్నమాచార్యుల కగ్రహార ముగా నిచ్చిరి. ఫజలీ 1223 — లో (1813) అన్నమాచార్యులు చని పోయినందున తిరిగి శేరీన దాఖలు చేసికొన్నారు.

11. మల్లాది అగ్రహారము :— నాయుడు పమారావనిలో దానస్తుర్యమ మహాదాన యజ్ఞ మహోత్సవ కాలమందాచార్య దక్షిణగా నమరేశ్వ రుని సన్నిధానమున ధారాపూర్వకముగా సర్వాగ్రహారముగా — కలు గంటి సుబ్రహ్మణ్యేశ్వర సోమయాజులవారి కిచ్చినారు. కనుక నిది యగ్రహారముగా జరుగుచున్నది. మల్లేశ్వర స్వామి శివాలయము గట్టించి కుచ్చెలు మాన్య మిప్పించినారు. పూజోత్సవములు యథార్థముగా జరుగుచున్నవి. 17-11-1817.

(173) L. R. 60 — P. 554.

12. హుస్సేను నగరము:— (మునుగోడు సమితి) దీనికిఁ బశ్చిమమున నాంజనేయుని స్థలమున్నది. దీనికిఁ ఖాతిక మాన్యము వేంకటాద్రి నాయఁడుగా రిచ్చిరి. నాఁటినుండి జరుగుచున్నది.

13. అత్తలూరు:— దీనికి నుత్తర ప్రదేశమున సోమేశ్వరస్వామి కలఁడు. ఈ స్థలము పూర్వము రెడ్ల ప్రభుత్వమునఁ బ్రతిష్ఠ జరిగినది. కొంత కాలమున కంతరువు పడిపోయినది. 20 సం. క్రిందట నాయఁడు ప్రతిష్ఠ చేయించి దీనికి 6 కుచ్చెళ్ళ మాన్య మిచ్చిరి. దీనికి సనదున్నది. ఈ గ్రామమునకు నుత్తర దిక్కుగా జైనపాడు గలదు.

14. తుర్లపాడు:— (నాదెండ్ల సమితి) (L. R. 3) సంపుటము 60 – లో నున్నది. 'పరాసువారు' రాజ్యంచేసే కాలంలో ఫ. 1161 (1751) వరకు అర్చనాదులు జరుగక ఖిలము అయినది. తిరిగి ఫ. 1205 (1796)లో గ్రామస్థులు దేవాలయం మరమ్మతు చేయించి శ్రీ పాండులింగేశ్వర స్వామికి, శ్రీ చెన్నకేశ్వర స్వామికి పునఃప్రతిష్ఠలు చేసినారు. కనుక యీ స్వామివార్లయొక్క నిత్యనైవేద్య దీపారాధనలు జరుగగలందు లకు నాయుడుగారు చేసిన భూస్వాస్థ్యం 1 కు. పాండులింగేశ్వరస్వామికి-కు 1–కి శ్రీ చెన్నకేశ్వర స్వామివారికి, 2 కుచ్చెళ్లు పూర్వపు స్వాస్థ్య ములు పునరుద్ధోరంగా యిప్పించి యిదివరకు జరిగిస్తూ వున్నారు.

15. అన్నవరము:— సర్కారు ముర్తుజాం నగరు (L. R. 36) 60లలో నీ కైఫీయతున్నది. (P. 68) నిజామల్లీ దీనిఁ గుంపిణీ పరమొనర్చెను. మూఁడేండ్లతరువాత నాయఁడు ఖుద్దున మామలియ్యతులు చేసికొను చున్నారు. – వేణుగోపాలస్వామియాలయములోఁ గొన్ని సంవత్సరములు పూజాదికములు జరుగకయుండెను. ఫ. 1203లో (1794) నాయఁడు జీర్ణోద్ధారముచేసి సదరహీ ఫసలీ ఆనంద సం. వైశాఖ శు ౧౧పునఃప్రతిష్ఠ చేసి యీస్వామిని బూజించుటకుఁ బూర్వోత్తరపు టర్చకులైన రత్నాకరము పాపాచార్యులుగారిని నిర్ణయించి నిత్యనైవేద్య దీపా రాధనలు జరుగఁ గలందులకుఁ – కుచ్చు ($\frac{3}{4}$) భూమి సీనాముగా నిప్పించిరి.

16. తక్కెళ్లపాడు:— (అగ్రహార గ్రామ, L. R. 56, 60) నాయుడు ప్రభుత్వమునకు వచ్చి [illegible] (1794) [illegible] మునకు పూర్వోక్తమైన [illegible] శ్రీ [illegible] స్వామి లింగమూర్తిని [illegible] లకు – [illegible] (1/4 [illegible]) [illegible].

17. పొల్లవరము:— (L. R. 56, 60) అగ్రహార గ్రామ – పూర్వము శ్రీ [illegible] ప్రతిష్ఠ చేసిన [illegible] నిత్య నైవేద్యాదుల [illegible]. [illegible] ముందుగా గట్టించినది [illegible] 1/4 కుచ్చెళ్ల మాన్య [illegible] (L. R. 60) [illegible] యును. నాయుడు [illegible].

18. పొడుపుపాడు:— అగ్రహార [illegible] (L. R. 56, 60) [illegible] వెలిగించుచున్నటు. [illegible] ప్రతిష్ఠ [illegible] చేసి [illegible] నైవేద్యముకు [illegible] 1/2 కు. నిత్య దీపారాధనలు, [illegible] జరుగుచున్నారు.

19. మాచిపూడి:— (L. R. 5) నాయుడుగారు [illegible] 1225 (1815) [illegible] ప్రభుత్వము చేసెను. రామలింగస్వామి కొరకు [illegible] కుచ్చెళ్లు, గోపాల స్వామి కొరకు కుచ్చెళ్లు వెరసి 2 కుచ్చెళ్ల [illegible] సర్వమాన్యముగా నిచ్చిరి. పసుమర్తి వెంకయ్య రామలింగస్వామికి, [illegible] చార్యులు గోపాలస్వామి కర్చకులుగా [illegible].

20. [illegible]:— (L. R. 5) నాయుడుగారు వచ్చి [illegible] జీర్ణోద్ధారణము కావించి లక్ష్మీనారాయణ [illegible] చేయుచున్నది. ఈ దేవునికి నిత్య నైవేద్య దీపారాధనలకు వేంకటాద్రి నాయుడుగారు 6 కుచ్చెళ్ల మాన్యమిచ్చిరి. తదారభ్య జరుగుచున్నది.

21. నారాకోడూరు:— చేబ్రోలు సమితి - ఆలయము జీర్ణముకాఁగా గరణము కోడూరు నరసరాజు పునరుద్ధరించి, ప్రతిష్ఠ చేసెనని యున్నది. ఈ దేవునికి నిత్య నైవేద్యాదులకు $1\frac{1}{4}$ కుచ్చెళ్ల భూమిని వేంకటాద్రి నాయఁడుగా రొసఁగిరి. సంవత్సరోత్సవములు జరిగించుట కేర్పాటు చేసిరి.

22. బుట్టిపాలెము:— (కూచిపూడి సమితి) శోభకృత్తు (1783) సం.లో వేంకటాద్రి నాయఁడు పట్టాభిషిక్తుఁ డాయెను. త్రిపురారి శేషంభొట్లకు 6 కుచ్చెళ్ల మాన్య మిచ్చిరి.

23. రవెవరము:— గజపతి 44 గ్రామముల నగ్రహారముగా నిచ్చెను. నాయఁడు ప్రభుత్వమున దేవుళ్లకు $2\frac{1}{2}$ కుచ్చెళ్ల భూమి నీనా మిచ్చెను.

24. వేమూరు:— బుచ్చయ్య కుమారుఁడగు వేంకటాద్రినాయఁడు గ్రామ పౌరోహితులగు - ఓరుగంటి ముత్తంభొట్లుగారి కీనాము 1/2 కుచ్చెలు, శేషావధానులుగారికి 1/2 కు., గొల్లపూడి విజయరామునికి $\frac{1}{4}$ కుచ్చెళ్లు, వెరసి $1\frac{1}{4}$ కుచ్చెలు ఒకటికి - 10 వరహాలు వేడిగ నిర్ణయించి పుచ్చుకొంటున్న ఈ ప్రకారము ఫజలీ 1193-1221 వఱకు ప్రభుత్వము—

25. కొప్పఱ్ఱు:— (నాదెండ్ల సమితి) వేంకటాద్రి నాయఁడుగారు 1192 ఫజలీలోఁ బ్రభుత్వమునకు వచ్చి పై వ్రాసిన కమ్మవారికి రామన్నగారు నిర్ణయించిన వసతులు మూఁడు సంవత్సరములు జరిగించి తదనంతరము జరిగింపలేదు. ఫ. 1205లోఁ జిన వెలూరి ముఠాగ్రామాదులకుఁ దమ పక్షపు వ్యవహారస్థుఁడైన కొలిపాక బ్రహ్మాజీ పరముగా మజుకూరులో నుండు మల్లేశ్వరస్వామికిఁ బునఃప్రతిష్ఠ గావించి యీ దేవుని నిత్య నైవేద్య దీపారాధనలకు— కు ౧ భూమిని మాన్యముగా నిచ్చిరి. మఱియు గోపాలస్వామిని బునఃప్రతిష్ఠ గావించి నిత్య నైవేద్య దీపారాధనలకు 1 కుచ్చెలు భూమి నిప్పించి ప్రభుత్వము చేయుచుండ ఫ 1218 లో గోపాలస్వామివారికి మీఁదు వ్రాసినట్లు మేదరమెట్ల గోపన్నగారు గోపాలస్వామి యాలయము శిథిలీకృతముకాఁగా విప్పించి తిరిగి కట్టించి

స్వామివారిని ప్రతిష్ఠ గావించిరి. 1221 ఫసలీనుండి వేంకటాద్రి నాయుడుగారు ప్రభుత్వము చేయుచుండిరి. 28–2–1812.

26. పసలువాద:— L. R. 14) [illegible] నవాబుగారికి వచ్చినది. పిమ్మట నాయుడు వచ్చి క్రీ. శ. 1793 [illegible] నాడు సం. పూర్వ [illegible] మాన్యము [illegible] చేయుంచి [illegible] (1/2) ఈనామిప్పించిరి.

27. దాపులూరు:— కాంచిపూడి సమీపి — క్రీ. శ. 1712సంవత్సరంలో వాసిరెడ్డి పద్మనాభుని [illegible] వచ్చునని కోరుకొనిరని, వేంకటాద్రి నాయుడు 1784లో వచ్చి క్రీ. శ. 1803లో — [illegible] 1 పుట్టిలు మాన్యమిప్పించి [illegible] ఫసలీ నుండి క్రీ. శ. 1812 వరకు ప్రభుత్వము చేయుచుండిరని కలదు.

28. పెరవలి:—(కాంచిపూడి సమీపి) [illegible] వాస్తవ్యులు గ్రామ మధ్యమునుండిన [illegible] మొనర్చెను. దాని సం. ప్రతిష్ఠ చేయించి [illegible] పుట్టిలు భూమి మాన్య మిప్పించి నాయుడు 1221ఫ. వరకు ప్రభుత్వ [illegible] టచే నాయుడే 1 పుట్టిలు భూమి నిచ్చినట్లు తెలుచున్నది.

29. ఆముదాలపల్లి:— ([illegible] – [illegible] సమీపి) [illegible] చక్రవర్తి గ్రామము – [illegible] ([illegible]) [illegible] స్వామిని ప్రతిష్ఠ చేసెను. 1212 ఫ. లోనూ వేంకటాద్రి నాయుడు గారి 1221ఫ. వరకు ప్రభుత్వము చేయుచు శ్రీ స్వామివారికి [illegible] అమావాస్య దినములలో జరుగు ప్రాప్తిని స్వాధీనము చేసికొనుచున్నారు.

30. చేతవోలు:— (L. R. 12) కరణాలకు శ్రీ [illegible] వేంకటాద్రి నాయునిగారి పంపము – 1209 ఫసలీలో (క్రీ. శ. 1799) కస్పామజకూరులో జగ్గన్నగారిపేట శ్రీ రంగనాయకుల స్వామివారికి 1పుట్టిలు పొలము మాన్యము నిలవిప్పించిరి. పొలము విడదీయించి

హద్దు పెట్టించి పత్రిక వ్రాయించి యిప్పించిరి. సిద్ధార్థి కార్తీక బహుళ 12 భానువారము (క్రీ. శ. 1799) ఇట్లని 1209 ఫ (1799) జగ్గన్నగారి పేట శ్రీ రంగనాయకస్వామికి, శ్రీ చంద్రమౌళీశ్వర స్వామికిన్ని 1 కు పొలము సెలవిప్పించిరి. నాగేశ్వరస్వామికి 1/2కు. పొలము– మనస్సుకుం దేవలెను. 1207 ఫ శ్రీ రంగస్వామి కోవెలలో వాయించు భజంత్రీ మంగలివారు మొదలగువారికి బీటపొలము 1 కు. మాన్యము సెలవిప్పించిరి. పొలము విడుదలయించిరి. పింగళినామ సం. శుద్ధ ఏకాదశి. (1797)

31. జగ్గన్నపేట:—

A 1208 ఫజలీలో రంగనాయకస్వామి కళావంతులకు జొన్నపొలము చివర ఒక కుచ్చెలు పొలము హద్దు పెట్టించేది.

B 1209 ఫజలీలో శ్రీ రంగనాయకస్వామి కోవెలలో వుండుకొన్న శ్రీ వైష్ణవులు కండ్లగుంట రామయ్యగారికి 1/2 కుచ్చెలు పొలము మాన్యం సెలవు బీటిపొలం చూపించి హద్దు పెట్టేది.

C జగ్గన్నపేట శ్రీ రంగనాయక స్వామివారి కోవెలలో వుండుకొన్న శ్రీ వైష్ణవులు గోవర్ధన కృష్ణమాచార్యుల వారికి 1/2 కుచ్చెలు పొలము.

D జగ్గన్నపేట శ్రీ రంగనాయక స్వామివారికి 1/2 కుచ్చెలు పొలము (ఫ 1207)

E 1204 ఫ. పిశుపాటి రాఘవులకు వరిపొలంక్రింద పడ్డది. 1/2 కు. సేద్య పొలం సెలవు.

F 1204 ఫ. కొండూరి శివంభట్లు మొదలైన 22 మంది బ్రాహ్మణులకు ఆసామికి 1/2కు. పొలములెక్కను 11 కుచ్చెళ్లు బీటిపొలం మాన్యము 22 పేర్లన్నవి. రాక్షస సం. అధిక భాద్రపద దశమీలు— (1) కొండూరి శివంభట్లు (2) నేతి వేంకటాచలం (3) కొండూరి పరదేశి (4) నేతి నరసంభొట్లు (5) కందుల వేంకటపతి (6) బాచినపు సుబ్బన్న

(7) [illegible] (8) [illegible] (9) [illegible] (10) [illegible] (11) [illegible] (12) శ్రీ [illegible] (13) [illegible] అచ్చన్న (14) [illegible] (15) [illegible] (16) [illegible] నరసన్న (17) [illegible] (18) [illegible] (19) [illegible] (20) [illegible] (21) అన్నదానము [illegible] (22) [illegible] – [illegible] 22 ఆసాములు.

G 1213 ఫ. [illegible] అనుభవించాలు [illegible].

H డిటో – [illegible] 1/2 [illegible] బిరుమాన్యం [illegible].

I డిటో – [illegible] 1/2 [illegible] (క్రీ.శ.1803)

J 1208 ఫ. – చింతపల్లి [illegible] 1/2 [illegible] జొన్నపొలం [illegible] – (1798)

K జగ్గన్నగారిపేట శ్రీ [illegible] చాకలి [illegible] జనులు [illegible] మాన్యము సెలవు యిప్పించినాము. [illegible] (1197) ఫ.

32. శేరు మహమ్మదుపేట:— చిన్న [illegible] యీనాము వరిపొలం [illegible] తెలియదు – (1800) సెలవు. 1221 ఫ. [illegible] నిత్య నైవేద్య దీపారాధనలకు [illegible] పొలములో [illegible] పండినపంట తాలూకా ఆదామహసూలు [illegible] సెలవుయిచ్చినారు. అంగీరస వైశాఖ బహుళ [illegible].

33. మునగోటి పురము:— (L. R. 12) శ్రీ ఆజ్ఞాధారకులైన రాజా శ్రీ రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయఁడు బహద్దూరు, మన్నె సుల్తాను, సర్ దేశముఖు మన్నెవారు సర్కారు ముర్తుజానగరు – వాముస్తు ఖాం నగరం, బంపరు, నిజాంపట్టణం, కంభంమెట్టు వగైరా మునగోటిపురం కరణాలకు దండం – కరెం విరూపాక్ష శాస్త్రులవారికి – చిన్న పెద్దలలో కాపుర ముండేటట్లు నిర్ణయం చేసుకొని 3 కుచ్చెళ్లు బీటిపొలం మాన్యం సెలవు యిచ్చినాము. 1803 రుధిరోద్గారి శ్రావణ శుద్ధ దశమీ గురువారము.

34. పల్లఖాపురము:— వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు కరణాలకు వ్రాసిన జాబు 1221 ఫ. ఈనాము పొలం ఒక కు. దుంబాలా సెలవు యిప్పించినాము – పేరు పోయినది (1811).

35. కొమిరెపూడి:— (తాళ్లూరు సమితి) వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు ప్రభుత్వానికి వచ్చి శివార్చకుడగు రాజవోలు బ్రహ్మయ్యకు 1/2 కు. ఆంజనేయస్వామికి అర్చకుడగు చింతలపాటి వీరయ్యకు 1/4 కు. ఈనాం భూమి యిచ్చెను.

36. అంబడిపూడి అగ్రహారము:— (L. R. 57) మునుగోటి సమితి శా.శ. 1721లో వల్లుట్లగోత్ర శ్రీ ఆజ్ఞాధారకులైన వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు మన్నె సుల్తాను జట్లమూర్తి శంకరశాస్త్రులవారి కిచ్చెను. అంతకుపూర్వమే శా. శ. 1688 పార్థివలో 1766లో నిది వాసిరెడ్డి రామన్న క్రింద ఉండెను.

37. మాదిపాటి అగ్రహారము:— చామర్తి సమితి. వాసిరెడ్డి రామన్న క్రింద ఉండెను. శా. శ. 1718 నల సం. ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి (క్రీ. శ. 1796 మార్చి) గంగు రామచంద్ర దీక్షితులకు యిచ్చెను. వేంకటాద్రి నాయుడు అగ్రహార దానపత్రము వ్రాసి యిచ్చెను.

38. బొమ్మరాజుపల్లె:— మొదటి శా. శ. 1662 (1739) సిద్ధార్థి చైత్ర శుద్ధపౌర్ణమీ వాసిరెడ్డి రామలింగన్న దేశముఖ, మన్నవర్, ఎట్టిం శెట్టి నారసింహామునకు ముఖాసాగా యిచ్చెను. (ఫ 1148) పుత్ర పౌత్ర

పారంపర్యాంతరం గ్రామం అనుభవింపవలెను. శా. శ. 1661 వాసిరెడ్డి రామలింగన్న ఎట్టుంశెట్టి వేంకటపతికి వ్రాయించిన ముఖాసా— శా. శ. 1668 పార్థివ వైశాఖ శుద్ధ పౌర్ణమి— వాసిరెడ్డి జగ్గన్న సర్ దేశముఖు మన్నెవారు ఎట్టుంశెట్టి వేంకటపతికి వ్రాయించిన ముఖాసా (1765) శా. శ. 1709 (1786) పరాభవ మాఘ బహుళ 4 రాజా శ్రీ వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు సర్ దేశముఖు మన్నెవరు సర్కారు ముర్తుజాం నగరు ఎట్టుంశెట్టి వేంకటపతికి ముఖాసా యిచ్చుట. శా. శ. 1724 పరీధావి కార్తీక శుద్ధ పౌర్ణమి (1802) శ్రీ శ్రీ అష్టాధానసహితైన రాజా శ్రీ వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు బహద్దరు మన్నె సుల్తాను సర్ దేశముఖు మన్నెవారు సర్కారు ముర్తుజాం నగరు ముస్తుఫానగరు— ఎట్టుంశెట్టి నరసింహంకు ముఖాసా.

39. అల్లూరు :— 1212 ఫ. కుంఫిణీవారు తాలూకా వేలం వేసినను రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు బహద్దరు మన్నెసుల్తానుగారు కొని ఖాజీపాలెం గ్రామములో వారు శివాలయము గట్టి నిత్య నైవేద్య దీపారాధనలు జరుగ గలందులకు 3/4 కుచ్చెళ్లు భూమి మొదక యీనాముగా యిచ్చినారు. సదరహీ ఫజలీ మొదలుకొని 1220 ఫ. వరకు తొమ్మిది సం. అధికారము చేస్తూ సదరహీ మాన్యాలు జరిగిస్తూ ఉన్నారు.

40. బాపట్ల :— క్రీ. శ. 1803 లో కుంఫిణీవారు కొన్ని గ్రామముల హక్కును వేలం వేయుచో నాయుడు వానిని కొని బాపట్లలోని భావ నారాయణ స్వామి కిచ్చి వీనిని వెనుకటి వలెనే స్వామివా రనుభవించు నట్లు చేసెనని యీ కైఫీయతు—

41. గుడిపూడి :— ఇచటి సోమేశ్వరాలయమునకు 2 కుచ్చెళ్లు చెన్న కేశ్వరాలయమునకు భూమి యిచ్చినట్లు (L. R. 5, 7.) లం బట్టి తెలియు చున్నది. కాని వీనిని ఫ్రాన్సువారి కాలములో— పాడుచేసిరి.

42. వేలూరు :— ఇచట కేశవస్వామికి 2 కుచ్చెళ్లు భూమి యిచ్చినట్లు 7వ సంపుటము తెల్పును. వీరభద్రస్వామి కెంత యిచ్చినది తెలియదు.

43. పేరూరు :— ఆనంద నామ సం. కేశవస్వామి యాలయమునకు - కొంతభూమి నొసంగెను. వీరభద్రస్వామి కెంత యిచ్చినది తెలియదు.

44. లక్కరాజు :— పట్టాభిరామాలయము జీర్ణోద్ధారణ కావించెను. కుం ౹౹౬ భూమి నిచ్చెను. అని (L. R. 50) తెల్పును.

45. మద్దిరేల :— రాజమహాళీశ్వరాలయము గట్టించి చింతపల్లి వీరన్న యను వాని నర్చకునిగా నియమించెను. ఇచట రాజగోపాలాలయము గట్టించి దీవి రత్నమాచారి యనువాని నర్చకునిగా నియమించెను. ఈ గ్రామములోనే రాజాపేటను గట్టించెనని 50వ సంపుటము దెల్పు చున్నది.

46. గుంటూరు:— ఫ. 1193 (క్రీ. శ. 1783) లో గుంటూరులోని రామచంద్ర పురాగ్రహారములోని మల్లేశ్వరస్వామికి - కొంత భూదాన మొసంగెను. ప్రాంత గుంటూరులో శివాలయము గోపాలస్వామి యాలయములు గలవు. రెండవ యాలయపు టర్చకుని యొద్ద వాసిరెడ్డి జమీందారు లిచ్చిన యనేక మాన్యములకు సంబంధించిన కాగితములు గలవు. వాని నిచట వ్రాయుచున్నాను.

1. V. R. అను నింగ్లీషుపేరుతో మొహరున్నది - ఉర్దూలో నిట్లు వ్రాయఁబడినది "నిజాం ఉల్ ముల్కు రాజశ్రీ వెల్నాడ్ జియా_ఖిర్ బహద్దూర్ మన్నె సుల్తాన్ మన్నె వర్ సర్కార్ మర్సి ము_స్తఫుల్ ముల్కు వగై_రా యజూ - శ్రీ మహేశ్వర గోపాలస్వామి - అని యున్నది.

శ్రీ మత్సకలగుణ సంపన్నులైన తక్కెళ్లపాటి కరణాలకు శ్రీ ఆజ్ఞాధారకులైన రాజా శ్రీ రాజావాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు బహాదూరు, మన్నె సుల్తానుగారు, దండము. సం. 1211 ఫ. శ్రీ స్వామి వారికి ఉండు కొన్న యీనాము పొలము తాలూకూ ఆదామహాసులు దుంబాలా సెలవు ఇచ్చినాము. కనుక అనుభవిస్తూ చేసుకొని కొంచె పోనిచ్చేదిగా తెలిసేది.

దుందుభి నామ సం. చైత్ర శుద్ధ పంచమిలు

	ఎ. సెం.
బొంతపాడు—	6—6
తక్కెళ్లపాడు—	14—64
పాతగుంటూరు—	24—00
ఉప్పలపాడు—	7—00

2. 1212 ఫ. తక్కెళ్లపాడు – ఉప్మా మొహారు వేంకటాద్రి నాయని పేరు గలదు.

3. కాళయుక్తి చై. బ. తదియ తక్కెళ్లపాడు ఉప్మా ముద్ర గుంజాల్ల సెలవు.

4. తక్కెళ్లపాడు – 1206 ఫ. ఆదామహాసులు పింగళ చైత్ర బ. 4 శని వారము వేంకటాద్రి నాయుడు 1194 ఫ. చైత్ర బహుళములో నిచ్చిన ధర్మము. మాన్యము సెలవు – అనుసని రెండు కాగితములు లభ్యమైనవి. V. R. అను ముద్ర గల్గిన కాగితము లంకెము లన్నపని కడ లభించినవి.

5. 1222 ఫ. శోభమూర్తి నాయుడమ్మ గుంటూరు కరణాలకు వ్రాసిన యుత్తరములో ఒక కుచ్చెలు పొలములో నుంచుకొన్న ఆదామహా సుల నిచ్చినామని 1/2 కు. భూమి తక్కెళ్లపాడులో నిచ్చినట్లున్నది. దీనిలోను నాయని యొద్ద ముద్రకలదు.

6. 1209 ఫ. తక్కెళ్లపాడు గోపాలస్వామికి సిద్ధార్థి చైత్ర బహుళ తదియ దినమున 1/2 కు. పొలమిచ్చినట్లున్నది.

7. 1200 ఫ. గుంటూరు కమిటీ స్వామివారికి మాన్యము నిచ్చిరి.

8. 1201 ఫ. గుంటూరు గోపాలస్వామికి రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు భూమి నిచ్చెను. ఆదామహాసూలు ఇచ్చినారు. కొంచె పోనిచ్చేది – అనియున్నది.

9. 1206 ఫ. ఆదామహాసూలు – దుంబాలా సెలవు – పింగళ చైత్ర శుద్ధ చవితి శనివారము.

10. 1207 ఫ. కాళయుక్తి చైత్ర శుద్ధ తదియ

11. రౌద్రి చైత్ర బహుళ తదియ శనివారము రోజున గుంటూరు కరణాలకు వ్రాసిన ఉత్తరము కలదు.

12. 1210ఫ. ఆదామహాసూలు – కొంచె పోనిచ్చేది. దుర్మతినామ సం. అనియున్నది.

13. 1213 ఫ. రక్తాక్షి – పంచమీ ఆదివారము.

14. 1214 ఫ. క్రోధన – పంచమీ గురువారము.

15. శ్రీ శివకేశవ వేణుగోపాలస్వామి– గుంటూరు కరణాలకు 1221 ఫ. ఒక పుచ్చెలు పండినపంట ఆదామహాసూలు అర్చకుల పరముగా మాన్యము కొంచె పోనిచ్చేది.

16. 1215 ఫ. గుంటూరు కరణాలకు వాసిరెడ్డి వేంకటాద్రి నాయఁడు వ్రాసిన ఉత్తరముకలదు. ఇందులో – కొంచెపోనిచ్చేది అని కలదు.

ఈయనను గూర్చి కవులిట్లు వ్రాసిరి. 'ఈ కమ్మకులమునం దుద్భవిల్లిన రాజోత్తములలో నీయన కెనయగు వారెవ్వరు లేరనియే చెప్పనొప్పు. సుప్రసిద్ధ శివపూజా ధురంధరుఁడగు నీప్రభువు దేవాలయముల కొనర్చిన సేవ యపారమైనది. జీర్ణప్రాయములైన, మిక్కిలి హీనస్థితి యందున్న పెక్కు దేవాలయముల నుద్ధరించి వానికి భూవసతిఁ గల్పించి తన జన్మము సార్థకము చేసికొనెను. ఇప్పటికిని గన్నుల పండువుగా నీయన విగ్రహము – అమరావతియందలి దేవాలయములోని గర్భగృహమున కెదురుగానుండి దేవదర్శనమునకు వచ్చువారల హృదయమాకర్షించుచున్నది."

వేంకటాద్రి నాయఁడే కాక వీరి తండ్రి జగ్గన్నగారుకూడ గుంటూరు కరణాలకు స్వహస్తూరితో - కొండవీటి కాగితముస్తే వ్రాసిన యుత్తరములు లభ్యమైనవి - వాసిరెడ్డి జగ్గన్నగారు పండములుపెట్టి గోపాలస్వామి యర్చకులకు - కొంతభూమి నీయవలసినదని గుంటూరు కరణాలకు వ్రాసిన యుత్తరములోఁ గలదు. 1171 ఫ. వృషనామ సం. ఫాల్గుణ శుద్ధములో నిట్లు వ్రాసెను - మజకూరు మాన్యం దుంబాలా సెలవు యిచ్చినారు గనుక మహాసూ లనుభవిస్తూ ఉండవలసినది.'' అని కలదు. ఇది క్రీ. శ. 1761 - అగును. 1174 ఫ. (క్రీ. శ. 1764) జగ్గన్న గుంటూరు కరణాలకు వ్రాసిన యుత్తరములో ఒక పుచ్చెల పోల మిచ్చి నట్లున్నది. ఇందులో - చేన నరసన్నగారి పంపము - అని యున్నది. దీనిఁ బట్టి క్రీ. శ. 1764 నాఁటికి జీవించి యుండెనని మొకటి వ్రాసిన జగ్గన్న మరణ సంవత్సరము క్రీ. శ. 1763 అనుట సరికాదని చెప్పవచ్చును.

ఇంకను నాయని సెంచిన రామన్న వ్రాయించిన 6 కాగితములు లభ్యమైనవి. 1178 ఫ. లో స్వామివారికి రెండు మార్లును. 1182 ఫ. లో స్వామికి దుంబాలా సెలవును, 1183 ఫ. లో 1/2 పుచ్చెలు 1184 ఫ. లో నొకసారియును 1186 ఫ. లో 1/2 పుచ్చెలు పోల మిచ్చినారు. ఈ కాగితములన్ని పాతగుంటూరులోని యర్చకులవద్ద లభ్యమగుచున్నవి. క్రీ.శ. 1768 నుండి 1783 డిసెంబరు 1 వ తేది రామన్న చనిపోవు వఱకుఁ గాగితములు లభించును. నాయఁడిచ్చిన యగ్రహారములు నూఱు గలవని పాపయారాధ్యులవారు వ్రాసిరి. (1) గోడవర్తి (2) శృంగారపురము-(నియోగుల అగ్రహారము) (3) కుంచవరము (4) పెదపట్టు (5) దంతలూరు (6) సిరిపురము (7) పరిమి అనునవి తెనాలితాలూకా - (1) అనమర్లపూడి (2) మల్యాపురము (3) కొలనుకొండ (4) కుంచనపల్లి (5) రామచంద్రపురము (6) అనంతవరప్పాడు (7) ఈదులపాలెము (8) మల్లిపూడి (9) వడ్డేశ్వరము - గుంటూరు తాలూకాలోనివి - (1) మల్లాది (2) గింజు

పల్లి (3) గోరంట్ల (4) పాఱుపల్లి (5) గరికపాడు (6) మాదిపాడు (7) హాసన్‌బాద (8) మంగళగిరిపాడు (9) బలిజేపల్లి సత్తెనపల్లి తాలూకాలోనివి. (1) శివపురము (2) పెద్దవరము (3) తంగిరాల వినుకొండ తాలూకాలోనివి. (1) జంగమేశ్వరము - పల్నాడు తాలూకాలోనిది. (1) మంచాల (2) భర్తిప్రూడి (3) మట్టిపూడి - బాపట్ల తాలూకాలోనివి. తూర్పుగోదావరి జిల్లాలోని - అమలాపురము మున్నగునవి నాయఁ డిచ్చిన యగ్రహారములు - గరికతోఁ బచ్చడి చేయఁగా నది నాయఁడు తిని యానందించి గరికెపాడు నగ్రహారముగా నొసఁగెనని కింవదంతి గలదు.

నవగ్రామ నిర్మాణము

వేంకటాద్రి నాయుడు తన బిరుదములు శాశ్వతముగా భూమండలమున వెలయునట్లు కొన్ని గ్రామములు నిర్మాణ మొనర్చెను. తన తలిదండ్రుల నామధేయము లాచంద్ర తారార్కముగా నుండునట్లు — అచ్చమ్మపేట, జగ్గయ్యపేటల నిర్మాణముచేసెను. వ్యాపార ప్రాశస్త్యమును గల్గి చేతపనులని చరిత్ర ప్రసిద్ధి గాంచిన గ్రామమే జగ్గయ్యపేట యైనది. రాజా యను బిరుదునకు రాజాపేటయును నైజాము నొసంగిన మన్నెసుల్తాను బిరుదునకు మన్నెసుల్తాను పాలెమనియును నాయుడు బిరుదునకు నాయుడు పేటయను గ్రామముల గట్టించెను. పది గ్రామములు గట్టించిరని కవులు వర్ణించిరి. కాని తొమ్మిది మాత్రమే కాన్పించుచున్నవి. అమరావతి, వైకుంఠపురము, చేబ్రోలులలోఁ గొంత భాగము నాయుడు గట్టించెను. వీనిని గల్పిన నెనిమిది మాత్రము గాన్పించును. సోమయారాధ్యులవారు తన గ్రంథములో నిట్లు వ్రాసిరి.

సీ. దశపురీనిర్మాణ ధౌరంధరీశాలి
శతముఖపుణ్యసాకేతాగ్రహారుండు.

వాసిరెడ్డి వంశ చరిత్రలో బహు పట్టణ నిర్మాతయని యున్నది.

సీ. ఏరాజు భూమిపై నింపుగా బహుపట్ట
ణంబులఁ గట్టించె డంబు మీఱయు.

ఇంకను మఱియొకచోట నిట్లు వ్రాసెను.

సీ. శ్రీలక్ష్మి దనరారస్థిర తేజమున రాజు
జగ్గయ్యపేటను జలముపట్టి
తనతండ్రి పేరున ఘనముగాఁ గట్టించెఁ
దల్లి పేరున మహాదానధర్మ

సదనమైనట్టి యచ్చమ్మపేటను వేడ్కఁ
గట్టించి నిజనామకలిత కతన
మనికి రాజాపేటయను మన్నె సుల్తాను
పేటయు నాయని పేటయనెడి

తే. పట్టణంబులఁ గట్టించెఁ బటిమ మెఱయ
సకలవర్ణాశ్రమ విధాన సరణి నెఱపి
కీర్తిచే మించె రాజ్యలక్ష్మియుతుండు
వేంకటాద్రి ప్రభుండు సద్వినుతుఁడగుచు.

వీనినిగూర్చి ప్రత్యేకముగాఁ దెలిసికొందము.

1. అచ్చమ్మపేట:— ఇది గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకాలో నున్నది. కోగంటి పాలెమను నగ్రహారములోను నిచటను వజ్రపు గనులు గలవని బసాలత్ జంగు సేవకులు జగ్గన్న నిచట 1764 లోఁ జంపిరని వీరి సతీమణి అచ్చమ్మగా రిచటనే భర్తతోపాటు సహగమన మాచరించె నని యీ గ్రామమున కందువలన - అచ్చమ్మపేటయను నామము కలిగె నని మెకంజి వ్రాసెను.[174] పూర్వకాలమున నిచట వస్త్రముల వ్యాపారము జరిగెనని పెద్దలు చెప్పుకొందురు.[175] సహగమన వృత్తాంతముఁ గూర్చి పాపయారాధ్యులవా రిట్లు వ్రాసిరి.

చం. నిరతిశయ ప్రభావ మహనీయత ధర్మగుణానువర్తియై
ధర వెలయించి తండ్రి నిజదైవవశమ్మున నూర్ధ్వలోక రా
జ్యరమకు వల్లభుండగుడు నంత సపత్నిజయాభిలాష చే
నరిగెనొ నాగఁ దల్లి యనలార్చుల గ్రుగ్గఁగ నర్భకున్ వెసన్.

174. G. Mackenzie - Kistna District Manual - P. 169

175. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము - 1 సం - పుట 505 .

కాశీ రామేశ్వర యాత్రలు

పీష్వా దర్శనము
గవర్నరు జనరల్ మొయిరా సందర్శనము

కాశీ, రామేశ్వరముల కేగఁదలఁచి నాయఁడనుమతి నడిగెను. అప్పటి శాంతియుత పరిస్థితి ననుసరించి రామేశ్వర యాత్రకు ననుమతి నిచ్చిరి. ముందుగా శ్రీరంగము రామేశ్వరయాత్రలు చేసి వచ్చెను. ఇది క్రీ. శ. 1802 లో జరిగి యుండెను. రెండవ మహారాష్ట్ర యుద్ధము 1803 లో జరిగినది. ఈ యుద్ధములో ఫ్రెంచివారి పలుకుబడి యంతయు నశించెను. శాంతిభద్రతలు దేశమునల్లడల వ్యాంపిచుటచే నాయని కోరిక నంగీకరించిరని యంతట కాశీయాత్ర కేగెనని 26-6-1812, 24-7-1812 1812 సెప్టెంబరు, నవంబరు రికార్డులు తెల్పుచున్నవి. అపుడు పూనాలో ఇంగ్లీషువారి రెసిడెంటు గలఁడు. ఉత్తర దేశమున సుస్థిర శాంతి యేర్పడెను.

నాయని సంస్థానమువలన 12 లక్షలు ప్రతి సంవత్సరమాదాయము వచ్చునని, యిందులో రు. 7, 66, 215 లు పేష్కషు రూపములో నేఁటేఁటఁ జెల్లించు చుండెనని రాజా వాసిరెడ్డి లక్ష్మీనరసింహ నాయఁడు మదరాసు గవర్నరునకు వ్రాసికొన్న యర్జీలోఁ గలదు. కాశీ యాత్రకుఁ దాను బయలుదేఱుముందు కుంపిణీవారి కీ పైకమును గడువు నకుముందే చెల్లించెను. ఇంకను రెండులక్షల రూపాయలు కుంపిణీ ప్రభు

త్వపు ఖజానాలోనుండి తనకుఁ గావలసిన చోట్ల నిచ్చునట్లు ప్రభుత్వము వారిచే వ్రాయించుకొని తన వెంట డ్రాఫ్టులను దీసికొని పోయెను.[178]

నాయుడు పరివారములో విడిది చేసిన చోట బ్రాహ్మణ గృహం బున మాత్రముండి మఱునాఁడా యింటిని దాను గొని వెలయిచ్చి దానినే తిరిగి బ్రాహ్మణునకు దానము చేయుచుండెనని, యిట్లు దాన మొసఁగిన యిండ్లు వేయింటికి మిక్కుటముగా నున్నవని వదంతులు కలవు. దీనికిఁ జారిత్ర కాధారములు లభ్యము గాలేదు. అమరావతిలో నేఁటికొక సత్రము మాత్రము నాయుని పేరుతో వెలయు చున్నది. రామనకవి ద్రౌపదీ పరిణయములో నిట్లు వ్రాసెను.

సీ. ఆత్తకాశీసేతుయాత్రాప్రసవవిశేషుఁ
దగణితగోదానసృగమహోత్సుఁ
దఖిలపుణ్యస్థలాధ్వాన్నసత్రస్థాప
కుండఖండప్రభా చండభానుఁ

డని యుండుటచే కాశీ రామేశ్వరయాత్రలు చేసెనని యున్ని పుణ్య స్థలముల సత్రములు స్థాపించెనని తెల్లమగుచున్నది. మెకంజీ కైఫీయతులు 1800 – 1804 మధ్య పూర్తియగుటచే నితఁ డెచట సత్రములు స్థాపించెనో తెలియరాకున్నది. పాపయారాధ్యులవారిట్లు వ్రాసిరి.

సీ. అవిముక్త సేతు యాత్రానందసుఖభోక్త
భగవతీపూజనా భరితయశుఁడు

(178) Elliot's report – D/ 14-4-1846. "Before setting out, upon a pilgrimage he paid up his peshkush in advance and deposited nearly two lakhs of rupees more in the public treasury to meet his drafts on the road."

G. Mackenzie — K. D. M. – P 312. "On one occasion, before setting out on a pilgrimage to Benares, he paid the peshkush in advance and deposited with Bankers two lakhs as a fund to retire his drafts for travelling expenses."

సరసహృదయానురంజనములో నాయని మంత్రియగు పొత్తూరి కాళి దాసును గూర్చి వ్రాయుచు—

సీ. పెట్టించె శాల్యన్న పృథులసూపాజ్య పూ
ర్ణాన్న సత్రములు విప్రావళులకు

అని వ్రాసెనేకాని యా ప్రదేశము లెవ్వియో వర్ణింపలేదు. నాయఁడు 1812 జులై నెల కాశీయాత్రకు వెడలినట్లు కాన్పించుచున్నది. సంవత్స రము తీర్థయాత్రలతోఁ గడపినట్లు తోఁచుచున్నది. 1813 జులై 20 వ తేది నాఁటికి నాయఁడు తీర్థయాత్రలో నున్నట్లు తెలుచున్నది. వచ్చిన పిమ్మట 1813 సెప్టెంబరులో రు. 150-0-0 లు గల సంచిని కుంపిణీ సేవకుల కీయ వదలెను. కాని బోర్డువా రభ్యంతరము తెల్పుటచేఁ దిరిగి సంచిని నాయని కొసంగిరని రికార్డులు తెల్పుచున్నవి.[179] దీనిఁబట్టి 1812 జులై ప్రాంతమునుండి 1813 సెప్టెంబరు వఱకుఁ గాశీ యాత్రలోఁ గడపినట్లు గాన్పించుచున్నది. మార్గమధ్యమున నీయన యే యే క్షేత్రము లెపు డెపుడు సందర్శించెనో సరిగాఁ దెలిసికొనుట కాధారములు లభ్యములు కాలేదు.

వీరు కాశీయాత్ర కేగినపుడు గంగానదిలో స్నాన మాచరించి విశ్వేశ్వరు నర్చించి వివిధ ఘట్టములఁగాంచి కొన్నాళ్లు కాశీవాస మొన ర్చెను. అట సమస్త దానము లొసఁగినట్లు గాన్పించుచున్నది. పిమ్మట ప్రయాగ కేగి త్రివేణీ సంగమమున స్నానము సల్పి యటుపిమ్మట గయా క్షేత్రమును మెట్టి పితృకర్మలు చేయుచోట ధననిక్షేప మొనర్చి కర్మ కాండల జరిపి పాండాలకు ధన మొసంగఁగా వారు దానఁ దృప్తి నంద కున్నఁ గర్మ లాచరించు ప్రదేశములఁ ద్రవ్వకొనుఁడన వారట్లు చేసి నిక్షేపముల దర్శించి యమందానందము నందిరని కొందఱు చెప్పుదురు.

---

(179) 9–13 "Venkatadri Naidu left a bag of Rs. 150 for distribution among the Company's servants. The Board objects to presents being offered to Company's servants. The bag is therefore returned to him." (Vol. 966 - P 182 - 133.)

కాని ప్రమాణములు లేవు. పాండా బ్రాహ్మణుల కనంత దానములు చేసెనని "ఇలియట్" వ్రాఁతలు తెల్పుచున్నవి.[180] పొణ్ణూరి కాళిదాసు నాయని కమాత్యశేఖరుఁడు. వానితో నాయఁడిట్లు చెప్పినట్లు "సరస హృదయానురంజనము" లో నున్నది.

ఉ. మాకుఁ బ్రధానివై సకలమంత్రి సమూహికిఁ బెద్దవై మన
స్తోక మహీతలంబునకుఁ దోడుతపత్తితనూని దండము
వ్యాకులతంబొసంగఁ బరిపాలన చేయఁగఁ గోరినార మి
చ్ఛాకలిత ప్రవర్తనుఁడవై భరియింపుము రాజ్యభారమున్.

కాళిదాస మంత్రియుఁ దీర్థయాత్రలో నాయనితో నున్నట్లు ఈ సరస హృదయానురంజన మందలి పద్యము తెల్పును.

సీ. అతిథిశతంబుతో నాప్తవర్గంబుతో
గజఘోటికాందోళికములతోడ
శ్రీశైలకాళహస్తి చిదంబరాది ది
వ్య క్షేత్రయాత్ర లొప్పరయఁ జేసి
వెలయ సేతుస్నానవిధి సల్పి రామేశు
నాజ్ఞఁదా శిరసావహించి పూర్ణ
యాత్రగా శ్రీ వారణాశికిఁ గాశికిఁ
జని మరుద్వాహినీ సలిలములను
దోఁగి విశ్వేశుసేవించి దురితవిపిన
వహ్నియనఁ దేజరిల్లి యవ్వసుధఁ బ్రబలె
వంశపావనుఁడనఁగ నవార్యశక్తిఁ
గవిజనోల్లాసుఁడై నట్టి కాళిదాసు.

(180) Illiot's report—"He performed pilgrimages to Rameswaram and Benares during the latter of which he presented costly offering to the Ex. Peshwa Bajeerao, and lavished large sums on the priests."

కొప్పరాజు సుబ్బరాయకవి కాంచీమాహాత్మ్యములో నాయని యాత్రా వృత్తాంతముల నిట్లు వర్ణించెను.

సీ. సేతు కాశీమధ్య సీమాంతరస్థిత
గురుతర శ్రీరంగ కుంభకోణ
పాశనాశక జంబుకేశ చిదంబర
కాంచీమహాపురీ కాళహస్తి
శేషావనీధర శ్రీగిరి శ్రీజగ
న్నాథాది దేవతాస్థలుల కరిగి
యచ్చోటఁ దనపేర హరిహరమూర్తుల
నిలిపి ముందట హేమనిర్మితంబు
లైన కీర్తిధ్వజంబుల నద్భుతముగ
స్థాపనముచేసి తనకీర్తి దశదిశావ
కాశముల నెల్ల నిండించె వాసిరెడ్డి
వేంకటాద్రీంద్రుఁ డసదృశవిభవుఁ డగుచు.

రామేశ్వరమునుండి తిరిగి వచ్చినపుడు వేంకటాద్రినాయఁడు వేంకటగిరిలో నాఁగి వేంకటగిరి రాజా కంటె దనకే నైజాము కొలువులో నగ్రగామిత్వము గలదని వాదింపసాగెను.[181] దీనికిఁ గారణము బిరుదుకొఱకు నైజామునకు ధనము నంపుటయే. ఈ బిరుదు కొఱకు నాయఁడు నైజామున కంపినది లక్షరూపాయలని మెకంజి వ్రాఁతవలనను, లక్ష పగోడాలు లేక నాల్గులక్షల రూపాయలు పంపెనని "ఇలియట్" వ్రాఁతల ప్రకారము తెలియుచున్నది.

కాశీయాత్ర సంపూర్ణము నొనర్చుకొని తిరిగి వచ్చు నపుడు జగన్నాథము నుండి రాజమహేంద్రము మీఁదుగా వచ్చి పామఱ్ఱులో నొక దినముండెనని దేవరపల్లి వంశచంద్రిక తెలుపును. వీరి యాత్ర

(181) G. Mackenzie – K. D. M. P–313 "When on his return from Rameswaram he had halted near Venkatagiri and was disputing with the Venkatagiri Rajah about precedence."

లను మధ్యలో - పీష్వా దర్శనమును గూర్చి రామనకవి యిట్లు వ్రాసెను.

సీ. ఆశ్రితాది చతుస్సహస్ర ప్రజా ఘూర్వ
హన కాశిసేతుప్రయాణ కరుఁడు
యాత్రార్థ తత్ర తత్రార్పణ సమయ హా
ణాధీశకోశ విన్యస్తధనుఁడు
యానపురాతదగ్గాకరాపాది హూ
ణాదేశి సేతుకాశ్యనుగమనుఁడు
శతసహస్రాపధోత్స వితబాజీరావు
పీష్వాభి దర్శన స్పృహు గృతార్థుఁ
డగణితద్విజ పుణ్య తీర్థార్థి దాన
రచన పూర్వక విశ్వేశ రామలింగ
దేవ నిష్కాభిషేక ప్రదీప్త సుకృతుఁ
డతఁడు రాణ్మాత్రుఁడే వేంకటాద్రి విభుఁడు.

స్థూలముగా నాయని యాత్రలు తెలియు చున్నవి కాని యెచ్చట నెంత కాలముండెనో నాల్గువేల పరివారములో నెవరెవరు వెంటనుండిరో తెలియదు. 1812 - 1813 లో నితని కాశీయాత్ర జరుగుటవలన యాత్రావృత్తాంతములు అంతకు ముందువ్రాసిన కైఫీయతులలోఁ గాన్పించుటలేదు. శ్రీరంగము, రామేశ్వరములకుఁ బోవునపుడు 150 మంది సైనికులు వెంట నున్నట్లు కుంఫిణీవారి రికార్డులు తెల్పుచున్నవి. ఈ సమయములోనే దక్షిణ దేశయాత్రలు ముగించెను.

పీష్వా బాజీరావు సందర్శనము

వేంకటాద్రి నాయఁడు కాశీ గయా ప్రయాగలు సేవించి పూనా కేగి యట రెండవ బాజీరావు పీష్వాను దర్శించెను. కాశీ కేగునపుడే పీష్వాను దర్శించెనని ఇలియట్ వ్రాఁత తెల్పును. బాజీరావు తన దేశ

మునఁ బండు "రాజనముల" నాయనికిఁ జూపఁ దన దేశమునఁ గొడ వటికంటిలో సంపాదించిన రత్నంబులఁ జూపెనని పీష్వా సంతసించెనని రత్నాలహారమును బాజీరావున కొసఁగెనని వేంకటాద్రీంద్ర చరిత్ర తెల్పుచున్నది. ఇలియట్, మెకంజి వ్రాఁతలును వీనినే తెల్పును.[182] బాజీరావు పీష్వా దర్శనము 1812 డిసెంబరులో జరిగినట్లున్నది. ఈ రెండవ బాజీరావును 1802లో నింగ్లీషువారు పూనాలోనుంచి మహారాష్ట్ర ప్రభువుగాఁ జేసిరి. 1817లో నాంగ్లేయులతో యుద్ధ మొనర్చుటచే నితని నోడించి పెన్షను నీయఁజొచ్చిరి. సైన్య సహకార పద్ధతి నంగీకరించుటచే నితని సహాయమున నాంగ్లేయులు 16 పటాలముల సైన్యము నుంచిరి. దీనికిఁగాను ప్రతి సంవత్సరము 20 లక్షల రూపాయలాదాయము వచ్చు భూభాగమును వారి పోషణకు వదలిరి.[183] ఇతఁడు పెంచుకొన్న నానాసాహెబు 1857 లోని సిపాయి తిరుగుబాటులో ముఖ్యపాత్ర వహించెను.

బాజీరావు పీష్వాను జూచిన యాంగ్లేయు లతని తలపాగాపై విలువగల వజ్రపుఁ జుట్టు మెఱయుచున్నదని, మంచిముత్యములు మూఁడు హారములుగాఁ జుట్టబడియుండెనని వానిలోఁ గెంపులు, మాణిక్యములు, పచ్చలు, మరకతములు గలవని యవి మెడచుట్టు వ్రేలాడుచున్నవని మోరోదీక్షిత్, బాపుగోఖలే, బరోడా బాపన రాయబారిని జంపిన

(182) G. Mackenzie – K. D. M. — P. 313. "He went on pilgrimage to Rameswaram and to Benares, where he presented a costly offering to the Ex. Peshwa Bajeerao."

(183) R. Sewell – "Historic inscriptions of South India – P. 312. "He was again placed in power in Poona and was given for his support and defence a subsidiary force of 16 battalions. On his part, he ceded for their maintenance, territory sufficient to yield, 20 lakhs of rupees annually."

త్రింబక్ జీ డాంగ్లియా మున్నగువారు పట్టును గలవని వ్రాసిరి. ఇందలి వజ్రములు, రత్నములు బహుశా నాయుడు ఇచ్చునవి కావచ్చును. ("A Diamond Cigarette of great price blazed in the front of his turban and a triple necklace of pearls, with pendants of rubies and emeralds hung round his neck."–'The last of the Peshuvas'. Page 71)

గవర్నరుజనరల్ మొయిరా దర్శనము

1807 – 1813 వఱకు మదరాసు గవర్నరు జనరలుగానున్న లార్డు మింటో పోయిన తరువాత మార్క్విస్ ఆఫ్ హేస్టింగ్సు అను పేరుగాంచిన లార్డు మొయిరా భారత దేశమునకు గవర్నరు జనరలుగా వచ్చెను. ఇతడు మదరాసు చేరిన వెంటనే నాయుడు వారి భార్యను 1813 నవంబరు 23–వ తేదిని మున్ముందుగా దర్శించెను. తన భర్తను దర్శింతురా యని నాయని ప్రశ్నింప నాయుడు వారల సంగీకరింప మొయిరా దర్శనమున కామె ఏర్పాటు గావించెను. ఈ రీతిగా దన యనుమతి నంపక గవర్నరు జనరలును దర్శించి సంభాషించు పద్ధతికి మదరాసు గవర్నరున కత్యంతాగ్రహావేశము గల్గి నాయునిని "సంజాయిషీ" యిమ్మని యడిగెను.[184] చివరకు సంతసించి యీ విషయమున నాయని దోషములేదని తెలిసికొనెను. దీనివలన నాయుని సాహసము, యుక్తి, చాతుర్యము, మేధాశక్తి విదితము.

(184) Guide to Guntur — 1795 - 1835 – 23-11-1813 — "When the Governor General Lord Moira visited Madras, the Zamindar called on Lady Moira, who asked if he would see Lord Moira. He assented and had an interview with H. E. The Governor of Madras took exception to this method of obtaining an interview with the G. G. and asked the Zamindar to explain. Finally the Governor was pleased to absolve him from all blame in the matter." (966 – 242 – 7)

పిండారీల దోపిళ్లు

పిండారీలు మొదట మహారాష్ట్ర సైన్యములో నిష్టము వచ్చినపుడు చేరుచు గొరిల్లా యుద్ధము లాచరించుచు నిష్టము లేనపుడు వెళ్లి చుండెడివారు. దోపిడిచే జీవించుచు శాసనధిక్కార మొనర్చు చుండిరి. ఆఫ్ఘనులు, మహారాష్ట్రులు, జాట్లు మున్నగువా రిందులో గలరు. రాజపుటానా, మధ్యహిందూస్థానములో సంచరించి ప్రజలకు విశేష నష్టము గల్గించిరి. వీరి నాయకులు-అమీర్ ఖాను, వజీర్ మొహమ్మదు, చిటు, కరీంఖాను ముఖ్యులు. వీరిలో మొదటివానివద్ద వేల సైన్యము, ఫిరంగులు, మందుసామానులుండెను. మదరాసు రాష్ట్రములోను వారు స్వేచ్ఛగా విహరించుచుండిరి.

వేంకటాద్రి నాయఁడు మరణించు సంవత్సరమున నీ గుంపు కృష్ణా మండలములోఁ బ్రవేశించెను. అప్పటి మదరాసు గవర్నరు "హ్యూఎలియట్" అను నతఁ డుండెను. 1815 నవంబరులో - పిండారీలు 10 వేల దండుతో వచ్చి గోదావరి నదిని దాటి పల్లెలు పట్టణములు ధ్వంసముచేసి స్త్రీలను చెఱపట్టి బాలల నణఁచి సర్వధనంబుల నపహరించి నానావిధములైన దుండగములఁ జేయుచుండిరి. ఇట్లు నాల్గ మాసముల కాలము మునగాల, కుమారబందరు మున్నగు ప్రదేశము నెల్ల దోపిడి గొనర్చిరి. యువ సంవత్సరఫాల్గుణ శుద్ధములో 181 మార్చి నందిగామ పెనుగంచిప్రోలు ప్రాంతములలో దోపిడి చేయ సాగిరని ఈ సీసమాలిక తెల్పుచున్నది.

ఇలమీద ... ... యువనామ సంవత్సరంబున - సంభవించె
ఫాల్గుణ మాసాన పరగ శుద్ధమునందు - పిండారి గుఱ్ఱంబు దండిగాను
ప్రజల దోచుటయాది - ప్రకటంబుగా జేసి......

పదివేల కత్తులై – పరతెంచుకొని రాగ, రవ ఘూళి మింటికి – గప్పి తెగయ
గోదావరిని దాటి – గొబ్బున నానందు. పల్లె(లు) పట్నములు పాడుచేసి
స్త్రీలను చెఱబెట్టి – సిగ్గును విడనాడి బాలల కొందఱ – నేలకదిమి
కాంచనరజతంబు – కల ధన మెల్లను, సంచితంబు హరించి – సాగిరచట
శుద్ధ ద్వాదశినాడు – సోమవారం బున, వేడుకలో కృష్ణ – వేణి దాటి
అమరావతియందు – నగ్రహారము జొచ్చి, నిగ్రహాపరచిరి – నిలిదప్పి
కన్యపడుచుల నెల్ల – కఠినాత్ములై చాల, జారులై కొందరు – చెరలుబోనగ
హా కృష్ణ ! హా రామ ! – హా అచ్యుతా! మము, గావవే యీవేళ – గగురుతోడ
ననుచు శోకింపుచు – నవనిపై గొందఱు, పగుసము లాడుచు – బదులిడుచు
మాతల్లి నీలోన మాటంగ మనియుండి, తెగువతో కృష్ణలో – మగువలంత
దుమికిరి యాపదల్ – దూరంగ ద్రోలిరి, గొల్లన శిశువులు – ఘోషలిడగ
వాసిరెడ్డ్యన్వయ – వసుధీశుడైనట్టి, వెంకటాద్రీశుండు – వెరగుపడియు
తోపుదెబ్బలు చాల–తోలుతగా వెయ్యంగ, సమసి [illegible] వగదండు–సాగిరంత
బలుసుపాడును మంచి – బలుసైన సిరిపురం, పెదమూరపాడును – పీచవెళ్ల

♦ ♦ ♦

గుంటూరు కంటట – గుట్టుగా చేతెంచి, పట్టి పొగుల నెల్ల – గట్టిగాను
తహశీలు చేసిరి – ద్రవ్వి యిండ్లిండ్ల, కొల్లగా వరహాలు – కొనిరి వేగ
చెంబులు కంచాలు – చెరవాలు బిందెలు, చేబులు వస్త్రాలు – నిలిదప్పి
వీధి వీధుల నెల్ల – విరివిగా వెదజల్లి, నడుగంతయును లేక – నడచిరంత
యెనిగండ్ల కంచేరు – వెల్లిబాలెంబును, నవులూరు గ్రామాని – నందివెలుగు

♦ ♦ ♦

.....మల రాజా గుండయ్య–మార్బలమ్ములతోడ, మరిపించి మరిదూర–మాదులేక
తుత్తుమురుగ నరికె – తురక బలం వెళ్ల – పారంగ ద్రోలిరి పడమటికిని
మాయ మరాటీలు – మళ్లి వస్తురటంచు, నాసరాలున్నట్టి – యడవుల కను
అదిచూచి గుండయ్య – అందరి బిలిచిరి, బొగ్గుల కొండకు బోయినపుడు
చామకర్తి కొండకు – జేరిరి కొందరు, పాయకట్టుకు చాల – పరుగులిడిరి.

[భారతి యువ సం॥ర ఫాల్గుణ సంచికనుండి]

పిండారీలు పరిసర గ్రామాలలో క్రూరకృత్యము లొనర్చి ఫాల్గుణ శుద్ధ ద్వాదశీ సోమవారము, 1816 మార్చి 11వ తేదీ కృష్ణానదిని దాటి యమరావతిలోఁ బ్రవేశించిరి. ప్రజలు హా రామా! హా కృష్ణా!

యని హాహాకారము లొనర్పసాగిరి. నాయనికి పూర్వ సైనిక సంపత్తి యుండినచో పిండారీలను చీల్చి చెండాడి యుండెడివాఁడే. కాని ఆ సైనిక బలమిప్పుడు లేదు. అందుచే ఓటమికి సిద్ధపడి పిండారీల నెదిరించెను. తుదకు నాయని ఫిరంగి దెబ్బలను రుచిచూచి పిండారీలు పారిపోయిరని పై సీసమాలిక తెల్పుచున్నది.

కృష్ణాజిల్లా మాన్యుయల్ కుంఫిణీ రికార్డులుకూడ దీనిని తెల్పుచున్నవి.[185]

తరువాత బలుసుపాడు, సిరిపురము, పెదకూరపాడు, పేరేచెర్ల, గుంటూరు, వెనిగండ్ల, కంతేరు, ఎఱ్ఱపాలెము, నవులూరు, కాకాని, నందివెలుగు మున్నగు గ్రామములనెల్ల దోచి గుంటూరులో విశేషముగా వెండి బంగారముల నపహరించి నరసరావుపేట, వినుకొండ, కంభము మీఁదుగా నేగిరి. నరసరావుపేట జమీందారు మల్రాజు గుండారాయఁడు సర్దారుల ననేకుల నేర్పఱిచి కోటలోనుండియే వారి నెదుర్కొని పాఱఁద్రోలెను. "(Fort strong enough to repel an attack by the Pindaris in 1816" page 201 of K. D. M.) గుండారాయఁడుగారు 100 మంది కటికనేనివారు రేయింబవళ్లు - పిండారీలఁ గాల్చిరి. ఇది పెట్లూరిపాలెముకడ జరిగెనని తెలియుచున్నది. తరువాత పిండారీలు పశ్చిమదిశగా వినుకొండ కేగి యచ్చోట దోచి ధ్వంసము చేయుచుండ నగరవాసులు వినుకొండపై నిలిచి పిండారీల నెదుర్కొనిరి.[186]

(185) G. Mackenzie – K. D. M. – P. 82. "In November 1815, the Pindaris plundered Munagala and Kumara Bandar and in March 1816, they entered the district near Penuganchiprolu and passed south by Nandigama, crossing the river to Amaravathy, they spread over the Guntur country and passed by way of Narasaraopet and Vinukonda to Kambam, a regiment of light cavalry, following hot pursuit, but never overtaking them. Their ravages are still remembered."

(186) G. Mackenzie – K. D. M. – P. 201 – "Pindaris ravaged the towns. People took shelter on this hill and there withstood the invaders."

చెంచులను, చినపాపయనాయకుని వధించిన కాలమున నాయని కపారమగు సైన్యము ఆయుధబలము నుండెను. 1802 సెటిల్మెంటు కాలమునఁ గుంపిణీ ప్రభుత్వ మాయన సైన్యమును దగ్గించెను. తరువాతను 600 మంది సర్దారు లుండెడువారని, వీరెల్లరు కొల్లగారులో నుండఁగా జిల్లాకలెక్టరు వచ్చి ప్రభుత్వ రక్షణగల మీరు సైన్యములోఁ బనిచేయుమని వారిని దొలఁగించెనని తెలియుచున్నది. పిండారీల నిశాఁడు తుపాకి గుండ్లతోఁ బాఱఁద్రోలినట్లు సీసమాలిక చెప్పుటచే 1816 నాఁటికిఁ గొలఁదిమంది నౌకరులుగాక యెవ్వరు లేరని చెప్పవచ్చును. సైన్యబలమున్ననో వీరాగ్రేసరుఁడైన నాయఁడు కృష్ణానదిని దాటనీయకుండెను, స్త్రీలకు మానభంగము గలుగనీయకుండ పిండారీల నెదుర్కొని యుండెడు వాఁడుగదా! 1816లో పిండారీలు హైదరాబాదు దగ్గర దుష్ట కృత్యము లాచరించుచుండ వారిని జీల్చి చెండాడిరని కలనల్ టాడ్ వ్రాసెను. ("They were badly beaten in actions fought near Hyderabad" Col. Todd.)

1816 జులై 11వ తేది కుంపిణీవారు కలెక్టరున కొక లేఖ వ్రాసిరి. అప్పటికి నందిగామ మున్నగు ప్రాంతములలో ననేక నష్టములు పిండారీలు గలిగించి వెళ్లిపోయిరి. నాయఁడు పిండారీల నెపముతో సిస్తులనెల్ల నెగవేయునేమోయని తలఁచి "విచారణలోపుగా బోర్డు వారు కలెక్టరును నష్టపడిన సొమ్ము మొత్త మెంతయుండునని చెప్పవలసినదని మొత్తము కిస్తీలన్నియు మినహాయించుటకు జమీందారున కనుజ్ఞ నీయరాదని" స్పష్టముగా వ్రాసియుండిరి.[187] అప్పటి కింకను నాయఁడు జీవించియే యుండెను. కుంపిణీ ప్రభుత్వమునకు నాయఁడన్న

(187) **Guide to Guntur – 1795 – 1835 «Pindaris 11-7-1816 Nandigama - Losses - Pending enquiry, the Board asks the Collector to report the amount that may be allowed to lie over and states that the Zamindar should not be allowed to withhold the payment of entire Kists."**

నొక విధమైన భయమున్నట్లు గాన్పించును. స్త్రీలు రోళ్లకడ నున్నపుడును నాయని గూర్చి యిట్లు పాడుచుండిరి.

వాసిరెడ్డివెంకన్న వాసిగలవాఁడు
బ్రాహ్మణులపాలిటి బ్రహ్మదేవుండు.

నా య ని చ ర మ ద శ

క్రీ. శ. 1796 లో నాయఁడమరావతిలోఁ బ్రవేశించినది మొదలుచటనే కడపుచుండెను. పిండారీల దోపిడులైన పిమ్మట నాయనికనారోగ్యము సంప్రాప్తమయ్యెను. తడపరవ్యాధి సోఁకి విరేచనములెడతెగక కాసాగెను. జీవింపనను భయము తనకుఁ దోఁచి మరణమాసన్నమగు చున్నదని తలంచి 1816 ఆగష్టు నెలలో దత్తపుత్రులనిరువురఁ బిలిచి యనంతర కాలమున జరుగు భాగవిషయములనెల్ల సావధానముగాఁ జెప్పెను. 1815 నాఁటికి జగన్నాథబాబునకు మైనారిటీ వెళ్లిపోయెను. నాయఁడు తన విశాల భూభాగమును 1816 ఫిబ్రవరి, జులై నెలల మధ్యకాలమునఁ బంచిపెట్టెనని మెకంజి వ్రాసెను. 1816 ఆగష్టు 23వ తేది తన యనంతరము జరుగు నేర్పాట్లను గూర్చి విల్‌నామా వ్రాయుచు భాగముల యేర్పాటులఁ జేసెను. ఈ పంపిణీలనే వికలాంగపత్రిక లేక పారీఖత్తని యందురు. దీని ప్రకారము రాజమంద్రి మచులాజిల్లాలోఁ గొంతభాగము నందిగామ ప్రాంతము ఉమామహేశ్వర పట్టమను పేరుతోఁ గల 314 గ్రామములు పెద్దవాఁడైన జగన్నాథబాబున కుండునట్లును, చతుర్ముఖ పట్టణము (చేబ్రోలు) మచులాజిల్లాలోఁ గొంతభాగము, నిజాముపట్టణము. వంగిపుర ప్రాంతములు మొత్తము 237 గ్రామములుగల చేబ్రోలు భాగమును జిన్నవాఁడగు రామనాథబాబున కుండునట్లును మొత్తముమీఁద 1/4 వంతు పరగణాలు ధర్మవాహేయను పేరున ధర్మార్థమున కుండునట్టు లేర్పాటు

చేసి వాని నిందు వ్రాసెను. కాని నాయని మరణానంతరము రాజమండ్రి ప్రాంత మాజిల్లా కలెక్టరు సిస్తుబకాయీలక్రింద వేలము వేయించెను. (Vol 972-166-9) 1816 సెప్టెంబరు 16వ తేదిని నాయుడు మరణించెను. నాయని మరణకాలమున గుంటూరు జిల్లాకలెక్టరగుచున్న 'థాకరే' యున్ను జల్లా జడ్జియగు 'గ్రగరీ' యున్ను చూచుటకు వచ్చిరి. జ్యేష్ఠపుత్రులగు జగన్నాథబాబుగారే దహన సంస్కారాదుల జరిపిరి. అమరవాది రామనకవి యిట్లు వ్రాసెను.

ఉ. ఆవిధినొప్పుచుం గడునయంబున రాజ్యముచేసిచేసి యా
వెన్నవిభుఁ డస్త్రచంద్రవసుసద్ధన హాయనశాఖ్యమందు నా
నావసుధాజనవ్యథగ నాకముఁజేరె స్వకీర్తి దిక్కులం
దే వెలయించి భానుఁడు తుదింజరమాద్రికి వ్రాలు వైఖరిన్

"అంకానాం వామతో గతిః" అన్నరీతిని 5-1-81 అనగా 1815 అగును కాని యిది సరికాదు. ఇది ధాత సం. శ్రావణ బహుళ దశమి (18-8-1816) అగునని వేంకటాద్రీంద్ర చరిత్రకర్త వ్రాసెను. చేబ్రోలు కైఫీయతులో 1226 ఫ. లో సమారాధనలోనే పరమపదించె నని, బాలేమర్రు కైఫీయతు. (L. R. 56)లో 1225 ఫ. వరకు ప్రభుత్వ మాచరించిరని తరువాత జగన్నాథబాబుగారికి జమీ సంక్రమించెనని యిట్లే గార్లపాడు, కంచెర్లపాడు, గుండెపల్లి, పెదకూరపాడు కైఫీయతు లలో నున్నది. అమృతలూరు కైఫీయతులో (L. R. 19) 1803 క్రీ. శ. నిజాముపట్టణము సర్కారు వేలములో నాయుడు కొనెనని 1225 ఫ. వఱకు కథకార మొనర్చిరని 1226 ఫసలీలో నాయుడు మరణించినఁ గార ణమునఁ గుంపిణీవారు తాలూకా అమానీ చేసిరని యుండుటచే 1816 లో వీరు మరణించుట వాస్తవము. మెకంజీ నాయని మరణము 1816 ఆగష్టు 17వ తేదిని జరిగెనని మాన్యువల్ లో వ్రాసెను. కాని యిదియు సరికాదు. కుంపిణీవారి రికార్డులను బట్టి నాయని మరణము 1816 సెప్టెంబరు 16వ తేది యని తెలుచున్నది. (Vol. 972 - 166 - 97).

ఆకార శీల సంపదలు

నాయఁడు సహజ సౌందర్య విలాస భాసితుఁడని, వామనుఁడని, మైనడు గుల యెత్తుమాత్ర ముండునని, విశాలమైన వక్షస్థలము గలవాడని, దీర్ఘ బాహుఁడని వీరిని జూచిన సమకాలీన కవులు వర్ణించినదానిని విన్న పెద్దలవలన వినియుంటిని. వీరి యాస్థానకవి ప్రత్యక్ష సాక్షియగు పాపయారాధ్యులవారు వ్రాసినది చరిత్రకుఁ బరమ ప్రమాణము. నాయఁడు "దివ్యలీలా విభూతులఁ దేజరిల్లు" చుండెనని "దివ్య తేజస్సముల్లాస దృఢత యరుదె" యని పాపయారాధ్యులవారు వర్ణించిరి. భాస్వన్మూర్తియని రామన వర్ణించెను. "భవ్య తేజోమయ ప్రబల కాంతిచ్ఛటా భాస్కరుం" డని పాపయారాధ్యులవారు వర్ణించిరి. సింహమువలె శౌర్యప్రాభవోపేతుఁడై కోరమీసముతో నుండువాఁడని మఱికొందఱు వర్ణించిరి. అశ్వారోహణ మీతనికి వెన్నతోఁనేర్చిన విద్య. అమరావతిలోని యమరేశ్వరుని కెదురుగా నాయని విగ్రహము నేఁడును గనులపండువుగాఁ గన్పట్టుచున్నది. సరిగా నాయెత్తునసే యుండెడివాఁడు. భుజకీర్తులు, మణిరత్నకీలిత మకుటము ధరించి వేదికమీఁదఁ గూర్చున్నచో దేవేంద్రునివలె నుండువాఁడని కవులు వర్ణించిరి. ఈ భుజకీర్తులు కిరీట మెవరి పాలాయెనో నేఁటికిఁ దెలియకున్నది. బాల్యములో మిక్కిలి చుఱుకుఁదనము గలవాఁడుగను, నిరంతర క్రీడాసక్త పరాయణుఁడుగను, వ్యాయామశీలిగను, దోటి బాలుర నన్నివిద్యలలో మించువాఁడుగా నుండెనని పాపయారాధ్యులు వర్ణించిరి. ఈ పద్యమునుబట్టి యాకారము తెలియకపోయినను నాయఁడు చుఱుకుఁదనము గల బాలుఁడని యూహింపనగును.

మ. జనక జ్యేష్ఠ కనిష్ఠులైన నృపతిస్వారాజు లారామ నా
మ నరాధీశుఁడు వేంకటాద్రి విభుఁడు న్మన్నింపఁ బాహ్యాను గో
య్యాన నాగన్నయుఁ జంద్రమౌళియును దోర్దణ్డ గావుచోఁ బాపుచోఁ
జనపుల్ చూడఁగ వేంకటాద్రి కొమరుం డుండెం బురాపన్ వెసన్.

గీ. ఈశ్వరోల్లాస మటులుండ నిమ్ము ధార
ణీశ్వరత్వమ్ము పేర్మిఁ బృథ్వీశ్వరుండు
నాఁడు నాఁటికి శైశవక్రీడలందె
యద్భుతారంభశక్తి భాస్వంతుఁ డయ్యె.

శీలసంపత్తిని విచారింతము :— నాయఁడు బాల్యమునుండి తనకుఁ దోఁచినపని నొకరితో నిమిత్తములేక చేసికొనెడివాఁడు. వివాహము కూడ నితరుల సమ్మతి నందకయే చేసికొనినట్లు గాన్పించును. వెక్కమ్మ గారిని వివాహమాడఁ దలఁచి ముందుగనే నిర్ణయమొనరించెను. వివాహమునకుఁ బూర్వాపర సమయములను ముందే పినతండ్రియగు రామభూపాలుని ధిక్కరించి రాజ్యమును స్వాయత్త మొనర్చుకొని పరిపాలనము చేయుచున్నట్లు వంశచరిత్ర తెలుపుటవలన నితఁడు పెంచిన పినతండ్రిని లెక్కచేయలేదని తెల్లమగుచున్నది. "నగరాజ ధైర్య సాహస విలాసి" అని పాపయారాధ్యులు వర్ణించిరి. ఈయన తల్లి గతించిన మీఁదటఁ బినతల్లియు, పొన్నకల్లు గ్రామవాస్తవ్యురాలునగు గుంటుపల్లి నరసన్న భార్య వీరిని పెంచినట్లు గాన్పించును. ఇటీవలివఱకు వాసిరెడ్డివారి కోటస్థలము పొన్నకంటిలో నుండెడిది. కాని దానిని వెయ్యి రూపాయలకు విక్రయించిరి. ఈ పినతల్లియందు మాత్రము నాయనికి భక్తిశ్రద్ధలు విశేషముగాఁ గలవు. గుంటూరు మేనామీఁద వెళ్ళుచుఁ బినతల్లి దర్శనము చేసికొనెడివాఁడు. ఈ పినతల్లి యచటి దేవాలయమున శివున కభిషేకాదులొనర్చి మేళతాళములతో మ్రొక్కుచుండెడి దని గమనించి నాయఁడు రాచటికమునకు వచ్చిన పిమ్మటఁ దన చేవ్రాలతో శివాలయమునకు భూముల నొసంగుచు ధర్మములఁ గొన్నిటి నొన

ర్చెనని తెలియుచున్నది. గడుసరియైన వేంకటాద్రి నాయఁడు తండ్రి జగ్గభూపాలునివలె హత్య గావింపఁబడునేమో యని యాంగ్లేయుల దండయాత్రల నొనర్పకుండ శపథములఁ బినతల్లి గైకొనెను. గుండా రాయఁ డెంత ప్రోత్సాహించినను దెల్లవారిపైఁ గయ్యమునకు దిగనని స్పష్టీకరించెను.

నాయఁడు రాజ్యపాలనమునకు వచ్చుటతోడనే చిన్నతనములో నాగన్న చంద్రమాళులతో (పెదతండ్రి, పినతండ్రి కుమారులు) నాడు కొనెనో వారిని దన యధికారముల కాటంకములేకుండఁ జింతపల్లి కోటలో నిర్బంధించెను. వాసిరెడ్డి లక్ష్మీపతికిఁ గొంతరాజ్యము నీయవలె నని మచిలీపట్టణపుఁ గౌన్సిలుతో మంతనములు జరపుచుండ నీ విషయ మును గర్ణాకర్ణికగా విని మనోవేగంబున నేగి ముక్త్యాలకోటను ధ్వంసము చేసెను. మెకంజి యితనిని శాసన ధిక్కారియని (The Lawless Venkatadri) యహంకార పూరితుఁడని (The Proud Chief) పేర్కొనెను. 1788 లో – కుంపిణీవారి పాలనములోనికిఁ గొండవీడు సర్కారు వచ్చిన తరువాత, దాయాదులను 1794 లో విడిపించిన తరువాత, చింతపల్లి కోటలో రెండు దళముల సైన్యమునుంచిన తరువాత, గుంటూరులో రక్షకభటుల కాపలాక్రింద నట్టిపెట్టిన తరువాతను జినరకు నాయఁడు శాసన ధిక్కారముతోఁ గూడిన దౌర్జన్యమును (Lawless Violence) 1788 లోఁ గావించెను. చింతలపాటినుండి వాసిరెడ్డి చంద్రమాళిని వెడలఁగొట్టెను. చెంచులవధ, చిన్న పాపయ్య మున్నగు దోపిడి కాండ్రఁ బొఁఱ్ఱద్రోలుట 1816 లో నవసానదశయందుఁ బిండారీల నెదుర్కొనుట మున్నగు కృత్యములు వీని దుష్టసంహారదీక్షను, శూరత్వ మును జాటుచున్నవి. రామన్నకాలములోఁ దన కండదండలుగను వెలమ వారికిఁ బోటీగా నుండుటకుఁ దెచ్చిన 35 కమ్మ కుటుంబముల వారిని (మేదరమెట్ల వారిని) మూఁడేండ్లు పోషించి తన కవసరము దీఱిన వెనుక వదలివేసెను. మానూరి వేంకటేశమునకు ఋణము పుట్టనట్లు చేయుట, మానూరి నరసన్నపైకి నూర్గుర విచ్చుకత్తులతో నంపుట, నరసన్న

మేనల్లునకు బోధలు చేసి దుష్టప్రవృత్తిలోనికిఁ ద్రిప్పుట, శేషాచలవారాస్తిని దోపిడి చేయుట, తన రాజ్యమునుండి వెడలఁ గొట్టుట, ఆక్రమణముల ననేకములు సల్పుట, చంద్రమౌళిని హత్య చేయఁగ యత్నించుట, మచిలీపట్టణము పోవుచుండఁ ద్రోవలో నడ్డగించుటకు మనుష్యుల పంపుట, దేవరకోట జమీందారు కుమారుఁడగు — అంకా నాయని కాశ్రయ మిచ్చుట — ఇత్యాది విషయములు రాజ్యాధికారమును నిలఁ బెట్టుకొనుటకుఁ జేసిన ప్రయత్నములుగా సూచించు చున్నవి. 1796 లోని తిరుపతియాత్ర మనసు మార్పిడి చేసినది. తాను చింతపల్లి కోటలో నున్న సైన్యమును దొలఁగించుట కిష్టపడకున్నట్లు చెప్పవచ్చును. క్రమ క్రమముగా వచ్చిన నిర్బంధములచే నితఁడు 1800 నాఁటికి మనసు మార్చుకొనక తప్పలేదు. ముదిగొండ చంద్రమౌళీశ్వర శాస్త్రిగారు నాయని కొక గురువు. సంచాలకీ మంత్రోపదేశ మొసఁగినది పాప యారాధ్యులు గావచ్చును. 1798 ప్రాంతమున వారాప్పుగానుండుటచే దీని ఫలితముగాఁ జంద్రమౌళి కుమారుఁడగు జగన్నాథబాబును దత్త పుత్రునిగా స్వీకరించెనని చెప్పవచ్చును. ఆ పిమ్మట రామనాథబాబు దత్తతయు 1804 లో జరిగెను. ముఖ్యముగాఁ 1800 నాఁటికి నితఁడు హరిహరభక్తుఁ డగుట ప్రారంభమాయెను. వీని సన్నిధిని తిలకింప భక్తాగ్రణ్యుఁడునై యొప్పారెనని తెలియును. చేబ్రోలులో నున్నప్పు డాకాలమున సమీపమునన్నున్న యరణ్యములకు వేటకుఁ బోవుచుండు వాఁడట. దుష్టశిక్షణము, శిష్టరక్షణము మున్నగు సకల రాజలక్షణము లితని యందుఁ గాన్పించును. దాతృత్వము, దైవభక్తి 1790 నుండి ముఖ్యముగా విస్తరించినట్లున్నవి. ఉన్నత విద్యావ్యాసంగము లేకున్నను దుర్వ్యసనపరుఁ డేమాత్రము కాఁడు.

బ్రాహ్మణభక్తిపరుఁడు :— ఇతనికి బ్రాహ్మణభక్తి యధికముగా నున్నట్లు తోఁచును. ప్రతి సంవత్సరము నూర్గురకు వివాహములు,

నూఱుగుర కుపనయనములు సొంత ధనముతో జరుపుచుండు వాఁడని కవులు వర్ణించిరి. పాపయారాధ్యులవా రిట్లు వ్రాసిరి.

సీ. అగ్రహారశతంబు లగ్రజన్ముల కిచ్చి
బహుకోట లర్థముల్ పంచిపెట్టి

అనవేమారెడ్డి 44 అగ్రహారము లిచ్చెనని వినుకొండ తాలూకా ఇరుపుల పాడు కైఫీయతు తెల్పును. ముక్కంటి 200 అగ్రహారముల నిచ్చినట్లు కాన్పించుచున్నది. నాయఁడు బ్రాహ్మణులకు 100 అగ్రహారము లిచ్చె నని కవులు వర్ణించినను భావయ్య చౌదరిగారు 66 మాత్రమే యనెను. నాకు లభించినంతవఱ కగ్రహారముల పట్టిక నిచ్చితిని. మయూర వాహనా రూఢుఁడైనపుడును విప్రులకు జాంబూనదాంబర మహాగ్ర హారంబుల నొసంగెనని వంశచరిత్రలో నున్నది. ఈనాములు, షోడశ దానములు, బంగారు గోవు, పూజారిపదవులు, యజ్ఞ నిర్వాహణములు మొదలగునవి యన్నియు భూదేవతల కొఱకే యితఁ డాచరించెను. ప్రతివర్షము దేవీనవరాత్రోత్సవములు చేయునపుడు బ్రాహ్మణ దంప తుల పూజనములఁ జేసి సమారాధనములు సల్పుచుండెను. ప్రతి దినము షడ్రసోపేత భోజనముల, దానధర్మముల గోభూహిరణ్యాదానములఁ జేసి యేకకాలమున నేకోత్తర దేవతాయతనములఁ గట్టించి లింగ ప్రతిష్ఠలఁ జేయించి శ్రుతి సంపన్నులచే యజ్ఞములఁ జేయించిరని వంశ చరిత్ర తెల్పును. చింతపల్లిలోను దేవబ్రాహ్మణారాధనలు సల్పుచుం డెను. అమరావతిలో ననేక భవనరాజంబులఁ గట్టించి బ్రాహ్మణులకు వాసస్థానంబులుగా నొసంగెనని, అమరావతిలో నూత్న సింహాసనా రూఢుఁడైనపు డతఁ డగ్రహారముల నిచ్చెనని వంశచరిత్ర. పాపయా రాధ్యులవా రితని భార్యబ్రాహ్మణభక్తి నిట్లు వర్ణించెను.

సీ. ఉత్తమాధమభేద మొందదు విప్రులఁ
దనుపుచో దయచేసి మనుపుచోట

రామన ద్రౌపదీ పరిణయములో నిట్లు వర్ణించెను.

సీ. ఆరగింపఁగ నేర్చి రశనంబు లెటు లెటు
యగునొక్కొ నిష్టమృష్టాన్న సమితిఁ
గట్టనేర్చిరి సత్తకములు గట్టిగఁ గోవ
టమ్ములఁ జీని చీనాంబరములు
పూయనేర్చిరి బూదిపూసిన మేనులఁ
జందన మృగమద సాంకవములు.
తాల్పనేర్చిరి రుద్రాక్షమాలలు దాల్చు
నురమునఁ దారహారోత్కరములు
పండనేర్చిరి కఠినోర్వీస్థలిఁ బరుండు
తారమల హంసతూలికా తల్పములను
వివిధకృష్ణాజినధీర విప్రవరులు
వేంకటాద్రీంద్రుఁ డొసఁగు నాకృష్టమునను.

పూర్వకాలమున నద్వైతమత గురువులు శిష్యులకుఁ బాదోదకము, భుక్తశేషాన్నాదిక మిచ్చుచుండువారు. నేటికీ దూరపల్లె వేదాంతుల మని చెప్పుకొను గురు శిష్యులాచరించుచున్నట్లు తెలియుచున్నది. అట్లే నాయఁడా కాలమున నాచరించినను విశేషములు గలవు. ఇట్టి మూఢ విశ్వాసము లనంతముగాఁ బ్రాచీన భారతమున నున్నవి.

అధికార వికేంద్రీకరణము :— నాయఁడు 551 గ్రామములకుఁ బ్రభువయ్యు నొకఁడే శిస్తు వసూలుచేయు నధికారమును బెట్టుకొనక కరణముల కప్పగించెను. భూములనెల్లఁ గవుల్లకుఁ దానే స్వయముగ కీయక యిజారాదార్ల కిచ్చెను. వీరు 15 గ్రామముల కొక్కొక్కరు చొప్పున మొత్తము దాదాపు 35 గురు కలరు. మల్లెగాను (మోపల్లి) వాసి యగు కల్లూరి జగన్నాయకులు ముక్త్యాలలో నుండియు, కంకణాల పాపయ్య కుమారుఁడు రామదాసు మోతుపల్లెలోనుండియు నీపనిని జేయుచుండిరి. సంగంజాగర్లమూడి వాసియగు కొత్త అప్పన్నగారి పుత్రుఁడగు సంగన్న చౌదరియు నిజారాదారని తెలియవచ్చుచున్నది.

వీరు పల్లకీలపై గుఱ్ఱములపై నెక్కి సిస్తు వసూలుచేయుచు గ్రామముల వెంటఁ దిరుగుచుండిరి. పైఁ జెప్పిన రామదాసుకు మూఁడు కుచ్చెళ్లు లేక 60 ఎకరముల భూమి నాయఁ డొసఁగెను. రూపరేఖ లావణ్యాదులఁ గూర్చి విని నాయఁడు స్వయముగావచ్చి యూరికిఁ బశ్చిమమున డేరా వేసి రామదాసును బిలిపించెననియు రాజదృష్టిదోషము తగులునని తండ్రి యంగీకరింపలేదని తరువాత బలాత్కారముమీఁద రాత్రివేళఁ జూపించిరని తెలియుచున్నది. రామదాసు పగలుదీటి, పల్లకీ, నూనెసిద్దె మోతడకలోఁ గలవు. ముట్లూరులోని బ్రాహ్మణులు తనతో సహాక రింపకుండుటచే నగ్రహార మీయన కలుపుకొన్నట్లు తెలియును. ఈ ముట్లూరులో – ఇజారాదారయిన కల్లూరి జగన్నాయకులు ప్రజలనెల్లఁ బీడించి సిస్తు వసూలు చేసెనని యందువలన జన విరోధి యాయెనని యొకనాఁ డాయనను వధించుటకు ముట్లూరు కోటలోఁ బ్రయత్నింప నితఁ డుడుము సాయమున బయలు పడెననియుఁ దత్కారణమున నిత నికి నుడుము జగన్నాయకుఁడను పేరు గల్గెను. తక్కిన యిజారాదారుల వృత్తాంతము తెలియకున్నది.

పరిపాలనా విశిష్టత :— కప్పముల నితఁడు సకాలములోఁ జెల్లించును. హావేలీ కచ్చేరీల నేర్పఱచుటచే హావేలీ రాజాయని పిల్తురని మెకంజి వ్రాసెను. (K. D .M. పుట 348) కొండపల్లి, నిజాము పట్టణము హావేలి మచులా దగ్గరనున్న ఆకులమన్నాడు, ఇనుకుదురు హావేలీలఁ గొనెను. వ్యయము మిక్కుటముగాఁ జేసెడివాఁడు. ప్రతి సంవత్సర మితఁడు వెచ్చ పెట్టు వ్యయము కుంపిణీవారి 11 దళముల సిపాయీలను భరించుటకుఁ దగినంతయని గుంటూరు జిల్లాకలెక్టరు రిపోర్టు గలదు. చాకచక్యముగల వాసిరెడ్డి వేంకటాద్రి నాయనివంటి జమీందారు పెద్ద గ్రామములలో శాంతి భద్రతలఁ గూర్పఁగలఁడని ధనము నిల్వఁజేయునని మెకంజి వ్రాసెను. పాశ్చాత్య ప్రశంసల నందెను. పరిపాలనా దక్షత కలవాఁడని విస్పష్టము. రాజ్యమునకు వచ్చునాఁటికే బసాలతుజంగు మరణించెను. కుంపిణీవారి స్వాధీన మొనర్పక గుంటూరు సర్కారు 1788 వఱకు

గోల్కొండ నవాబులక్రింద నుండుటచే, నందిగామ ప్రాంతము కంపెనీవారి పాలనలో నుండుటచే నుభయులకు పోరాటము పెక్కుగనే నుండెను. మొదట నిరంతరశ్రమముగానున్నను నవాబులకు క్రమముగా సడలెను. శాకమూరివారు సేనాధిపతులు. భుజంగరావు, సింహసింగు, రామసింగు, కోటిజీ, నరసోజి మున్నగు యోధాగ్రేసరులు వీరిసేనలో నుండిరి. సన్నిహితులు అంతన్న పంతులు, పొత్తూరి కాళిదాసను మంత్రులు ఉండిరి. దుగ్గిరాల వాసియగు జంపాల అయ్యన్న, బందా పరదేశి ముఖ్యులగువారును మంత్రులేయని కొన్నిచోట్ల వ్రాయఁబడెను. ఇవి గాక్యములుగాఁ జారిత్రకాధారములు లభించవు. ఆ కాలమున బందా పరదేశి గొప్ప దాతగాఁ బరిగణింపఁ బడెను. అంతన్న పంతులునుగూర్చి యేమియు నెవరు వ్రాయలేదు. కాళిదాసునుగూర్చి యాంధ్రమున లక్ష్మీనృసింహ విలాసను రామానుజయ్యకుఁ గృతి నొసంగిన సరసహృదయానురంజనములో గోపరాజు రామాన్యులవారిట్లు వ్రాసిరి.

సీ. ఒకవేళఁ గవిజనప్రకట ప్రబంధముల్
పఠియించుచో భోజునట్టు నొప్పు
నొకవేళఁ బండితప్రకరగోష్ఠులు సేయు
చో విక్రమార్కుని సొంపునింపు
నొకవేళ నాంధ్రభాషోక్తి పారంపరల్
దెలియుచో రాయల తీర్పునొప్పు
నొకవేళ గానామృతోల్లాసమునఁ జొక్కు
చో మధురాశీసు సొంపుఁగలుపు
నన్నివేళల నొక్కటికీలివిశివి
కేలుతలఁపుల పురవలాఁ గిన్న కేసఁ
గమలపుట్టింటి భట్టాయు కాళిదాసు
జన్మసంస్తుతికారణ జన్మనృపుఁడు.

ఇట్లు పదేను పద్యముల నామంపతులఁగూర్చి హృద్యముగ వర్ణించిరి. నైజాముక్రింద నుద్యోగియైన పొత్తూరి రామచంద్రరావు కుమారులు –

(1) కాళిదాసు (2) కుశలవ రామయ్యలు – పదునైదవ యేటనే కాళిదాసు నాయనివద్ద మంత్రి యాయెను. కాళిదాసు గుంటూరునుండి మేనామీఁద బయలుదేరి 5 అంచెలలో నమరావతిచేరి రాత్రి కదే విధముగా గుంటూరు చేరుచుండెడివాఁడు. నాయనితోపాటు కాళిదాసు కాశికేగి గంగాస్నాన సమయమున బ్రాహ్మణ భూములకు సిస్తు లేకుండు నట్లు వాగ్దానము నందెను. కాళిదాసుతో వేంకటాద్రినాయఁ డిట్లనెనఁట.

శా. ఏనే నీవయి యేలుకొమ్మనుచు భూమీశుండు పల్కంగ స
మ్మానిగ్రామణి వీటియందుకొని తన్మంత్రిత్వముంబూని య
మ్మానప్రౌఢి మనంగ సత్తకము శుంభల్లీలఁ బాలించె సం
స్థానమ్మింద్ర నివాస భోగముల మెచ్చెచ్చ హెచ్చె నుచ్చెచ్చగిలఁగన్.

నాయనివద్ద 2850 మంది సైన్యముండెను. ఈయన సైన్యవివరములు కుంఫిణీ రికార్డులలో నిట్లున్నవి.

Armed with firclocks	...	...	...	1000
Dalayats	...	...	...	500
In the fort armed with matchlocks		...	...	100
Revenue Collectors armed with match locks		...	...	200
Dalayats	...	...	...	350
To prevent disturbances armed wiih fire locks		...	...	300
Dalayats	...	...	...	50
Private servants armed with match-locks.		...	...	200
Dalayats	...	...	...	50
			Total ...	2850

ఆంగ్లదళము చింతపల్లికోట నాక్రమించుకొనుచు అనగా 30–6–1795కు ముందు సైదళము నాయని క్రిందకొనుచు నడచెను. (See Guide to Machula - Vol III) అవసరమైనపుడు సైన్యమునకు సైన్యము నంపుచుండెను. 1802 సంవత్సరమునకు – "పర్మనెంటు సెటిల్మెంటు" వచ్చినప్పు సైన్యములఁ దొలఁగించు కొనుఁడని కంపెనీవారు వ్రాసిరి. జమీందారు లిరువురు యుద్ధముల సైతము స్వాధీన మొనర్చుకొనిరి. కొలఁది సైన్యమునతో మాత్ర మితఁడు పాలనము సాగించెను.

భోగి:— దేవేంద్రు ననుకరించినట్లు కొందరు వ్రాసెను. మయూర వాహనముపైఁ బయనించుట, రాత్రి వేళలోఁ గస్తూరి దివ్య భవనమును గట్టించుట, ఐరావతమును పోలు ఏనుగుపై నెక్కి తిరుగుట, నందన వనమును పేర నుద్యానమును నిర్మించుట, [illegible] భోజనాదుల నన్నిట దేవేంద్రు ననుకరించినట్లు చెప్పుదురు. శ్రీకృష్ణ దేవరాయలవలె స్వర్ణ తులాభారము, ద్వాదశ్రత యాగము, ఐశ్వర్యగజము లను పేరుతో విద్వత్కవిపోషణము మున్నగునవి నాయఁడును చేసెను. రాయలవలె నాయఁడును పెక్కు తీర్థయాత్రలు చేసెను. పల్లకీలపై, ఏనుఁగులపై, మేనాలపై విలాసముగాఁ దిరిగెను. అమరావతినుండి యేన్గులపై నితఁడు గుంటూరు వచ్చుచు పోవుచు మూఁడు విడిదు లేర్పరచుకొన్న వాఁడఁట. ఇవి 1. మోతడక 2. నిడుముక్కల, 3. లామునవి. ఏ మకాములో నిల్చినఁ గుమ్మరులకు వంటపని, కుంటలకు గడ్డిపని, చాకళ్లకు కిరర పని మున్నగు ననేక కార్యములు చేయవలసి వచ్చుచుండెడిది. శాకమూరి వెంకయ్య యను నతఁడు బండ్లు కట్టించుచుండెను. వీనికే "వెట్టి బండ్లు"ని నామకరణము గలదు. చేయుఁబనుల్లు వంటపని చేయఁజాలక యిచ్చుటనుండి కుమ్మరులు లాము విడి పొన్నులగడ్డకు వెళ్ళిరి.

ధర్మములు:— నాయని ధర్మము లనంతములు. శాప విమోచనార్థ

మీ దానముల నొనర్చెనని సామాన్య జనులొక వింత కథను జెప్పు కొందురని మెకంజి వ్రాసెను.[188]

వివాహములకు నితర యుత్సవాదుల కితఁడు వెచ్చించునది రాజుల కుచితమై యుండెనని కష్టపు దినములలో సైతము వానినిగూర్చి జనము చెప్పుకొను చుందురని మెకంజి వ్రాసినది సత్యము (96) 1791లో వచ్చిన క్షామసమయములో నాయఁడేమి యొనర్చిన దెవరికిఁ దెలి యదు. నాయని సమకాలీనులు, నరసరావుపేట జమీందారగు మల్రాజు గుండారాయఁడు నూజివీటి ప్రభువగు మేకా అప్పారావు, చల్లపల్లి తేఁడగు–అంకినీఁడు. గుంటూరివద్ద నాయని మరణవార్త వినిన యొకకవి యిట్లు విలపించెను.

చం. నలువ! ఛిఛీనినుందలఁప న్యాయముకాదిఁక వేంకటాద్రి రా
ట్తిలకునిజంపి యర్థులకు దిక్కు–మతేమిటిఁ జూపితీవు నీ
విలఁ దలకొట్లమారితన మెన్నటికిన్ విడవైతివౌర భూ
తలమున నిట్టిరాజును యథావిధి నీతరమా సృజింపఁగన్.

నాయనివారి సతీమణియగు వెఙ్కమ్మగా రన్నదానమున మహావిఖ్యాతి గడించిరి. సరసహృదయానురంజనమున నీమెనుగూర్చి యిట్లున్నది.

కం. అన్నసుధాసరమణికిన్
జన్ని వెఙ్కమ్మ దానసమయములందున్
గన్నగఁదా బంగరుమల
యన్వనితామణికి నెన్నఁదగు మగు నలలోన్.

(188) G. Mackenzie – Kistna District Manual – P 213.

"His expenditure on marriages and other ceremonies was princely and is still spoken of by the people in these degenerate days.

His charities were lavish and one popular legend states that this was to remove a curse which had fallen on him."

శ్రీ రాజా వేంకటాద్రి నాయఁడు

ఈమె ప్రత్యూషః కాలమున నాలుగు సలకల బియ్యము వండించి వృద్ధులు బాలురు వికలాంగులు మున్నగు వారికెల్లఁ బెట్టించుచును బ్రాహ్మణ సమారాధనములును జేయించుచుండెడిది.

విశేషములు

1. చరమదశలో నాయనికి నేత్రవ్యాధిరాఁగా రావూరి గురవప్ప యను సుప్రసిద్ధ నేత్రవైద్యుఁడు గన్నాగజనమును బాగుగ నుపయోగించి కంటి మెఱుఁగును వారములోపల తగ్గించెను. ఒక గ్రామములో నితనికీనాము లొసంగెను. వై మంగలి వేమవరపు గ్రామమునకుఁ జెందినవాఁడు. ఇతని కొక యుత్తమాశ్వమును బ్రసాదించి యున్నాఁడు. ఆ గుఱ్ఱము చాలకాలముండి చనిపోయెను. గురవప్ప సమాధి నేఁటికి వేమవర్లో నున్నది. దీపారాధనాదికము జరుగుచున్నది. దీనిఁబట్టి నాయఁడాంగ్లేయ వైద్యులనే కాక యూనాయుర్వేద వైద్యమున నిపుణ శాఖలలోఁ బ్రవీణులైనవారిని సైత మాదరించినట్లు గన్పట్టుచున్నది.

2. కొల్లూరి బ్రాహ్మణుఁడొకఁ డొకసారి యీయనపై నొక యభియోగమును బంపెను వంటవిధాయి వెడుదుట నుంచెనని వాయిదాల నిమిత్తము నాయఁడు జేసుఁగుపై వెళ్లుచుండ వారొక ముసలమ్మను మోసికొని వెళ్లుచుండిరని నాయనికిఁ గోర్టులో నాసనమీయఁగా నీ ముదుసలికి నాసనమీయుఁడు బ్రాహ్మణులు కోరిరని యట్లే ముదుసలికి నిచ్చిరని యొక కథకలదు.

3. కొల్లూరు గ్రామమును నాయఁడు కొనిన మీఁదట నప్పు డప్పు డా గ్రామమునకు వెళ్లుచుండెడివాఁడు. ఒక చంద్రగ్రహణమువేళ బ్రాహ్మణులకు స్వర్ణదాన మొనర్తునని పేటికయందున్న బంగారముతోఁ గూర్చుండ - కట్టెపల్లి కామక్క యను ముసలి శాసనమగున వంకాయలఁ బంచిపెట్టెదనని బ్రాహ్మణులఁ బిలిచి వంకాయతట్టలతో నాయని

సమీపమున నొక పందిరిలో నుండెను. బ్రాహ్మణులెల్లరు నాయని బంగారమును గోరక కత్తెట్ల కామక్కు వంకాయలపైఁ బ్రీతిఁ జూపిరని తెలియుచున్నది. ఎందువల్లనో కొల్లూరు బ్రాహ్మణుల కితనిపై నొక విధమైన ద్వేషము గలదని బోధపడుచున్నది.

4. నాయఁడమరావతిలో నున్నపుడు పల్లకీనెక్కి కృష్ణానదికి నుత్తరమునన్న వేటూరి గ్రామమునకు వెళ్లెడివాఁడు. అచటి కరణా లెవరిదీ పల్లకీయని యడుగఁగా మన వేంకటాద్రిదని యెగతాళిగా మాటాడిరి. నాయని కెంతయో సంతాపముగా నిదియుండెను. మన సులో దీని నుంచుకొనెను. అంతఁ గొంతకాలమునకు వేటూరి కరణ ములలో నంతఃకలహ మేర్పడెను. తమ వివాదములఁ దీర్పించుకొనఁ మును వేంకటాద్రి ప్రభు వొసంగిన దాన శాసనములఁ దీసికొని వచ్చిరి. దాన శాసనములఁ గైకొని మఱునాఁడు దీర్పరింతునని వారి నంపెను. అట్లు గొంతకాలము ద్రిప్పి జ్ఞానోదయమును గూర్చెనను వింతకథ గలదు. వాసిరెడ్డీంద్రులు పోయినను వారి దాన ధర్మములవలన యశశ్చంద్రికలు దిగంత వ్యాపకములై నిత్యనూతనములై యలరారు చున్నవి.

5. వాసిరెడ్డి ప్రభువులు రాజబంధువులకు వరహాకు – పావు తగ్గించి సిస్తు వసూలు చేయుచుండిరి. ఈ పద్ధతికి 'వంద్ర' యని పేరు. నాయఁడు చనిపోయిన కొన్నాళ్లవఱకీ పద్ధతి గలదు. పాటిబండ్లవారు నాయని బంధుకోటిలోనివారు –

6. కుంపిణీ ప్రభుత్వమువారు గుంటూరు రాకముందు నాయని యధీనములోనున్న యచటి స్థలమునకు దరఖాస్తు పెట్టుకొనిరి. జిల్లా కలెక్టరాఫీసులోని యీ కాగితమును దరువాత నాయని కుటుంబమున కిచ్చిరి.

అమరావతిలోనున్న నాయని శాసనము

“శ్రీ రాజా వాసిరెడ్డి జగ్గన్నగారికి శ్రీ అచ్చమ్మగారికి క్రీ.శ. 1761 సం. 27 ఏప్రియలు వృష చైత్ర బహుళ అష్టమీ సోమవారమున జన్మించి 1783 శుభకృత్సంవత్సరమున సింహాసనారూఢులై మహా రాజాధిరాజ, బహద్దర్, దేశముఖ్, మన్నెవార్, సర్కార్, ముజ్బుజాన్నగర్, ముస్తుఫాన్నగర్, మన్నెరాయ, మన్నెహంవీర, శంకరబసవ, వీరప్రతాప, రాజమార్తాండ, గండరగండాది బిరుదాంకితులై నైజాము దొరతనమువారికి రెండులక్షల నజరుపట్టి సనగళ్ళ కోట భుజకీర్తులు సర్పేచ్ కలగ్గి, తేగకంఠిడాల్, తల్వార్, ఏనుగు అంబారి, 2 వేల సవార్లు వగైరా బహుమతులు 3 వేల మన్సబ్దారి, మధిర, ఖమ్మం వగైరా గ్రామాదులకు ఫర్మానా మన్నెసుల్తాను కితాబును పొంది మద్రాసు దొరతనమువారి వలన తబక్, అత్తర్దాన్, పన్నీర్దాన్, పాన్దాన్ వగైరా బహుమతులు క్రీ. శ. 1802 బందరుజిల్లా నందిగామ పరగణా కల్దిండి, కొండపల్లి పరగణా అనులమన్నాడు నెమలి ఇనుమకుదురు వగైరా 204. గుంటూరుజిల్లా కొండవీడు, వినుకొండ సీమలు రాయపూడి చామర్తి సముతులు కేతవరం పరగణా బొన్నూరు వంటు రాయలకొండూరు పల్లెలు కొల్లూరు, మంగళగిరి, నిజాంపట్నం వగైరా 344 రాజమహేంద్రవరము జిల్లా పలివెల నగరము వగైరా 4 గ్రామాదులకు సనది మిల్కియత్ ఇస్తిమిరార్ ఖానాన్ జాగీర్దారు వలన ఉస్తేబల్లి వగైరా గ్రామాదులకు ఫర్మానాను పొంది మంగళగిరి నృసింహ స్వామివారికి అమరావత్యమరేశ్వర స్వామివారికి అద్భుత

విమాన మండప ప్రాకారగోపురములను మరికొన్ని గ్రామాదులలో శివకేశవాద్యాలయ గోపుర ప్రాకార మండపాదులను చేబ్రోలులో బ్రహ్మాలయమును నిర్మింపజేసి అష్టోత్తర శతాలయములలో నొక్క పర్యాయ మొక్క లగ్నమున శివ ప్రతిష్ఠల గావించి సనాతన నూతన దేవాలయములలో స్వర్ణ ధ్వజ శిఖర ప్రతిష్ఠ లొనరించి హిరణ్యగర్భ క్రతు వొనరించి సంతత మృష్టాన్నదాతలై మూడు పర్యాయములు సువర్ణ రజత తులాభారములు దూగి ధర్మము సేయించి నిరుపమానములైన సప్త సంతానములు వడసి 66 అగ్రహారము లిచ్చి తండ్రిగారి పేరుతో జగ్గయ్యపేట, తల్లిగారి పేరుతో అచ్చమ్మపేట, తమ బిరుదులతో రాజాపేట, మన్నె సుల్తాను పాలెములను నూతనోద్ధారణ గావించి కాశీ రామేశ్వర శ్రీశైలాది దివ్యయాత్రలు సేవించి యసంఖ్యాకముగా యినాములు ఖండ్రికలు గోదానములు నగ్రైరా లిచ్చి నెమలి వాహనారూఢులై ఆదిని లక్ష్మీపురము పిమ్మట అమరావతి రాజధానిగ జేసికొని గజతురగ పదాతి సామంత విద్వత్కవి ప్రముఖ పరివృతులయి 33 సంవత్సరములు ప్రభుత్వముచేసి కీర్తిధ్వజము నెత్తించి జగన్నాథబాబు రామనాథబాబు గార్లను దత్తత చేసికొనిన శ్రీ వాసిరెడ్డి వేంకటాద్రి నాయఁడు రాజా బహద్దూర్ మన్నె సుల్తాన్".

బిరుదులు:— వీరికి శ్రీమన్మహారాజ, రాజరాజ నాయఁడు బహద్దూర్ రాజా మన్నెసుల్తాను, మన్నె హంవీర, మన్నె రాయ, ముస్తుహన్నగరు, ముర్తుజాన్నగరు, వీరశంకర బసవ వీరప్రతాప రాజమార్తాండ గండర గండ అద్వైతనభోజ మహారాజ త్రిలింగ దేశాధీశ అమరావతీ పట్టణ ప్రభూ— యని పేరు లుండెను. అష్టదుర్గానతి హంవీర జన్నెగట్టడి గుప్తజట్టి మల్లుడు సర్ దేశముఖ రెడ్డి కర్ణాట నృపా రమాకమనుండు గడిదుర్గ గండరగండడు కదనవిజయ బసవహంవీర మన్నెరాయ పరరాజ భీకర మన్సబ్దారు రతిపతి చౌశీతి గజఘటా చక్రవర్తి యను బిరుదులు గలవని చాటువులు దెల్పును. తెల్లజెండాలు పవలు దివిటీలు పట్టించుకొను హక్కుండెను. 3 వేల రూపాయల యాదాయమువచ్చు మన్సబ్

దారిని మధిరపరగణాను ఏనుగంబారీలు 2 వేల సవారీల గౌరవమును నైజామువద్ద నందెనని వంశచరిత్రలో నున్నది.

చాటువులు

వేంకటాద్రి నాయుడు

సీ. శ్రీకృష్ణవేణికిఁ జెలువొప్పఁ బాపను
సిరిఁ దేజరిల్లు లక్ష్మీపురంబు
అయ్యూరికుత్తరం బగునగ్రహారమునట్టి
కడుమ్రైన ఫిరంగికొట్టుకలదు
పశ్చిమభాగానఁ బరిఘరముసరస్సున
సారోన్న మేటి సాల కలదు
దక్షిణమ్మున నీమ తన్నిపేరట నొప్పు
పేరుమోసి యచ్చమ్మపేట గలదు
గీ. మేటిరాజులు మన్నెలు మొమ్మ్యఁ గొలువ
గజతురంగంబు లెసఁగఁ గలసి నిలువ
వసుధఁ జెలువొందితివి భళీ! వాసిరెడ్డి
వేంకటాద్రీంద్ర! మన్నెహమ్మీరచంద్ర!

సీ. ఏరాజు కట్టించె నెలకొంటతో సమరాన
శ్రీపురప్రాకార గోపురములు
ఏరాజు ఘటియించె హితభద్రగిరికెక్కి
స్తంభధ్వజస్తంభ గోపురములు
ఏరాజు రచియించె భూరిక్రైశనతపు
రస్తంభవర గోపురాలయములు
ఏరాజు నిలిపెఁ బొన్నూరుపట్టణాధర్మ
కూటధ్వజస్తంభ గోపురములు

గీ. మేటి బాపట్ల గుంటూరు మోటుపల్లి
చింతపల్ల్యాది కుండిన సీమఁ గొన్ని
యూళ్ళ నేతత్ప్రతిష్ఠల నొనరఁజేసె
నతఁడు శ్రీవేంకటాద్రీంద్రుఁ డతులయశుఁడు.

సీ. విబుధేంద్రసేవ్యమై వెలయు క్రౌంచనగంబు
సలలిత వేంకటాచలముగాఁగ
నాశ్వీజశుద్ధ మహానవమ్యాగతుల్
బ్రహ్మోత్సవాగత ప్రజలుగాఁగఁ
బారమార్థిక హోమ పాత్రాన్నభోక్తంబు
తనరఁ దీర్థప్రసాదంబుగాఁగ
శ్రుతగజస్యందనా రూఢోత్సవోన్నతుల్
దివ్యరథోత్సవ స్థితులుగాఁగ
గీ. విశ్వ సర్వంసహాస్థలావిర్భవంబు
తిరుపతిస్థల మమరావతీస్థలంబు
వన్నెఁజెలువొంద విలసిల్లె వాసిరెడ్డి
వేంకటాద్రీంద్రనామ పృథ్వీవరుండ !

సీ. ఏరాజు వాకిట నేప్రొద్దుఁ గృష్ణాన
దీదివ్యతిలకంబు తిరుగుచుండు
నేరాజు హృదయమం దింద్రప్రతిష్ఠితుం
డమరేశ్వరేశ్వరుం డమరియుండు
నేరాజు కెదుటగా నీప్సితార్థము లీయ
వైకుంఠపురిశౌరి వరుసనుండు
నేరాజు నెడఁబాయ కేవేళఁ గేళికై
రాజ్యలక్ష్మియు హృష్టిఁ గ్రాలుచుండు
గీ. నట్టిరాజును వినుతింప నలవియగునె ?
రాజమాత్రుం డటం చనరాదుగాని
వేంకటాద్రీంద్రుఁ డనుచును వినుతిసేయ
వలయు శ్రీవాసిరెడ్డి సత్కులజమణిని.

సీ. "సర్వబుధశ్రేణి సంతరింపఁ దలంచి
గగనావల్లిస్నమౌ కల్పకంబు"
"కల్పకం బదిగాదు కవిచేతనాపతిఁ
క్షేమతోఁ బ్రోవఁ గాస్పించు ఘనుఁడు"
"ఘనుఁడు గాఁ డితఁడు సజ్జన నికరావళిఁ
గరుణింప నవ్వురాకావిధుఁడు"
"విధుఁడు గాఁ డితఁడు కోవిదజనానాదరుఁడై
సిరు లీయనప్పు నిశ్శేసమూర్తి"
గీ. యనఁగ విలసిల్లితౌర జగ్గానసింహ
లక్ష్మమాంబాతనూజ! సద్రాజతేజ!
వాసిరెడ్డ్యన్వవాయ సద్వార్ధిచంద్ర!
ధీరగుణసాంద్ర వేంకటాద్రిక్షితీంద్ర!

సీ. ధరణి నేవిభుఁ డస్వ్యతస భోజరాజంచు
విద్వద్గణంబుచే వినుతిఁ గాంచె
నరయ నే ఘనుఁడిదానింతన రాధేయుఁ
డని రాజసభలఁ బ్రఖ్యాతిఁ గాంచె
నేనృపుం డైదంయుగీనార్జునుం డని
శూరులచేతఁ బ్రస్తుతి వహించె
నేమహాప్రభువర్యుఁ డిల సధునాతన
రుక్మాంగదుండని రూఢిఘటించె
గీ. నఖిలవిద్యా పరిశ్రమాత్యంత దాన
శౌర్య హరివాసరవ్రత చర్యలందు
నట్టి శ్రీవాసిరెడ్డి వంశాబ్ధిపూర్ణ
చంద్రుఁడగు వేంకటాద్రి ధాత్రీంద్రుఁ డలరు.

సీ. సురసరిద్ధరిణ రుద్ద్విరదభిద్ధర కుభృ
ద్ధర శరచ్చరదర స్ఫురితకీర్తి
హరిసఖస్వారు హరి ద్ధరికరోద్ధుర భయం
కర శరోత్కరముఖ ఘోరదరాతి

సురభి కిన్నరకులేశ్వరసుత స్మరమదు
ధ్ధ్వర జనుస్సురుచి సుందరతనుండు
తరణి భూశరద నిర్ఘర కురుట్సురగవీ
హర.సఖామరమణీ వరవితీర్ణి

గీ. నృపతిమాత్రుండె యాశ్రిత నివహ పద్మ
భానుఁడై భూరి ధీర తానూనరత్న
సానుఁడగు వాసిరెడ్డి వంశ ప్రసిద్ధ
వేంకటాద్రిప్రభుండు రవిప్రభుండు.

సీ. భములతో సురపాదపములతో గంగోద
కములతో నీహారకములతోడ
హేతితో నమరేంద్ర వీతితో నైలింప
భూతితోఁ బరమేష్ఠి సూతితోడ
నవ్వుతో విరమల్లె పువ్వుతో జేజేల
బువ్వతోఁ బలుకుల యవ్వతోడ
శూలితో గూఢపాత్పాలితో మౌక్తిక
పాళితో సారంగపాళితోడ

గీ. మొల్లమున నల్లిబిల్లియై యెల్లజగము
నల్లుకొని నీ యశోవల్లి యుల్లసిల్లు
శ్రీవిభాసిత జగ్గభూభృత్తనూజ
వేంకటాద్రీంద్ర! నృపచంద్ర! విజయసాంద్ర!

సీ. లోకప్రసిద్ధ వల్లుట్లనామకగోత్ర
పద్మపంకేరుహ బాంధవుండు
వాసిరెడ్యాఖ్యాన్వవాయ పారావార
శారద రాకాని శాకరుండు
రణరంగఫల్గున రాజ జగన్నాథ
భూజాని సింహాతనూజవిభుఁడు
లక్ష్మీసతీతుల్య లక్ష్మీసతీగర్భ
శుక్తికానర్ఘోరుమౌక్తికంబు

గీ. కొండవీడు దాఁటి వినుకొండ కొంగనపల్లి
బందరు నిజాముపట్న ప్రముఖ రాజ్య
విభుఁడు జగదేకవీరుఁడు వేంకటాద్రి
నాయఁడు బహద్దరు ధరాధినాయకుండు.

సీ. ధాత్రీసురప్రీతి ధనవితరణాంభఃపూరంబుఁ
దూఁగ నేభూపతి తూఁగఁగలఁడు?
నవరత్నకీలిత నవ్యకిరీటంబు
మించి యేరాజు ధరింపఁగలఁడు?
పదినూర్ల శిరములు పరరాజులవి కొట్టి
లీల నేపతి సన్వాలింపఁగలఁడు?
చతురిభరాజిత స్యందనారూఢుఁడై
జక్కఁగా నీక నేరు సల్పఁగలఁడు?

గీ. అతఁడు రాజశిఖామణి ధృతిసురాద్రి
కనక నేతల్పితార ప్రకాశుఁడగుచు
వసుధఁ బెంపొందె నౌరౌర వాసిరెడ్డి
వేంకటాద్రీంద్రుఁ డతుల పృథ్వీవరుండు.

శా. కానీనప్రతిమానమూర్తి యని వక్కాణింతు నిర్థార్తి సీ
ర్వాణస్తోమము లెన్నఁ బ్రత్యహము సాలగ్రామగోదానభూ
దానాన్నప్రతిపాదనార్థులిడి శీతత్విట్శిఖిసేతువను
ధ్యాసూనాంబుధిమేఖలాస్థలి సమాఖ్యం బొంది లీవేగ నా
భూనాథావళి, వేంకటాద్రినృపతీ! పూర్ణప్రభావాన్వితా!

మ. వరహాల్కాసులభంగి సేలువలు కంబళ్ళిట్టి రూపాయలు
న్మరిగవ్వల్బలెఁ గంకణంబులు తృణప్రాయంబుగా నిచ్చి బం
గరుపళ్లెంబులఁ బాయసాన్నమును నుత్కృష్టబ్రాహ్మణాపోశనం
బరలేకిత్తువు వాసిరెడ్డి కులదీపా! వేంకటాద్రీశ్వరా!

శా. ఏరీ నీవలెఁగీర్తిఁగాంచిన ధరిత్రీశు ల్జమీందార్లఁ గా
శ్రీరామేశ్వరమధ్యభూమిని నరశ్రేణి న్విచారింపఁగా
సారాచారతఁగాంచిరో ప్రజల కిష్టాన్నంబుఁ బెట్టించిరో?
ధీరాగ్రేసర! వేంకటాద్రినృపతీ! దేవేంద్రభాగ్యోన్నతీ!

ఉ. అర్థికి నీవొసంగిన పదార్థము భోజన వస్త్ర ధర్మకా
మ్యార్థములౌ త్వదన్యవసుధాధిపులిచ్చు పదార్థముల్విశా
తీర్థ మరీచి కాన్లురస దివ్యసుఖాదులునౌనొ! కావొ! స
త్పార్థివ! వేంకటాద్రివసుధాపతి! నూతనమన్మథాకృతీ!

చ. గుణనిధి! వేంకటాద్రినృపకుంజర! వైభవధీ! భవత్సుధీ
జనకరవంశ జాతముల శత్రుమదేభనికాయ సర్వధా
గణనయనాండజాతములఁ గారణజన్ముఁడ వౌటచేతఁ గం
కణములునిల్వఁగా నొకటఁ గల్పనఁజేసితి వెంతచిత్రమో!

క. అమరావతి యమరావతి
యమరఁగ నింద్రుండు వేంకటాద్రీంద్రుండే
యమరులు గోత్రామరులే
కమనీయము నందనంబు ఘునందనమే.

మ. మురుగుల్ గొల్సులు చంద్రహారములు సమ్మోదోక్తి
నిద్దంపుటుంగరముల్ పోఁగులు పల్లకీలు హయసంఘుం బగ్ర
హారంబులున్ మెఱయంజాలినసేలువుల్ ధనము నెమ్మిన్
వేంకటాద్రీంద్రుచేఁ దఱచున్ గొన్న బహుస్థితుల్ గలిగి వి
ద్వాంసుల్ సుఖం బందరే?

శా. తేజఃకాంతి వితీర్ణిభోగకరుణా ధీసారతన్ బద్మినీ
రాజున్ రాజును రాజరాజు సుమనో రాజున్ నదీరాజు వా
గ్రాజున్ బర్వతరాజు మీఱితివి నీకాసాటి భూరాజులో
రాజశ్రీయుత! వాసిరెడ్డి కులచంద్రా! వేంకటాద్రీశ్వరా!

మ. సురభూమీరుహపంచకంబున, గనూ సూనంబు నొక్కొక్క శా
ఖ రహింగ్ గైకొని వాసిరెడ్డికులరాట్కానుగ్రజుండౌ వెంకటా
ద్రిరసాధీశుని బంచశాఖముగఁ బూర్ణస్వర్ణసూనాళి నమరే
శ్వరపూజాతిశయంబటంచు సురసంఘాతంబుఁ ముదమందెడిన్.

క. ఇలఁగల నృపతులు నీతోఁ
దులదూఁగకయున్న నీవు తులఁదూఁగితివా
బళి బళి బంగారముతో
బలసాంద్రా! వేంకటాద్రి పార్థివచంద్రా!

గీ. వైభవోపేంద్రుఁడగు నట్టి వాసిరెడ్డి
వేంకటాద్రీంద్రుఁడు లోకసంస్తుతి సేయుఁగదఁ
జిన్నదొరలకు నత్తటి గొన్నకరువు
పృథ్విఁగల రాచవారికిఁ బెండ్లికరువు.

క. వెన్నెలవలెఁ గప్పురపుం
దిన్నెలవలె నీదుకీర్తి దిక్కోణములం
దౌన్నత్యంబున వెలసెను
విన్నావా? వాసిరెడ్డి వేంకటనృపతీ!

చ. హితమతి వేంకటాద్రి విభుఁ డేలెడు నల్యమరావతీపురిన్
గ్రతుభుజులన్న వస్త్రములు గాంచరొకప్పుడు భాగ్యదేవతా
హితమతి వేంకటాద్రి నృపుఁ డేలెడు నీయమరావతీపురిన్
సతత సమస్తసజ్జనులు జక్కఁగఁ గాంచెద రన్నవస్త్రముల్

మ. సుమబాణాకృతి! వేంకటాద్రినృపతీ! సుంధర్మభూపాగ్ర్య! నీ
యమరావత్యమరేశ్వరోన్నత సువర్ణాంచన్మణీగోపురా
గ్రమమన్న ద్విజరాట్కళప్రథమపృథ్వి ప్రస్థితింగాంచి కా
ర్యము కాదంచును నిల్చెఁగాక గగనం బంతంతకు న్మించదే!

మ. క్షయసంవత్సర మాఘశుద్ధ శుభచంచద్ద్వాదశీ జీవవా
రయుతశ్రేష్ఠ పునర్వసు ప్రఘష సద్రాశిం దులాభారమే
నయశీలుం డమరావతీపురములో నన్దూఁగి నానార్థిసం
చయహర్షాప్తి ధనంబొసంగెఁ గవులెంచ న్వేంకటాద్రీంద్రు డీ
తియనంగాఁదగి వాసిరెడ్డి కులము న్తేజంబుఁ జెన్నొందఁగన్.

ఉ. ఎన్ని వనంబు లెన్ని కృతు లెన్ని సురార్చన లెన్ని దేవళా
లెన్ని సువర్ణ గోపురము లెన్ని తటాకములెన్ని బావులె
న్నెన్ని పురంబులెన్ని కల వెన్నిఁక ధర్మములెన్న ధాత్రిపైఁ
బన్నిన వేంకటాద్రివిభుపాటి నృపాలుఁడు లేఁడు చూడఁగన్.

క. శ్రీవాసిరెడ్డి కులభవ
పావనుఁడై వేంకటాద్రిపతి భాసిల్లెన్
సేవల వాగ్దీపశిఖా
వ్యావృత కలధౌత కుంభితాహిమకరుఁడై

ఉ. తద్దయు వాసిరెడ్డి కులధన్యుఁడు వేంకటనాయఁ డర్థికిన్
గొద్దిగ నిచ్చెనేని నృపకుంజరు లొక్కని పెండ్లికౌ నహో
గద్దరి మేదినీశ్వరులు కద్దని యిచ్చినయీవి పూఁటకుం
జద్దికిఁ జాలదామె నృపసంపది దాతలనెన్న దోషమే?

క. భూపతిమతి జగతీ భృ
ద్భూపతి శ్రీవేంకటాద్రి భూపతి క్రౌంచ
ద్వీపాకృతిఁ దగు శిఖర
స్థాపిత హరినీలఘటిత తారాపథమై.

చ. కమలజుఁడుర్విపైఁ గవులఁ గాయకుల న్సృజియించి కల్పభూ
జమును సృజింపనైతినని చక్కఁగఁ జక్కని వాసిరెడ్డి జ
గ్గమహిప వేంకటాద్రినృపుఁ గారణజన్ము సృజించెఁ గానిచో
నమితవిహాయితాత్మమతియై చెలువొందునె? చిత్రవైఖరిన్.

శా. సద్వర్ణాంచిత హేమపాత్రతతిలో సత్రంబులోన న్విశి
ష్టాద్వైతప్రముఖద్విజావళిక మృష్టాన్న ప్రసాదోత్సవా
కద్వైపాయను లింపునచ్చిరసుగాఁ గాస్పూను నిస్తుల్య
ష్టద్వైచిత్ర్యగుణాక్రమప్రతిభా భాస్వత్ప్ర ప్రశాంతి
చద్వీపం బమరావతీపురము ......

సీ. అంజనాచలమీఁదఁ గంజోద్భవాండంబు
నిండారు రాసదిగోపురాలఁగ
భానుబింబంబుకైఁ బగలు సోకంగా
గోరాజుచీకటి గుంపులనఁగ
కవిసర్వనాపేటిఁ గనలివచ్చిన గజా
సురగోత్ర నాసన స్తోమమనఁగ
వింధ్యశైలస్థలి వెలది కృష్ణానా
వాంఛాగతోథ రాష్ట్రమనఁగ

గీ. వెలయు నమరావతీపురి వేంకటాద్రి
విభుమనోభీష్టసంచార వీథిఁ దలఁచి
తీర్థవాసంబు గావునఁ దిరుగులాడు
తత్పదావళి మస్తకంతానవశములు.

గీ. వైభవోద్దాముఁడై సత్రి వాసిరెడ్డి
వేంకటాద్రీంద్రుఁ డర్థార్థి వితతి కొసఁగు
నొక్కపూటవ్యయంబు లీలక్కసత్రి
రాజకోటికి నొక యేఁటి భోజనంబు.

ఉ. అక్కడ వేంకటాద్రివిభు సద్భుతచర్యలు సూచివచ్చి తా
నిక్కడఁగూర్చెఁ బండితుల నిద్దఱిలోపల వాసిరెడ్డి వా
రెక్కడ .... యుప్పలపాటి జోగిరా
జెక్కడ నక్కడెక్కడ నదెక్కడ నిర్జరలోకమెక్కడో!

సీ. దీపాల మిసమిసల్ దాపినబంగారు
టోపీశిరంబందు నేఁపుసూప
రంగైన నీమస్త రంగీజరీచెట్ల
లుంగీషోరాయల్ మీటి చెంగలింప
గుజరాతికెంపుల కూర్పుతిన్ననయొప్పు
పలువర్సపైనవ్వు చెలువుపనర
మేచారమునఁ బచ్చపోచీ కరంబందు
మేల్మిజీటీల ముద్దులల్మికొనఁగ
గీ. నరసి చిగురాకు దరవారు వరువజీరు
. . . .

క. జలజారికళలయందును
గలశాంబుధియందుఁ బన్నగప్రభునందున్
నెలవై యలవై తలవై
యలరెన్ నీకీర్తి వేంకటాద్రిమహేశా!

సీ. ఇంతి! యీధీరుఁ డాయింద్రుఁడు గాఁబోలు?
నింద్రుఁడుఁ గాఁడె యో యిగురుబోణి!
కాంత! యీధీరుండు కర్ణుఁడు గాఁబోలు?
కర్ణుఁడుఁ గాఁడె యో కంబుకంఠి!
మగువ! యీ ధీరుండు మదనుండు గాఁబోలు?
మదనుఁడుఁ గాఁడె యో మందగమన!
సుదతి! యీ ధీరుండు సోముఁడు గాఁబోలు?
సోముఁడుఁ గాఁడె యో సుందరాంగి!
గీ. ధర పురందరుఁడొకో? సుధాకరుఁడో? నరుఁడో?
తరణిసూనుండొ? వరధర్మ తనయుఁడొకొ—?
వరమదనకోటిలావణ్య వాసిరెడ్డి
వేంకటాద్రీంద్రుఁడేక దే! పంకజాక్షి!

సీ. అంగుగా నవనవ [illegible] [illegible]
[illegible] నాటు [illegible]
రమణా [illegible] [illegible]
[illegible]
[illegible]
[illegible]
సల్లిపూసం[illegible] [illegible]
సుకవి [illegible] [illegible]
గీ. రాజపోకల [illegible] [illegible]
యరయు మన్నటి [illegible] [illegible]
వరమనకోటి [illegible]! [illegible]
వేంకటాద్రీంద్ర! [illegible]!

సీ. దేవరకోటాఖ్య దేశాధిపత్యము
గల్గియుండిన యోగ్యగణ్యవాడు
సేనాధిపత్యంబు చేతను మెప్పించు
శౌర్యవర్యుల [illegible]వాడు
వరయుగ దమవాసి [illegible]
చేవ చేయించును [illegible]వాడు
కులగోత్ర సంపద గలిగి రాజశ్రీని
మెలగినట్టి [illegible]వాడు
గీ. మొదలుగాగల బంధుపు[illegible] [illegible]
మన్నెసుల్తాన్ బహద్దరు [illegible]
మఱియు బంధుసముద్రుడగు [illegible]
టంచు వర్ణింతు రెపుడు నాయనిన్నృపాలు.

విలాససౌధము

సీ. ఏవంకఁ జూచిన హేమరౌప్యాంచిత
స్తంభముల కడిఁది తళుకులెసఁగు
నెచ్చోటఁ జూచిన హెచ్చైన మృదుహేమ
పటచిత్ర శయనోపబర్హణములు
నేచెంతఁ గనుఁగొన్న నెంచి చెప్పఁగరాని
నిలువుటద్దపు నిగన్నిగలు గ్రమ్ము
నేకడఁ గనుఁగొన్న నెంతో వింత ఘటించు
చిత్రవస్తు సమృద్ధి చెలువుఁజూపు
గీ. నెవరిని జేయి సాఁచిన నెనసి చుక్క-
లందుకొనవచ్చు శ్రీ వేంకటాద్రి మనుజ
రాణ్మహేంద్రు విలాస హర్మ్యంబు మహిమ
వర్ణనము సేయఁ దరమె యెవ్వారికైన!

సీ. శశిలోని మృగము పచ్చల భిత్తికాంతులు
దూర్వాంకురము లని దుముకఁజూచు
మలఁచిన కెంపు పట్టెలఁజూచి మదనుండు
తనమామికపుదొనఁ దలఁచు వెదకుఁ
బవడంపుఁజూరు కల్పకశాఖిచిగురని
కామధేనువు మేయఁగా యతించు
వజ్రనీలస్తంభ వర్ణముల్ శివవిష్ణు
తనువులంచు నగాబ్ధి తనయ లెంతు
గీ. రౌర! నవరత్న బద్ధానుకారిముకుర
నికరరుచి వేంకటాద్రీంద్రు నిరుపమాన
లలిత కలిత సౌభాగ్య విలాసనామ
సౌధవైభవ మగణిత సరణినొప్పు.

వేంకటాద్రి నాయఁడుగారి యాస్థానమునకు బుచ్చి వెంకన్న యను నొక కవి యొక గ్రంథమును రచించుకొని వినిపించి సత్కారము

నొందుట్కై వచ్చెనఁట! ఆతఁడు కులమునఁ గొంచెము కళంకము గల వాఁడఁట. ఆకళంకమును గొంచె మెత్తి యాస్థానములోని యొక కవి ప్రభునర్యాని యభిప్రాయము నిట్లు తెలిపెను—

గీ. కులమునఁ గళంకు దలఁచుకొనుచుఁ గొందఱఁ
గేలిఁ గావించి కందున కేలఁ గొందఱఁ
గగనమున జంపు నీయూఁపఁ గానుబోదు
బుధజనాటవ్యటన్యంటి బుచ్చివెడను.

ఇది విని తరువాత నాయాస్థానమందుండు నేతాన్ర కవిలేచి.

క. కొంకక తమ రాజీసనుచు
బొంకేలగు వేంకటాద్రి భూపాలక! యిగా
న్యంకేల వానికింగల
రంకే యిచ్చోట నిల్పు గనపంగనుకొ.

అని పల్కెనఁట! దాని తాబుచ్చిపెంకన్న యీక్రింది పద్యమును జదివి బహుమానముగ్గైకొని యరిగెనఁట.

ఉ. పన్నిన సత్త్రబంధమున బాగును నోగునుఁ జూడకీసుచే
మన్నన మాలి మాటలను మాటలఁగూడదె? చేయనట్టి యెం
కన్న కులోపమేమి? కులమా కవనానకు వేంకటాద్రిరా
జన్న గణించి మీరలు దయామతిఁ బ్రోచిననాఁడు జాలదే?

ఒకప్పుడొక కవి వేంకటాద్రిప్రభుని దాతృత్వమును గూర్చి తెలిసికొని దర్శించి తనలేమిని బాపుకొనవలెనని కోర్కెతో నచ్చుచుండఁగా గుంటూరుకడ "వేంకటాద్రి నాయఁడు మరణించినాఁ" డను మాటను విని హతాశుఁడై యాశువుగా నీక్రింది పద్యమును చదివి తిరిగి వెళ్లెనఁట.

చ. నలువ! ఛి! ఛీ! నినుం దలఁప న్యాయముగాదిఁక వేంకటాద్రిరా
ట్తిలకునిఁ జంపి యర్థులను దిక్కుమలీ మొనరించితివ్వ? నీ
విలఁ దలకొట్లమారి తన మొన్నటికిన్ విడవైతివౌర! భూ
తలమున నిట్టిరాజును యథావిధి నీతరమా సృజింపఁగన్.

వేంకటాద్రి ప్రభువర్యుండు నిర్యాణమునొందిన పిదప నమరావతీ పట్టణమునుగూర్చి యొక కవి యీక్రింది పద్యమును జదివెనఁట.

ఉ. సోముఁడులేని రాత్రివలె సూర్యుఁడులేని దినంబురీతి శ్రీ
రాముఁడు లేనయోధ్యవలె రాజకులేంద్రుఁడు వాసిరెడ్డి సు
త్రాముఁడు గానరాని యమరావతిపెంపఁటఁ గాలమానమున్
గామవిరోధికిం గడవఁ గాదుగదా మది శంకలేటికిన్.

వర్త్తిం విరూపాక్షశాస్త్రి లను కవికి వేంకటాద్రి నాయఁడుగారు "వారికి వారికిన్ మఱియు వారికి వారికి వారివారికిన్" అను సమస్య నీయఁగా నిట్లు పూరించెనఁట.

ఉ. భూరమణీ మనఃకుముద పుంజసుధాంశుని వేంకటాద్రి ల
క్ష్మీరమణావతారుని భజింతురు రాజులుఁ దత్సుతుల్ హితుల్
సూరిజనుల్ తదీయులును సొంపుగ నాప్రభువిచ్చుఁ గోరికల్
వారికి వారికిన్ మఱియు వారికి వారికి వారివారికిన్.

ఈ మహారాజునుగూర్చి కవిబ్రహ్మ ఏటుకూరి వేంకటనరసయ్యగా రిట్లు వ్రాసిరి.

ద్విపద నూటయేఁబదియేండ్ల నాఁటిభూధవుఁడు
ఆంధ్రమండల పాలకాగ్రేసరుండు
తీరుతీరుగ నగ్రహారమ్ములిచ్చి
తనిపిన కలియుగదానకర్ణుండు
పలికిబొంకని నూత్న పాండవాగ్రజుఁడు
శరణిచ్చితిరుగని సాహసాంకుండు
కృతులు పెక్కందిన కృష్ణరాయండు
ప్రజల బిడ్డలవోలెఁ బాలించినాఁడు
శక్తిత్రయమ్మున సాధించినాఁడు
అసమానమగుకీర్తి నార్జించినాఁడు
మనపూర్వరాజుల మఱపించినాఁడు

నెమలివాహనమెక్కి సమయమ్మునందుఁ
గార్తికేయునిమాడ్కిఁ గనుపట్టినాఁడు
పసిఁడిగోగర్భానఁ బడివచ్చినాఁడు
గోకర్ణుఁడనిపించుకొని మన్నవాఁడు
వెలలేనిరత్నాలఁ దులఁదూఁగునాఁడు
అలకుబేరునికంటె నధికుఁడైనాఁడు
అడిగినవస్తువు లర్పించువేళ
దధీచియప్ప కుందంగ నర్పించువేళ
దానవాగ్రేసరుఁ దలపించినాఁడు
పల్లెదోఁచెడి జేసి భయపెట్టుమన్న
చెంచుమూఁకలగుండె చీల్చించినాఁడు
కష్టనిష్ఠురములం గడనగు పలంకె
చెప్పువారలవెతల్ చెవియొగ్గినాఁడు
సంగీతసాహిత్య సంపన్నఘనులకుఁ
గొంగులో వరహాలు గురియించినాఁడు
గుడులుగోపురములు కోకొల్లగట్టి
మడులుమాన్యములిచ్చి నడపించినాఁడు
వైష్ణవాచారమ్ము వన్నెకుఁ దెచ్చి
శివమతస్థులఁ జేరఁ బిల్చుకొన్నాఁడు
అన్యమతములందు నభిమానముంచి
పలువురమెప్పు సంపాదించినాఁడు
కొల్చువారలకెల్లఁ గొంగుబంగారు
కాంక్షించువారికిఁ గల్పవృక్షంబు
దర్శించువారి కాదర్శస్వరూపి
పచ్చలపతకమ్ము పైఁడికంకణము
ముత్యాలహారాలు మొగలిచెరాయి
రత్నకిరీటమ్ము రవలపోఁగుల్లు
తీర్చైనభుజకీర్తు లారాజమణికి

నాయని ప్రశస్తి

సౌమ్యకుసౌమ్యమై సొబగుఁగూర్చినవి
రాజ్యమా! వానిది రామరాజ్యమ్ము
జన్మమా! వానిది సర్వసాధకము
సౌఖ్యమా! వానిది స్వర్గతుల్యమ్ము
వంశమా! వానిది ప్రాభవాన్వితము
ఇంకేమిగావలె నీనృపాగ్రణికి
అమరలింగస్వామి కగ్రభాగమున
నిలువుటారతిఁబట్టి నిల్చియున్నాఁడు
అమరావతీనాథుఁ డనుచు నిత్యమ్ము
వచ్చిపోయెడువారు వర్ణింతు రితని.

జగన్నాథరాయ రామనాథరాయల

వ్యాజ్యములు

నాయఁడు సుభిక్షముగా రాజ్యపాలన మొనర్చెను. నానాఁటి శరీర పాటవము దప్పి వార్ధక్య మావహించి రుగ్ణుఁడై స్రగ్గెను. రాజ్యమును కుమారుల కప్పగించెనని వారు పాలించుకొను చుండిరని పాణ్యసమా రాధ్యు లిట్లు వ్రాసిరి.

ఉ. అయ్యెడ వేంకటాద్రి వసుధాధిపుఁ డున్నతవృద్ధుఁడౌట రా
దొయ్యన దేహస్వస్థతయుఁ దప్పుట నిజప్రశస్తిప్రధానులున్
నెయ్యము సయ్యముంగలిపి నిర్మలులైన జనేశ్వరాత్మసా
హాయ్యముగాఁగ రాజ్యమఖిలాంగముగూర్చెను బుత్త్రసాత్కృతిన్.

కం. అంతజగన్నాథమహీ
కాంతుఁడు సౌందర్యవిజితకంతుం డగుచున్
సంతతసామ్రాజ్యధురా
క్రాంతవిభూతిం దనరెను గడుఁగా సిద్ధస్థై.

ఉ. బంధువులుం బ్రధానులును బండితులుం గవులుం బురోహితుల్
బంధురసింధురాశ్వరథపంక్తులు ప్రాజ్యవసూధిపాళులున్
గంధిలవృత్తిఁ దన్నలమఁగా ధరణింగని రామనాథరా
ట్సింధురవైరి యేలెను విశిష్టజనాళి నభీష్టవైఖరిన్.

కం. అన్నందన యుగళమున జ
గన్నాథనృపాలుఁ డగ్రగణ్యుండై యా
పన్నులఁ బెన్నిధియై నగ
భిన్నిభవిభవానుభూతి పృథుయశుఁడయ్యెన్.

ఆ. అగ్రగణ్యుఁడైనయట్టి జగన్నాథుఁ
డతులగుణకదంబ నచ్చమాంబ
నర్థికామధేను వగు రంగమాంబను
బరిణయమ్మునందెఁ బ్రభుత మెఱయ.

జగన్నాథ రామనాథబాబులు తండ్రి మరణానంతరము రాజ్య స్వీకార మొనర్చుకొని జగన్నాథబాబు 314 గ్రామములు రామనాథబాబు 237 గ్రామములు పాలించుచుండిరి.[189] జగన్నాథబాబుకు 50 లక్షల రూపాయలు, 5 లక్షల సవరసులు తండ్రియొసంగెను. జగన్నాథబాబు పాలనఁ గూర్చి రామకవి యిట్లు వ్రాసెను.

కం. ఆనృపునివపన్ నయసం
ధాని జగన్నాథబాబు ధరనేలఁగ సం
స్థానిక వృద్ధనియోగము
చే నారోపించె రాజ్యసింహాసనమున్.

వ. అటులారోపించి —

కం. క్షితిధూర్వహుఁడై గుణసం
గతుఁడు జగన్నాథబాబుగా రఖిలజన
ప్రతతికి సుఖమొదవఁగ నయ
యుతమతి రాజ్యంబొనర్చుచుండిన నవోచ్చెన్.

(189) G. Mackenzie – K. D. M. – P. 314 — "Jagannatha Babu, on his father's death, got possession of a hoard of 50 lakhs of rupees and a million sterling."

అన్నదమ్ము లిరువురు వారివారి రాజ్యములు ప్రధాన స్థలంబులఁ బాలించుచుండిరి. ఇరువురినడుమ్య సిద్ధాంతములను నగుబాటులుగాఁ జేసి వినోదములఁ గల్పించుటకు సమయము మొదలైన గోపాలభూపాలుని ప్రయత్నములు తలంచుచుండిరి. ఉభయులకు పొరపొచ్చెములు హెచ్చినవి. ముందుగా రామనాథబాబు మనస్పర్ధలకు లోనయెను. నా స్వంత రాజ్యము నీ స్వంత రాజ్య మేల వలదా యని బోధించిన సత్యమును దాసిని నమ్మి వివాదమును నారంభించెను. ప్రథమముగా సంధిగ్ధ ప్రమాణపత్రముగా నాతని యొద్ద నున్న న్యాయాధికారి కోలుపుల రామారావు ఉన్నత దాగెల మధ్య రామాకా సర్కారు జప్తున నుంచినను రాణి నాధనలు కొంపలు చిక్కెను. ఆకాలమున సెటిల్మెంటు ముఖ్యాధికారిగా రామనాథబాబు మిత్రుండు "బెన్సు" నామము చేసెను. రెండవ వారి నాయకుని రించునని తెలిపెను. సలహాదారులు మోహన ప్రసాదము జగన్నాథబాబునకు రాయబారమంపెను. అన్నరాజ్య ప్రభుత్వపోరాటమునకుఁ గోకఁ ద్రొక్కిన భుజంగము భంగి నాతని తండ్రి చేసిన వీలునామా శాస్త్రీయముగా రాజ్యార్థము వేరు చేసెను, శ్రీశ్రీ భాగవతమునను బెన్సు నాతని కుండిన మాకు మచిలీపట్టణము జిల్లా కలెక్టరయిన రసూలుగా రుండిరని సమాధాన మిచ్చి పంపెను.

కం. తనకోకసుగా రుండిన
ఘనమచిలీ పట్టణాధికారి రసూల్ మా
కును లేడె యనరి కేసరుం
డిన యాలెట్లట్లఁ దీర్పు నెఱపుదురు దొరల్.

అపుడు చేయవలసిన పని యేమని యడుగ సలహాదారు లిట్లనిరి.

ఉ. ఏలయు పేటి సహ్యాజను నీవలనావలనున్న యట్టి నా
ణాలఁ ద్వితీయుసై నికగణమ్ము నియోగ మొసర్చి భూప్రజా
పాలివశ మ్మొనర్చుకొని వారి జనమ్ము నెదర్చి దేశముం
గాలమొఱింగి సిస్తులు సగంబు వసూల్పఱపింపఁగాఁ దగున్.

జగన్నాథబాబుయొక్క యాంతరంగిక వ్యవహారముల సబ్నివీసు అంతన్న పంతులు జరుపుచుండెను. రామనాథబాబు దత్తత యశాస్త్రీయమని పెద్ద దత్తపుత్రుండే సంస్థానమున కంతటి కధికారియని యీ పక్షము వారి వాదన. ఆ పక్షమున వేంకటాద్రీంద్రు మంత్రియగు పొత్తూరి కాళిదాసు వ్యవహరించుచు – చేబ్రోలు భాగమునకెల్ల రామనాథబాబు సర్వాధికారియని వాదింపసాగెను.[190] ఇంతలో జిల్లాకలెక్టరుల కర్జీలు వానిపై నప్పీళ్లు 1816 నుండి 1848 వఱకు సాగెను. ఈ మధ్య సిస్తు బకాయీలచే వాసిరెడ్డి సంస్థానమును గుంటూరు మచులా కలెక్టరులు వేలము వేయించి స్వాధీన మొనర్చుకొనిరి. వ్యవహారము లారంభించిన రెండు సంవత్సరములకే భవనములపైనున్న రాగిరేకు లమ్మంబడెను. నిలువయున్న ద్రవ్య మేమాయెనో యెవరికిఁ దెలియదాయెను.[191] ఈ విషయమును 'ఇలియట్' కూడ 1818లో వ్రాసెను.

---

(190) G. Mackenzie – K. D. M. – P. 313. "The Rajah's affairs had been managed by two confidential Brahmins, Sabnavis Antanna Pantulu and Potturi Kalidas. These two veterans now took each one of the adopted sons of their deceased patron and commenced the litigation which has ruined the family. Subnavis Antanna Pantulu persuaded the elder adopted son Jagannatha Babu to claim the whole property on the ground that the adoption of the younger lad Ramanatha Babu was invalid, while Potturi Kalidas stood by Ramanatha Babu in his claim for the Chebrolu portion which the late Rajah had destined for him.

(191) G. Mackenzie – K. D. M. – P. 314 — "That in 1818 only two years afterwards, the copper sheets were stripped off the roof of the palace at Amaravathy and were despatched to Subnavis Antanna Pantulu at Machulapatam to defray legal expenses. Where all the money went not one seemed to know."

రామనాథబాబు దౌర్జన్యముగా సర్వరాజ్యము నాక్రమింపఁబోవుట

1816 సెప్టెంబరు 19 తేదికి నాటికి నమప్పుడే వివాదము ప్రారంభ మాయెను. రాజవంశీకులు విశ్వాసపాత్రులైనట్టి యొకటి సైన్యము నాయకులు వారి స్వాధీనమునకై రామనాథబాబు పంపెను. జగన్నాథ బాబు సైనికులు వారి వ్యాపారములను సాగనీయక యడ్డగించి వెనుక కంపిరి. అంతట రామనాథబాబునకు సమీపమున నున్నవారు సర్వస్వ గెలు పనుగాని దౌర్జన్యమున నందిన జయము జయముగాదని యున్న—

కం. అలఘుతరమైన విద్యా
బలము బలమ్మగుచు కాక బలమది సొమ్ముల్
గలహించు బలము బలమే
తలపోయ నఖండమైన దౌర్జన్యమునన్.

తలంచి దౌర్జన్య పద్ధతుల వీడి న్యాయమార్గమునగా సాధింప నిశ్చ యించి రెవెన్యూ వ్యవహార మారంభించెను.

రెవెన్యూ వ్యవహారములు

గుంటూరు, బందరు జిల్లా కలెక్టరులకు రామనాథబాబు 1816 అక్టోబరు 5వ తేది నర్జీల వ్రాయించి పెట్టెను. తాను వేంకటాద్రి నాయని రెండవ దత్తపుత్రుడనని పైతృకమగు భాగములో సగము తనకు రావలెననియు నిది పరిష్కారమగువరకు గుంటూరు యీ సంస్థాన మందలి యాదాయమును నిల్పుచేయవలెనని వకీళ్ల మూలమున వినతి పత్రముల వ్రాయించెను. ఇది దాఖలై నంబరు బ్రతివాదిగా జగన్నాథ బాబునకు నోటీసు చేసిరి. అంత జగన్నాథబాబు న్యాయవాదుల ద్వార మున నిట్టు లాన్సరు పెట్టెను.

ఉ. వాది ద్వితీయ దత్తతయె భాన్యముగా నటులైన జ్యేష్ఠ మ
ర్యాదనుబట్టి నీ యదియ ప్రాభవమట్టి ప్రభుత్వమందు నీ
వాదికి భాగ మెట్లొదవు నంశజుఁడౌట స్వజీవనాంశమే
మాదృతి నిచ్చువారమన యంచని యానసరున్ ఘటింపఁగన్.

అర్జీలను, ఆన్సరును– ఉభయుల సాక్ష్యములను, దస్తావేజులు మొదలగు రికార్డులఁ బరిశీలించి బందరు జిల్లా కలెక్టరగు "రసూలు" న్యాయసమ్మతముగా ద్వితీయ కుమారుని దత్తత చెల్లదని జగన్నాథబాబుగారి వాటాలో వాది భాగమును జేర్చివేయని తీర్పు నొసఁగిరి. గుంటూరుజిల్లా కలెక్టరగు "ఓక్సు" వేంకటాద్రి నాయని పారిఖత్తు ప్రకార మెవరి రాజ్యమును వారేలుకొనునట్టు లుత్తర్వుల నిచ్చెను. వాది ప్రతివాదులు ఖేద మోదములతో గృహంబుల కేగిరి. ఈ వివాదములు హెచ్చిన కొలఁది ప్రభుత్వమునకుఁ జెల్లింపవలసిన పేష్కసును ముట్టఁజెప్పని కారణముచే 1817 మే 1వ తేది రామనాథబాబు భాగము జప్తు చేయఁబడెను. 1820 నాఁటికి వాసిరెడ్డివారి సంస్థానము గుంటూరు, మచులా కలెక్టరుల క్రిందకు వచ్చెను.[192]

రెవెన్యూబోర్డు - అప్పీళ్లు

కలెక్టరుల తీర్పులమీఁద నుభయవాదులు రెవెన్యూబోర్డువారి కప్పీళ్లు చేసిరి. వీని రెండిటి నొకే కేసుగాఁ జేసి రికార్డంతయుఁ బరిశీలించి (1) తుది నిర్ణయ మొసఁగుటకు రెవెన్యూవారి కధికారము లేదుకనుక వాది న్యాయస్థానమునందు దావా వేసికొన వలెను. (2) రెండవ దత్తత శాస్త్రీయమైనదని న్యాయాధిపతు లంగీకరించునటుకు వారి పైతృక

(192) G. Mackenzie – K. D. M.– P. 313. "A law suit accordingly began between the two youths; the Collectors of Guntur and Machulipatam attached the greater part of the estates for arrears and the downfall of the family was very rapid."

భాగమును గోరరాదు. (3) అంతనుండి నాసిరెడ్డి సంస్థానమంతయు నవిభాజ్యముగాఁ బ్రతివాదియగు జగన్నాథబాబు స్వాధీనమందే యుండ వలెనని రెవెన్యూ బోర్డువారు తీర్పునిచ్చిరి. ఈ తీర్పు విన్నంతనే రామ నాథబాబు చింతాక్రాంత స్వాంతుఁడై [illegible].

ఉ. ఓటమికగ్గలై తిరిగి [illegible]
[illegible]
గాటపువాంఛ [illegible]
నాఁటికిఁ దీర్పుగన్ [illegible].

ఈ రెవెన్యూ వ్యవహారములు 1818 జనవరిలోను, 1818 ఫిబ్రవరి 2 తేదిని, 1818 మే 14వ తేదిని, 1818 అక్టోబరు 17వ తేదిని అర్జీల రూపములో జరిగెను. కంపెనీ రికార్డులన్నియు [illegible] విధముగా దాఖలై యున్నది.[193]

రామనాథబాబు మచిలీపట్టణము ప్రొవిన్షియల్ కోర్టులో దావా వేయుట

రెవెన్యూ బోర్డువారిచ్చిన [illegible] చేసికొని రామనాథబాబు మచిలీపట్టణము ప్రొవిన్షియలు కోర్టులో [illegible] వ్యయమొసగి 1820 మే 29వ తేదిని దావా దాఖలు చేసెను.

(193) Guide to Guntur — (1795 - 1835) 17-10-1818 -- P. 12. "Succession - Dispute - Proceedings of the Provincial Court of Appeal. The Collector encloses copyof the proceedings of the Board - on the opinion of the Pandits called for by the Appelate Court that both the adopted sons are entitled to equal portions and that the father had effected an unequal portion in his lifetime, the adopted sons are entitled to such unequal portions etc., the Court decides that the younger adopted son is entitled to a moiety from his paying a certain sum to the elder."

దానికి జగన్నాథబాబు- అన్నరు పెట్టెను. కోర్టువారు సంపూర్ణముగా దీనిని విచారించి సాక్షుల, దస్తావేజుల యాధారమున 1824 జూను 24 వ తేదిని జగన్నాథబాబున కనుకూలముగా

ఉ. ఒక్కఁడు పట్టఁబుంచ మఱియొక్కని దత్తత చేసికొంట యే
ఫక్కిని దోఁప దల్లగుట వాది సహించు ద్వితీయదత్తతన్
గ్రక్కున రద్దొనర్చితిమి కావున రాజ్యధురంధరత్వ స
మ్యక్కలసం బొసంగితిమి న్యాయవిధిం బ్రతివాదిగారికిన్.

తీర్పునొసఁగ నతం డఖండముదబ్ధి నోలలాడెను. రామనాథబాబు వ్యాకుల పడెను. తిరిగి ధైర్యముతోఁ బై కోర్టున న్యాయము లేదా యని యప్పీలు చేయ సంకల్పించెను. ఆ తీర్పు (Moor's Indian appeal cases Vcl IV) 23-వ పుటలో వర్ణింపఁ బడినది.

ఈ మధ్య 1822 డిసెంబరులో మద్రాసు గవర్నరు 'సర్ థామస్ మన్రో' గుంటూరుమీఁదుగా నేగుచు దీనిగూర్చి వ్రాయుచు నిరువురు విసుగెత్తిరని యుపసంహరించు కొనుఁడని చెప్పితినని పరిష్కరించు కొనుఁడని బోధించితినని దాని కుభయు లంగీకరించిరి కాని సలహాదారులు ప్రతికూలురుగా నుండిరని వ్యాజ్యమింకను సాగునని వ్రాసిరి.[194]

క్రింది కోర్టులో వ్యాజ్యము జరుగుచుండ 31-5-1819 తేది గెలుపుఁగోరి దేవతల ప్రీత్యర్థమై యజ్ఞములఁ జేయింపసాగిరి. ఇలియట్ వ్రాఁతల ప్రకారము $1\frac{1}{2}$ లక్ష. రూపాయలు మద్రాసులోని మంత్రవేత్తలకు లంచమిచ్చుట కంపిరి. ఇట్టు లెంత వ్యయ మొనర్చినను నాయఁడిచ్చిన 50 లక్ష.లు చాలకాలము సరకు వచ్చియుండ వచ్చునని

(194) Sir Thomas Munro's report – 1822 December. "They are both tired of the suit. I recommended to them to withdraw and to settle the matter amicably. The younger is, of course, anxious to do this. The elder likewise expressed his willingness, but his native advisers are against it, and I imagine the suit will proceed."

వ్రాసెను.[195] ఇట్లు నాయని ధనము [illegible] హారతి యయ్యెను. ఈ తగవులయందు కొన్ని [illegible] వ్రాసెను.[196]

వ్యవహారములు [illegible] వీను న్యాయస్థానము [illegible]!" అనెను. ఏమనగా [illegible] నని పిలువ బడెను. [illegible] వాసిరెడ్డి సంస్థానమున [illegible] ప్రసాదు వ్రాసినది సత్యము. "[illegible] గొప్ప గృహములు [illegible] పేరును వసు భాగ్యములను [illegible] రాల సంపాదించిరి. [illegible] సైతము సముద్రము [illegible] లైరి. ఇన్ని [illegible] 1844 వ [illegible] రాసులతో, నిండియుండిన సంస్థానము [illegible] నయ్యెను. నానారాజన్య చరిత్ర – పుట 70.

రామనాథబాబు

మద్రాసు హైకోర్టు (సాదరుకోర్టు) అప్పీలు

రామనాథబాబు ప్రొవిన్షియల్ కోర్టువారి తీర్పుపై మద్రాసు హైకోర్టునకు అప్పీలు చేసెను. జగన్నాథబాబుగారు [illegible]

(195) Sir Elliot's report. "That a Lakh and half was remitted to Madras to bribe Pandits and purchase Mantrams, but even with expenditure such as that Fifty Lakhs ought to have lasted longer."

(196) G. Mackenzie – K. D. M. – P. 313. "His possessions were left as a prey to the law Courts."

Partly embezzled by the confidential servants, partly squandered in legal expenses."

దాఖలు చేసిరి. ఈ అప్పీలు తేలకముందే జగన్నాథబాబు 28-2-1825 తేదిని మరణించెను.[197] వెంటనే రామనాథబాబు సంస్థానమునకు వారసుడనని ప్రొవిన్షియల్ కోర్టులో దావావేసెను. కాని 22-12-1825 తేది జగన్నాథబాబు భార్యయగు అచ్చమ్మగారి పక్షమున వ్యాజ్యము పరిష్కారమయ్యెను. ఈ డిక్రీనిబట్టి రామనాథబాబు తిరిగి సాదరు కోర్టులో నప్పీలు చేసెను. వీరి యప్పీళ్లు రెండు హైకోర్టులో నిల్వయుండెను. పెదబాబుగారి యనంతరము చినబాబుగారు బలాత్కారముగా రాజ్యము నాక్రమించి పాలించుట చూడజాలక యచ్చమ్మగారు ముందుగా దావావేసిరి. తా నగ్రపత్నినని, భర్త మరణానంతరము వారసురాలనని యిది తేలువరకు సంస్థానము "కోర్టు ఆఫ్ వార్డ్సు" పరముగా నుండవలయునని కోరెను. కోరినట్లు సంస్థానమును దమ యధీనములో నుంచున ట్లనుమతించి కలెక్టరులు స్వాధీనపఱచుకొనిరి. స్త్రీ న్యాయస్థానమున కెక్కుట కుటుంబగౌరవమునకు హానియని రామనాథబాబు తలంచెను.

కం. మానుషము వదలి మా సం
స్థానమునకు సత్ప్రతిష్ఠ సమకూర్పంగ నీ
చాన తనపేరు కోర్టుల
లో నెక్కించెఁగద సప్పశలోకము నవ్వన్.

అని విచారించి యచ్చమ్మకడకు రాజీకై వకీలు నంపెను. అతఁ డిట్లు చెప్పెను.

మ. ధనమొంతేనియు లోణాసీఁగలరు నీతాత్పర్య మట్లొప్ప కుం
డిన నీకోరిన యూళ్లురైదు పదియు న్నీ జీవనోపాధికిం
దనరింపంగలఁడింక నీ యనుమతిం దా రాజ్యముం జేయువాఁ
డనుమోదించి యకీర్తి కారణపు వ్యాజ్యం బార్పఁగాఁ గోరెడిన్.

(197) G. Mackenzie - K. D. M. - P. 315 – "On Feb 28th, 1825, the elder brother Jagannatha Babu died."

అచ్చమాంబగారి రాజ్యక సన్న్యాసి సాధించెను. రామనాథబాబు తనపై వేసిన దావా కొట్టివేసెను. కోర్టువారు సమగ్రముగా రికార్డులు పరిశీలించి రామనాథబాబు [illegible] అచ్చమాంబకే న్యాయమంతయు రామనాథబాబుకే [illegible] తరువాత సీమయే సంస్థానమునకు [illegible] 22-12-1825 తేదీ తీర్పు నొసంగిరి. దీని నకళ్లు గైకొని రామనాథబాబు [illegible] అప్పీలు చేసెను. అచ్చమాంబ దీని కాన్పుల [illegible]. [illegible] జగన్నాథబాబుగారి ద్వితీయ పత్నియగు రంగమాంబ [illegible] దత్తపుత్రుడే సంస్థానమునకు వారసుడని [illegible].

ఉ. నాయజనానిగా [illegible]
రీ యుభయ ప్రవాహములు [illegible]
న్యాయవిధిని [illegible]
న్యాయసభని [illegible].

ఇట్టి హైకోర్టువారి యుత్తరవును రంగమ్మ [illegible] దాను సంరక్షకురాలుగా నుండి 6-9-1826 తేదీన రామనాథబాబును, అచ్చమ్మను ప్రతివాదులుగా జేసి సంస్థానమును [illegible] దత్త పుత్రుండే సంస్థానాధికారి [illegible] దావా వేసెను. ప్రతివాదు లిరువురు దీనికి ప్రతివాదములు [illegible]. [illegible] న్యాయస్థానమువారు రామనాథబాబు [illegible] రంగమ్మ [illegible] పరిశీలించి యచ్చమాంబకే సంస్థానమునకు సర్వాధికారిణి యని 11-5-1827 తేది తీర్పొసంగిరి. రంగమ్మ, రామనాథబాబుగార్లు తిరిగి యప్పీలు చేయ సంకల్పించిరి. ఇంతలో మద్రాసు [illegible] ఒకస్నదార నచ్చియుండుటచే సాయమొనర్చునని యప్పీలును రామనాథబాబు చేసెను. వీని యప్పీళ్లు మూడును మద్రాసు హైకోర్టులో నుండెను. రంగమ్మయు 22-10-1829 తేదీ నప్పీలు చేసెను. ఈ రీతిగా మువ్వురి వ్యవహారములు హైకోర్టులో నడచుచుండెను.

ఒకనాఁడు ప్రస్తావవశమున ఓకన్సుదొర హైకోర్టు జడ్జీలతో రామనాథబాబునకు జరిగిన యన్యాయమునుగూర్చి చెప్పుచు నీకోర్టులోనైన న్యాయము గలిగింపఁ గోరెను, ఈ వ్యాజ్యము మధ్యలో సంస్థానమునకు నిక్కట్లు పెక్కు గలిగెను.

కం. అయ్యెడ బహుధాచరితం
బయ్యెఁ బ్రభుత్వమ్మునకుఁ ట లసవతరము మెం
డయ్యెను మాంద్యగ్రస్తం
బయ్యెం దొరతనము వెలితియయ్యెం బెట్టున్.

ఆదాయమంతయు నుద్యోగులు తస్కరింప సాగిరి. 1832, 1833 నందనలో క్షామములు వచ్చెను. సిస్తులు సైతము చెల్లవాయెను. దోపిళ్లు మెండాయెను. రెండేండ్లు పంటలు పండలేదని మెకంజి వ్రాసెను.

కం. ఆ వాసిరెడ్డి రాష్ట్రము
వావిరి సక్కఱనువలన వైభవహీనం
బై వరలె నార్వశేయుని
చేఁ బీల్చంబడెను తొంటిసింధువు మాడ్కిన్.

పేష్కసుకు నాఁడు చెల్లింపకుండుటచే 16 లక్షల బకాయిపడెను. రంగమ్మ యప్పీలుమీఁద హైకోర్టు క్రిందికోర్టును సాక్ష్యము గైకొన నాజ్ఞ యిచ్చెను. రంగమ్మ దత్తతకుఁ బ్రబలాధారముగా జగన్నాథబాబు మచులా కలెక్టరగు రాబర్ట్సును జూడఁబోయి తన దత్తుఁడగు లక్ష్మపతిని జూపించెనని దీనిని రాబర్ట్సు రెవెన్యూబోర్డునకుఁ దెలిపెనని తెలియుచున్నది. కాని 5-7-1830 తేది ప్రొవిన్షియల్ కోర్టువారు రంగమ్మకు వ్యతిరేకముగాఁ దీర్పొసంగుచు దత్తత చెల్లనేరదని వ్రాసిరి.

రంగమ్మ దీనిపై అప్పీలు చేసెను. సదరుకోర్టువారు మూడప్పీళ్లను విచారించి న్యాయాధిపతులు 14-3-1832 తేదీ నాడీ తీర్పునిచ్చిరి.[198]

1. చావా లక్ష్మీపతి జగన్నాథబాబు దత్తపుత్రుడు కాడు.
2. రామనాథబాబును నాయుడు దత్తత చేసికొనెను.
3. జగన్నాథబాబు, రామనాథబాబు అవిభక్త సోదరులు.
4. భర్త మరణానంతరము అచ్చమ్మ రంగమ్మలు మనువర్తికి మాత్రమర్హులు.

ఈ తీర్పువలన రామనాథబాబు సంస్థానమును కైవసము చేసుకొనెను. అచ్చమ్మ రంగమ్మలు దుఃఖితులైరి. రామనాథబాబు కుంఫిణీ ప్రభుత్వము ద్వారా రాణులకు లేఖ పంపుచు సుఖముగా రాజ్యము నేలుకొన్నాని వ్రాసెను. అచ్చమ్మ రంగమ్మలు మరల ఇంగ్లాండు ప్రీవీకౌన్సిలుకు అప్పీలు చేసిరి.

రామనాథబాబు రాజ్యమేలుకొనుట

1832 నుండి 1848 మార్చి 2 వ తేది ప్రీవీ కౌన్సిలు తీర్పు వచ్చు వరకు రామనాథబాబు వాసిరెడ్డి సంస్థానమున కధిపతి యయ్యెను.

(198) G. Mackenzie K. D. M. – P–315 "On the 14th of March 1832, the Sadr Court at Madras, pronounced one judgment for the three pending appeals. The decision was to the effect that Chava Lakshmipathi was not adopted by Jagannatha Babu, that the second brother, Ramanatha Babu, was duly adopted by Rajah Venkatadri, and that as Jagannatha Babu and Ramanatha Babu were undivided brothers, the widows Atchamma and Rangamma were entitled only to maintenance from the date of their husband's death. This decision gave to Ramanatha Babu what was now left of the estate of Rajah Venkatadri Naidu—"

ఈ మధ్య నితఁడే న్యాయసమ్మతమైన జమీందారుగా భావింపఁబడెను. గుంటూరు, మచిలీపట్టణము జిల్లాకలెక్టరులు సంస్థానమును జప్తుచేసి వారి యధీనములో నుంచుకొనిరి. రామనాథబాబు 1833 మే 6వ తేది తన సంస్థానమును స్వాధీనపఱుప హైకోర్టులోఁ బిటీషను బెట్టుకొనెను. తగిన హామీ నిచ్చినచో సంస్థానము స్వాధీన మొనర్పఁబడునని తెలియఁ బఱిచిరి. 1834 జనవరిలో మఱియొక పిటీషను బెట్టెను. 2,50,000 హామీ నిచ్చిన సంస్థాన మీయఁ బడుననిరి. దీనిని చెల్లింపలేక లవణాసు కొఱకు దరఖాస్తు పెట్టుకొనఁగా నెలకు 1200 రూపాయ లిచ్చుచు దానికిని హామీ కోరిరి. తుదకు మఱొక పిటీషను బెట్టఁగా భూమి విక్ర యింప రాదను నియమము మీఁద 1836 జులై 27వ తేదిని సంస్థాన మును స్వాధీన పఱుప నాజ్ఞయిచ్చిరి.[199]

1837 మార్చికి లక్ష్మీపతి నాయనికి మెజారిటీ వచ్చెను. అప్ప టికి రామనాథబాబును గవర్నమెంటు పక్షమున మేనేజరుగా నేర్పాటు చేసిరి. అతని యధికారము దుర్వినియోగము పాలాయెను. రైతులకుఁ దక్కువ రేట్లకుఁ గౌళ్లకిచ్చుచు, ఫోర్జరీలు చేయుచు వారినుండి యధిక ద్రవ్యమును నార్జించుచుండెను.[200] లక్ష్మీపతినాయఁడు రెవెన్యూబోర్డు వారికి రామనాథబాబు దుర్వ్యయమును చేయుచు సంస్థానమును సక్రమ ముగాఁ బాలింపుట లేదని కలెక్టరులక్రింద నుంపవలసినదిగాఁ గోరుచు నొక పిటీషను బెట్టెను. (Monroe Volum V-P. 192) 1832–1833 నందన సంవత్సరములో భయంకరమైన క్షామము వచ్చెను. దీనిని డొక్కల

(199) Moore's Indian appeals – Vol V – Page 192 "The Court direct that whatever lands the Collectors of Guntur and Masulipatam may have in their charge belonging to Vasireddi estate, and attached under order of the Provincial Court be delivered over to the petitioner, Ramanatha Babu."

(200) G. Mackenzie – K. D. M. P-315. "His management was not successful and in some respects was fraudulent as he accepted for his own purpose large sums when granting leases on unduly low rents."

కలదని మెకంజి వర్ణించెను. దైవాలు సిబ్బందులు చెల్లింపలేని స్థితిలో నుండిరి. రెవెన్యూయధికారులు రామనాథబాబు పాలించిన కాలములో గుంటూరు జిల్లాలో రు21,68,956, లు8,53,276-7-0లు మచిలీపట్టణపు జిల్లాలోను బకాయి పడెను. 8-1-1842 తేదిని గుంటూరులోని వాసిరెడ్డి సంస్థాన భూములను సర్కారువారు గైకొనిరి. 10-6-1843 వరకు సర్కారుక్రింద నుండెను. రు26, 22, 291లు బాకీ పడుటచే నా భూములని వేలము వేయ నిర్ణయించిరి. 17-2-1846 తేదిని గుంటూరు కలెక్టరు రామనాథబాబును బాకీపడిన రూ. 31,95,284 6అ. 4పై. లు మూడు దినములలోఁ జెల్లింపవలసినదని లేనిచో సంస్థానమును వేలము వేయుదుమని చెప్పెను. రామనాథబాబు చెల్లింపలేనని చెప్పఁగా 1-4-1846వ తేదిని రు5000లకు వేలము వేసిరి. అట్లే మచిలీ పట్టణము భాగమును [illegible] రు 28,06,737లు బకాయికై 12-2-1849 తేదిని వేలము - రు. 5000 లకు వేసిరి. అంతకుముందే రామనాథబాబు 19-6-1843 తేది ఖరారునామాలో గుంటూరు జిల్లాలోని తన హక్కులను వదలుకొనునట్లు వ్రాసి యిచ్చెను.

క్రీ. శ. 1842లో వాసిరెడ్డి సంస్థానమును రామనాథబాబునుండి తీసికొని గుంటూరు, మచిలీపట్టణపు కలెక్టరులు స్వాధీనము చేసుకొనిరి. వేలమునకుముందు లక్ష్మీపతినాయుఁడు 1843 జూనులో మద్రాసుగవర్నరు కొక యర్జీని, రెవెన్యూబోర్డునకు మరియొక యర్జీనిఁ బంపుకొనుచు వేలమును ప్రీవీ కౌన్సిలు తీర్పువరకు నాపవలసినదిగాఁ గోరెను. కాని లాభము లేకుండెను. తిరిగి 1846 మార్చి 28వ తేది నితఁడు మద్రాసు గవర్నరునకు మరియొక పిటీషను బెట్టెను. వేలము నాపవలసినదని, సంస్థానమును దన కప్పగింపవలసినదని మామూలు శిస్తుగాక యదనముగా రు. 50 వేలు చెల్లింపఁగలనని తెల్పెను. కాని 21-4-1846 తేది యర్జీ త్రిప్పివేయఁబడెను. 30-3-1846 తేది పెట్టిన యర్జీకూడఁ ద్రిప్పి వేయఁబడెను. 1846 జనవరి 20వ తేది గుంటూరు జమీందార్ల విషయమై ప్రభుత్వము చేసిన నిర్ణయమే చివరిదని పిటీషనుదారు ప్రార్థన

మంగీకరింపఁ బడదని ప్రభుత్వ కార్యదర్శి యాజ్ఞాపత్రము నంపెను. ఈ విధముగా - ప్రీవీకౌన్సిలు తీర్పులోపుగా నే ప్రయత్నములును ఫలింపలేదు.

ఎలియటు తీర్పు - లవణసులు

రామనాథ బాబు సంస్థానపాలకుఁడు కాఁగా నచ్చమ్మ రంగమ్మల కనవరాసము కష్టము కల్గుచుండెను. వీరిదువురు ప్రీవీకౌన్సిలు కప్పీలు చేసిరి. అప్పీలు వేలు మధ్యకాలములో ఎలియట్ దొరవారి కమిటీ విచారణక్కై వచ్చెను. వారిట్లు వ్రాసిరి.

ఉ. వారలలో బకాయపడువారి గుఱించి బకాయలింక నీ
లేరు ప్రభుత్వమున్నలుపలేదు బకాయులక్రింద నూళ్లు స
ర్కారు వశమ్ము నద్దుచ్చకొని రాబడికిం దగినట్టు లీజమీం
దారుల కెల్లలోనసు లోనద్బుటబాగనివ్రాసి వెండియున్.

వాసిరెడ్డివారి వంశవిస్తృతినిబట్టి లక్ష.రూపాయల లవణాసు నీయవచ్చునని రి. జిల్లాకలెక్టర్లకుఁ జెల్లింపవలసిన పేష్కసులను జమీందార్లు ప్రభుత్వముక్రింద వేలము వేయ నాజ్ఞల నొసంగిరి.

గీ. అందు వాసిరెడ్డినయిన యెస్టేట్ల నా
బాదియయిన పెదప వారసుల కొ
సంగఁదలఁచి యిపుడు సర్కారున నమూదు
సటుతు మెవరు పాటపాడవలదు.

కం. అని జట్టికాంధ్ర కార్డరు
దనరించి కృష్ణోభయోరు తట కనదుప వ
ర్తనము లయిదయిదు వేలకుఁ
గొనిరి ఖరీదులు ఘటించి కుతలాధ్యక్షుల్.

ప్రివికౌన్సిలు తీర్పునకు కొంగుబాటు జరుగుచుండెను.[201]

వాసిరెడ్డివారి కుటుంబములోని వెంకమ్మగారికి రు 350, పార్థ తమ్మగారికి రు 250, జగన్నాథబాబు భార్యలగు లచ్చమ్మగారికి రు 200, రంగమ్మకు రు 200, రామనాథబాబు జీవితకాలము రు 1000 లు, వేంకటాద్రి నాయని పినతండ్రికి రు 385, కట్టు జీతము లేర్పాటు చేసిరి. అపుడు రామనాథబాబు

మ. అల ఎల్లాప్రగడాన్వయాంబుధికి జంద్రుండై విరాజిల్లు నా
త్రులకుం దోచినమాత్రికిన్ జేసినకీర్తి చూపుదానముగా, దేవాల
శ్రీలన్నై చిన్నర పెమ్మసాని పరిశత్రు గ్రామాభిరామ ప్రాభవము
బలరాజించిన మేటికిట్టి గతియా నేమనియీ యెంచుదున్!

అని మిక్కిలి చింతించెనట. ఒకసారి స్యూయలుగారు అమరావతి స్తూపమును బరిశీలించుటకు వచ్చి దేవాలయమును దర్శించగోర నచటి పురోహితులు అడ్డగించిరి. నాయని మనుమలు వీరపుడు 1881 డిసెంబరులో బర్గెసుకు విశేషసహాయము నొసగ్చినని బాబుగోపాలబాబులే స్యూయలు ద్వార దేవాలయమును బ్రవేశించి శాసన పరిశోధన మొనర్చెనని మెకంజీ వ్రాసెను. G. Mackenzie – K. D. M. – P. 164. "Two grand sons of his cousin live on an allowance given them by Govt. They greatly assisted R. Scuell, in his investigations and it was through their courtesy in Dec. 1881, that Dr. Burgess has enabled to enter the temple and inspect the inscriptions, not withstanding the opposition of the brahmins." వీరు రామనాథబాబుగారి కుమారులు.

---

(201) Memorial of V. Lakshminarasimha Naidu – P. 5. "That the Zamindary was thereupon sold on 1st Aprial 1846 and brought in by Govt. for the nominal sum of Rs. 5000.

G. Mackenzie – K. D. M. – P. 315 — "In 1846, they were formally brought to sale and bought in by the Govt., while in 1849, the Court of Directors read Sir W. Elliot's report decided that the Guntur Zamindaris were permanently resumed."

ప్రివీకౌన్సిలు తీర్పు

జగన్నాథబాబు భార్యలొనర్చిన యప్పీళ్లు విచారణకు వచ్చెను. 1846 జూను జూలైలలో హియరింగు జరిగెను. 29–2–1848 తేది ప్రివీ కౌన్సిలువారు చేర్పఱిచిన జుడిషియల్ కమిటి యిచ్చిన తీర్పును 2–3–1848 తేదిని ప్రివీకౌన్సిలువారు ధ్రువపఱిచి డిక్రీ యిచ్చిరి. ఈ డిక్రి 113 పుటలుగల్గి మూరుయొక్క నాల్గవ సంపుటములోఁ బ్రకటింపఁబడెను. ఆ తీర్పులోని యంశములివి. 1. 14–3–1832 తేది యిచ్చిన మద్రాసు హైకోర్టు తీర్పు పూర్తిగా మార్పఁబడవలెను. 2. రామనాథ బాబు దత్తత శాస్త్రీయమైనదికాదు కాన చెల్లదు. 3. వంశపారంపర్యముగావచ్చు వాసిరెడ్డి సంస్థానములో నితనికి భాగములేదు. ఇది యంతయు జగన్నాథబాబునకు మాత్రమే చెల్లును. 4. నాయఁడు స్వార్జితమైన యాస్తి నిచ్చినచో దానికి రామనాథబాబు హక్కుదారుఁడగును. 5. జగన్నాథబాబు చావా లక్ష్మీపతిని దత్తత గైకొనుట శాస్త్రీయమైనది. ముఖ్యముగా రాబర్టు సాక్ష్యమును నమ్మినట్లు తీర్పులో వ్రాసిరి. దీని ప్రకార మమలు జరుపుఁడని మద్రాసు హైకోర్టు కంపిరి.[202] ఇంగ్లండు బ్లాకుహౌసులోఁ బ్రఖ్యాతిగాంచిన ఛాన్సరీదావాను బోలియుండెనని మెకంజి వ్రాసెను. (The suit resembeled the famous chancery suit in 'Black House') ఈ తీర్పునుగూర్చి రామనకవి యిట్లు వ్రాసెను.

(202) G. Mackenzie – K. D. M. – P. 316. "They decided that the adoption of the second brother, Ramanatha Babu was invalid and that he could not inherit any of the ancestral property of Rajah Venkatadri Naidu which must all pass to Jagannatha Babu but that the younger brother, Ramanatha Babu was entitled to any acquired property given him by Rajah Venkatadri Naidu. The adoption of Chava Lakshmipathi by Jagannatha Babu was held good with the following remarks."

చం. నడినల పార్లమెంటు సభవారు దిశాగ్రము జూచి యెంతయుం
దడవితి యుందురా కొక్కనిక పస్తకసాధవు లీవ్యపసాహ యే
ర్పడపది "లా" యను వేఁకగుట రక్షగరించినవాఁక నాన్య చో
ప్పడరఁగ రామనాథనసుధాపురమందు ఘటింపనట్టనన్.

మ. తను దర్శింపఁగ నేగుదెంచిన జగన్నాథేశ్వరోన్నన్న రా
తనయున్వేఁడనఁడన్న మాగ్స్రగాఁడు స గస్త్వేశ్వరోన్మాదను స
జ్జననాథుండఁటకేఁగించె నాకనుమ సాక్ష్యంబిమ్ము రాజ్యస్థ నాఁ
జనుఁజిల్లావిభుసూక్తి సమ్మతిని మానవ్యంబఁటమఁగ గావ్రసన్.

మ. సడుపంబోలవ్రక్రింటిబిట్టులఁ జగన్నాథార్పితా పు
త్రుండు లక్ష్మణపతినాయఁ డత్యుపత్తి సుమనోష్ప్రభులోన్వష్టి క
ష్టుఁడు తద్వర్తిత సమ్మనారమని తీర్పుం జేసి నగ్నాంటి సం
దడరం బారలమెంటువారు నిజోన్నత్యారాజిగా గాంచనన్.

కం. ఆపగిది సహోధర్మస
భాపతులిందుఁ బొరపడిన వారసుఁడుం దదా
గోపితవిధ మాద్భుగ యా
గోపుదారల్ తీరుపు న్నిరూపించి వెసన్.

శా. ఆతీర్పన్వసువాని క్రీథశకి (1848) హూణాబ్దంబునసల దంపఁ గా
నేసద్వత్సరమందు మార్చి నెలయుందింగ్లాండు నుం డిండియా
కేతెంచె న్విని వాసిరెడ్డ్యభయ ధాత్రీశుల్ తదీయప్రజా
వ్రాతంబుల్ ముదముప్పెయాధిఘర నిర్మగ్నాత్ములై వర్తిలన్

ఆ. నరుసనీమలీర్పు వచ్చెడివఱకుఁ గ
ష్టంబు బాకిపడుట పన్ను క్రిందఁ
బ్రాభవమ్ముపోయి రామనాథశీమా
పతికి లవణ నేరుపడుటవలన.

కం. ఆయనకు నొసఁగు వేరూ
పాయలు సర్కారువారు పైతీర్పున భూ
నాయకుఁడగు లక్ష్మీపతి
నాయనకున్ ట్రాన్సుఫరు నొనర్చిరి పెలుచన్.

కం. వెసలక్ష్మీపతినాయం
డెసఁగఁ దను న్యాసిరెడ్డి యెస్టేటుకు వా
రసుచేసి కుంపిణీవా
రొసఁగెడు లవణసు సహస్రమొందుచు నాత్మన్.

సంతసించుచుఁ దనకువచ్చు వెయ్యిరూపాయలతోఁ గాలము గడుపు కొను చుండెను. మదరాసుకు సమీపమున నుండవచ్చునని యేకామ్ర నాథుని నివాసమగు కాంచీపురమున బంధుమిత్ర పరివారముతో నుండెను.

రామనాథబాబు మనోవ్యాకులతతో 1859సం. మరణించెను. చనిపోవునపుడు భార్య, కుమారు లిరువురుండిరి. దశరథనాయఁడు, శివప్రసాదనాయఁడను వీరమరావతిలోనే యుండిరి. లక్ష్మీపతినాయఁ డిరువదై దేండ్లు సంస్థానమునకై పోరాడెను. లాభములేక నిరాశా హృదయుఁడై ప్రాణము వీడెనని లక్ష్మీనృసింహనాయఁడు వ్రాసిన యర్జీలోఁ గలదు. (That Lakshmipathi Naidu having carried on a bootless fight for the estates for over a quarter of a century, died of a broken heart at his failure to regain them) లక్ష్మీపతి నాయఁడు సంస్థానమున కనేకములైన యర్జీలు దాఖలు చేసెను. ప్రీవీకౌన్సిలు డిక్రీవచ్చిన తరువాత 29-1-1849 తేది రామనాథబాబుచేసిన యకృత్యములకు నిర్బంధింపను, జప్తుచేసిన సంస్థానమును దన కిప్పింపను గోరెను. మద్రాసు హైకోర్టు దీనికిఁ బ్రత్యుత్తర మీయలేదు. 11-1-1849 తేదిని రెవెన్యూబోర్డు నందిగామ జమీక్రింద బకాయ రు28,06,737లు ఫిబ్రవరి 12వ తేది లోపు చెల్లింపనిచో బందరు కలెక్టరాఫీసులో జమీ వేలము వేయఁబడునని తెలిపెను. 8-2-1849 తేది

వేలము నొప్పుదేసి దానిని [illegible] లక్ష్మీపతినాయుడు మద్రాసు హైకోర్టులో వ్యాజ్యము [illegible]. దాని [illegible] చేయుటచే హైకోర్టువారు జోక్యము [illegible]. [illegible] 2-4-1849 తేది ప్రీవీకౌన్సిలు [illegible]. [illegible] లాభము లేకపోయెను. 21-12-1850 [illegible] సంస్థానమును [illegible]. [illegible] 21-12-1851 తేదీని [illegible]. (The Govt. cannot accede to the request contained in this petition) [illegible] ప్రీవీకౌన్సిల్ కీయున అప్పీలు చేసెను. [illegible]. 1852 జూను 16వ తేదీని [illegible]. [illegible] 5-7-1852న ఈ విధముగా [illegible].

The report of the Judicial Committee of the Privy Council dated the 5th of July, 1852, and the order in Council made thereon, were as follows :

"The Lords of the Committe, in obedience to your Majesty's said order of refernce, have this day taken the said petition into consideration, and having been attended by Counsel on behalf of the petitioner, and likewise on behalf of the East India Company, their Lordships do this day agree humbly to report to your Majesty as their opinion, that the said Court of Sudder Dewanny Adawlut, at Madras, ought to be ordered forthwith to carry into execution. Her Majesty's order in Council of the 2nd of March 1848 (321) made upon the hearing of the said appeal, and to direct the Collectors of Guntur and Masulipatam, and those districts in which the Vasireddy estates are situated to put the Appellant Rajah Lakshmipathi Naidu, in possession of the said property, in pursuance of the report of this Committee, of the 29th of February, 1848 and of Her Majesty's order in Council, of the 2nd of March, 1848 approving the same, reserving to the Madras Government, and to all persons

except the respondents in the original appeal, the right to appear for their interest, if any.

Her Majesty having taken the said report into considertion, was pleased, by and with the advice of Her Privy Council, to approve thereof, and to order, as it is hereby ordered, that the Court of Sudder Dewanny Adaulut, at Madras, do forthwith carry into execution Her Majesty's order in Council, of the 2nd of March 1848, and that the said Court do direct the Collectors of Guntur and Masulipatam, and of those districts in which the Vasireddi estates are situated, to put the Appellant, Rajah Lakshmi Pathy Naidoo Bahadoor, in possession of the said property, in pursuance of the report of the Judicial Committee of the Privy Council, of the 29th of February, 1848 and of Her Majesty's said order in Council of the 2nd March, 1848 approving the same observing to Madras Government, and to all persons, except the respondents in the original appeal, the right to appear for their interest, if any. Whereof Judges of the said court to Sudder Dewany Adaulut at Madras for the time being, and all other Persons whom it may concern, are to take notice and govern themselves accordingly" (Moorie's Indian appeals) Vol. V - P. 201 – 202.

దీనినిబట్టి లక్ష్మీపతి నాయఁడు పెట్టుకొనిన యర్జీని ప్రీవీకౌన్సిలు జుడిషియల్ కమిటీ విచారించి 2-3-1848 తేది డిక్రీ ప్రకారము వాసిరెడ్డి సంస్థానమునఁ గల గుంటూరు, బందరు తక్కిన యితరజిల్లాల కలెక్టరులకు మదరాసు హైకోర్టువారు వెంటనే హుకుముల జారీచేసి లక్ష్మీపతికి సంస్థానమును స్వాధీన మొనర్చునట్లు చేయవలసినదిగా నార్డరీయుటయైనది. అనుదానిని 5-7-1852 తేది తీర్పు నిచ్చిరి. 2-3-1848 తేది నుండి లక్ష్మీపతి నాయఁ డర్జీలను బెక్కింటిని బెట్టి విసుగెత్తి తిరిగి ప్రీవీ కౌన్సిలులోఁ బిటీషను బెట్టెను. కాని వీనివల్ల ఫలితము లభింపనందున నాయఁడు నిస్పృహతో మరణించెను.

వేంకట లక్ష్మీనృసింహ నాయఁడు రాజ్యమునకై యర్జీ పెట్టుట :-

వీరు లక్ష్మీపతినాయని దత్తపుత్రులు. రామనకవి వీరిఁగూర్చి యిట్లు వ్రాసెను.

మ. అలయింగ్లీషున దాఁబఱఁగించినది నోయనే నిత్యసారంబచే బ
ల్లెల రెన్ హయానవచఃప్రసంగమున నిన్యోబిమ్యాఘానాగఁ బె
ల్లలరెన్ దచ్చతురత్వ మొక్కఁడ వసనేలం దుంగ్రాధగిర్వాణ వి
ద్యలఁ దారుమ్మకళన్ నృసింహవిభుఁ డుద్యత్ప్రాంగిణియందుఁ దా నుండునే.

మ. తనుజడ్జీ నృపమాత్యగాఁగని సభన్ దాజాబు సేయన్ష్నఁ జె
ల్చిన నర్జీపయివారికంపి నిఖిలశ్లాఘ్యాపాళిలో మేటి యై
యనరుం దాజము కోర్టులందున సుపశ్యాంబుధు నుత్తర్వు స
య్యానఁ దెప్పించె ననందరంబు నరసింహాధీశ్వరుం డెల్పుచేఁ.

సంస్థానమునకై వీరు నర్జీ పెట్టుకొనిరి. తనకుఁ బూర్వపు వాసిరెడ్డి సంస్థాన మప్పగింపవలెనని లేనిచో సర్ వాల్టర్ ఇలియట్ వ్రాసినట్లు నెలకు రు3667లు లవణము నిప్పింప వలసినదని కోరెను. కాని లాభము లేకపోయెను. వీరికాలములోనే గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా కాలేమట్టు గ్రామస్థుఁడైన అమరవాటి రామనకవి వాసిరెడ్డీయమను రెండాశ్వాసముల గ్రంథమును 1891సం.లో వీరికిఁ గృతి నొసఁగెను. ఇతఁడు తన జీవితమును బందరులోనే కడపెను. లక్ష్మీపతినాయని భార్య దత్తు చేసికొనినని యీయనకు వెయ్యిరూపాయలు లవణము నిచ్చుచుండిరని మెకంజి వ్రాసెను.[203]

---

(203) G. Mackenzie – K. D. M. – P. 317. "The widow of Lakshmi-Pathi Naidu, adopted a son to whom the allowance of Rs. 1000 is continued. He is named Vasireddi Venkata Narasimha Naidu and he resides at Machulipatam."

BIBLIOGRAPHY

మంచెళ్ల వాసుదేవకవి — గంధవహము

,, — శృంగారధామము

ములుగు పాపయారాధ్యులు — 1. దేవీభాగవతము. 2. సరసహృదయానురంజనము. 3. సర్వమధురము.

వేంకటాద్రి నాయఁడు — అమరావతీశాసనము

అమరవాది రామనకవి — 1. ద్రౌపదీ పరిణయము. 2. వాసిరెడ్డీయము.

కొప్పరపు సుబ్బరాయకవి — కాంచీమాహాత్మ్యము

వాసిరెడ్డి వెంకట సుబ్బదాసు — వాసిరెడ్డి వంశచరిత్ర

కలనల్ కాలిన్ మెకంజి — సానిక చరిత్రలు 67 సంపుటములు

విష్ణుభొట్ల శ్రీరామశాస్త్రి — వేంకటాద్రీంద్రు చరిత్రము

కందుకూరి వీరేశలింగము — ఆంధ్రకవుల చరిత్రము

శ్రీరామ్ వీరబ్రహ్మకవి — నానారాజన్యచరిత్రము

కొత్త భావయ్యచౌదరి — కమ్మవారి చరిత్ర మూఁడు భాగములు

కె. వి. లక్ష్మణరావు — ఆంధ్ర విజ్ఞానసర్వస్వము. 3సంపుటాలు

దీపాల పిచ్చయ్యశాస్త్రి — చాటుపద్యరత్నాకరము

వేటూరి ప్రభాకరశాస్త్రి — చాటుపద్య మణిమంజరి

శివలెంక శంభుప్రసాదు (ఎడిటర్) — భారతి సంపుటములు, ఆంధ్రసంచికలు

ఇతర పత్రికల వ్యాసములు

G. Mackenzie — *Krishna District manual.*

J. Harirao — *Moore's Indian appeals Vol V (1836-72)*

V. L. Narasimha Naidu — *Meomorial the H. E. to the Governor of Madras.*

Letters to the Fort. St. George — *Guide to the records of the Machula District. (1682 - 1835) Vol I*

,, Vol II

,, Vol III

(1795 - 1835) Guntur District.

Sir Thomas Munro — *Report.*

Sir W. Elliot — ,,

Govt. Publications — *South Indian inneriptions. 10 Volumes.*

,, *Annual reports.*

,, *Imperial Gazetter Volumes.*

Madras Governor Clive — *Certificate geven to Vasireddi Naidu.*

❋

PRINTED AT JYOTHI PRESS, TENALI.